మొజాయిక్ గతి వారంతో వెన్నెల
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
విజయవాడ

మీ ఆర్థిక అవసరాల ఆశయసాధన
KAPIL GROUP కపిల్ చిట్స్ Visit Us: www.kapilchits.com 45 years
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

: fb.com/vaartha Digital
Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
2-12-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 301 పేజీలు: 12 వెల: 6.50



# తొలిరోజే రగడ..రగడ

**'సర్'పై చర్చకు విపక్షాలు పట్టు, ఉభయ సభలు పలుమార్లు వాయిదా**

**గందరగోళం మధ్యే బిల్లులు ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి**

**మణిపూర్ జిఎస్‌టి బిల్లుకు లోక్‌సభ ఆమోదం**

**న్యూఢిల్లీ, డిసెంబరు 1:** పార్లమెంట్ శీతాకాల సమావేశాలు తొలిరోజే ఉభయ సభల్లో రభస చోటు చేసుకుంది. ఎస్ఐఆర్‌పై చర్చ చేపట్టాలని విపక్షాలు పట్టుబట్టాయి. లఘు చర్చకు అవకాశమిస్తామని ప్రభుత్వం హామీఇచ్చినా ప్రతిపక్ష సభ్యులు ఆందోళన చేపట్టారు. దీంతో ఉభయ సభలు పలుమార్లు వాయిదా పడ్డాయి.లోక్‌సభ ప్రారంభమైన వెంటనే ప్రతిపక్ష కాంగ్రెస్ నేతృత్వంలో >>2

## సిఎం చంద్రబాబుపై కేసు క్లోజ్

**విజయవాడ,డిసెంబరు 1,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్ జగన్ హయాంలో చంద్రబాబుపై పెట్టిన లిక్కర్ పాలసీ అక్రమాల కేసులో దర్యాప్తు పూర్తయినట్లుగా సీఐడీ కోర్టుకు తెలిపింది. అక్రమాలు జరిగినట్లుగా ఆధారాలేమీ లేకపోవడంతో కేసును క్లోజ్ చేస్తూ కోర్టు నిర్ణయం తీసుకుంది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో 2023 అక్టోబర్ 30న ఎక్సైజ్ పాలసీలో అక్రమాలు జరిగాయని సీఐడీ కేసు నమోదు చేసింది. 2014-19 మధ్య ఎక్సైజ్ పాలసీలో అక్రమాలు, డిస్టిలరీలకు అర్హత లేకపోయినా లైసెన్సులు ఇవ్వడం, కొంతమంది సప్లయర్లకు ప్రయోజనాలు కల్పించారని కేసులు నమోదు చేశారు. సీఎంగా ఉన్న సమయంలో మద్యం తయారీ కంపెనీలకు అనుమతుల విషయంలో చంద్రబాబు అక్రమాలకు పాల్పడ్డారని సీఐడీ అభియోగాలు మోపింది. పీసీ యాక్ట్ తో పాటు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసింది. కొన్ని మద్యం తయారీ సంస్థలకు ప్రయోజనం చేకూరేలా చంద్రబాబు సర్కార్ వ్యవహరించిందని ఏపీ సీఐడీ కేసు నమోదు చేసింది. ఈ మేరకు ఏపీ బేవరేజెస్ ఎండీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏపీ సీఐడీ కేసు నమోదు చేసింది. ఈ కేసులో ఏ1 గా సుధాకర్, ఏ2 కొల్లు రవీంద్, ఏ3 చంద్రబాబు పేర్లను ఏపీ సీఐడీ నమోదు చేసింది. గత ప్రభుత్వం 2019లో అధికారంలోకి వచ్చినప్పటికీ 2023లో రెండు బేవరేజీలు, మూడు డిస్టిలరీలకు >>2



సోమవారం దిత్వా ప్రభావంతో నెల్లూరులో నీట మునిగిన ఇళ్లు

# బలహీనపడిన 'దిత్వా'

**కోస్తా, రాయలసీమలో అక్కడక్కడ వర్షాలు**

**విజయవాడ,డిసెంబరు 1,ప్రభాతవార్త ప్రతినిధి:** తమిళనాడు,పుదుచ్చేరి తీరం వెంట ఉత్తరం దిశగా కదులుగూ రెండు రోజులుగా తీరప్రాంత జిల్లాల ప్రజల్ని వణికిస్తున్న దిత్వా తుఫానున ఆదివారం సాయంత్రం తీవ్ర వాయుగుండంగా బలహీనపడింది. సోమవారం ఉదయానికి ఇది మరింత బలహీనపడి వాయుగుండంగా మారే అవకాశం ఉంది. ఫలితంగా రాష్ట్రంపై వర్షాల ప్రభావమూ తగ్గనుంది. తుఫాను ప్రభావంతో ఆదివారం ఉదయం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ముసురు వాతావరణం నెలకొంది. చిరుజల్లులు కురిశాయి. శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు, ప్రకాశం, తిరుపతి జిల్లాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసాయి.తీవ్ర వాయుగుండం ప్రభావంతో కోస్తాంధ్ర, రాయలసీమలో అక్కడక్కడా భారీ వర్షాలు కురుస్తాయని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. తీరం వెంట గంటకు 45 నుంచి 65 కి.మీ వేగంతో గాలులు వీస్తాయని,సముద్రం అలజడిగా ఉంటుందని,విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది.సోమవారం శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు,తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడా భారీ >>2

# విజన్‌తోనే అభివృద్ధి

**కోకాపేట భూముల ధరలే ఉదాహరణ**

**పుష్కరాలకు ముందే 'పోలవరం' పూర్తి**

**కూటమికి ప్రజాసంక్షేమమే పరమావధి**

**పెన్షన్ల కోసం 18నెలల్లో రూ.50,763 కోట్లు ఖర్చుచేశాం**

**తలపూడి లిఫ్ట్ పూర్తి చేసి రైతులకు అందిస్తాం**

**ఉంగుటూరులో 'ఎన్టీఆర్ భరోసా' లో సిఎం చంద్రబాబు**



సోమవారం ఉంగుటూరులో ప్రజావేదిక సభలో లబ్ధిదారులతో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

**ఏలూరు జిల్లా, డిసెంబరు 1 ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 18 నెలల్లో పెన్షన్ల పంపిణీ కోసమే రూ. 50,763 కోట్లు ఖర్చు చేశామని, దేశంలో ఎక్కడా ఈ స్థాయిలో సంక్షేమం కోసం వ్యయం చేస్తున్న రాష్ట్రం మరొకటి లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మించే అవకాశం ప్రజలు తమకు ఇచ్చారని ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టే సూపర్ సిక్స్ విజయవంతంగా అమలు చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. ఏలూరు జిల్లా ఉంగుటూరు నియోజకవర్గం గోపీనాథపట్నంలో పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. కిడ్నీ వ్యాధిగ్రస్తురాలు నాగలక్ష్మి ఇంటికి వెళ్లి పింఛను అందజేశారు. ఆమె ఆరోగ్య పరిస్థితి వివరాలు అడిగి తెలుసుకుని మెరుగైన >>2

## వల్లభనేని అనుచరులు కోర్టులో లొంగుబాటు

**విజయవాడ, డిసెంబరు 1, ప్రభాతవార్తప్రతినిధి:** గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో మాజీ ఎంఎల్ఏ వంశీతో పాటు ఆయన అనుచరులు నిందితులుగా ఉన్నారు.వారంతా విజయవాడ కోర్టులో సోమవారం లొంగిపోయారు. వారంతా కొంత కాలం నుంచి అజ్ఞాతంలో ఉన్నారు. >>2

## జోగి బ్రదర్స్ నెల్లూరు తరలింపు

**ముగిసిన కస్టడీ**

**విజయవాడ, డిసెంబరు1, ప్రభాత వార్తప్రతినిధి:** నకిలీ మద్యం కేసులో నిందితునిగా ఉన్న మాజీ మంత్రి జోగి రమేష్,అతని సోదరుడు రాము మరో పర్యాయం పోలీసు కస్టడీకి అడిగేందుకు ఎక్సైజ్ పోలీసులు కోర్టును ఆశ్రయించనున్నారు.ఇప్పటికే నాలుగురోజులు వారిని కస్టడీలోకి తీసుకుని ఎక్సైజ్ పోలీసులు విచారణ జరిపారు. నిన్నటితో ఈ విచారణ ముగిసింది.ఈ విచారణలో కీలక ఆధారాలను ముందుంచి ప్రశ్నించినా ఏమాత్రం నోరు విప్పలేదు. నోరు తెరిచినా 'మాకు తెలీదు. సంబంధం లేదు. గుర్తు లేదు'అని మొక్కుబడి సమాధానాలతోనే జోగి సోదరులు సరిపుచ్చారు. మాజీ మంత్రి జోగి రమేష్ (ఏ18),అతని సోదరుడు రాము(ఏ19) కస్టడీలో విచారణకు సహకరించలేదని తెలిసింది. నాలుగు రోజుల పాటు నకిలీ మద్యం కేసులో సిట్ అధికారులు వీరిని కస్టడీకి తీసుకున్నారు. ప్రశ్నించేందుకు మొదటి రోజు 30 నిముషాలే దొరికింది. ఇంకోరోజు కస్టడీ కావాలని కోర్టులో వేసిన పిటీషన్‌కు అనుమతి లభించడంతో ఆదివారం కూడా విచారించారు. ఐదు రోజుల విచారణ అనంతరం సాయంత్రం వైద్య పరీక్షలు చేయించి ఎక్సైజ్ కోర్టులో >>2

## అనిల్ చోక్రాకు 3 రోజుల కస్టడీ

**ఎపి లిక్కర్ స్కాం కేసు**

**విజయవాడ, డిసెంబరు 1, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ లిక్కర్ స్కాం కేసులో అనిల్ చోక్రాను 3 రోజుల కస్టడీకి ఏసీబీ కోర్టు అనుమతి ఇచ్చింది. ఏ49 నిందితుడిగా ఉండి విజయవాడ జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా అనిల్ చోక్రా ఉన్నాడు. అతడిని పోలీసులు గత నెలల్లో ముంబాయిలో అరెస్ట్ >>2

# కలవర పెడుతున్న కొత్త జ్వరాలు!

**రాష్ట్రంలో 1317 స్క్రబ్ టైఫస్ పాజిటివ్ కేసులు**

**కీటకం కుట్టడంతో అనారోగ్యానికి గురై విజయనగరం ప్రాంతం మహిళ మృతి**

**విజయవాడ,డిసెంబరు 1,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో వింత జ్వరం ప్రజలను వణికిస్తుంది.కొత్త మట్టిపురుగు స్క్రబ్ టైఫస్ ద్వారా వ్యాపిస్తున్న ఈ జ్వరంతో ప్రాణాంతక పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఏపీలో 1317 స్క్రబ్ టైఫస్ పాజిటివ్ కేసులు. విజయనగరం జిల్లా చీపురుపల్లి మండలం మిట్టపల్లి గ్రామంలో గత కొంతకాలంగా జ్వరంతో బాధపడుతున్న రాజేశ్వరి(36) అనే మహిళ, ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లగా, స్క్రబ్ టైఫస్ సోకిందని నిర్ధారించిన వైద్యులు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందింది. ఈ స్క్రబ్ టైఫస్ వ్యాధి రాష్ట్రంలో అన్ని జిల్లాలో వ్యాపిస్తుండటంతో భయాందోళనకు గురవుతున్న ప్రజలు చిత్తూరులో 379, కాకినాడలో 141, విశాఖపట్నంలో 123, వైఎస్సార్ కడపలో 94, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరులో 86, అనంతపురంలో 68, తిరుపతిలో 64, విజయనగరంలో 59, కర్నూలులో 42, అనకాపల్లిలో 41, శ్రీకాకుళంలో 34, అన్నమయ్యలో 32, గుంటూరులో 31, నంద్యాలలో 30 కేసులు నమోదైనట్లు తెలిపిన వైద్య శాఖ వ్యాధి నిర్ధారణ జరిగితే సాధారణ యాంటిబయాటిక్స్ తో ఈ వ్యాధి నయం అవుతుందని, అస్వస్థతకు గురవ్వగానే నిరక్ష్యం చేయకుండా పరీక్షలు చేయించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

మూడేళ్ల క్రితం ఢిల్లీ, తమిళనాడులో కనిపించిన స్క్రబ్ టైఫస్ అనే జ్వరాలు ఇప్పుడు కృష్ణా జిల్లాలో ముఖ్యంగా మచిలీపట్నం నుంచి వచ్చే రోగుల్లో నమోదు అవుతున్నాయని అంటున్నారు కొందరు డాక్టర్లు. చాలా కాలం హై ఫీవర్, ప్లేట్ లెట్స్ పడిపోవడం వంటివి దీని లక్షణాలుగా వారు చెబుతున్నారు. ఈ వ్యాధి వచ్చిన వాళ్ళు వెంటనే సరైన వైద్యం తీసుకోకుంటే కొన్నిసార్లు ప్రాణాంతకమయ్యే ప్రమాదం ఉందని కృష్ణా జిల్లా నుంచి వస్తున్న కేసుల్లో ఇలాంటి లక్షణాలు కనిపిస్తున్నాయని విజయవాడకు చెందిన ఊపిరి హాస్పిటల్స్ లో ఎండీగా పని చేస్తున్న డ్రా. రఘు రామ్ ఒక వీడియోలో తెలిపారు. అయితే విజయవాడ నుంచి జ్వరంతో వచ్చిన వాళ్లలో ఈ వ్యాధి ఇంత వరకూ కనిపించలేదని ఆయన అన్నారు .మట్టిలో ఉండే చిన్న నల్లిలాంటి క్రిమి కాటుతో ఈ వ్యాధి వస్తుంది. చాలా కాలం జ్వరం ఉండడం ప్లేట్లు లెట్స్ పడిపోవడంతో ఇది "డెంగీ " అని భ్రమ పడతారు. కానీ నిర్ణీత పరీక్షలతో ఈ వ్యాధిని నిర్ధారించవచ్చని డాక్టర్స్ చెబుతున్నారు. అందుకే సాధారణ జ్వరం అని ఆలస్యం చేయకుండా లక్షణాలు కనిపించగానే డాక్టర్ వద్దకు వెళ్లాల్సిందిగా వారు ప్రజలకు సూచిస్తున్నారు.

ఎక్కువ కాలం జ్వరం ఉండటం,విపరీతమైన ఒంటి నొప్పులు, తలనొప్పి, కొన్ని సార్లు తలనొప్పి,ప్లేట్ లెట్స్ పడిపోవడం, క్రియాటిన్ పెరగడం సాధారణంగా శీతాకాలంలో అక్కడక్కడా ఈ వ్యాధి కనిపిస్తుందని ఎక్కువగా కొండ ప్రాంతాల్లో కనిపించే ఈ పురుగు ఇప్పుడు సిటీల్లో సైతం కనిపించడం ఆందోళన కలిగిస్తుందని వైద్యులు అంటున్నారు. మట్టిలో కలిసిపోయే ఈ పురుగు కాటు వల్ల ప్లేట్ లెట్స్ పడిపోతాయని నిరక్ష్యం చేస్తే బాడీలో మల్టీపుల్ ఆర్గాన్స్ దెబ్బ తినే ప్రమాదం ఉందని డాక్టర్స్ అభిప్రాయ పడుతున్నారు. ముఖ్యంగా ఊపిరితిత్తులకు ఈ వ్యాధి సోకితే అలాంటివారు రికవర్ కావడం కాస్త కష్టం అని డాక్టర్ రఘురామ్ అభిప్రాయపడ్డారు. ఇది అంతా ప్రజల్లో అవగాహన పెంచడం కోసమేననీ అయన అన్నారు.

# ఆ 5గురు ఎమ్మెల్సీలు విచారణకు హాజరు

**రాజీనామాలు ఆమోదించాలని కౌన్సిల్ ఛైర్మన్‌కు వినతి**

**సచివాలయం,డిసెంబరు 1,ప్రభాతవార్త :** శాసన మండల సభ్యులుగా వైకాపాకు రాజీనామా చేసిన ఐదుగురు ఎమ్మెల్సీలు మా రాజీనామాలు ఆమోదించాల్సిందిగా శాసనమండలి ఛైర్మన్ మోషన్ రాజుకు తమ అభిప్రాయాన్ని తెలియజేశారు.గతంలోనే రాజీనామా చెసినప్పటికీ ఆమోదించకపోవడంతో ఎమ్మెల్సీ జయ మంగళం వెంకటరమణ కోర్టు ను ఆశ్రయించారు.ఈ విషయంపై న్యాయస్థానం ఎమ్మెల్సీల రాజీనామాలపై విచారణ చేయాల్సిందిగా న్యాయస్థానం ఉత్తరువుల్లో సూచించింది.ఈ కారణంగా కర్రి పద్మశ్రీ పోతుల సునీత,బల్లి కళ్యాణ్ చక్రవర్తి మర్రి రాజశేఖర్,జయ మంగళ వెంకటరమణ ఐదుగురు ఎమ్మెల్సీలను శాసనమండలి వద్ద రాజీనామాలు గల కారణాలను ఛైర్మన్ అడిగి తెలుసుకున్నారు.పార్టీలు మారినందున వైకాపా ఎమ్మెల్సీలుగా కొనసాగలేమని ఛైర్మన్‌కు వివరించారు.సభ్యుల నుంచి కారణాలు తెలుసుకోకుండా రాజీనామాలు ఆమోదించక పోవడం జరిగిందని తెలిపారు.అందువలన వారి వ్యక్తిగత అభిప్రాయాలను తెలుసుకునేందుకు పిలిపించి విచారించామని దీనిపై పరిశీలించి త్వరలో రాజీనామా విషయాలపై స్పందిస్తానని మండల ఛైర్మన్ వివరించారు.పోతుల సునీత విచారణకు హాజరు కాలేదు. శాసనమండలిలో వైకాపా ఎమ్మెల్సీగా కొనసాగలేమని రాజీనామాలు దయతో ఆమోదించాలని మర్రి రాజశేఖర్ ఛైర్మన్ కోరినట్లు విలేకరులకు తెలిపారు.సోమవారం ఛైర్మన్ విచారణ అనంతరం శాసనమండలి బయట లేఖలతో మాట్లాడుతూ గతంలోనే టిడిపిలో చేరినందున ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసినట్లు తెలిపారు.వైకాపాలో గౌరవం లేనందునే అవమానాలు భరించలేక టిడిపిలో చేరినట్లు వివరించారు.ఆ పార్టీలో వ్యక్తిగతంగా ఒక కులాన్ని టార్గెట్‌గా చేసి అవమానిస్తున్నారని వివరించారు.పార్టీకి 10సంవత్సరాలు సేవ చేసినప్పటికీ మంత్రి పదవి ఇస్తామని చివరి సంవత్సరం ఎమ్మెల్సీగా ఇచ్చి అవమానించారని తెలిపారు. అందువలన గౌరవం లేని పార్టీలో ఇమడలేక టిడిపిలో గౌరవంతో కొనసాగాలని పార్టీ మారినట్లు అభిప్రాయాన్ని తెలిపారు. **అధికార పార్టీలో చేరి ప్రతిపక్ష ఎమ్మెల్సీగా కొనసాగనున్న ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ:** ఎన్నికల అనంతరం టిడిపికి ప్రజల పట్టకం కట్టడంతో ఎమ్మెల్సీగా ఉన్న నేను ప్రజాభిప్రాయాన్ని గౌరవిస్తూ అధికారపక్షంలో చేరినట్లు వైకాపా ఎమ్మెల్సీ తెలిపారు. >>2

# సిఐడి నివేదికే కీలకం



**35మందికిపైగా విచారణ,150 పేజీలు పైగా సమాచారం సేకరణ**

**పరకామణి చోరీ కేసులో హైకోర్టు తీర్పు కోసం నిరీక్షణ**

**నిందితుడిని కాపాడిన సూత్రధారుల అరెస్ట్ తప్పదా!?**

**తిరుమల,డిసెంబరు 1ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల పరకామణిలో చోరీ కేసు విచారణ చేపట్టిన సిఐడి అధికారులు పూర్తినివేదికలను ఈరోజు (మంగళవారం) హైకోర్టుకు సమర్పించనున్నారు. ఈనేపథ్యంలో గతనెల 6వతేదీ నుండి డిసెంబర్ 1వరకుదాదాపు 26రోజులు వరుసగా సిఐడి డిజి రవిశంకర్ అయ్యన్నార్, ఆయన నేతృత్వంలోని అధికారుల బృందం హైకోర్టు ఆదేశాలతో సమగ్రంగా దర్యాప్తు చేసింది. 2023లో పరకామణిలో చోరీ జరిగిన ఘటనపై నమోదైన కేసుపై తిరుమల వన్‌టౌన్ పోలీసుస్టేషన్ నుండి సిడి రికార్డులు, ఎఫ్ఐఆర్‌ను, సిసిటివి పుటేజీలను కూడా స్వాధీనం చేసు కున్నారు. స్వయంగా సిఐడి డిజి పరకామణి భవనంలోకి చేరుకుని కానుకల లెక్కింపు,నోట్లు,నాణేలు వేరు చేయడం, లెక్కించడం, భద్రతాపరమైన అంశాలను స్వయంగా పరిశీలించారు .అక్కడ సిసికెమెరా ఆపరేటర్ చంద్రనుండి కూడా వివరాలు రాబట్టారు. కొన్ని సిసిపుటేజీలు >>2

# ప్రజల కంట్లో గుంటూరు 'కల్తీ' కారం



**మిరపకాయలు లేకుండానే కారం తయారు చేస్తున్న కేటుగాళ్లు?**

**ప్రజల ఆరోగ్యంతో మిల్లర్ల యజమానులు, ఏజెంట్ల చెలగాటం**

**రూ.కోట్లకు పడగలెత్తిన బడాబాబులు**

**మొద్దు నిద్రలో అధికార యంత్రాంగం**

**గుంటూరు మిర్చి యార్డు, డిసెంబరు 1, ప్రభాతవార్త :** గుంటూరు మిర్చి యార్డును అడ్డాగా చేసుకొని చుట్టుపక్కల కొంతమంది మిల్లుల యజమానులు, ఏజెంట్లు కేంద్రాలను ఏర్పాటు చేసి కల్తీ కారంను అడ్డగోలుగా సరఫరా చేస్తున్నారు... గుంటూరు మిర్చి మార్కెట్ ఆసియాలోనే అతిపెద్ద మార్కెట్‌గా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది. ఇంత పెద్దస్థాయిలో గుర్తింపు పొందిన గుంటూరు మార్కెట్ యార్డు చుట్టుపక్కల కొన్ని మిల్లులను ఏర్పాటు చేసి నాణ్యమైన కారం అంటూ ప్రజలు గుర్తించలేని విధంగా కొంతమంది కారం విక్రయ ఏజెంట్లు మిల్లుల యజమానులు కలిసి కల్తీ కారాన్ని తయారుచేసి వారి కళ్ళల్లో కొడుతున్నారు. వాస్తవానికి మంచి నాణ్యమైన మిరపకాయలను కొనుగోలు చేసి కారం తయారు చేసుకునేందుకు ప్రతి ఇంట్లో గృహిణిలు ఇష్టపడతారు. అయితే గుంటూరు కేంద్రంగా ఇక్కడ తయారుచేస్తున్న కల్తీ కారంలో అసలు మిరపకాయలే లేకుండా తయారు చేస్తున్నారంటే ప్రతి ఒక్కరూ ఆశ్చర్యానికి గురికాక తప్పని పరిస్థితి దాపురించింది. మిరపకాయల నుంచి తీసి పడేసిన కేవలం తొడిమెలతో కారం తయారు చేయడం ఒక పద్ధతైతే, గర్భాలు పోయిన కాయలను, ఫంగస్ వచ్చి చెడిపోయిన కాయలతో పూర్తిగా పాడైపోయిన తాలుకాయలు సేకరించి కల్తీ కారం తయారు చేసి మార్కెటింగ్ చేయటంలో సిద్ధహస్తులుగా మారారు. ఇలా తయారుచేసిన పొడిలో పామాయిల్‌ని మిక్స్ చేసి, రంగులు కలిపి నాణ్యమైన కారంగా తక్కువ ధరకే అమ్ముతున్నాం అంటూ మార్కెటింగ్ వ్యాపారం చేసే కల్తీ కేటుగాళ్లు కోట్ల సంపాదనకు పడగలెత్తారు. ఇటువంటి కారాన్ని ఏపీలోని అన్ని జిల్లాలతో పాటు ఇతరరాష్ట్రాలకు కూడా ఎగుమతి చేస్తున్నారంటే ఈ కల్తీకారం వ్యాపారం ఎంత పెద్ద స్థాయిలో జరుగుతుందో ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవచ్చు. అధికారులు ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఇది కల్తీ కారం అని తెలియక తినటం వల్ల అనేకమంది పెద్దల నుంచి చిన్నపిల్లల వరకు అనారోగ్యాలకు గురవుతున్నారు. దీనివల్ల అనారోగ్యాలకు గురై ఆసుపత్రిచుట్టూ తిరుగుతూ >>2

2-12pg2exHNWMJQE 2_2-12pg2exHNWMJQE.qxd 02/Dec/25 12:19 AM Page 1



# విజన్‌తోనే అభివృద్ధి

>> వైద్యం అందించాలని ఆదేశించారు. అనంతరం ప్రజా వేదిక సభకు హాజరై ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఏటా రూ.32,143 కోట్ల చొప్పున ఐదేళ్లలో రూ.1 లక్షా 65 వేల కోట్లు పింఛన్ల కోసమే ఖర్చు చేస్తున్నాం. పొరుగు రాష్ట్రాలు తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, అతిపెద్ద రాష్ట్రం యూపీలోనూ ఈ స్థాయిలో అక్కడి ప్రభుత్వాలు వ్యయం చేయటం లేదు. 63 లక్షల పైచిలుకు మందికి రూ.2,739 కోట్లు పెన్షన్ల రూపంలో అందిస్తున్నాం. రాష్ట్రంలోని ప్రతీ వంద మందిలో 13మందికి పెన్షన్లు అందిస్తున్నాం. ప్రతినెలా పింఛన్లు అందు కుంటున్న వారిలో 59 శాతంమంది మహిళలే. అంటే ఇప్పటి వరకు ఇచ్చిన రూ.50వేల కోట్లలో రూ.30 వేల కోట్లు ఒక్క మహిళలకే ఇచ్చాం. గత ప్రభుత్వంలో భర్త చనిపోతే భార్యకు పింఛన్ అందలేదు. కూటమి ప్రభుత్వంలో ఆ ఇబ్బందుల లేవు. ఈ నెలలో కొత్తగా 7,533మందికి రూ.3కోట్లతో వితంతు పింఛన్లు ఇస్తున్నాం. గడిచిన ఐదేళ్లలో ఒక్క నెల పింఛను తీసుకోకపోయినా ఎగ్గొట్టేవారు. ప్రభుత్వంలో 2నెలలుగా పెన్షన్ తీసుకోని 1,39,677 మందికి రూ.114 కోట్లు, 3 నెలలుగా పెన్షన్ తీసుకోని 13,325 మందికి రూ.16 కోట్లు విడుదల చేశాం. 1984లో ఎన్టీఆర్ పింఛన్లకు శ్రీకారం చుట్టారు. దాన్ని క్రమంగా పెంచుతూ ప్రస్తుతం రూ.4000 ఇస్తున్నాం. ఆర్థిక ఇబ్బందులున్నా బాధ్యతగా ప్రతి నెలా ఒకటో తేదీన ఠంచనుగా పింఛను అందిస్తుంటే...గత ప్రభుత్వంలో ఐదేళ్లు ముక్కుతూ,మూలుగుతూ రూ.250 మాత్రమే పెంచారు. అని సీఎం చంద్రబాబు అన్నారు. ఓ వైపు సంక్షేమం అమలు చేస్తూనే మరో వైపు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నాం. ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే వారందరికీ తల్లికి వందనం కింద రూ.15వేలు ఆర్థిక సాయం అందిస్తున్నాం. జనాభా సమతౌల్యం కోసం ఆలోచన చేయాలి. అప్పుడే దేశం, రాష్ట్రం అగ్రస్థానంలో నిలుస్తాయి. కానీ కాలక్రమంలో జనాభా తగ్గుదల ఆందోళన కలిగి స్తోంది. దీపం2 కింద ఏటా 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. ఇప్పటి వరకు 2.85 కోట్ల సిలిండర్లు ఉచితంగా అందించాం. ఇందుకోసం రూ. 2,104 కోట్లు ఖర్చు చేశాం. స్త్రీ శక్తి పథకం కింద ఉచిత బస్సులో నేటి వరకు మహిళలు 25 కోట్ల ప్రయాణాలు చేశారు. గత ఐదేళ్లలో స్కూళ్లలో కనీసం సరిపడా టీచర్లు కూడా లేరు. కూటమి ప్రభుత్వం వచ్చాక మెగా డీఎస్సీతో 16,347 టీచర్ పోస్టులు భర్తీ చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. వ్యవసాయం చేసే రైతు నష్టపోకుండా ఉండేందుకు పంచ సూత్రాలు అమలు చేస్తున్నాం. డిసెంబర్ 3వ తేదీన రైతన్నా మీకోసం పేరుతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. సమాజంలో ఆహారపు అలవాట్లు మారుతున్నాయి. వాటికి తగ్గనట్లు మనం కూడా సాగు విధానం మార్చుకోవాలి. రైతులు డిమాండ్ ఆధారిత పంటలను సాగు చేయాలి. ఆరోగ్య సమస్యల భయంతో ప్రపంచవ్యాప్తంగా అన్నం తినే వారి సంఖ్య గణనీయంగా తగ్గుతోంది. ఆక్వా రైతులకు యూనిట్ విద్యుత్ రూ.1.50కే ఇచ్చేందుకు చర్యలు తీసుకున్నాం. ఆక్వా కల్చర్ అభివృద్ధి చెందేందుకు రూ.850 కోట్ల వ్యయాన్ని ప్రభుత్వం భరిస్తుంది. ధాన్యం కొనుగోలు చేసిన 24 నుంచి 48 గంటల్లోనే డబ్బులు రైతుల అకౌంట్లలో వేస్తున్నాం. జిల్లాలో వ్యవసాయరంగానికి ప్రాధాన్యత ఇస్తూనే పరిశ్రమలు తీసుకొస్తున్నాం. కొబ్బరి, కోకో, కాఫీ లాంటి పంటలకు ఈ ప్రాంతం అనువైనది. ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు కూడా రావాలి. దశాబ్దాలుగా నెలకొన్న కొల్లేరు సమస్యను పరిష్కరించి రైతులకు న్యాయం చేస్తాం. చింతలపూడి లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేస్తాం. అన్ని చెరువులకు నీరందిస్తాం అని సీఎం చంద్రబాబు అన్నారు. మరో 15 ఏళ్లు కూటమి అధికారంలో ఉండాలని మిత్రులు పవన్ కల్యాణ్ ఎప్పుడూ అంటుంటారు. ఇటీవల విశాఖలో జరిగిన భాగస్వామ్య సదస్సులో రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఇప్పటికే రూ.8 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపాం. 2029 నాటికి 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. 2027 నాటికి గోదావరి పుష్కరాలకంటే ముందే పోలవరం పూర్తిచేసి జాతికి అంకితం చేస్తాం.

పోలవరం పూర్తయితే నీటి ఎద్దడి ఉండదు. పొలాలకు రేట్లు పెరుగుతాయి. హైదరాబాద్‌లో చేసిన అభివృద్ధి ఫలాలు కనిపిస్తున్నాయి. ఒకప్పుడు కోకాపేటలో ఎకరా రూ.10 వేలు ఉంటే నేడు రూ.160 కోట్ల వరకూ వెళ్లింది. అభివృద్ధి జరిగితే భూముల ధరలు పెరుగుతాయి. కియా కార్ల పరిశ్రమ రాకతో అనంతపురం పెనుగొండ ప్రాంతంలో పరిస్థితి పూర్తిగా మారిపోయింది. అక్కడ ఎకరం రూ.10 లక్షలు ఉండే భూమి ఇప్పుడు కోట్లలో పలుకుతోంది. ఏపీ అభివృద్ధి లక్ష్యంగా మూడు ప్రాంతీయ జోన్లు ఏర్పాటు చేస్తున్నాం. అమరావతి పనులు వేగంగా జరుగుతున్నాయి. 2028 నాటికి అమరావతి ఫేజ్ 1 పనులు పూర్తవుతాయి. ప్రపంచంలోనే సుందర నగరంగా అమరావతిని తీర్చిదిద్దుతాం. తిరుపతిని పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నాదెండ్ల మనోహర్, కొలుసు పార్థసారధి ఇతర ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.



సోమవారం గోపీనాథపట్నంలో కిడ్నీ వ్యాధిగ్రస్తురాలు నాగలక్ష్మి కుటుంబంతో సిఎం చంద్రబాబు

## ప్రజల కంట్లో గుంటూరు 'కల్తీ' కారం

>> తమ జేబులకు చిల్లులు పెట్టుకోవాల్సిన పరిస్థితి ఎదురవుతుంది. అసలు ఎందువల్ల ఇటువంటి కొత్త రోగాలు వస్తున్నాయి అని గుర్తించలేని స్థితిలో వైద్య అధికారులు అప్పటికప్పుడు వాళ్లకు తోచిన వైద్యం అందించటం జరుగుతుంది. ప్రజలు ప్రాణభయంతో వైద్యులు అడిగినంత కట్టాల్సిన పరిస్థితి ఎదురవుతుంది. చివరకు ఇటువంటి కల్తీల వల్ల అనారోగ్యాలకుగురవుతున్నామని అనేకమంది గుర్తించలేకపోవడం హాస్యాస్పదం. ఈ కల్తీ కారం గుట్టు గమనించి అనేకమంది నివ్వెర పోవాల్సిన పరిస్థితి ఎదురైందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.గుంటూరు కేంద్రంగా జరుగుతున్న ఈ కల్తీ కారం దందా, యదేచ్ఛగా జరుగుతున్నా ప్రభుత్వ అధికార యంత్రాంగం మొ ద్దు నిద్ర వీడటం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. భారీ స్థాయిలో రంగులు కలిపిన కల్తీ కారం వ్యాపారం జరుగుతున్న ఎటువంటి దాడులు జరగకపోవడమే ఇందుకు నిదర్శనం అనే అనుమానాలు స్పష్టం చేస్తున్నాయి. రాజకీయ నాయకుల పలుకుబడి కలిగిన వ్యక్తులు కావడం వల్లే అధికారులకు తెలిసి కూడా ఇదంతా జరుగుతుందా అని కూడా అనేకమంది అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల జేబులు నింపటం వల్లే రంగు కలిపిన కల్తీ కారం తయారుచేసే ఏజెంట్లు, మిల్లుల యజమానుల వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతుందని స్థానికంగా గుంటూరు మిర్చి యార్డులో, ఆ చుట్టు పరిసర ప్రాంతాలకు చెందిన అనేకమంది వ్యాపారులు ప్రజల మధ్య చర్చనీయాంశమైంది. ఇక్కడ ఇంత ఘోరం జరుగుతున్నా ఫుడ్ సేఫ్టీ కంట్రోల్ ఆఫీసర్లు, విజిలెన్స్ విభాగం అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడకపోవడం ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరిచి ఇటువంటి అక్రమాలకు చెక్ పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## సిఎం చంద్రబాబుపై కేసు క్లోజ్

>> లబ్ది చేకూర్చేందుకు మద్యం పాలసీని మార్చారని అప్పటి ఏబీ బేవరేజెస్ ఎండీ ఫిర్యాదు చేశారు. కొన్ని మద్యం తయారీ సంస్థలకు ప్రయోజనం కలిగేలా 2012 ఎక్సైజ్ పాలసీని మార్చారని .. 2015లో కొత్త ఎక్సైజ్ పాలసీ తీసుకు వచ్చిన ప్రభుత్వానికి పన్నులు రాకుండా చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ సంస్థ ఫిర్యాదు మేరకు ఏపీ సీఐడీ కేసు నమోదు చేసింది. అయితే అప్పటి , ఇప్పటికి బేవరేజెస్ ఎండీలు ఎలాంటి అవకతవకలు జరగలేదని ఆధారాల్లేవని చెప్పినట్లుగా తెలుస్తోంది. ఆధారాలు లేని విషయాన్ని సీఐడీ కోర్టుకు తెలిపింది. దాంతో కోర్టు మూసివేసింది. ఇటీవలే చంద్రబాబుపై గత ప్రభుత్వం పెట్టిన ఫైబర్‌నెట్ కేసును కూడా కోర్టు మూసివేసింది. ఈ కేసులో ఎలాంటి అక్రమాలు జరగలేదని, సంస్థకు ఎటువంటి ఆర్థిక నష్టం వాటిల్లలేదని సీఐడీ దర్యాప్తులో తేలింది. ఈ కేసుకు సంబంధించి ఫైబర్‌నెట్ మాజీ మేనేజింగ్ డైరెక్టర్ ఎం. మధుసూదన రెడ్డి, ప్రస్తుత ఎండీ గీతాంజలి శర్మ ఏసీబీ కోర్టుకు హాజరయ్యి సీఐడీ సమర్పించిన తుది నివేదికతో తాము పూర్తిగా ఏకీభవిస్తున్నామని, కేసు మూసివేతకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని వారు లిఖితపూర్వకంగా, మౌఖికంగా కోర్టుకు తెలిపారు. దాంతో కేసును కోర్టు మూసివేసింది.

## బలహీనపడిన 'దిత్వా'

>> నుంచి అతి భారీ వర్షాలు అంబేద్కర్ కోనసీమ,పశ్చిమగోదావరి, కృష్ణా,గుంటూరు, బాపట్ల,పల్నాడు,ప్రకాశం,వైఎస్సార్ కడప,అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. కాకినాడ,తూర్పుగోదావరి, ఏలూరు,ఎన్టీఆర్, కర్నూలు, నంద్యాల,అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వానలు కురవచ్చని విపత్తుల నిర్వహణ సంస్థ అంచనా వేసింది.దిత్వా తుఫాను దృష్ట్యా రైతులు ఆందోళన చెందుతు న్నారు. మారిన వాతావరణ పరిస్థితుల్లో ఆరుగాలం శ్రమించి పండించిన పంట ఎక్కడ నేలపాలవు తుందనే భయం వారిని వెంటాడుతోంది. దాంతో వరి పంట పూర్తి స్థాయిలో కోతకు రాకపోయినా ముందస్తుగానే కోసేస్తున్నారు. ఒక్కసారిగా అన్నదాతలు పంట కోత పనులు చేపట్టడంతో కూలీలు, యంత్రాలకు డిమాండ్ ఏర్పడింది. గతంలో యంత్రంతో ఎకరా పంట కోయడానికి రూ.2500 ఉండగా, ప్రస్తుతం రూ.4 వేలకు పైనే తీసుకుంటున్నారని రైతులు వాపోతున్నారు. యంత్రాలు,కూలీల కొరత ఉండడంతో కృష్ణాజిల్లా కంకిపాడు మండలం వేల్పూరు గ్రామానికి చెందిన కౌలు రైతు కొలు గుమట్టి నాగేశ్వరరావు రాత్రివేళ హార్వెస్టర్‌తో పంటను కోయించారు. తుఫాను నేపథ్యంలో రాష్ట్రంలో పరిస్థితిని హోంమంత్రి అనిత ఆర్టీజీఎస్ కార్యాలయం నుంచి సమీక్షించారు. తదనుగుణంగా అధికారు లకు ఆమె ఆదేశాలు జారీ చేసారు. శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు,తిరుపతి,వైఎస్సార్ కడప, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. క్షేత్రస్థాయిలో ప్రజల్ని అప్రమత్తం చేయాలని,ప్రాణనష్టంలేకుండా చూడాలని చెప్పారు. దిత్వా తుఫాను దృష్ట్యా దక్షిణ కోస్తా,రాయలసీమ, జిల్లాల విద్యుత్‌శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశించారు. తుఫాను సన్నద్ధతపై టెలికాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో ఆయన సమీక్షించారు.

## దిత్వా ప్రభావంతో నీట మునిగిన ఇళ్లు

### భారీ వర్షాల సమయంలో వరద నీటిలోనే ఇరగాళమ్మ సంఘం

**నెల్లూరు అగ్రికల్చర్, డిసెంబరు 1, ప్రభాతవార్త :** ప్రభుత్వాలు ఎన్ని మారినా అభివృద్ధి పథకాలు పేదల దరి చేరకపోవడంతో వారి బ్రతుకుల్లో మార్పు రాని దయనీయ పరిస్థితులు నెలకొంటున్నాయి. నెల్లూరులోని ఇరుగాళమ్మ సంఘం ఇందుకు ఓ ఉదాహరణ. అక్కడ నివసించే వారంతా రెక్కాడితే గాని డొక్కాడని ప్రజానీకమే. తుఫాన్లు, భారీ వర్షాలు, వరదలు సంభవించిన సమయాల్లో వీరి ఇళ్లు నీట మునిగి, వీరంతా దయనీయ పరిస్థితుల్లో బతుకుతున్నారు. ప్రభుత్వాలు ఎన్ని పథకాలు ప్రవేశపెట్టినా వీరి ధరిచేరేది ఏ కొన్ని మాత్రమే. భారీ వర్షాల సమయాల్లో ఇరుగాలమ్మ సంఘం ఒడ్డు మార్జిన్ పక్కన నివాసం ఉంటున్న పేదల ఇళ్లన్నీ వరద నీటిలోనే ఉంటున్నాయి. ఇది పాలకులకు తెలిసి గత కొన్నేళ్లుగా జరుగుతున్నదే. ఇటీవల ఈ ఇళ్లన్నీ వరద ముంపుకు గురికాగా ప్రభుత్వం ఆక్రమణలను తొలగించి యంత్రాల సాయంతో ఓ సైడ్ కాలువను తవ్వింది. తాత్కాలికంగా చేపట్టే ఇలాంటి పనుల వల్ల వరద నీరు ఏ మాత్రం తగ్గకపోగా మరో మారు వీరి ఇళ్లన్నీ వర్షపు నీటిలో చిక్కుకున్నాయి. దీంతో ఇక్కడ నివాసం ఉంటున్న ప్రజలు ఎటు వెళ్లలేని పరిస్థితులు నెలకొంటున్నాయి. పాలకులు పునరా లోచించి ఈ ప్రాంతంలో ఇళ్లు వరద ముంపుకు గురికాకుండా శాశ్వత ప్రాతిపదికన సమస్యకు పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందని ప్రజలంతా కోరుతున్నారు.

## క్వాంటమ్ కంప్యూటింగ్ విధానం అమలుకు మార్గదర్శకాలు

**విజయవాడ,డిసెంబరు 1,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీక్వాంటమ్ కంప్యూటింగ్ విధానం అమలుకు మార్గదర్శకాలను ప్రభుత్వం విడుదల చేసింది.ఈ మేరకు సోమవారం అధికారికంగా సంబంధిత యంత్రాంగం ద్వారా ఒకఉత్తర్వును అందుబాటులోకి తీసుకుని వచ్చింది.ఈ పాలసీ 2025-30 మధ్య అయిదేళ్ళ పాటు అమలులో ఉంటుంది. అమరావతి క్వాంటమ్ వ్యాలీలో ఏర్పాటు చేసే సంస్థలకు మాత్రమే ఈ పాలసీ వర్తిస్తుందని ప్రభుత్వం ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. సంస్థలకు చెల్లించే ప్రోత్సాహకాలు సంస్థను గుర్తించేందుకు అనుసరించే నిబంధనలను ప్రభుత్వం ఉత్తర్వుల్లో కీలకంగా ప్రస్తావించింది. అందుకు అనుగుణంగా టైలర్ మేడ్ విధానంలో ప్రోత్సాహకాలు చెల్లించేందుకు అనుమతించనుంది.

## ఢిల్లీ భూగర్భ జలాల్లో యురేనియం

**న్యూఢిల్లీ, డిసెంబరు 1:** దేశ రాజధాని ఢిల్లీలో ప్రజల ఆరోగ్యానికి సంబంధించి తీవ్ర ఆందోళన కలిగించే విషయం వెలుగులోకి వచ్చింది. చాలా ఏళ్లుగా బోర్‌వెల్స్, ట్యూబ్‌వెల్స్ నీటిపై ఆధారపడి జీవిస్తున్న లక్షలాది మందికి తాజా నివేదిక దిగ్భ్రాంతి కలిగిస్తోంది. కేంద్ర భూగర్భ జల మండలి 2025 తాజాగా విడుదల చేసిన సర్వే నివేదిక ప్రకారం, ఢిల్లీలోని భూగర్భ జలాల్లో ప్రమాదకర స్థాయిలో యురేనియం ఉన్నట్లు తేలింది. సేకరించిన నమూనాలలో దాదాపు 13 నుంచి 15 శాతం నీటిలో యురేనియం పరిమితికి మించి ఉందని నివేదిక స్పష్టం చేసింది.



సోమవారం ఢిల్లీ చేరుకున్న మంత్రులకు స్వాగతం పలికిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, ఎంపీలు

## ఢిల్లీలో మంత్రులు లోకేష్, అనిత

### కేంద్ర మంత్రులు అమిత్ షా, శివరాజ్ సింగ్‌తో నేడు భేటీ

**విజయవాడ, డిసెంబరు 1 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రులు నారా లోకేశ్, వంగలపూడి అనిత ఢిల్లీకి చేరుకున్నారు. రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రిగా నారా లోకేశ్, హోంమంత్రిగా వంగలపూడి అనిత సోమవారం హస్తినకు వెళ్లారు. ఢిల్లీ విమానాశ్రయంలో వారికి కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, పలువురు ఎంపీలు, టీడీపీ నేతలు ఘనస్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో ఎంపీలు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సానా సతీష్, కేశినేని శివనాథ్, లావు కృష్ణదేవరాయలు, దగ్గుమళ్ల ప్రసాద్ రావు, పార్థసారథి, అప్పలనాయుడు, బస్తిపాటి నాగరాజు, భరత్, అంబికా లక్ష్మీ ...నారాయణ ఉన్నారు. వీరితో పాటు టీడీపీ సీనియర్ నేతలు కంభంపాటి రామ్మోహన్ రావు, కనకమేడల రవీంద్ర కుమార్ కూడా మంత్రులకు స్వాగతం పలికారు. ఈ పర్యటనలో భాగంగా మంత్రులు లోకేశ్, అనిత మంగళవారం కేంద్ర హోంమంత్రి అమిత్ షా, వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌లతో వేర్వేరుగా భేటీ కానున్నారు. ఇటీవల రాష్ట్రాన్ని అతలాకుతలం చేసిన ఖిమొంథాఖి తుఫాను వల్ల జరిగిన నష్టంపై రూపొందించిన సమగ్ర నివేదికను కేంద్ర మంత్రులకు అందించి, సహాయం కోరనున్నారు. తుపాను ప్రభావం, పంట నష్టం, పునరావాస చర్యలకు అవసరమైన నిధులపై వారు చర్చించనున్నారు.

## తొలిరోజే రగడ..రగడ

>> విపక్ష సభ్యులు ఓట్ చోర్, గద్దీ చోర్ అంటూ నినాదాలు చేస్తూ ప్లకార్డులు చేతబూని వెల్‌లోకి దూసుకెళ్లి సభా కార్యక్రమాలను అడ్డుకున్నారు. విపక్ష సభ్యుల ఆందోళనలపై స్పీకర్ ఓం బిర్లా అసహనం వ్యక్తం చేశారు. అన్ని అంశాలపై చర్చకు సిద్ధమేనని స్పష్టం చేశారు. "ప్రజలు మిమ్మల్ని పార్లమెంట్‌కు పంపింది.. నినాదాలు, ఆందోళనలు చేయడానికి కాదు. ప్రశ్నోత్తరాలకు విపక్షాలు సహకరించాలి" అని స్పీకర్ ఓం బిర్లా సూచించారు. ఈ మేరకు సభను 12 గంటలకు వాయిదా వేశారు. అనంతరం 12గంటలకు సభ ప్రారంభం కాగానే, విపక్ష సభ్యులు మళ్లీ ఆందోళనకు దిగారు. ఈ గందరగోళం మధ్యే కేంద్ర మంత్రులు గజేంద్రసింగ్ షెకావత్, అర్జున్ రామ్ మేఘ్వాల్, పంకజ్ చౌదరి, కీర్తివర్ధన్ సఇంగ్ తమతమ మంత్రిత్వ శాఖల తరపున పత్రాలు సమర్పించారు. అలాగే, రసాయనాలు, ఎరువులపై స్టాండింగ్ కమిటీ రెండు నివేదికలను లోక్‌సభకు సమర్పించింది. కేంద్ర మానవవనరుల శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ బెంగళూరు ఐఐఎస్‌సికు ఇద్దరు లోక్‌సభ సభ్యులను ఎన్నుకోవాలని కోరుతూ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. అలాగే, దివాలా మరియు దివాలా కోడ్ (సవరణ) బిల్లు, జాన్ విశ్వాస్ (నిబంధనల సవరణ) బిల్లును పరిశీలించే సెలెక్ట్ కమిటీలకు గడువు పొడిగించాలని మరో తీర్మానం ప్రవేశపెట్టగా, మూజువాణి ఓటుతో ఆమోదం పొందాయి. ఇదే సమయంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పలు బిల్లులను ప్రవేశపెట్టారు. 2025 సెంట్రల్ ఎక్సైజ్ సవరణ బిల్లు, మణిపూర్‌కు చెందిన జీఎస్టీ సవరణ బిల్లును సభలో ప్రవేశపెట్టారు. హెల్త్ సెక్యూర్టీ, నేషనల్ సెక్యూర్టీ సెస్ బిల్లును కూడా మంత్రి ప్రవేశపెట్టారు. సభ్యుల గందరగోళం మధ్యే ఆయా బిల్లులు మూజువాణి ఓటుతో ఆమోదం పొందినట్లు స్పీకర్ ఓం ప్రకాశ్ బిర్లా ప్రకటించారు. మరో వైపు సిర్‌పై చర్చ చేపట్టాలని విపక్షాలు డిమాండ్ చేశాయి. సభ జరుగుతున్న సమయంలో విపక్ష సభ్యులు నినాదాలు చేశారు. విపక్ష సభ్యుల ఆందోళన నేపథ్యంలో లోక్‌సభను మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేశారు. మళ్లీ సభ ప్రారంభమైనప్పటికి విపక్షాల ఆందోళనతో మంగళవారానికి ఉభయ సభలు వాయిదాపడ్డాయి. ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ రాజ్యసభ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించి, సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపి రాధాకృష్ణన్ రాజ్యసభలో విపక్ష నేత మల్లికార్జున ఖర్గే అభినందించారు. అదే సమయంలో మాజీ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ ఆకస్మిక రాజీనామా తర్వాత ఆయనకు వీడ్కోలు పలకలేకపోవడం పట్ల ప్రతిపక్షాల నిరాశను వ్యక్తం చేశారు.

## ఆ 5గురు ఎమ్మెల్సీలు విచారణకు హాజరు

>>సోమవారం శాసనమండలి చైర్మన్ వద్ద విచారణకు హాజరైన అనంతరం బయట విలేకరులతో మాట్లాడారు.నా వ్యాపారాలు రాజకీయ భవిష్యత్తు స్థానిక ప్రజల ఇబ్బందులు అవసరాలను తీర్చేందుకే పార్టీ మారినట్లు తెలిపారు.అందువలన నా రాజీనామా ఆమోదించాల్సిందిగా చైర్మన్‌కు వివరించినట్లు తెలిపారు.ప్రజల్లో విశ్వాసంలేని పార్టీలో కొనసాగలేనందున వైకాపాకురాజీనామా చేసినట్లు వివరించారు.

## నిన్న సిఎం ఇంటికి డికే.. నేడు డికే ఇంటికి సిఎం

**బెంగళూరు, డిసెంబరు 1:** కర్నాటకలో నాయకత్వ మార్పు ఊహాగానాలు కొనసాగుతూనే ఉన్నాయి. సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ రెండు వర్గాలు విడిపోయారు. అయితే, నేతలను మళ్లీ ఒకేతాటిపైకి తీసుకవచ్చేందుకు ప్రయత్నాలు సాగుతున్నాయి. ఇటీవల డీకే శివకుమార్ సీఎం నివాసానికి అల్పాహారం కోసం వెళ్లి ఈ అంశంపై చర్చించారు. తాజాగా డీకే ఇంటికి సీఎం సిద్ధరామయ్య నివాసానికి వెళ్లబోతున్నారు. మంగళవారం శివకుమార్ ఇంటికి వెళ్లనున్నారు. అయితే, తనకు ఇంకా అధికారిక ఆహ్వానం అందలేదని సీఎం తెలిపారు. శనివారం అల్పాహారం సందర్భంగా సీఎం, డిప్యూటీ సీఎం ఇద్దరూ భేటీ అయ్యారు. అనంతరం ఇద్దరు నేతలు కలిసి పార్టీ శ్రేణులకు ఐక్యతా సందేశం ఇచ్చారు. పార్టీ హైకమాండ్ నిర్ణయమే శిరోధ్యామని స్పష్టం చేశారు. సమాచారం మేరకు పార్టీ హైకమాండ్ సిద్ధరామయ్యను ప్రస్తుతానికి రాబోయే అసెంబ్లీ సమావేశాల వరకు సీఎంగా కొనసాగాలని సూచించింది. ఈ క్రమంలో సిద్ధరామయ్య మాట్లాడుతూ డీకే శివకుమార్ తనను మంగళవారం అల్పాహారానికి తన ఇంటికి రావాలని కోరారని ఇంకా అధికారిక ఆహ్వానం అందలేదన్నారు. ఆహ్వానిస్తే తాను ఖచ్చితంగా వెళ్తానని ఆయన నుంచి ఆహ్వానం వస్తుందని అనుకుంటున్నానన్నారు. సీఎం వ్యాఖ్యలపై డీకే శివకుమార్ స్పందిస్తూ ఇది తనకు సీఎంకు మధ్య ఉన్న విషయమని తాము అన్నదమ్ముల్లా కలిసి పని చేస్తామన్నారు. ఈ సందర్భంగా సీఎంకు తన ఇంటికి అల్పాహారానికి ఆహ్వానించారు. వాస్తవానికి కర్నాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు కావొస్తుంది. ఇద్దరు నేతలు చెరో రెండున్నరేళ్లు సీఎంగా పని చేసేందుకు ఒప్పందం జరిగిందని ప్రచారం జరుగుతున్నది. ప్రస్తుతం సిద్ధరామయ్య ప్రభుత్వం ఏర్పాటై రెండున్నరేళ్లు అవుతున్న సందర్భంలో నాయకత్వ మార్పు తథ్యమని ప్రచారం జరుగుతున్నది. ఇద్దరు నేతల భేటీ మధ్య సయోధ్య కుదిరిందని వివాదానికి తెర పడినట్లేనని భావిస్తున్నారు.

## సిఐడి నివేదికే కీలకం

>> స్వాధీనం చేసుకున్నారు. 35మందివరకు సాక్షులను, నిందితుడ్ని, కీలక అధికారులను విచారణ చేసి 150పేజీలుపైగా సమాచారం సేకరించి రికార్డుచేశారు. నిందితుడు సివి రవికుమార్ ఆయన సతీమణి రమ్యను విచారణ చేసి పలు ఆధారాలు రాబట్టారు.ఇంకా ఈ కేసులో వైసిపి ప్రభుత్వ హయాంలోని టిటిడి బోర్డు మాజీ ఛైర్మన్లు వైవిసుబ్బారెడ్డిని, భూమన కరుణాకర్‌రెడ్డిని, మాజీ ఇఒ ఏవి ధర్మారెడ్డితోబాటు మాజీ సివిఎస్ఒ నరసింహకిశోర్, మాజీ విజిఒ గిరిధర్, ఏవిఎస్ఒ పద్మనాభంను, అప్పటి తిరుమల సిఐలు జగన్మోహన్‌రెడ్డి, చంద్రశేఖర్, ఎస్ఐ లక్ష్మీరెడ్డిలను అప్పటి పరకామణి విధుల్లో ఉన్న టిటిడి అధికారులను వరుసగా 35మందిని విచారణ చేశారు. నిందితుడు రవికుమార్ భక్తులు సమర్పించిన కానుకల్లో అమెరికన్‌డాలర్లు 920 డాలర్లు విలువైనవి చోరీ చేస్తూ 2023 ఏప్రిల్‌లో పట్టుబడిన విషయం విదితమే. తదుపరి అతనిపై పోలీసు కేసు నమోదు చేయడం, పోలీసులు చట్టప్రకారం వ్యవహరించకుండా లోక్‌అదాలత్‌లో మధ్యవర్తిత్వంతో రాజీకుదుర్చుకోవడం చేశారు.అదే సంవత్సరంమేనెల 20వతేదీ ఛార్జిషీట్ ఫైల్ చేశారు. అంతేగాక ఈ చోరీకేసులో నిందితుడు రవికుమార్ నుండి 2023 జూన్‌లోనే అప్పటి టిటిడి బోర్డు పెద్దలు 14.43కోట్ల రూపాయలు విలువైన ఆస్తులను 07 గిఫ్ట్‌డీడ్‌లుగా శ్రీవేంకటేశ్వరస్వామికి స్వీకరించడం జరిగింది. ఈ వ్యవహారంలో చోరీ సొత్తు విలువ లక్షల్లో ఉంటే శ్రీవారికి కానుకగా 14కోట్ల రూపాయలు ఆస్తులు ఎందుకు స్వీకరించారనేది సిఐడి రాబట్టిన కీలక సమాచారం. అయితే ఈ కేసును అప్పటి టిటిడి ధర్మకర్తలమండలి పెద్దలు, కొందరు పోలీస్ అధికారులు మధ్యవర్తిత్వం జరిపి అదే సంవత్సరం సెప్టెంబర్ 9వతేదీ లోక్‌అదాలత్‌లో 582 కేసుగా విచారణ సాగింది.దీనివెనుక ఎంత మొత్తంలో ఎవరెవరు లబ్దిపొందారనేది ప్రధాన ఆరోపణలపై హైకోర్టు ఆదేశాలతో క్షేత్రస్థాయిలో దర్యాప్తు జరిగింది. నిందితుడుకు సంబంధించిన ఆస్తులు చెన్నై, బెంగుళూరు, హైదరాబాద్, తిరుపతి,విశాఖల్లో ఉన్నట్లు డాక్యుమెంట్లను, వాటిల్లో కొన్ని విక్రయించినట్లు విక్రయ రికార్డులను సిఐడి సేకరించింది. మరో కీలకంగా తిరుపతిలో రెండో అదనపు న్యాయస్థానం సిబ్బందిని సిఐడి అధికారులు ప్రశ్నించి కొంత కీలక విషయాలను సేకరించారు. సమగ్ర సమాచారంతో పరకామణిలో చోరీ కేసుపై సిఐడి చీఫ్ రవిశంకర్‌అయ్యన్నార్ బృందం నేడు హైకోర్టు ధర్మాసనం ప్రధాన న్యాయమూర్తికి సమర్పించనున్నారు. తదనంతరం న్యాయస్థానం ఎలాంటితీర్పు వెలువడిస్తుందనేది మాత్రం రాజకీయ వర్గాల్లో, టిటిడి వర్గాల్లో ఎడతెగని ఉత్కంఠ కలిగిస్తోంది.

## జోనల్ వ్యవస్థ ఏర్పాటు, అధికారుల నియామకం

**విజయవాడ,డిసెంబరు 1,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర పరిపాలనను విశాఖ,అమరావతి,రాయలసీమ పేరిట మూడు జోన్‌లుగా విభజించాలని నిర్ణయించిన విశాఖ జోన్‌లో 9,అమరావతి జోన్‌లో 8,రాయలసీమ జోన్‌లో 9 జిల్లాలు ఉండగా, ఈ ప్రణాళికలను నీతి ఆయోగ్,సింగపూర్ సంస్థల సూచనల ఆధారంగా రూపొందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో స్టీరింగ్ కమిటీ వ్యవహారాలను పర్యవేక్షించనుంది. ప్రతి జోన్‌కు సీనియర్ ఐఎఎస్ అధికారిని సీఈవోగా నియమించగా,విశాఖ జోన్‌కు యువరాజ్,అమరావతి జోన్‌కు ముఖేష కుమార్ మీనా, రాయలసీమ జోన్‌కు కృష్ణబాబు నియమితులయ్యారు. ఈ నిర్ణయాలకు సంబంధించిన అధికారిక ఉత్తర్వులు ఒకటి రెండు రోజుల్లో వెలువడనున్నాయి.

## నెల్లూరు తరలింపు

>> న్యాయాధికారి ఎదుట హాజరుపర్చారు. కస్టడీలో అడిగిన ప్రశ్నలు,నిందితుల సమాధానాలను పోలీసులు కోర్టులో సమర్పించారు. అనంతరం వారిని రిమాండ్‌కు తరలించాలని న్యాయాధికారి లెనిన్‌బాబు ఆదేశించారు. దీంతో వీరిని నెల్లూరు కేంద్ర కారాగారానికి తరలించారు. కస్టడీలో పోలీసులు జనార్ధనరావు, జగన్మోహనరావులతో ఆర్థిక,వ్యాపార,వ్యక్తిగత సంబంధాలపై ప్రశ్నలు అడిగారు. గతంలో వీరు కలిసున్న ఫొటోలను చూపించి వివరాలడిగినా జనార్ధన్‌రావు ఎవరో తెలియదని సమాధానమిచ్చారు. జోగి రాము,జనార్ధన్‌రావు మధ్య 18 కాల్స్ ఉన్నాయి. వీటి గురించి అడిగినా సరైన సమాధానం చెప్పలేదు. 2020లో జరిగిన యూపిఐ లావాదేవీలపై ప్రశ్నించినా తనకు గుర్తులేదని రాము జవాబిచ్చినట్లు సమాచారం. జోగి సోదరుల బ్యాంకు స్టేట్‌మెంట్లను వారి ముందు ఉంచి పెద్ద మొత్తంలో నగదు ఎవరు, ఎందుకు జమ చేశారని ప్రశ్నించినా తెలియదనే చెప్పారు. మీకు ఎందుకు ఇందత ఆదాయం వచ్చిందని అడిగినా సమాధానం లేదు.

**విజయవాడ జైలుకు మార్చండి: జోగి రమేష్ వినతి**

నెల్లూరునుంచి విజయవాడ జిల్లా జైలుకు మార్చాలని న్యాయాధికారిని జోగి రమేష్ కోరారు. స్టడీ అనంతరం న్యాయాధికారి ఎదుట హాజరుపర్చినప్పుడు జైలు మార్పు గురించి అడిగారు. దూరమైనందున బెజవాడకు మార్చాలని కోరారు. ఇక్కడ ఖాళీలు లేవని చెప్పి,నెల్లూరు కారాగారానికి తరలించాలని జడ్జి ఆదేశించారు.

## 3 రోజుల కస్టడీ

>> చేసి విజయవాడ తీసుకుని వచ్చారు. విజయవాడ కోర్టు అతని పక్షం రోజుల పాటు రిమాండ్‌కు ఆదేశించింది. ఈ కేసులో అతడిని పోలీసులు కస్టడీకి కోరారగా విజయవాడ కోర్టు అనుమతిని ఇచ్చింది.

## కోర్టులో లొంగుబాటు

>> న్యాయస్థానాల ద్వారా బెయిల్ ప్రయత్నించారు.ఆ దిశలో ఫలితం దక్కకపోవడంతో చివరకు కోర్టుకు లొంగిపోయారు.ఈ కేసులో కొంతకాలం వల్లభనేని వంశీ విజయవాడ జైలులో రిమాండ్ ఖైదీగాఉన్నారు.ఆయన అనంతరం బెయిల్‌పై బయటకు వచ్చారు. ఈ క్రమంలో ఆయన అనుచరులు కోర్టులో లొంగిపోయారు.

## వారం - వర్జ్యం

02-12-2025, మంగళవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయణం
శరద్ ఋతువు, శుక్లపక్షం
ద్వాదశి మ.3.53
అశ్వని రా.8.47, అనూరాధ కార్తె
వర్జ్యం : తె.5.15-6.40
దు.ఉ.8.36-9.21,
2) రా.10.30-10.46
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం:** ముఖ్యమైన కార్యక్రమాలు నెమ్మదిగా పూర్తికాగలవు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది.ఆరోగ్యం పట్ల జాగ్రత్త అవసరం.

**వృషభం:** స్థిరాస్తి వివాదాలు, కోర్టుకేసులు పరిష్కార దశకు చేరుకుంటాయి. ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు.

**మిథునం:** ఓర్పు, నేర్పులతో ముఖ్య వ్యవహారాలు సానుకూల పరచుకునే యత్నాలు చేస్తారు. ఉద్యోగులకు బదిలీలు. బంధువుల కలయిక.

**కర్కాటకం :** వ్యాపారాలలో స్వల్ప మార్పులు ఉంటాయి. స్పెక్యులేషన్‌కు దూరంగా వుండండి. వాహన సౌఖ్యం.

**సింహం:** మీ మనస్సులోని మాటను ఇతరులకు తెలియనివ్వకుండా జాగ్రత్త పడతారు. నూతన పరిచయాలు కల్గుతాయి.

**కన్య :** ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. సన్నిహితులకు మీ వంతు సహాయాన్ని అందిస్తారు. అనుకున్న మొండి పనులలో చలనం ఏర్పడుతుంది.

**తుల:** బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. సంబంధ బాంధవ్యాలు మెరుగు పడతాయి. విలువైన వస్తువులు కొనుగోలుచేస్తారు.

**వృశ్చికం:** జీవిత భాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. వివాహ యత్నాలు ముమ్మరం చేస్తారు.

**ధనుస్సు:** దూరప్రాంతాల నుండి కీలక సమాచారం అందుకుంటారు. స్థిరాస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు.కాంట్రాక్టులు దక్కించుకుంటారు.

**మకరం:** పలుకుబడి కలిగిన వ్యక్తులను కలుసుకుంటారు. షేర్లు, భూముల క్రయ విక్రయాలు ప్రోత్సాహకరంగా వుంటాయి.

**కుంభం:** ప్రజా సంబంధాలు అధికంగా కలిగినటువంటి వ్యాపారస్థులకు అనుకూలంగా వుంటుంది.ధనలాభం కల్గుతుంది.

**మీనం:** మీ ఆత్మగౌరవానికి మచ్చ తేవడానికి ప్రత్యర్థులు చేసే ప్రయత్నాలు ఫలించవు. దూర ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

2-12Pg3exHMNWJQE 3_2-12Pg3exHMNWJQE.qxd 01/Dec/25 11:01 PM Page 1



## విధుల్లోకి ఎఆర్ కానిస్టేబుల్ ప్రకాశం ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

**విజయవాడ,నవంబరు 25,ప్రభాతవార్తప్రతి నిధి:** గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగం కోల్పోయిన ఏఆర్ కానిస్టేబుల్ ప్రకాశ్‌ను ప్రభుత్వం తిరిగి ఉద్యోగంలోకి తీసుకోవాలని ఆదేశించింది. ఈ మేరకు సోమవారం డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా ఉత్తర్వులు జారీ చేసారు. గతంలో రాష్ట్ర పోలీసులకు రావాల్సిన బకాయిలపై ఏఆర్ కానిస్టేబుల్ ప్రకాశ్ ధర్నా చేసారు. దీంతో ఆయన క్రమశిక్షణను ఉల్లంఘించారనే అభియోగంపై ప్రభుత్వం ఉద్యోగం నుంచి తొలిగించింది. ఆయన సంజాయిషీని సైతం అప్పటి ప్రభుత్వం స్పందించలేదనే అభియోగాలున్నాయి,. ఈ క్రమంలో తనకు తిరిగి విధుల్లో చేరేందుకు వీలు కల్పించాలని కూటమి ప్రభుత్వాన్ని అభ్యర్థిం చారు. దాంతో సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు డీజీపీ విచారణ జరిపి, ఆయనకు ఉద్యోగ విధుల్లో చేరాలని ఆదేశించింది. తనకు తిరిగి విధుల్లో చేరేందుకు అవకాశం కల్పించిన సీఎం చంద్రబాబు, డీజీపీలకు ప్రకాశ్ ధన్యవాదాలు తెలిపారు.




## తిరుపతిలో హోటల్‌కు మళ్లీ బాంబు బెదరింపు

**తిరుపతి,డిసెంబర్ 1ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి కపిలతీర్థం కూడలికి సమీపంలోని ఓ హోటల్‌కు ఆర్‌డిఎక్స్‌తో పేల్చేస్తామంటూ బాంబుబెదిరింపు ఈ మెయిల్ రావడంతో పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. ఈ మెయిల్‌ద్వారా గుర్తు తెలియని వ్యక్తులు హోటల్‌రాజ్‌పార్క్‌లో బాంబు పెట్టామనే బెదిరింపు రావడంతో సోమవారం ఉదయం తీవ్ర కలకలం సృష్టించింది. తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, అదనపు ఎస్పీలు రవిమనోహరచారి ఆదేశాలతో సిఐ, ఎస్‌ఐలు, బాంబునిర్వీర్యం తనిఖీ సిబ్బంది వెంటనే రంగంలోకి దిగారు. ఆ హోటల్‌ను నిశితంగా తనిఖీ చేశారు. బాంబుస్క్వాడ్ బృందాలతో విస్తృతంగా తనిఖీలు చేసి ఉత్తుత్తేగా తేల్చారు. తిరుపతిలో పోలీసులు అన్ని రకాల ముందు జాగ్రత్తచర్యలు తీసుకుంటున్నా ఈ బాంబు బెదిరింపులతో మరింతగా అప్రమత్తమయ్యారు.

## క్వాంటమ్ విప్లవంలో రాష్ట్రంలో 50 వేల మందికి అద్భుత అవకాశం!

**విజయవాడ,డిసెంబరు 1, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రాన్ని క్వాంటమ్ టాలెంట్ హబ్‌గా తీర్చిదిద్దాలనే బృహత్తర లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏకంగా 50వేల మందికి కంప్యూటింగ్ టెక్నాలజీపై శిక్షణ ఇవ్వడానికి సిద్ధమైంది. 'అమరావతి క్వాంటమ్ మిషన్‌లో భాగంగా చేపట్టిన ఈ కార్యక్రమం డిసెంబరు 8న ప్రారంభం కానుంది. ఈ శిక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం అమెరికాకు చెందిన వైజర్ మరియు హైదరాబాద్ లోని కూ ్యబిటెక్ స్మార్ట్ సొల్యూషన్స్ వంటి అంతర్జాతీయ సంస్థలతో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ కోర్సులు రాబోయే నాలుగేళ్ళపాటు కొనసాగుతాయి. ఈ కార్యక్రమం ముఖ్యంగా ఇంజనీరింగ్ విద్యార్థులు, డిగ్రీలో గణితం, భౌతికశాస్త్రం, కంప్యూటర్ సైన్స్ చదువుతున్నారు. అలాగే ఉద్యోగులు అథ్యాపకులను లక్ష్యంగా చేసుకుంది. కోర్సు పూర్తిగా ఆన్‌లైన్ ద్వారా జరుగుతుంది. ఈ శిక్షణ కార్యక్రమం రెండు ప్రధాన దశల్లో (ఫేజ్-1, ఫేజ్-2) నిర్వహించబడు తుంది. 'ఫేజ్-1(ఫౌండేషన్ కోర్సు) ఇది నాలుగు వారాల ప్రాథమిక శిక్షణ,ఏపీ విద్యార్థులకు ఫీజు కేవలంరూ.500 మాత్రమే. ఇతర రాష్ట్రాల వారికి ఉద్యోగులకు వేర్వేరు ఫీజులు నిర్ణయించారు. ఇందులో క్వాంటమ్ కంప్యూటింగ్ ప్రాథమిక అంశాలు,వివిధ రంగాలలో దాని అను వర్తనాలపై అవగాహన కల్పిస్తారు. 'ఫేజ్-2(అడ్వాన్స్‌డ్ కోర్సు) ఫేజ్-1లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన 3,000 మందికి ఈ ఆరు వారాల అడ్వాన్స్‌డ్ కోర్సులో పూర్తిగా ఉచితంగా శిక్షణ ఇస్తారు. ఈ దశలో అడ్వాన్స్‌డ్ అల్గారిథమ్స్ రూపొందిచడంపై దృష్టి సారిస్తారు.

# తాళ్ల వలసలో డయేరియా కేసుల నమోదుపై సిఎం చంద్రబాబు ఆరా



### వృద్ధుని మరణానికి కిడ్నీ సమస్యతో పాటు మల్టీ ఆర్గాన్ ఫెయిల్యూర్ కారణమని తెలిపిన వైద్యారోగ్య శాఖ

**విజయవాడ, డిసెంబర్ 1, ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం తాళ్లవలస గ్రామంలో డయేరియా కేసులు నమోదు కావడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆరా తీశారు. ఈ మేరకు గ్రామంలోని పరిస్థితిని సీఎంకు వైద్యారోగ్య శాఖ అధికారులు వివరించారు. తాళ్లవలస గ్రామంలో శనివారం రాత్రి, ఆదివారం ఉదయం వరకు ఆరుగురు వ్యక్తులు అస్వస్థతకు గురవగా వారిని టెక్కలి ఆసుపత్రికి తరలించామని చెప్పారు. సోమవారం నాడు మరో ముగ్గురు ఆసుపత్రిలో చేరారని అధికారులు సీఎంకు వివరించారు. బాధితులంతా వేర్వేరు కుటుంబాలకు చెందినవారని, ప్రస్తుతం ఆసుపత్రిలో ఐదుగురు చికిత్స పొందుతూ కోలుకుంటున్నారని, ముగ్గురు డిశ్చార్జ్ అయ్యారని తెలిపారు. అయితే చిన్నారావు (70) అనే వృద్ధుడు చికిత్స పొందుతూ ఆదివారం మరణించారని తెలిపారు. చిన్నారావు మృతికి డయేరియా కారణం కాదని వైద్యారోగ్య శాఖ అధికారులు చెప్పారు. చిన్నారావు మూత్రపిండాల వ్యాధితో బాధపడేవారని... మల్టీ ఆర్గాన్ డిస్ ఫంక్షన్ వల్ల గుండెపోటు వచ్చి మృతి చెందారని వైద్యులు నిర్ధారించినట్లు అధికారులు సీఎంకు తెలిపారు. గ్రామంలో ఉన్న ఒక బావి ద్వారా 5 పబ్లిక్ కుళాయిలకు నీటి సరఫరా అవుతోందని... అలాగే మరో 2 చేతి పంపుల నీరు సరఫరా అవుతోందని వివరించారు. ఈ నీటిని ళిజూళీ ద్వారా పరీక్షించగా, ఎక్కడా కలుషితం లేదని, నీరు తాగడానికి సురక్షితమేనని తేలిందని అధికారులు చెప్పారు. అయినా ముందు జాగ్రత్త చర్యగా బావి నుంచి నీటి సరఫరాను నిలిపివేశామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ప్రస్తుతం ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. జిల్లా పంచాయతీ ఆఫీసర్, శీని (ళిజూళీ) క్షేత్రస్థాయిలోనే ఉండి పారిశుధ్యం, నీటి సరఫరాను పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. డయేరియా ప్రబలడానికి గల అసలు కారణాన్ని కనుగొనేందుకు డిప్యూటీ దీలీబీవీ, ఎపిడెమియాలజిస్ట్ గ్రామంలోనే ఉండి పరిశీలిస్తున్నారని అధికారులు తెలిపారు. వైద్య బృందాలు ఇంటింటికీ వెళ్లి పరీక్షలు నిర్వహిస్తున్నాయని అధికారులు తమ నివేదికలో పేర్కొన్నారు. తాళ్లవలస గ్రామస్థులు ఎందుకు అనారోగ్యం పాలవుతున్నారో గుర్తించాలని సీఎం ఆదేశించారు. గ్రామస్థులకు సరఫరా అయ్యే నీటిలో ఎక్కడైనా మలినాలు కలుస్తున్నాయా...? లేక ఇతర కారణాలా? అనేది విశ్లేషించాలని సూచించారు. గ్రామస్థులందరికీ సురక్షితమైన మంచి నీరు అందించేలా చర్యలు తీసుకోవడంతో పాటు సమీప గ్రామాలపైనా దృష్టి సారించాలన్నారు.

# టిడిపి కేంద్ర కార్యాలయంలో మంత్రి లోకేష్ 76వ రోజు ప్రజాదర్బార్

### ప్రజలు, కార్యకర్తల నుంచి వినతులు స్వీకరించిన మంత్రి, సమస్యలు పరిష్కరించి అండగా ఉంటామని భరోసా



**విజయవాడ, డిసెంబరు 1 ప్రభాతవార్త ప్రతినిధి:** గుంటూరు జిల్లా మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ 76వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. మంత్రి నారా లోకేష్‌ను స్వయంగా కలిసి సమస్యలు విన్నవించేందుకు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు, పార్టీ కార్యకర్తలు తరలివచ్చారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించిన మంత్రి లోకేష్.. వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వినతులు స్వీకరించారు .వాయిద్య కళాకారుల పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టండిదేవాదాయ శాఖ కింద రాష్ట్రవ్యాప్తంగా వివిధ దేవాలయాల్లో ఖాళీగా ఉన్న నాదస్వరం, డోలు, శృతి, తాళం వాయిద్య కళాకారుల పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలని అఖిల భారత నాయిబ్రాహ్మణ హక్కుల పరిరక్షణ సేవ, సంక్షేమ, జాతి ప్రక్షాళన సమితి ప్రతినిధులు మంత్రి నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. వివిధ దేవాలయాల్లో సంప్రదాయ నిత్య కైంకర్య సేవలు, పూజల కోసం.. నాదస్వరం, డోలు, శృతి, తాళం నేర్చుకుని, వివిధ కోర్సుల్లో ఉత్తీర్ణులై, డిప్లమో అర్హత కలిగిన పూర్వ విద్యార్థులకు ఆయా పోస్టుల్లో అవకాశం కల్పించడంతో పాటు వయస్సు సడలింపు ఇవ్వాలని కోరారు. గత 70 ఏళ్లుగా బంజరు భూముల్లో నివాసం ఉంటున్న తమకు ఇంటి పట్టాలు మంజూరు చేసి అండగా నిలవాలని ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం విస్సన్నపేటకు చెందిన గ్రామస్థులు మంత్రి నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. అన్నమయ్య జిల్లా ముదివేడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ముంపు గ్రామమైన కోటావూరులో 60 కుటుంబాలు భూములు, ఇళ్లు కోల్పోయాయని.. బాధితుల సమస్యలు పరిష్కరించడంతో పాటు త్వరతగతిన నష్టపరిహార నిధులు మంజూరుకు చర్యలు తీసుకోవాలని ముంపు గ్రామ రైతులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విన్నవించారు. గత టీడీపీ సానుభూతిపరుడిననే కక్షతో వైసీపీ పాలనలో తనపైన, తన కుటుంబంపైన 42 అక్రమ కేసులు నమోదు చేసి ఇబ్బందులకు గురిచేశారని, విచారించి తగిన న్యాయం చేయాలని చిత్తూరు జిల్లా రామకుప్పం మండలం గోవిందపల్లికి చెందిన మహాదేవి జయశంకర్ మంత్రి నారా లోకేష్‌ను కలిసి కోరారు. ఆయా విజ్ఞప్తులను పరిశీలించి చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ భరోసాఇచ్చారు.

## డిజిటల్ అరెస్ట్ పేరుతో 48 లక్షలు దోచుకున్న ముగ్గురు అరెస్ట్

### రూ. 39 లక్షలు, 25 ఎటిఎం కార్డులు స్వాధీనం

**మదనపల్లె క్రైమ్, డిసెంబర్ 1 ప్రభాతవార్త.** మదనపల్లి కేంద్రంగా "డిజిటల్ అరెస్ట్" పేరుతో మోసాలకు పాల్పడుతున్న అంతర్జాతీయ సైబర్ నేర ముఠాను మదనపల్లి 1టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితులైన పఠాన్ ఇంతియాజ్ ఖాన్, షేక్ అమీన్, షేక్ హర్షద్ లను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి సోమవారం రాయచోటిలో మీడియాకు వెల్లడించారు. పి కథనం మేరకు వివరాలు ఎలా ఉన్నాయి. మదనపల్లెకు చెందిన 75 ఏళ్ల రిటైర్డ్ మేల్ నర్సు రేపురి బెంజిమెన్‌ను లక్ష ్యంగా చేసుకున్న నిందితులు, సీబీఐ,ఈడీ అధికారుల మంటూ బెదిరించారు, మీ మీద కేసు ఉంది అంటూ బెంజిమెన్‌ను ఫోన్ ద్వారా భయపెట్టారు. డిజిటల్ అరెస్ట్ పేరుతో వీడియో కాల్‌లో ఉంచి మీ పాన్ కార్డు ద్వారా అకౌంట్ ఓపెన్ చేసిన ఓ ముఠా 48 లక్షల రూపాయలు మోసం చేశారని దీనికి మీరే బాధ్యత వహించాల్సి ఉంటుందంటూ బెదిరించారు. వెంటనే అమోంటు పంపకపోతే పక్కనే ఉన్న మా పోలీసులు నిన్ను అరెస్ట్ చేస్తారంటూ భయపెట్టి రూ.48 లక్షలు బదిలీ చేయించుకున్నారు. అనంతరం మోసపోయానని తెలుసుకున్న బెంజిమెన్ మదనపల్లె ఒకటో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన వన్ టౌన్ పోలీసులు దర్యాప్తులో భాగంగా రాయచోటిలో జరిగిన ప్రత్యేక ఆపరేషన్‌లో నిందితులు పటాన్ ఇంథియాజ్ ఖాన్, షేక్ అమీన్, షేక్ అర్షాద్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ.32 లక్షల నగదు, 25 ఏటీఎం కార్డులు, మొబైళ్లు, సిమ్ కార్డులు స్వాధీనం చేసుకోగా, ఖాతాల్లో ఉన్న రూ.7.65 లక్షలను ఫ్రీజ్ చేశారు. ఈ ముఠా కాంబోడియా కువైట్ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. సాంకేతిక ఆధారాలతో ఈ ఆపరేషన్‌ను విజయవంతం చేసిన డీఎస్పీ మహేంద్ర, సీఐ మహమ్మద్ రఫీ, సైబర్ సెల్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు.ప్రజలకు ఎస్పీ హెచ్చరిడిజిటల్ అరెస్ట్ అంటూ చట్టంలో ఇక్కడ లేదని జిల్లా ఎస్పీ సూచించారు. ఎవరూ వీడియో కాల్ ద్వారా అరెస్ట్ చేయటం, ఆన్‌లైన్‌లో డబ్బులు అడగటం ఉండదన్నారు. ముఖ్యంగా రిటైర్డ్ ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలన్నారు. అనుమానం వచ్చిన వెంటనే 1930 కు కాల్ చేయాలని ఎస్పీ ధీరజ్ కునుబిల్లి సూచించారు.



## కైలాసగిరిపై గ్లాస్ బ్రిడ్జి ప్రారంభోత్సవం

**భారత్‌లో అతిపెద్ద క్యాంటీ లివర్ గ్లాస్ బ్రిడ్జి**

**విశాఖపట్నం, డిసెంబర్ 1 ప్రభాతవా వార్త:** వేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖ నగరానికి సందర్శకులు రాక మరింత పెరగడంతో సరికొత్త హంగులతో నగర స్వాగతం పలుకుతుంది. దీనిలో భాగంగా కైలాసగిరి కొండపై నూతనంగా ఏర్పాటు చేసిన 50 మీటర్ల పొడవు కలిగిన క్యాంటీ లివర్ గ్లాస్ బ్రిడ్జ్ ను విఎంఆర్డిఏ ఛైర్మన్ ప్రణవ్ గోపాల్ తో పాటు విశాఖ ఎంపీ శ్రీ భరత్, మేయర్ పీలా శ్రీనివాసరావు, స్థానిక ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు తదితరుల చేతుల మీదుగా సోమవారం ఉదయం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ విశాఖను పర్యాటక రాజధానిగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అందమైన విశాఖలో కైలాసగిరి ప్రాంతం సందర్శకులకు ఎంతో కనువిందు చేసే ముఖ్యమైన ప్రదేశమని, ఈ కైలాసగిరి అందాలను రెట్టింపు చేసేలా సుమారు ఏడు కోట్ల రూపాయలతో సముద్రమట్టానికి సుమారు 1020 అడుగుల ఎత్తులో గ్లాస్ బ్రిడ్జ్ నిర్మించడం జరిగిందన్నారు. గాలిలో తేలియాడే అనుభూతినిచ్చే ఈ గ్లాస్ బ్రిడ్జి నుంచి చూస్తే విశాఖ సాగర తీర అందాలు అందరినీ మైమరిపిస్తాయని వ్యాఖ్యానించారు.

# ఆంధ్రలో ప్రపంచంలోనే మెరుగైన పెన్షన్ పథకం

### - తిరుపతిలో పింఛన్‌ల పంపిణీలో మంత్రి అనగాని



**తిరుపతి,డిసెంబర్ 1ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో పలురకాలుగా లబ్ధిదారులకు అమలుచేస్తున్న ఫెన్షన్ పథకం ప్రపంచంలోనే మెరుగైన సంక్షేమంగా రాష్ట్రరెవెన్యూ,రిజిస్ట్రేషన్ శాఖల,తిరుపతి జిల్లా ఇన్‌చార్జిమంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. ప్రతి పేదకుటుంబానికి నేరుగా వారి ఇంటికివెళ్ళి స్వయంగా ఫెన్షన్ అందిస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్అని ,దేశంలోనే ఆదర్శప్రాయమైన పథకంగా కూటమిప్రభుత్వం నిలిచిందన్నారు. మొదటితేదీన సోమవారం తిరుపతిలో పలురకాల లబ్ధిదారులకు ఫెన్షన్‌లను అందించేందుకు తిరుపతికి వచ్చిన మంత్రి అనగాని సత్యప్రసాద్ రాష్ట్ర పచ్చదనం సుందరీకరణ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ సుగుణమ్మ, ఎమ్మెల్యే శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ డాక్టర్ సలిజామల వెంకటేశ్వర్లు, నగరపాలక కమిషనర్ మౌర్య, ట్రైనీ కలెక్టర్ సందీప్‌రఘువాన్షీ, టిడిపి రాష్ట్రకార్యదర్శి వి.పుష్పావతియాదవ్, కూటమిపార్టీల నేతలతోకలసి కార్పొరేషన్ పరిధిలోని 48,49వార్డుల్లో ఎన్టీఆర్ భరోసా భద్రత పెన్షన్ల పంపిణీ చేశారు. ప్రతి ఇంటికి వెళ్లి లబ్ధిదారులకు నిబద్ధతతో ఫెన్షన్ అందించడం పనితీరుకు నిదర్శనమన్నారు. దివ్యాంగులకు ఆరువేలరూపాయలు, డలయాసిస్ రోగులకు 10వేల రూపాయలు , పూర్తిగా మంచానికి పరిమితమైనవారికి 15వేల రూపాయలు ఫెన్షన్ అందించడం ప్రభుత్వ చారిత్రాత్మక నిర్ణయమన్నారు. తిరుపతిజిల్లాలో ఒకనెలకు 2.62లక్షలమంది లబ్ధిదారులకు 113 కోట్ల రూపాయలు ఫెన్షన్ అందిస్తున్నామని తెలిపారు.

## టిటిడిలో సర్వర్లు డౌన్! పనిచేయని ఆన్‌లైన్ టిక్కెట్ల లావాదేవీల కౌంటర్లు

**- ఆఫ్‌లైన్‌లో టిక్కెట్లు జారీ**

**తిరుమల, డిసెంబర్ 1ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడిలో ఒక్కసారిగా సర్వర్లు డౌన్ కావడంతో సేవాటిక్కెట్లు జారీ కౌంటర్ల వద్ద సేవలూ ఆగిపోయాయి. దీంతో తిరుమలలోనిఎంబిసి ప్రాంతంలోని కౌంటర్‌ల వద్ద భక్తులుబారులుతీరారు. సోమవారం సాయంత్రం నుండి ఈ సమస్య తలెత్తింది, సిఫార్సు లేఖలపై విఐపి బ్రేక్ దర్శనాలు,ఆర్జితసేవల టిక్కెట్లను ఎంబిసి ప్రాంతంలోని కౌంటర్ల వద్దనుండి భక్తులు పొందాల్సి ఉంటుంది. ఇక్కడ ఆన్‌లైన్‌లో లావాదేవీలు భక్తులు చేసి టిక్కెట్లు అందుకోవాలి.అయితే సోమవారం రాత్రి సర్వర్లు మొరాయించడంతో సేవాటిక్కెట్లకు లావాదేవీలు చేయడానికి ఆటంకం కలిగింది, రాత్రి 10గంటల వరకు సమస్య అలాగే ఎదురైంది. దీంతో పై అధికారుల ఆదేశాల మేరకు ఎంబిసి సిబ్బంది ఆఫ్‌లైన్‌లో టిక్కెట్లు జారీచేయాల్సి వచ్చింది. దీంతో కొంతసమయం భక్తులు అసహనానికి గురయ్యారు.

## నాదనీరాజనంపై 700శ్లోకాలు గీతా పారాయణం



**తిరుమల,డిసెంబర్ 1ప్రభాతవార్తప్రతినిధి:** గీతా జయంతిసందర్భంగా తిరుమలలోని శ్రీవారి ఆలయం ఎదురుగా సోమవారం గీతా పారాయణం చేశారు. ధర్మగిరి వేదవిజ్ఞానపీఠం ఆధ్వర్యంలో 50మంది వేదపండితులు భగవద్గీతలోని 18 అధ్యాయాలలో 700శ్లోకాలను పారా యణం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ కుప్పా శివసుబ్రమణ్యఅవధాని ఆధ్వర్యంలో జరిగింది.

# తిరుమల సమాచారం

## శ్రీరంగనాథస్వామికి టిటిడి పట్టువస్త్రాలు



**తిరుమల,డిసెంబర్ 1ప్రభాత వార్తప్రతినిధి:** తమిళనాడు లోని ప్రముఖ వైష్ణవక్షేత్రం శ్రీరంగం రంగనాథస్వామికి సోమవారం టిటిడి తరపున ఛైర్మన్ బిఆర్ నాయుడు దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఉదయం ముందుకు ఆలయం వద్దకు చేరుకున్న ఛైర్మన్ నాయుడు దంపతులకు శ్రీరంగం ఆలయ సంయుక్త కమిషనర్ పి.శివరామన్, ప్రధానార్చకుడు సుందరభట్టర్ సంప్రదాయంగా స్వాగతం పలికారు. స్వామివారి పట్టువస్త్రాలను తలపై పెట్టుకుని ఊరేగింపుగా వెళ్ళి స్వామివారికి సమర్పించారు. దర్శనానంతరం ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. 2006వ సంవత్సరం నుండి శ్రీరంగం ఆలయానికి కైశిక ఏకాదశిని పురస్కరించుకుని టిటిడి పట్టువస్త్రాలు స మర్పిస్తోంది. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యుడు నరేశ్‌కుమార్, తిరుమల ఆలయ పారుపత్తేదార్ హిమత్‌గిరి, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## శ్రీవారి ఆశీస్సులతో తెలుగు ప్రజలు సంతోషంగా ఉండాలి



**తిరుమల,డిసెంబర్ 1ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో రెండు తెలుగురాష్ట్రాల ప్రజలు సంతోషంగా ఉండాలని పలువురు ప్రముఖులు ఆకాంక్షించారు. సోమవారం ఉదయం తెలంగాణ ఎంఎల్‌సి పి.మహేందర్‌రెడ్డి, సినీ హాస్యనటుడు గౌతంరాజు, సినీనటుడు కౌశల్‌మండా కుటుంబంతో కలసి ఉదయం శ్రీవారిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఎడతెరిపిలేని జడివాన..



**తిరుమల,డిసెంబర్ 1ప్రభాతవార్తప్రతినిధి:** దిత్వా తుఫాన్ ప్రభావంతో కలియుగ వైకుంఠం తిరుమలలో సోమవారం వేకువజామున నుండి జడివాన బలంగా కురుస్తోంది. వరుణదేవుడు తిరుమలపై కరుణిస్తున్నాడు. గత రెండురోజులుగా బలమైన తుంపరజల్లులతో పలకరిస్తున్నాడు. ఉదయం కొంతసమయం జోరువానకురిసింది. మళ్ళీ ఎడతెరపి లేకుండా జడివాన కురుస్తోంది. జల్లుల జడివానతో తిరుమల ఆలయం ముందు, మాఢవీధులు వర్షపునీరు చేరింది.కురుస్తున్న వర్షాలతో తిరుమల పూర్తిగా వాతావరణం మారిపోయింది. ఆలయంలోనికి వెళ్ళే భక్తులు వర్షానికి తడుస్తూ స్వామివారి దర్శనానికి చేరుకోవాల్సి వస్తోంది. ఆలయం నుండి వెలుపలకు వచ్చిన భక్తులు తడిసి ముద్దయ్యారు. గదులకు చేరుకోవడానికి ఇబ్బందులు పడ్డారు. కురుస్తున్న వర్షాలతో వాతావరణం పూర్తిగా మారిపోయి చల్లటిగాలులు వీస్తున్నాయి.భక్తులు ఉదయం నుండేగదుల నుండి బయటకు రావాలంటే తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సి వస్తోంది.కురుస్తున్న వర్షాలకుతిరుమలలోని ఐదు జలాశయాలు పూర్తిగా నిండిపోయాయి. వర్షపునీటితో మరో ఏడాదివరకు తాగునీటి సమస్య లేదని టిటిడి అధికారులు సమాచారం.

## టిటిడి పరిధిలోని ప్రతి ఆలయంపై ప్రామాణిక ఆపరేటింగ్ విధానం

### - పట్టణాభివృద్ధి విభాగాన్ని పటిష్టం చేయాలి : టిటిడి ఇఒ ఎకెసింఘాల్



**తిరుమల, డిసెంబర్ 1ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి పరిధిలో చేరిన ప్రతి ఆలయంపై ప్రామాణిక ఆపరేటింగ్ విధానాన్ని (ఎస్‌ఓపి)రూపొందించాలని టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్ సూచించారు. వచ్చే సమావేశానికి నివేదికలు సిద్ధం చేయాలన్నారు. టిటిడి లోని పట్టణాభివృద్ధి విభాగాన్ని పటిష్టం చేసేందుకు వీలుగా తగినంతమంది సిబ్బందితో కార్యాచరణ సిద్ధంచేయాలని సిఇ సత్యనారాయణను ఆదేశించారు. అమరావతి వెంకటపాళెంలోని టిటిడి శ్రీవారి ఆలయ విస్తరణ పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, 25 ఎకరాలలో ఇదివరకే ఉన్న ఆలయంతోబాటు ఇకపై నిర్మించనున్న కల్యాణకట్ట, అర్చకులు, సిబ్బంది నివాసగృహాలు,ప్రాకారం, గోపురాలు, పుష్కరిణి తదితర నిర్మాణాలపై కార్యాచరణ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. సోమవారం టిటిడి పరిపాలన భవనంలో టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్‌ఒ కెవి మురళీకృష్ణ, ఎఫ్ఎసిఎఒ బాలాజీ, సిఇ సత్యనారాయణ, సిపిఆర్‌ఒ డాక్టర్ తలారి రవి,డిఎఫ్ఒ ఫణికుమార్‌నాయుడుతో ఇఒ సింఘాల్ సమీక్షించారు. తిరుమల తరహాలో టిటిడిలోని అన్ని ఆలయాల్లో భక్తులకు అన్నప్రసాదాలను రుచికరంగా, శుచిగా నాణ్యతతో అందించాలని ఇఒ ఆదేశించారు. అన్ని ఆలయాల్లో అన్నప్రసాదాల పంపిణీకీ, అన్నప్రసాదాల తయారీకి పోటు సిబ్బందికి శిక్షణనివ్వాలన్నారు. ఈ విధానం పటిష్టంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలన్నారు. టిటిడిలో ఇంకా అన్యమతస్తులు ఉంటే వారిని గుర్తించి తదుపరి చర్యకు నివేదిక తయారుచేయాలన్నారు. దేశవ్యాప్తంగా టిటిడి పరిధిలో చేరిన చారిత్రక ఆలయాలకు,ఇతర ఆలయాలకు ఏపి ఆలయాలకు వేదపారాయణదారులను నియమించాలి, ఎంతమంది అర్చకులను నియమించాలనే అంశంపై సమగ్ర నివేదిక రూపొందించాలని ఆదేశించారు. పోటువర్కర్ల స్థానంలో ముఖ్యపాచిక,పాచిక పేర్లను మార్చాలని టిటిడి బోర్డులో నిర్ణయించిన మేరకు దేవాదాయశాఖ అధికారులతో మాట్లాడి వేగంగా పోటువర్కర్ల పేర్లు మార్చే ప్రక్రియను పూర్తి చేయాలని ఇఒ సింఘాల్ స్పష్టం చేశారు. శ్రీనివాసకల్యాణాలను క్రమంగా నిర్వహించేందుకు వీలుగా ముందస్తుగా క్యాలండర్ ఆఫ్ ఈవెంట్స్ ప్రణాళికలు రూపొందించాలన్నారు. తద్వారా భక్తులకు ముందుగానే కల్యాణం సమాచారం అందడం వల్ల ఎక్కువమంది పాల్గోని స్వామివారి ఆశీస్సులు పొందుతారని ఇఒ చెప్పారు.


**Andhra Pradesh Capital Region Development Authority (APCRDA)**
Rayapudi(V), Thullur (M), Amaravati - 522237, Andhra Pradesh

**E-Procurement Tender Notice**

APCRDA invites tenders for the following works.

| S.No. | NIT Number | Name of the Work |
|---|---|---|
| 1 | 40/MAU61-USI0HB (OTH)/341/2025-HB Dt:26.11.2025 | "Comprehensive Annual Maintenance Contract for DAIKIN VRV Air Conditioners installed in Buildings: 1, 3, 4 & 5 of AP Secretariat, IGC, Velagapudi"-Estimate Cost Rs.1,20,00,000/- |
| 2 | 41/MAU61-USI0HB (OTH)/341/2025-HB Dt:26.11.2025 | "Comprehensive Annual Maintenance Contract for the VOLTAS VRF Air Conditioners installed in Buildings: 2 & 6 of AP Secretariat, IGC, Velagapudi"-Estimate Cost Rs.50,00,000/- |

The bids can be downloaded on AP e-procurement portal from 03.12.2025 to 18.12.2025 up to 14.00 Hrs. Due date for submission of Bids 18.12.2025 up to 15.00 Hrs. Technical bid opening 18.12.2025 @16.00Hrs. For further details please refer to www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in

**E-Procurement Short Tender Notice**

| S.No. | NIT Number | Name of the Work |
|---|---|---|
| 3 | MAU61-USI0HB (OTH)/13/2025-HB Dt:01.12.2025. | "APCRDA-Replacement of the existing street light poles with decorative poles and smart LED luminaire with independent control system along Karakatta road from Kondaveeti vaagu to honble CM Residence and then along the road leading to Seed access road (E3 road). Providing new octagonal poles in the extent portion of seed access road and replacement of existing Luminaire with smart Luminaire upto E3-N9 junction"Estimate amount: Rs.5,32,00,000/- |

The bid can be downloaded on AP e-procurement portal from 02.12.2025 to 09.12.2025 up to 14.00 Hrs. Due date for submission of Bid 09.12.2025 up to 15.00 Hrs. Technical bid opening 09.12.2025 @16.00Hrs. For further details please refer to www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in

Sd/- Commissioner, APCRDA

మంచిగా ఉండాలనుకొని చెడును సమర్థించేకన్నా దాన్ని ఎదిరించి చెడ్డ కావడమే మేలు.

-టంగ్‌స్టన్

# ఊబకాయానికి ఉలుకెక్కువ!

దేశంలో ఊబకాయుల సంఖ్య ఆందోళనకరంగా పెరిగిపోతోంది. ఏదో కనపడిందల్లా ఆబగా తినడం వల్ల, ఆకలికి ఓర్చుకోలేకుండా పరిమిత భోజనానికి అలవాటుపడకపోవడమూ, వారి జీవన శైలి ఇందుకు కారణాలన్న విషయం తెలిసిందే. ఈమధ్యనే ప్రధాని నరేంద్ర మోదీ తన 'మన్ కీ బాత్' కార్యక్రమంలో ఊబకాయంపై ప్రస్తావించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం, 2022లో ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 250 కోట్ల మంది అధిక బరువుతో బాధ పడుతున్నారు. భారతదేశంలో కూడా ఎనిమిది మందిలో ఒకరు అధిక బరువుతో బాధపడుతున్నారు. ఈ సమస్యను ఎదుర్కోవడానికి, 10 శాతం నూనె వాడకాన్ని తగ్గించాలని ప్రధాని సందేశం చర్చనీయాంశంగా మారింది. ఊబకాయ వ్యతిరేకోద్యమాన్ని ఆయనే సూచించారు. ఉద్యమాన్ని బలోపేతం చేయడానికి, ప్రధాని మోదీ 10 మంది ప్రముఖులను నామినేట్ చేసి వారు మరో 10 మందిని సూచిస్తే మంచిదని సూచించారు. ఈవిధంగా ప్రతి పదిమంది మరో పది మందిని, అలానే వారు మరో పది మందిని, నామినేట్ చేస్తూ ఊబకాయం ఎంత అనర్థమో అవగాహన కల్పించే ఉద్యమ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినా ఒక్క అడుగు ముందుకు కదిలిన దాఖలాలు లేవు. అధిక క్యాలరీలతో కూడిన ప్రాసెస్ చేయబడిన ఆహారం, చాక్లెట్, పాస్ట్‌ఫుడ్ తదితరాలు ఊబకాయానికి ప్రధాన కారణాలుగా నిలుస్తున్నాయి. మానవ శరీరాన్ని సరైన పద్ధతిలో క్రియాశీలకంగా ఉంచుకోలేకపోవడమూ ఇందుకు కారణమే! బ్లూటూత్, ఇంటర్నెట్, కంప్యూటర్లు, టీవీలను తదేక దీక్షగా,క్షణం విరామం ఇవ్వకుండా నిరంతరం వినియోగిస్తుండడం వలన పరిస్థితి శారీరక శ్రమను తగ్గిస్తుంది.మూలకశక్తిని తక్కువగా శరీర బరువునుపెంచుతుంది. అలా వచ్చిన ఒళ్ళును తగ్గించుకోవాలన్నా కఠోర శ్రమ, పరిమిత ఆహారం, నియమానుసారం ఆహార స్వీకరణ చాలాముఖ్యం. కొంతమంది వ్యక్తులలో వంశపారంపర్యంగా లేదా హార్మోన్లలో మార్పులు, మానసిక ఒత్తిడి లేదా ఆందోళన అనేది ఎక్కువ ఆహారం తినడానికి కారణమవుతుంది. మధుమేహమేకాదు, గుండె జబ్బులు,క్యాన్సర్లతో పాటు ఊబకాయం కూడా భారతీయులకు పెనుముప్పుగా పరిణమిస్తోంది. స్థూలకాయులకు ముందుగా చర్చించుకున్న మూడు జబ్బులతో పాటు హృద్రోగంకూడా కలవరపెడుతోంది. ఒక్కొక్కప్పుడు వైద్యానికి కాలాతీతమై కాయం కడతేరుతుంది. భారతదేశంలోనూ స్థూలకాయుల సంఖ్య తక్కువేం కాదని ఎన్నో సర్వేలు చెప్పచూశాయి. దేశంలో ఊబకాయం వలన రోగాలబారిన పడుతున్న 54శాతం మందిలో ఆహారపుటలవాట్లే వాళ్ళను పొట్టన బెట్టుకున్నాయని వైద్యులు తేల్చిపారేశారు. అయినా ఆదిలో కొందరు భయపడకపోయినా ఇప్పుడెందరో లావు తగ్గించుకునేందుకు ఆపసోపాలు పడుతున్నారు.దేశంలో టైప్ 2మధుమేహం, గర్భాశయ,కాలేయ, వక్షోజ క్యాన్సర్లు, గుండెజబ్బుల పీడితులే అధికంగా ఉన్నారు. ప్రముఖ వైద్య విజ్ఞాన పత్రిక 'లాన్సెట్ గత ఏడాది ప్రచురించిన 2022 నాటి సర్వేవిశేషాలు పరిశీలిస్తే ఐదు నుంచి 19 ఏళ్లలోపువారు 12మిలియన్ల మంది ఊబకాయంతో బాధ పడుతున్నారని అంచనా వేసింది. స్థూలకాయానికి తారతమ్యాలు, వయోభేదం వంటి మొహమాటాలు ఏమీ ఉండవు. అన్ని వయసులవారినైనా ఇట్టే ఆకట్టుకుంటుంది. గంటల కొద్దీ కూర్చుని పనిచేసే ఉద్యోగులు ఊబకాయం బారిన పడతారని వింటున్నాం. వారి జీవనశైలి గురించి కూడా చెప్పుకుంటున్నాం. ఎక్కువగా ఐటి ఉద్యోగులు ఒబేసిటీకి లోనవుతున్నట్లు అర్థం చేసుకోవచ్చు. శరీరంలోకి చేరుతున్న క్యాలరీలకు, ఖర్చయ్యే క్యాలరీలకుమధ్య సమతుల్యత లేకపోవడం వల్లనే కొవ్వుశరీరంలో పేరుకుపోయి స్థూలకాయానికి దారితీస్తోందని శాస్త్రజ్ఞులు ఏనాడో చెప్పినా జనం పెడచెవిన పెట్టారు.ఇప్పుడు లబోదిబోమంటున్నారు. కేవలం ఆహారపుటలవాట్లే కాదు. ఒత్తిడి, నిద్రలేమి, ఆందోళన, హార్మోన్ల అసమతుల్యత కూడా స్థూలకాయానికి హేతువులే! ప్రత్యేక విషయమేమిటంటే ఊబకాయులు సాధారణంగా ఆత్మన్యూనతకు, కుంగుబాటుకూలోనై బాహ్య ప్రపంచంలోకి రావడానికి సిగ్గరులుగా మారుతుంటారు. కొంతమంది ఇంతకు ముందు ఉన్న ఆరోగ్య కరమైన జీవనశైలిని విస్మరించి పీకల మీదకు తెచ్చుకుంటున్నారు. శరీరంలో ఒకసారి పేరుకుపోయిన కొవ్వు కరగడమంటే మాటలు కాదు. వ్యాయామంపైదృష్టి పెట్టడం ద్వారా కొంత బరువును తగ్గించుకోవచ్చు. ఈ మధ్య కొంతమంది సెలబ్రిటీలు సన్నబడి ఊబకాయానికి సవాళ్లు విసిరారు. అదే మంచిదే. కానీ వారు అవలంబించిన వ్యాయామమేదో, వారు అంత సన్నగా ఎలా మారారో వారే స్వయంగా చెబితే వినాలని ఉంది.మనం అప్రయత్నంగా స్వీకరించే అధికక్యాలరీలతో కూడిన ఆహారం, ప్రాసెస్ చేయబడిన ఫుడ్,నూనె, చక్కెరలను ఆహార మెనూ నుండి దూరంపెట్టాలి. నూనెవాడకాన్ని తగ్గించేందుకు ప్రధాని మానవాళిని ప్రేరేపిస్తున్నారంటే దాని వల్ల ఉభయ తారకంగా ఉండే ప్రయోజనాలున్నాయి. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు, తక్కువ నూనె వాడేఆహారాలు తినడంవల్ల ఊబకాయాన్ని నివారించవచ్చని ఆయనసూచిస్తున్నారు.ప్రజారోగ్యం గురించి చర్చ లేవదీయడం ఆహ్వానించదగినదే. కొందరైనా అప్రమత్తమోతారు.లేకుంటేఏవో ఖరీదైన మందులకు భ్రమపడి ఏనుగులా ఉన్నవాడు,పీనుగులా తయారౌతాదండి కొన్నిఅనుభవాలుచెబుతున్నాయి. బేరియాట్రిక్ సర్జరీల సంగతి తెలిసిందే. ఈ రీత్యాఆరోగ్యకర జీవనశైలిని ప్రోత్సహించడంద్వారా ఊబకాయాన్ని నియంత్రించడం సాధ్యమేనన్న ఉద్దేశ్యం హ్వానించదగినదే!

చెడును విస్మరించి మంచిని సంస్కరించి సంరక్షించుకోవడం యోగ్యత లక్షణం.



స్వామి వివేకానంద

సమస్య చిన్నదైనా, పెద్దదైనా సకాలంలో చర్య తీసుకుంటే ఎందులోనూ అపజయం అనేది ఉండదు.



సిసి కాల్టన్

## ప్రజావాక్కు



### మూఢ నమ్మకాలు నశించాలి

ఈమధ్య ఒగృహానికి శంకుస్థాపనకువిచ్చేసిన ఓ సామాన్య గృహస్తుడు తన తల్లితోరాగా దానిని తనసమక్షంలో నిర్వహించడానికి తెలంగాణా రాష్ట్రమంత్రి జూపల్లి కృష్ణారావు గారు విచ్చేసారు. ప్రారంభోత్సవానికి కొబ్బరికాయ కొట్టడానికి ఆ సామాన్యుని భార్యను ఆదేశించగా ఆమె నిండు గర్భవతి కావడంవలన రాలేకపోయిందని చెప్పగా అక్కడే ఉన్నఅతని తల్లిని ఆపూజా కార్యక్రమానికి పిలువగా ఆమె తాను వితంతువని నిరాకరించింది. అప్పుడు మంత్రి వరే ర్యులుకల్పించుకుని ఆమె చేతే కార్యక్రమం నిర్వహింపజేసారు.వితంతువులను అపశకునంగా ఏ సందర్భంలోనూ చూడకూడదని వారిని అందరిలాగే గౌరవంగా చూడాలని మూఢ విశ్వాసాలకు దూరంగా ఉండాలని మంత్రి గారు తెలియజేసారు. మూఢ నమ్మకాలు నశించాలి.

- డా. ఎన్.ఎస్.ఆర్. మూర్తి, సికింద్రాబాద్

### వణికిస్తున్న టీబీ

ప్రపంచాన్ని ఇప్పటికీ వణికిస్తున్న ప్రాణాంతక అంటువ్యాధుల్లో క్షయ(టీబీ) ఒకటి. ప్రపంచ ఆరోగ్యసంస్థ తాజాగా విడుదల చేసినగ్లోబల్ ట్యూబర్క్యులోసిస్ రిపోర్ట్ 2025 ప్రకారం,2024లో ప్రపంచవ్యాప్తంగా1.07కోట్ల కేసులు, 12లక్షలకుపైగా మరణాలు నమోదయ్యాయి. ప్రపంచంలోని మొత్తం టీబీ కేసుల్లో నాలుగో వంతు భారత్‌లోనే ఉండటం అత్యంత ఆందోళనకరం. 2025నాటికి దేశాన్ని టీబీ రహితంగా మార్చాలన్న లక్ష్యం ఎందుకు ఇంకా దూరంలోనే ఉందనే ప్రశ్నసహజం.భారత్‌లో టీబీ నిర్మూలనకు ప్రధానఆటంకం వ్యాధి నిర్ధారణలో జాప్యం. లక్షణాలున్నా పరీక్షలు చేయించుకోకపోవడం వల్ల అనేక కేసులు బయటపడకపోవడం, అంతరంగా వ్యాప్తి చెందుతోంది.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### మూడో ప్రపంచ యుద్ధం!

2030లోగారష్యా, నాటోకూటమితో యుద్ధానికి సన్నద్ధం కావాలని నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టో హెచ్చరిక జారీచేశాడు.ఇరాన్,పాకిస్థాన్, స్వీడన్, ఐర్లాండ్ దేశాలను శత్రుదేశాలుగా గుర్తిస్తున్నామని ఇజ్రాయిల్ అధ్యక్షుడు బెంజమిన్ నెతన్యాహు ప్రకటించాడు. రష్యా నాటో మీద, ఇజ్రాయిల్ ఇరాన్ మీద, చైనా తైవాన్ మీద దాడి చేస్తేమూడో ప్రపంచ యుద్ధం జరిగే అవకాశం ఉంది.

- పుట్లూరి రాం నర్సింహారెడ్డి, నల్లగొండ జిల్లా

### ఫ్యాషన్ ప్రపంచానికి జిల్లాల వెలుగు

తెలంగాణలోని చందూరు ప్రాంతం చారిత్రకమైన చేతి నేస్తాల్లో ప్రసిద్ధిపొందిన ప్రాంతం.అక్కడి వీవర్లు తరతరాలుగా వస్త్రోత్పత్తిని తమ వృత్తిగా కొనసాగిస్తూ, సంప్రదాయాన్ని సంరక్షించడమే కాకుండా కొత్త ధోరణులను స్వీకరించే సామర్థ్యాన్ని ప్రతిస్ఫూరింపజేస్తున్నారు. తాజాగా చందూరు వీవర్లు రూపొందించిన వినూత్న డిజైన్లు, ఆధునిక రంగుల సమన్వయం, ప్రత్యేకమైన మగ్గనిర్మాణం దేశవ్యాప్తంగా ఫ్యాషన్ ప్రపంచంలో చర్చనీయాంశంగా మారాయి. ఇటీవలి కాలంలో ప్రజలు చేతి నేస్తాలపై మళ్లీ ఆసక్తి చూపుతున్నారు. ఈ అవకాశాన్ని చందూరు వీవర్లు సద్వినియోగం చేసుకుంటూ సంప్రదాయ పట్టు, కాటన్ చీరలకు ఆధునిక శైలి జోడించారు. ముఖ్యంగా యువతను ఆకర్షించే విధంగా లైట్‌వెయిట్ ఫ్యాబ్రిక్స్, జ్యామితీయ నమూనాలు,సాఫ్ట్‌కలర్ కాంబినేషన్లు వినియోగించి ప్రత్యేకమైన వస్త్రాలు తయారు చేస్తున్నారు. వీరి చేతిపనిలో కనిపించే నైపుణ్యం, నూలుజాడల మధ్య ఉండే కచ్చితత్వం, రంగుల సమతుల్యత - ఇవన్నీ ప్రపంచ స్థాయి డిజైనర్లను కూడా ఆకర్షిస్తున్నాయి.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

### ఖంగు తింటున్న సర్పంచ్ అభ్యర్థులు

పల్లెల అభివృద్ధికి ప్రభుత్వం నిధులను మంజూరు చేస్తున్న పాలకులను ప్రజలు ఎన్నుకుంటున్న ప్రజా సమస్యలు మాత్రం మారడం లేదు. ప్రతిఎన్నికల్లో ప్రజా సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇస్తూ సర్పంచిగా ఎన్నికైన తర్వాత ఆ గ్రామంలో ప్రజలకుమౌలిక సదుపాయాలు కల్పనలో సర్పంచులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ప్రస్తుతం గ్రామపంచాయతీ ఎన్నికలకుప్రభుత్వం సిగ్నల్ఇవ్వడంతో పోటీ చేసే అభ్యర్థులపై ఆయా గ్రామంలో ప్రజలు ఖంగు తింటున్నారు.

- కామిడి సతీష్ రెడ్డి, భూపాల్ పల్లి జిల్లా

### వ్యవస్థలు బాగా పని చేయాలి

దేశంలోని ముఖ్యమైన వ్యవస్థలు సక్రమంగా పని చేయాలి. పోలీసు,చట్టాలు, చట్టసభలు, ఇతర రంగాల ఉద్యోగులు, పౌరులు బాగా పని చేయాలి. వ్యవస్థలను నియంత్రించి అణచివేసేది రాజకీయ శక్తులు కాబట్టి వ్యవస్థలుఅప్రమత్తంగా ఉంటే సరిపోతుంది. వ్యవస్థలు ఎవరి వత్తిళ్లకు లొంగకూడదు. ప్రజా సేవలో ఉన్న ప్రతి ఒక్క పౌరులు నిజాయితీగా పనిచేయాలి. అప్పుడే శాంతియుత స్వతంత్ర దేశంగా ఉంటుంది.

- డి చాంద్ బాషా, కర్నూలు

మన విధి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# కులగణనపై ఇంత దుష్ప్రచారమెందుకు!

**బీసీలకు,ఎస్సి, ఎస్టీల సంక్షేమానికి కేటాయించే నిధులు, వనరుల పంపిణీ విషయంలో ఇచ్చేది జానడు.. ప్రచారం మాత్రం మూరెడు అన్నట్టు వుంటుంది. అంబానీ, ఆదానీ వంటి పారిశ్రామిక, వాణిజ్యవేత్తలకు ఇచ్చే లక్షల కోట్ల రాయితీలతో పోల్చుకుంటే బడుగులకు కేటాయించే నిధులు నామమాత్రమే. ఉదాహరణకి మహాత్మ గాంధీ గ్రామీణ ఉపాధిగ్యారంటీ పథకం కింద దేశవ్యాప్తంగా 27కోట్ల మందికి 2024-25 సంవత్సరానికి 86,000కోట్ల రూపాయలు కేటాయించగా, అదే సంవత్సరంలో ఎక్సైజ్,కస్టమ్స్ వంటి పన్నులకి సంబంధించి ఒక్క అంబానీకి చెందిన రిలయన్స్ సంస్థలు లక్షా 20వేల కోట్ల రూపాయల మేరకు మినహాయింపులు పొందాయి. అందు వల్ల అధికారంతోపాటు బడ్జెట్ కేటాయింపు,వనరులపంపిణీ జరిగినప్పుడు అది ప్రజాస్వామ్య దేశం అవుతుంది.నిజమైన ప్రజాస్వామ్యాన్ని కోరుకునే వారందరూ తప్పనసరిగా కుల గణనకు మద్దతుపలకాల్సినఅవసరం వుంది.**



అన్నవరపు బ్రహ్మయ్య

కులగణనకు ఆమోదం తెలిపిన కేంద్రప్రభుత్వానికి వ్యతిరేకంగా ఇటీవల కొంతమంది వ్యక్తులు కులగణన వలస కులతత్వతం పెరుగుతుందనే వాదనలను ముందుకు తీసుకువస్తున్నారు. కులగణన కోరుకుంటున్న వారెవ్వరూ కులపునాదులపై జాతిని నిర్మించాలని కోరుకోవడం లేదు. 75 సంవత్సరాలుగా కొనసాగతున్న రెండు మూడు కులాల పాలనా ఆధిపత్యాన్ని నివారించి, సమాజంలో అన్ని వర్గాలకు పాలనతోపాటు ప్రకృతివనరుల పంపిణీలో భాగస్వామ్యం కల్పించాలని కోరుకుంటున్నారు. నిజానికి స్వాతంత్ర్యం లభించిన వాటి నుంచి నేటి వరకు అగ్రవర్ణ పునాదులపైనే భారతదేశ పాలన కొనసాగుతోంది. దాదాపు ఏడున్నర దశాబ్దాలుగా మూడు నాలుగు కులాలే అధిపత్యం చెలాయిస్తున్నప్పటికీ గుర్తుకురాని కులతత్వం కేవలం కులగణన చేయడంవల్ల ప్రజలలో కులతత్వం పెరుగుతుందని ప్రచారం చేయడం ఆశ్చర్యం కలిగిస్తోంది. కులగణన చేయడం వల్ల 'ప్రజాస్వామ్యం పలుచన' అవుతుందని కొంతమంది మేధావులు వ్యాఖ్యానిస్తున్నారు. దేశ జనాభాలో కనీసం 10 శాతం కూడా లేని మూడు నాలుగు కులాలకు చెందినవారు, 90 శాతం ప్రజలకు అధికారం, వనరులు అందకుండా చేయడం 'చిక్కనైన ప్రజాస్వామ్యం' ఎలా అవుతుందో అర్థం కావడం లేదు. లెజిస్లేచర్ (చట్టసభలు), కార్యనిర్వాహణ (ఎగ్జిక్యూటీవ్), న్యాయ (జుడిష్యరీ) వ్యవస్థలతో కూడినదే ప్రజాస్వామ్యం మొత్తం 543 లోక్‌సభ స్థానాలలో బీసీ వర్గాలకు చెందిన లోక్‌సభ సభ్యుల సంఖ్య 26శాతం దాటలేదు. 18వ లోక్‌సభ(ప్రస్తుత)లో ఒబీసీల సంఖ్య 140 నుంచి 145 మంది మాత్రమే ఇక సివిల్ సర్వీసులలో, వివిధ ప్రభుత్వశాఖలలో పనిచేసే ఉన్నత ఉద్యోగాలలో సమాజంలో 52 శాతం (మండల కమిషన్ నివేదిక ప్రకారం) కలిగిన బీసీ కులాల వాటా 20 శాతం మించలేదు. న్యాయవ్యవస్థకు వస్తే భారత దేశంలో వున్న మొత్తం 25 రాష్ట్ర హైకోర్టులలో 2018, జులైనాటికి మొత్తం జడ్జీల సంఖ్య 1125, వీరిలో ఓబీసీల సంఖ్య కేవలం 93మంది, ఎస్సీలు 25, ఎసిటి 17 మంది మాత్రమే. ఇక సుప్రీం కోర్టులో పనిచేస్తోన్న మొత్తం జడ్జీల సంఖ్య34, వీరిలో ఒబీసీ సామాజికవర్గానికి చెందినవారు కేవలంఒకరు మాత్రమే. ఈ విషయాలను ఇటీవల రాజ్యసభలో సిపిఎం సభ్యులు జాన్ బిటాస్ అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా కేంద్ర ప్రభుత్వ న్యాయశాఖ ప్రకటించింది. ప్రజాస్వామ్యంలో లెజిస్లేచర్, ఎగ్జిక్యూటీవ్, జుడిష్యరీలను మూడు స్తంభాలుగా, మీడియాను నాలుగో స్తంభంగా పేర్కొంటారు. ఇక మీడియా, వాణిజ్య, వ్యాపార, పారిశ్రామిక రంగాలలో బడుగుల వాటా ఎంతో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. కులగణన వల్ల ప్రజలలో కులాల దృష్టి పెరుగుతుందని వ్యాసంలో ప్రస్తావించారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి నేటివరకు కులమే ప్రధాన పాత్ర వహించడం జగమెరిగిన సత్యం. వివిధ రాజకీయ పార్టీలు అభ్యర్థుల ఎంపికలో కులం తొలి ప్రాధాన్యత. ఆ తర్వాత ప్రాధాన్యం ఆర్థిక వనరులు. వీటికి ఆయా పార్టీలు పెట్టిన ముద్దుపేరుగెలుపు గుర్రాలు. ఉదాహరణకి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో 4 శాతం జనాభా కలిగిన కమ్మ సామాజిక వర్గం నుంచి 36 మంది శాసన సభ్యులు, 5 శాతం వున్న రెడ్డి సామాజిక వర్గం



నుంచి 32 మంది, 10 శాతం జనాభా కలిగిన కాపుల నుంచి 18 మంది శాసన సభ్యులు, 0.6 శాతం జనాభా కలిగిన క్షత్రియ సామాజిక వర్గంనుంచి ఏడుగురు,4 శాతం జనాభా కలిగిన వైశ్య, బ్రాహ్మణ వంటి ఇతర ఒసి కులాల నుంచి 4శాసన సభ్యులు ప్రాతినిధ్యం వహిస్తుండగా ఎస్సి, ఎస్టీలకు రాజ్యాంగ రక్షణ వుండటం వల్ల వారి జనాభా నిష్పత్తి ప్రకారం 29మంది ఎస్సీలు, ఎడుగురు ఎస్టీ శాసన సభ్యులు వున్నారు. ఇక 52 శాతం జనాభా కలిగిన బీసీ కులాలకు సంబంధించి కేవలం 40 మంది శాసన సభ్యులు మాత్రమే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ముఖ్యమైన రాజకీయ పార్టీలకు తమని లౌకిక పార్టీలని,బీసీల పార్టీలని చెప్పుకొంటున్న ప్రస్తుత పరిస్థితుల్లో తెలుగుదేశం పార్టీ తరపున కమ్మేతరులు, వైఎస్ఆర్ కాంగ్రెస్పార్టీ తరపు రెడ్డేతరులు, ఒకవేళ జనసేన అధికారంలోకి వస్తే కాపేతర సామాజిక వర్గాలను ముఖ్యమంత్రులు కాగలరా? పాము ఎన్ని మెలికలు తిరిగినా పుట్టలోకి వెళ్లే సమయంలో సాఫీగానే వెళ్లినట్టుగా రాజకీయపార్టీ నేతల ఎన్నికలకు ముందు బీసీలకు అత్యంత ప్రాధాన్యత, బీసీలకు ప్రత్యేక బడ్జెట్టు అంటూ కబుర్లు చెప్పినా చివరకు వచ్చే సరికి మొత్తం జనాభాలో 10 శాతం కూడా లేని అధిపత్యాల కులాలదే ఆధిపత్యం అవుతుంది. అందువల్ల కులగణన వల్ల కొత్తగా ప్రజలలో కులాలపై దృష్టిపెరగడం అంటూ ఏమీవుండదు.స్వాతంత్ర్యం వచ్చి ఏడున్న దశాబ్దాలు దాటుతున్నప్పటికీ ఆంధ్రప్రదేశ్లో కుమ్మరి, కమ్మరి, నాయీబ్రాహ్మణ, విశ్వబ్రాహ్మణ, మేదర, గంగిరెద్దుల వంటి అత్యంత వెనుకబడిన కులాలు ఇప్పటి వరకు చట్టసభల మెట్టుఎక్కలేదు. బండ, మొండి, కాటిపాల, పెరిక ముక్కుల, దాసరి, బుడబుక్కల, పిచ్చికుంట్ల, పాముల, దమ్మలి, ఉప్పర, గౌడజెట్టి, కాకిపడగల, అద్దపు సింగులు, గౌడజెట్టీలు వంటి దాదాపు 96కులాలకు అధికారం అంటే, ఏమిటో కూడా తెలియదు. ఊరిలో జీవించే ఈకులాల సంగతి ఎలావున్నప్పటికీ సంచారజీవనం,యాచన వృత్తి కలిగిన వారికి ఆధార కార్డులు,బియ్యం కార్డులు కూడ లేకుండా ఊరిబయట గుడిసెలలో జీవిస్తున్నారు. ఇటువంటి వారిని కనీసం పౌరులుగా గుర్తించాలన్న కులగణన చేయడం అనివార్యం.ఒబిసి కులాల కేటగిరీల డివిజన్కు సంబంధించి కేంద్రప్రభుత్వం నియమించిన జస్టిస్ రోహిణి కమీషన్ ఇటువంటి సంచార, విముక్తి కులాల గురించే ప్రధానం నివేదికలో ప్రస్తావించారు. కులగణనతోపాటు ఈ నివేదికను కూడా బహిర్గత పర్చాల్సిన అవసరం వుంది. కులగణన చేపడితే ఒక ప్రతి పది సంవత్సరాలకు కులగణన జరిగితే ఏవో ఘోరాలు జరిగిపోతాయనే భావనకూడా వ్యక్తంచేశారు. ప్రతి పది సంవత్సరాలకు కులగణన జరిగితే తమ జనాభా నిష్పత్తి కంటే అత్యధికంగా అధికారం అనుభవిస్తున్న వర్గాల నుంచి అధికారం చేజారిపోవడం మినహా ఏమీ జరగదు. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన నాటినుంచి నేటి వరకు ప్రతి 10ఏళ్లకు జనాభాగణనతో పాటు షెడ్యూల్‌కులాల,షెడ్యూల్ తెగల జనాభా గణన జరుగుతూనే వుంది. వారికి కేటాయించిన సీట్లు వారు పొందడం మినహా అదనంగా ఒక్క స్థానం కూడా పొందడం లేదు. అయినా బడుగువర్గాలకు చెందిన వారు అన్ని సీట్లు మాకే కావాలని కోరడం లేదు, "మేకెంతో మా కంత" అనే నినాదంతో తమ జనాభా నిష్పత్తి ప్రకారం తమకు చట్టసభలలో స్థానాలు కావాలని మాత్రమే కోరుతున్నారు. సంక్షేమం పేరిట బడుగులకు కేంద్ర ప్రభుత్వం వేల కోట్లరూపాయలు వృధాచేస్తోందనే భావనలో అధిపత్య కులాలకు చెందినవారు వుంటారు.బీసీలకు,ఎస్సి, ఎస్టీల సంక్షేమానికి కేటాయించే నిధులు, వనరుల పంపిణీ విషయంలో ఇచ్చేది జానడు.. ప్రచారం మాత్రం మూరెడు అన్నట్టు వుంటుంది. అంబానీ, ఆదానీ వంటి పారిశ్రామిక, వాణిజ్యవేత్తలకు ఇచ్చే లక్షల కోట్ల రాయితీలతో పోల్చుకుంటే బడుగులకు కేటాయించే నిధులు నామమాత్రమే. ఉదాహరణకి మహాత్మ గాంధీ గ్రామీణ ఉపాధిగ్యారంటీ పథకం కింద దేశవ్యాప్తంగా 27కోట్ల మందికి 2024-25 సంవత్సరానికి 86,000కోట్ల రూపాయలు కేటాయించగా, అదే సంవత్సరంలో ఎక్సైజ్,కస్టమ్స్ వంటి పన్నులకి సంబంధించి ఒక్క అంబానీకి చెందిన రిలయన్స్ సంస్థలు లక్షా 20వేల కోట్ల రూపాయల మేరకు మినహాయింపులు పొందాయి. అందు వల్ల అధికారంతోపాటు బడ్జెట్ కేటాయింపు,వనరులపంపిణీ జరిగినప్పుడు అది ప్రజాస్వామ్య దేశం అవుతుంది.నిజమైన ప్రజాస్వామ్యాన్ని కోరుకునే వారందరూ తప్పనసరిగా కుల గణనకు మద్దతుపలకాల్సినఅవసరం వుంది. •

# అభివృద్ధిని వెక్కిరిస్తున్న బాల కార్మిక వ్యవస్థలు

ఆచార్య బుర్ర మధుసూదన్ రెడ్డి

బానిసత్వ దురాచారం అనాదిగా మానవాళిని పట్టిపీడిస్తున్నది. డిజిటల్ వెలుగుల నీడన బలవంతపు వెట్టిచాకిరి చీకట్లు కమ్ముకున్నాయి. బానిసత్వం అమానవీయం, మానవ హక్కుల హననం. బానిసత్వం ప్రపంచ దేశాలన్నింటిలో విస్తరించింది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 50 మిలియన్ల అణగారిన వర్గాల ప్రజలు బలవంతంగా ఆధునిక బానిసత్వ సంకెళ్లలో బంధించబడి జీవితాలను కటిక చీకట్లలో గడుపుతున్నారు. వీరిలో 28 మిలియన్లు బలవంతపు శ్రమ, 22మిలియన్లు బలవంతపు వివాహాల వలయంలో చిక్కుకొని బతుకులు దుర్భరంగా గడుపుతున్నారు. ఒకవ్యక్తి కడు పేదరికాన్ని బలహీనతను ఆసరాగా చేసుకొని అక్రమంగా బలవంతంగా శ్రమకు నియమించుకోవడం, లైంగిక హింసకు గురి చేయడం, బాల్య వివాహాలు చేసుకోవడం, బాల కార్మికులు, యుద్ధ సంక్షోభాల్లో పిల్లల చేతుల్లో ఆయుధాలు పెట్టడం, వెట్టిచాకిరిని ప్రోత్సహించడం, పరిశ్రమల్లో చిట్టి చేతులను బంధించడం లాంటి దురాచారాలను బానిసత్వ రూపాలుగా చెప్పుకుంటున్నాం. అంతర్జాతీయ బానిసత్వ నిర్మూలన దినం2025 ఇలాంటి అమానవీయ ఆధునిక బానిసత్వ దురాచారాన్ని రూపుమాపడానికి ఐరాస చొరవ తీసుకొని ప్రతి ఏటా 02 డిసెంబర్ రోజు 'అంతర్జాతీయ బానిసత్వ నిర్మూలన దినం (ఇంటర్నేషనల్ డే ఫర్ అబాలిషన్ ఆఫ్ స్లేవరీ)' పాటించడం 2016 నుంచి కొనసాగుతున్నది. అభివృద్ధి చెందిన దేశాల్లో సైతం బానిసత్వం, బలవంతపు వివాహాలు జరగడం విచారకరం. అంతర్జాతీయ కార్మిక సంస్థ 2021 వివరాల ప్రకారం ప్రపంచ దేశాల్లో28 మిలియన్ల ప్రజలు బానిసత్వ చీకట్లలో మునిగి పోయారని, వీరిలో అధికంగా ఏసియా పసిఫిక్ దేశాలు, యూరోప్ సెంట్రల్ ఏసియా, ఆఫ్రికా, అమెరికా, అరబ్ దేశాల్లో బానిసత్వం విస్తరించుట గమనించారు. పరిశ్రమలు, వ్యవసాయం, గృహ పనులు, సేవా సంస్థల్లో బానిసత్వ కోరలు అధికంగా వ్యాపించి ఉన్నాయి. దక్షిణాషియా, ముఖ్యంగా భారత్, పాకిస్థాన్, నేపాల్‌లో పేదరికం అధికంగా ఉండడంతో బానిసత్వ దురాచారం వేళ్లూనుకొని ఉన్నది. భారత్‌లో 3కోట్లబానిసలు బతుకులు భారంగా ఈడ్చుతున్నారు. భారతంలో బానిసత్వ దురాచారం అనేక రూపాల్లో ఉన్నాయి. ప్రాచీన కాలంలో బానిసల నుదుటిపై కాల్చిన కడ్డీలతో శాశ్వతగుర్తులు కూడా వేసే విషసంస్కృతి అమలైంది. వినని వారిని కొరడాలతో కొట్టడం, చీకటి గదుల్లో బంధించి ఆహారం ఇవ్వకపోవడం కూడా జరిగేది.రుణబంధన వ్యవస్థ, వెట్టిచాకిరి, శ్రమ దోపిడీ,బలవంతపు పెళ్లిళ్ల ఆధునిక బానిసత్వ రూపాలుగా కొనసాగుతున్నాయి. బానిసత్వ దురాచారానికి పేదరికం, కులం,సామాజిక అసమానతలతో విడదీయరాని సంబంధం ఉంటుంది. ఇటుక బట్టీలో మాడుతున్న బాల్యాలు, బాల్య వివాహ సంకెళ్లు, బాణాసంచా తయారీ కేంద్రాల్లో విష విస్ఫోటక పదార్థాలతో పిల్లలు నలిగిపోవడం లాంటివని డిజిటల్ యుగంలో కూడా కొనసాగుతున్నాయి. చట్టాలు ఎన్ని ఉన్న బానిసత్వ దురాచారం రెచ్చిపోతూనే ఉన్నది. బానిసత్వ దురాచారం నేర సమానం,ఆక్షేపణీయం. అభివృద్ధి భాషణాలు ఒకవైపు, ఆకలికేకలు మరోవైపు వినిపిస్తూనే ఉన్నాయి.బానిసత్వ దురాచారం జడలు విప్పుతూనే ఉన్నది. చట్టాలు కాగితాల్లో పదిలంగానే ఉన్నాయి. వంటింటిలో చిట్టి బానిస చేతులు బోళ్లు తోముతూనే,బట్టలు ఉతుకుతూనే ఉన్నాయి. బానిసత్వాన్ని బొందపెట్టని ప్రగతి నిరర్థకం.బానిసత్వాన్ని పోషిస్తున్న పౌరసమాజం మానవ విలువలను మంటగలుపుతున్నాయి. •

# చర్చించి పరిష్కరించడమే ప్రజాస్వామ్య సూత్రం



రావులపాటి సీతారాంరావు

ప్రజాస్వామ్యంలో చర్చలు అత్యం త ప్రాధాన్యతను సంతరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మేధావులే కాదు ఇంగితజ్ఞానం ఉన్న ప్రతి వ్యక్తీ నమ్ముతాడు. దురదృష్ట వశాత్తు ప్రస్తుతం డిబేట్లు అంటే చర్చలు అటు చట్టసభలలోనూ ఇటు టివీల్లాంటి దృశ్యసాధనాల్లోనూ నిరర్థకంగా తయారవుతున్నాయి. అర్థవంతమైన పరిష్కారాలు ప్రతిపాదించి వీక్షకులకు రోజువారీ సమస్యలపైనా, ప్రభుత్వాలూ, ప్రతిపక్షాలూ వ్యవహరించే తీరుపైనా నిర్ణ యాల ప్రభావాలపైనా సమగ్రమైన విషయాలు అందించడానికి బదులు, గొడవలూ కొండొకచో పోట్లాటలుగంపగుత్తుగా ఇచ్చే వ్యవస్థలుగా మారాయి. సోషల్ మీడియా సరేసరి! వాళ్ల సబ్జెక్టుకు పెట్టే హెడ్డింగ్ కూడా చూపించే కార్యక్రమానికీ పొంతనలేకపోగా, అసలు లింక్ అనేదే లేకపోవటం హాస్యాస్పదంగా మారుతున్నది. కామెడీ కోసమే ఇలాంటివి చూసే పరిస్థితులు క్రమేపీ హద్దులు దాటుతున్నాయి. డైలాగ్, డిబేట్, డిస్కషన్ అన్నీ చర్చల్లో పాల్గొనేవారి చేతుల్లో చావుదెబ్బలు తింటున్నాయి. వాయిలెంట్ సినిమాల కంటే ఛానెళ్లు,గొప్పగొప్ప వ్యవస్థ ఛానెళ్లు కూడా తలా తోకా లేని, అర్థంపర్థం లేని, అవసరం లేని, కార్యక్రమాలు ప్రసారం చేస్తూ (సరదాగా చెప్పుకోవాలంటే) వీక్షకులకు మానసిక వ్యధను కలిగిస్తున్నారు.చట్టప్రకారం చర్యలు తీసుకోవాల్సిన స్థితిని ఎవరన్నా చెప్పినా, హాస్యోక్తిగా కొట్టి పారేయటం తగదు. ప్రభుత్వాలు తప్పకచర్యలు తీసుకోక తప్పదు. శ్రుతిమించిన రాగం,అపస్వరాల విజృంభణతో నానాయాగీ చేస్తున్న మాటనిజం! ఈ మధ్య ఎవరైనా హేతుబద్ధంగా చర్చల్లో పాల్గొనటానికి ప్రయత్నిస్తే హాహాకారాలు చేసే ఎదుటి డిబేటర్ పరిహాసపూర్వకంగా నవ్వటమే కాదు, కాసేపటికి బాల్లే ఆపు!పిచ్చిమాటలు కొనసాగిస్తే. తిట్ల దండకంప్రారంభిస్తాడు. బుద్ధిమంతుడు నివ్వెరపోయి, తలతిరిగి మరోమాటలేకుండా తలొంచుకొని డిబేట్ అయ్యేంతవరకూ నోరువిప్పడు.యాంకర్ కూడా అతన్ని మురికికూపంలోకి లాగేప్రయత్నంచేయడు, యాంకర్ అప్పటికే అందులో నిండా మునిగి ఉన్నాడు కనుక. ఆ వ్యకినతరువాత ఏ ఛానెల్‌లోనూ డిబేట్లలోనూ కనపడలేదు! బుద్ధిజీవులు హమ్మయ్య ఊ అని ఊపిరిపీల్చుకున్నారు!అతని నిష్క్రమణ అతనికే మేలు చేస్తుంది కాబట్టి! అవసరాన్ని మించిన హైరానా ఎందుకోసం ఈ డిబేటర్లకూ, డిస్కషన్ దారులకు అని సామాన్యుడు తలపోస్తాడు కానీ తలపండిన వారికే తెలియదు అందులోని మర్మం! తెలిసిన ఒక డిబేటర్‌ను అసలు రహస్యమేమిటో తెలుసుకుందామని అడిగినప్పుడు నిజం చెప్పమంటారా? అబద్ధం చెప్పమంటారా? అని పాత సినిమా పాతాళభైరవిలో కథానాయకుడిలా అడిగాడు, అడిగినవాడు మాట్లాడలేదు. ఎందుకైనా అతగాడి విరుపులకు, మెరుపులకూ వింత వింత శబ్దాలకు భయపడి నిశ్శబ్దాన్ని ఆశ్రయించి మౌనవ్రతాన్ని సాగించాడు. మౌనవ్రతాన్ని గర్వంగా స్వీకరించిన డిబేటర్ గొంతు సవరించుకొని ఆయన డిబేట్‌లో ధరించే వీరావతార రహస్యాన్ని సెలవిచ్చాడు. అఫెన్స్ బెస్ట్ డిఫెన్స్ ఎదుటి వాడు నా ప్రతిపక్ష పార్టీ వాడు, మొదట్లోనే మాటల్లో ఫెడీల్ మని మనం చరవకపోతే మనల్ని మరుక్షణమే చానబాదుతాడు. పాత రోజుల్లో డిబేట్లు ఊరేసిన మగాయాల్లాంటివి. ఎప్పుడో గాని మాగి రుచికెక్కవు! ఇప్పటి డిబేట్లు గుంటూరు మిరపకాయల్లాంటివి. నాలుక కొరకగానే రాలిపడిపోవాలి.మాటరాకుండా ప్రత్యర్థి గుడ్లు తేలేయ్యాలి. ఘాటు డిబేట్ రహస్యం అదే. హైపిచ్‌లో సందేశాన్ని ఇచ్చాడు. సీరియస్‌గా విషయం విశ్లేషణకు వస్తే సమాజాన్ని రెండుగా చీల్చేందుకు అన్ని వ్యవస్థలూ పని చేస్తున్నాయా అన్న సందేహం కలగక మానదు. మార్పు సహజం అని మంచి చెడులు ఆలోచించే వ్యక్తులు ఇంతకు మునుపు అనుకొనేవారు కానీ ప్రస్తుతం మార్పు స్వార్థంతో కూడుకున్నదిగా కనిపిస్తున్నది. వ్యక్తి స్వార్థం తాను పనిచేసే పార్టీ స్వార్థం ( రాజకీయాల్లో ఉంటే) ఉద్యోగంలో ఉంటే ఆ వ్యవస్థ స్వార్థంగా ప్రస్తుత మార్పు సూత్రాన్ని అన్వయించుకోక తప్పదు. అందుకనే ఇవ్వాళ చర్చల్లో పాల్గొనేవారు ఒకే రకమైన కోపాన్ని అసహనాన్ని తాను వ్యతిరేకించే పార్టీ మీదనో, వ్యక్తి మీదనో ప్రదర్శించినా, తాను పార్టీ మారితే అదే రకమైన వ్యతిరేకతను, అసహనాన్ని అదే మోతాదులో తన పాతపార్టీపైన కూడా ప్రదర్శించే నేర్పు ఉండాలి అని అతనూ అనుకుంటాడు. అతన్నికొత్తగా చేరుకున్న పార్టీ అనుకుంటున్నది. సీసాలు మారినా, సీసాల రంగు మారినా పాత రసాన్ని నింపటమే చేయాల్సిన కర్తవ్యం. ప్రస్తుత సమాజంలో నీవు అటో ఇటో ఉండక తప్పటం లేదు. మరోవిధంగా ఆలోచించే వారికి మరోమార్గంలేక మౌనంగా ఉండక తప్పటం లేదు. న్యూట్రల్‌గా ఉంటూ న్యూటాలిటీని సమర్థించ ప్రయత్నించటం అసాధారణ చర్యగా, ధైర్యంతో కూడుకున్నపనిగా శ్లాఘించకతప్పదు. అలాంటి వారికి సహకారం,సహాయం, దాదాపు దుర్లభం. కులం, మతం, ప్రాంతం, పార్టీ, సమర్థించుకోవటంవిధిగాపెట్టుకున్న ఈనవ సమాజంలో మంచి చెడుల బేరీజుకు విలువలేనట్లు కనిపిస్తున్నది. విలువల కంటే చర్చల్లో విరుపులు మెరుపులకే విలువనిస్తున్నారు. వాదనలు సమాజాన్ని చీల్చటానికే అన్నట్లు వ్యవహరిస్తున్నారు. చెన్నై హైకోర్టు జడ్జిగా పనిచేస్తున్న జస్టీస్ ఆనంద్ వేంకటేష్ ఒక పేపర్‌లో సమాజంలో పడిపోతున్న గౌరవాన్ని ఓపెన్ డైలాగ్‌ను తిరిగి తెచ్చుకొనే విధంగా ప్రయత్నాలు చేయాలని రాయటం, అదీ ఉద్యోగంలో ఉంటే ఆ విలువైనమాటలు చెప్పటం చాలాసంతోషంతో పాటు, బాధ్యతను గుర్తుకు తెచ్చింది. వారే జే గార్ ఫీల్డ్ అనే ఫిలాసఫర్ హెచ్చరికను కూడా ఆవ్యాసంలో ప్రస్తావించారు. ఈ విధంగా సమాజం రెండుగా చీల్చటం మంచిది కాదని, అట్లాంటి చీలిక అన్నివైపులా ఆలోచనను పెంపొందించే ప్రక్రియను పూర్తిగా నాశనం చేసి, ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేస్తుందని ఆహెచ్చరికను ఉటంకించారు. అలాంటి అరమరికల్లేని, వినయంతో కూడిన మాటలతో ప్రత్యర్థులను సమానస్థాయిలో తోటిమానవులుగా శత్రువులుగా కాకుండా చర్చల ద్వారా సంభాషణల ద్వారా సంబంధం ఏర్పరుచుకోగలుగుతే ఆ చీలికను పోగొట్టి సమాజాన్ని ఒకటిగా చేయొచ్చు అని జేగార్ ఫీల్డ్ అభిప్రాయపడ్డారు. వాదనల ద్వారా, ఆవేశకావేశాల ద్వారా సమాజానికి మేలు జరగదు.ప్రజాస్వామ్యంలో చర్చలూ, వాదనలు అవసరమే కానీ ఆవాదనలూ, ఆవేశాలూ,సమాజాన్ని నిలువునా చీల్చడానికి కానేకాదు. ఆ ఎరుక ప్రతివారికీ ముఖ్యంగా ప్రజాప్రతినిధులకూ,రాజకీయ నాయకులకూ ఉండకతప్పదు. 'నేను గౌరవ ప్రదంగా నా అంగీకారాన్ని తెల్పుతున్నాను' నేను నీతో విబేధించినా,నీ అభిప్రాయాన్ని గౌరవిస్తాను అన్న ఏకైక సిద్ధాంతం మీద ప్రజాస్వామ్యం ఆధారపడి ఉంది. ప్రజాస్వామ్య మనుగడనే దెబ్బతీసే వాదనలూ,చర్యలూ ఎందుకు? వ్యక్తి, వ్యవస్థల, పార్టీల స్వార్థానికా? కానేకాదు.ప్రజాప్రయోజనానికి అందరి అభిప్రాయాలవసరం.అభిప్రాయాలు వ్యక్తపర్చటానికే చర్చలూ!వాదనలూఅవసరం.బంధాలు తెంపుకోటానికి కాదు. •

## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 79 ఫిర్యాదులు

### దివ్యాంగుల వద్దకు వెళ్లి ఫిర్యాదుల స్వీకరణ

విజయవాడ కార్పొరేషన్,డిసెంబరు 1,ప్రభాతవార్త: పోలీస్‌కమీషనరేట్‌లో సోమవారం సిపి రాజశేఖరబాబు ఆదేశాల మేరకు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికను డిసిపి ఎస్‌విడి ప్రసాద్,ఏడిసిపి ఎం.రాజారావులు నిర్వహించారు. భాధితుల నుండి వివిధ సమస్యలకు సంబంధించి 79 ఫిర్యాదులను స్వీకరించారు. దివ్యాంగులు,వృద్ధుల వద్దకు నేరుగా వెళ్ళి వారి సమస్యల గురించి అడిగి తెలుసుకొని వాటిని త్వరితగతిన పరిష్కరించాలని ఫోన్ ద్వారా సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ లతో మాట్లాడి సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. సోమవారం అందిన ఫిర్యాదుల్లో భూ వివాదాలు,ఆస్థి వివాదాలు,నగదు లావాదేవీలకు సంబంధించి 38,భార్యభర్తలు,కుటుంబ కలహాలకు సంబంధించి-05,కొట్లాటలకు సంబంధించి-01,వివిధ మోసాలకు సంబంధించి-16, మహిళా సంబంధిత నేరాలకు సంబంధించి-05,చోరీలకు సంబంధించి-3,ఇతర చిన్న చిన్న వివాదాలు సమస్యలకు సంఘటనలకు సంబంధించి-11,మొత్తం 79 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొని వారికి సహకారం అందించారు.



## ప్రజలకు శాశ్వత పరిష్కారం అందించాలి : కమీషనర్ ధ్యానచంద్ర

విజయవాడ కార్పొరేషన్,డిసెంబరు 1,ప్రభాతవార్త: ప్రజలకు శాశ్వత పరిష్కారాలను అందించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమీషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. సోమవారం ఉదయం ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను నిర్వహించారు. ప్రధాన కార్యాలయంతో పాటు జోనల్ కార్యాలయాల్లో జరిగే ప్రజా ఫిర్యాదులను పరిష్కార వేదికను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షిస్తూ మూడు కార్యాలయాల అధికారులతో గత వారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో పరిష్కరించిన ధరఖాస్తులను సమీక్షించారు. మున్సిపల్ సేవల కోసం ప్రత్యేకంగా రూపొందించిన పురమిత్ర యాప్‌లో స్వీకరించిన ఫిర్యాదులను, అధికారులు పరిష్కరించిన తీరును సమీక్షించారు. ఎప్పటికప్పుడు పురమిత్ర ఫిర్యాదులను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.పరిష్కరించిన ప్రతి ఫిర్యాదులో నాణ్యమైన,శాశ్వతమైన పరిష్కారం అందించాలని ప్రజలకు పరిష్కారం చూపించాలే తప్ప వేరే శాఖపై సమస్యను మళ్ళించకూడదగని, అధికారులను హెచ్చరించారు. శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలని వచ్చిన ప్రతి ఫరిర్యాదు శాఖల సమన్వయంతో పరిష్కరించాలన్నారు. సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ప్రజలు తీసుకొచ్చిన ఫిర్యాదులను శాఖాధిపతులు స్వీకరించారు. ప్రతి ఫిర్యాదును తాను స్వయంగా వచ్చి పరిశీలించి శాశ్వతమైన పరిష్కారాన్ని తీసుకొచ్చే విధంగా చూస్తామని తెలిపారు. ఈ సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 24 ఫిర్యాదులు అందగా అందులో పట్టణ ప్రణాళికకు సంబంధించి-5,ఇంజనీరింగ్-13,రెవిన్యూ-3,పిఓ(యుసిడి)-1,హౌసింగ్-1,విఎస్-1,మొత్తం 24 ఫిర్యాదులను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమీషనర్ (జనరల్) రవీంద్రరావు,అడిషనల్ కమీషనర్ (ప్రాజెక్ట్) డాక్టర్ డి.చంద్రశేఖర్,చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.అర్జునరావు, జాయింట్ డైరెక్టర్ అమృత్ డాక్టర్ లత,డిప్యూటీ కమీషనర్ (రెవిన్యూ)జి.సృజన,ఎస్టేట్ ఆఫీసర్ ఎ.శ్రీధర్,ఇన్‌ఛార్జి చీఫ్ ఇంజనీర్ సత్యకుమారి,బయాలజిస్ట్ కామేశ్వరరావు,డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ చంద్రశేఖర్,డిఎఫ్ఓ మాల్యాద్రి,వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి.సోమశేఖరరెడ్డి,డిసిపి చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు.



## 2026 ఇంజనీరింగ్ ప్రవేశాల కరపత్రిక ఆవిష్కరణ

పెనమలూరు డిసెంబరు 1,ప్రభాతవార్త : సిదార్థ యూనివర్సిటీలో 2026-27విద్యాసంవత్సరానికి ఇంజనీరింగు ప్రవేశానికి సంబంధించిన బ్రోచర్‌ను, అడ్మిషన్ పోస్టర్‌ను సోమవారం ఆవిష్కరించారు.సిద్దార్థ అకాడమీ అధ్యక్షులు ఎం.రాజయ్య,కార్యదర్శి పి.లక్ష్మణరావు, వైస్‌ఛాన్స్‌లర్ పి.వెంకటేశ్వరరావు అధికారికంగా వివరాలను విడుదల చేసారు.ఈ సందర్భంగా సిద్దార్థ అకాడమీ కార్యదర్శి పాలడుగులక్ష్మణరావు మాట్లాడుతూ ఎస్ఈఈఈ 2026 ప్రవేశపరీక్షతో పాటు జేఈఈఈ,ఏపీఈఏపీసీఈటి ద్వారాకూడా అడ్మిషన్లు పొందవచ్చని తెలిపారు.నేటి నుండే రిజిస్ట్రేషన్‌కు అవకాశం కల్పించి ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌ను ప్రారంభించారు. పూర్తి షెడ్యూల్ ఆన్‌లైన్‌లో పొందుపరచామని తెలిపారు.అర్హులైన అభ్యర్థులు వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు.



## మౌలిక సదుపాయాల కల్పనే కూటమి ప్రభుత్వ లక్ష్యం

పెనమలూరు డిసెంబరు01,ప్రభాతవార్త : కూటమిప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పన లక్ష్యంతో కోట్లాది రూపాయలు వెచ్చించి సీసీరోడ్లు,డ్రెయిన్లు నిర్మాణం చేస్తున్నామని ఎమ్మెల్యే బోడేప్రసాద్ అన్నారు.సోమవారం పెనమలూరు నియోజకవర్గం తాడిగడప



మున్సిపాలిటీ పరిధిలో70.78లక్షల తాడిగడప మున్సిపాలిటీ సాధారణ నిధులతో పోరంకి సర్కిల్ కెసిపి కాలనీ నందు నూతనంగా నిర్మించిన సీసీరోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే స్థానికులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సేవచేసే నాయకులను తమ కుటుంబసభ్యులుగా భావించి గౌరవిస్తారని పేర్కొన్నారు. కూటమి ఆధ్వర్యంలో ప్రజలకు జవాబుదారీగా ఉండాలన్న ఆలోచనతో పనిచేస్తున్నామని ప్రజలకు రోడ్లు,డ్రెయిన్లు, రవాణాసౌకర్యం ఉండేలా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమినేతలు,అధికారులు పాల్గొన్నారు.

## చట్టవిరుద్ధ దోమనిరోధక అగరబత్తులపై వ్యవసాయ శాఖ కఠిన చర్యలు

విజయవాడ, డిసెంబర్ 1, ప్రభాతవార్త: క్విక్‌సేల్ పేరుతో విక్రయిస్తున్న చట్టవిరుద్ధ దోమనిరోధక అగరబత్తులపై ఫిర్యాదు రాగా రూ.69.24 లక్షల విలువైన ప్రమాదకర అగరబత్తులను స్వాధీనం చేసుకుని, అనుమతి లేని, అనుకరిత దోమనిరోధక ఉత్పత్తులను అరికట్టేందుకు వ్యవసాయ శాఖ కీలక చర్యలు చేపట్టిందని గృహ కీటక నియంత్రణ సంఘం గృహ వినియోగంలో ఉపయోగించే కీటకనాశకాలను సురక్షితంగా ఉపయోగించేలా అవగాహన కల్పించే లాభరహిత పరిశ్రమ సంఘం స్వాగతించింది. ఎడతెరిని దర్యాప్తులు, కఠిన శిక్షల అమలు కొనసాగించాలని పిలుపునిచ్చింది. ఈ ఉత్పత్తుల విక్రయాన్ని తక్షణమే నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేశారని ఈ చర్యలను హోమ్ ఇన్సెక్ట్ కంట్రోల్ అసోసియేషన్ గౌరవ కార్యదర్శి జయంత్ దేశ్‌పాండే స్వాగతించారు.

## భారతదేశ ఎంఎస్ఎంఈలతో భాగస్వామ్యానికి రుసల్ సంసిద్ధత

విజయవాడ, డిసెంబర్ 1, ప్రభాతవార్త: భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న అల్యూమినియం పర్యావరణ వ్యవస్థను నిర్మించడానికి అధికనాణ్యత, పోటీ ధర కలిగిన ప్రాథమిక లోహాన్ని అందించడం ద్వారా భారతదేశ ఎంఎస్ఎంఈలతో భాగస్వామ్యం చేసుకోవడానికి తాము సిద్ధమైనట్లు ప్రపంచ అతిపెద్ద అల్యూమినియం ఉత్పత్తిదారు రుసల్ ప్రతినిధులు తెలిపారు. లోహ ఉత్పత్తిలో ఉపయోగించే విద్యుత్‌లో 99 శాతానికి పైగా పునరుత్పాదక వనరుల నుండి వస్తుందని, టన్ను లోహానికి 2.2 టన్నుల కంటే తక్కువ కార్బన్ సమానమైన సర్టిఫైడ్ కార్బన్ పాదముద్రను కలిగి పరిశ్రమ సగటు కంటే నాలుగు నుండి ఐదు రెట్లు తక్కువగా వున్న తక్కువకార్బన్ అల్యూమినియంను మార్కెట్ చేస్తామన్నారు.

## భారత మార్కెట్లో గెలాక్సీ ట్యాబ్ ఏ 11 ప్లస్

విజయవాడ, డిసెంబర్ 1, ప్రభాతవార్త : భారత మార్కెట్లో గెలాక్సీ ట్యాబ్ ఏ 11 ప్లస్ ను విడుదల చేసినట్లు సామ్‌సంగ్ ప్రతినిధులు వెల్లడించారు. వేగమైన, అతి తక్కువ విద్యుత్ వినియోగం, ఏఐ, సౌకర్యవంతమైన మల్టీ టాస్కింగ్, 11 అంగుళాల డిస్ప్లే, సొగసైన మెటల్ డిజైన్, మృదువైన స్ట్రీమింగ్ , గేమింగ్, డిజిటల్ లెర్నింగ్ సౌలభ్యం, చలనచిత్రం, సంగీతం, ఆన్‌లైన్ లెర్నింగ్ కోసం డాల్బీ అట్మాస్ క్వాడ్ స్పీకర్‌లను కలిగిన ఏ11 అమెజాన్, సామ్‌సంగ్ డాట్ కాం, ఎంపిక చేసిన రిటైల్ స్టోర్‌లలో అందుబాటులో ఉందన్నారు.

## అమేజాన్ నౌ సర్వీస్‌తో అల్ట్రా ఫాస్ట్ డెలివరీ

విజయవాడ, డిసెంబర్ 1, ప్రభాతవార్త : తమ అల్ట్రా ఫాస్ట్ డెలివరీ సర్వీస్‌ను రోజుకు రెండు కొత్త మైక్రో ఫుల్‌ఫిల్మెంట్ కేంద్రాలను ప్రారంభిస్తూ అమేజాన్ నౌ విస్తరణ ప్రోత్సహిస్తున్నట్లు అమేజాన్ ఇండియా ప్రతినిధులు తెలిపారు. బెంగుళూరు, ఢిల్లీ, ముంబాయిల్లో ఇప్పుడు 10 నిముషాల్లో డెలివరీ చేస్తామన్నారు.

## క్రికెట్ ప్రియులను ఏకం చేయనున్న ఏషియన్ పెయింట్స్

విజయవాడ, డిసెంబర్ 1, ప్రభాతవార్త : భారత క్రికెట్ ప్రియులను ఏకం చేసేలా ఏషియన్ పెయింట్స్ భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు ఏషియన్ పెయింట్స్ ప్రతినిధులు తెలిపారు. క్రికెట్ ప్రేమికులు సెలబ్రేట్ చేసుకునేలా నిజమైన నాయకత్వం ఎలా వుంటుందో ఇప్పుడు ఇండియన్ క్రికెట్, ఏషియన్ పెయింట్స్ బలమైన భాగస్వామ్యం చూపుతాయన్నారు.

# విజయవాడ వార్త



## ఉదయం 6 గంటలకల్లా పెన్షన్లను పంపిణీ : కమీషనర్

విజయవాడ కార్పొరేషన్,డిసెంబరు 1,ప్రభాతవార్త: ఉదయం 6 గంటలకల్లా పెన్షన్ పంపిణీని మొదలు పెట్టాలని,పెన్షన్ పంపిణీలో ఎటువంటి అలసత్వం వహించరాదని, పెన్షనజ్‌దారుల ఇంటి వద్దకు వెళ్ళి ఖచ్చితంగా పెన్షన్ అందించాలని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం పెజ్జోనిపేట,సికె రెడ్డి రోడ్,పరిసర ప్రాంతాలని పర్యటించి పెన్షన్ లబ్దిదారులకు తన చేతుల మీదుగా పెన్షన్‌లను పంపిణీ చేశారు. ఆ ప్రాంతాల్లో ఉన్న పెన్షన్‌దారుల ఆధార్ కార్డు పరిశీలించి,ఫేస్ రికగ్నైజేషన్ సిస్టం (ఎఫ్ఆర్ఎస్) ద్వారా చెక్ చేసి పెన్షన్ డబ్బులు అందించారు. వారితో మాట్లాడి వాళ్ళకు ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతినెల పెన్షన్ వస్తుందా లేదా ఇంటికి వచ్చి ఇస్తున్నారా లేదా ఎంత డబ్బులు ఇస్తున్నారు లాంటి ప్రశ్నలు వాళ్ళని అడిగి ప్రతినెలా ఇసు _న్న పెన్షన్ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం ఆరింటికల్లా పెన్షన్ పంపిణీ మొదలుపెట్టాలని, పెన్షన్ పంపిణీలో ఎటువంటి అలసత్వం వహించరాదని, పెన్షన్‌దారుల ఇంటి వద్దకు వెళ్ళి ఖచ్చితంగా పెన్షన్ అందించాలన్నారు. నగరపాలక సంస్థ పరిధిలో గల సర్కిల్-1 పరిధిలో 18,726 పెన్షన్లు,సర్కిల్-2 పరిధిలో 23,549,సర్కిల్-3 పరిధిలో 18,460 పెన్షన్లు ఉన్నాయని, వారందరికీ సిబ్బంది సకాలంలో పెన్షన్ పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.అనంతరం గాంధీజీ మహిళా కళాశాల,ఒన్‌టౌన్ వద్ద గల అన్న క్యాంటీన్‌ను పరిశీలించారు. అక్కడ వచ్చిన ప్రజలతో మాట్లాడి స్వయంగా ఆహార నాణ్యతను అడిగి తెలుసుకున్నారు. కిచెన్ పరిశుభ్రతను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. త్రాగునీరు,వాడుక నీరు,నిరంతరాయంగా రావాలన్నారు. నోడల్ ఆఫీసర్లు అందరూ తమ తమ అన్న క్యాంటీన్‌లను ప్రతి రోజు వీక్షించి ఎటువంటి లోపాలున్న వెంటతనే సరి చేయాలని,ఎటువంటి రిపేర్లు ఉన్న వెంటనే మరమ్మత్తులు చేయించేటట్టు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో కమీషనర్‌తో పాటు జనల్ కమీషనర్ రమ్య కీర్తన,అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ,సిడిఓ శ్రీకాంత్,సిబ్బంది పాల్గొన్నారు.



## ఆప్ సబ్ కీ ఆవాజ్ స్వచ్ఛంధ సంస్థ మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహించాలి : సిపి

విజయవాడ కార్పొరేషన్,డిసెంబరు 1,ప్రభాతవార్త: ఆప్ సబ్ కీ ఆవాజ్ స్వచ్ఛంధ సంస్థ వారు చేస్తున్న పలు సేవా కార్యక్రమాల్లో భాగంగా నేడు ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమీషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న హోంగార్డులకు,వారి కుటుంబ సభ్యులకు ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించడం చాలా సంతోషమని,ప్రజలకు ఇటువంటి మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ నెల 6వ తేదీ హోంగార్డ్స్ రైజింగ్‌డే పురస్కరించుకొని పోలీస్ కమీషనరేట్‌లో నిత్యం విధులు నిర్వహిస్తూ పని ఒత్తిడిలో పడి తమ ఆరోగ్యాలను నిర్లక్ష్యానికి గుఅగుట వలన వారికి ఆరోగ్య సమస్యలు తలెత్తిన నిరంతరం ఉద్యోగంలో కష్టపడుతున్న హోంగార్డులు ప్రతి ఒక్కరికీ ఆరోగ్యపరంగా మెరుగుపడి విధి నిర్వహణ సమర్థవంతంగా చేసే నిమిత్తం ఎన్టీఆర్ జిల్లా సిపి రాజశేఖరబాబు సూచనల మేరకు ఆప్ సబ్ కీ ఆవాజ్ స్వచ్ఛంధ సంస్థ వారు వివిధ వైద్యశాలలకు చెందిన ప్రముఖ వైద్యులచే ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమీషనరేట్ పరిధి లోని హోంగార్డులకు వారి కుటుంబ సభ్యులకు సోమవారం ఏఆర్ గ్రౌండ్ నందు ఉచిత మెడికల్ క్యాంపును నిర్వహించారు. దీనిని ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డిసిపి కెజివి సరిత,డిసిపి ఎస్‌విడి ప్రసాద్,ఏఆర్ఏడిసిపి కె.కోటేశ్వరరావు,హోంగార్డ్స్ డిఎస్‌పి ఎస్‌వి రమణ,హోంగార్డ్స్ ఆర్ఐ సుధాకరరెడ్డి,ఆప్ సబ్ కీ ఆవాజ్ స్వచ్ఛంధ సంస్థ అధ్యక్షులు శివకుమార్,డాక్టర్ రాధామాధవి,బి.కిరణ్‌కుమార్,కె.ఈశ్వరరావు,ప్రముఖ డాక్టర్లు డాక్టర్ తులసి,డాక్టర్ వర్ష,డాక్టర్ రేవతి,డాక్టర్ గీతికా,డాక్టర్ నీహారిక,డాక్టర్ తేజస్విని,హోంగార్డులు తదితరులు పాల్గొన్నారు.



## భగవద్గీత 18 అధ్యాయాల పారాయణం

తిరువూరు, డిసెంబర్ 1, ప్రభాతవార్త : గీత జయంతి సందర్భంగా శ్రీ వెంకటాచల స్వామి దేవస్థానంలో భగవద్గీత 18 అధ్యాయాల పారాయణం నిర్వహించారు. పారాయణం చేసిన వాళ్లకు సన్మానం చేసి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వాదిరాజు డాక్టర్ తాళ్లూరి రామ కోటేశ్వరావు, కుందా వెంకటేశ్వరరావు వారిని కొల్లిపర సుబ్బారావు, విజయలక్ష్మి ౖ దంపతులు సన్మానం చేశారు.



## సచివాలయాల్లో కమిషనర్ ఆకస్మిక తనిఖీ

తిరువూరు, డిసెంబర్ 1, ప్రభాతవార్త : తిరువూరు నగర పంచాయతీ పరిధిలోని 6వ సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన మున్సిపల్ కమిషనర్ కె .మనోజ, రికార్డులు పరిశీలించి, ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను త్వరగా పరిష్కరించవలసిందిగా ఆదేశాలు జారీ చేశారు.



## అంతరరాష్ట్ర దొంగలు అరెస్టు

**గుంటూరు క్రైమ్, డిసెంబర్ 1, ప్రభాతవార్త:** ఇంటి దొంగతనాలకు పాల్పడుతున్న ఇరువురు అంతర్ రాష్ట్ర దొంగలను పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు.వారి వద్ద నుండి 26 లక్షల యాభై వేలు విలువైన 227 గ్రాముల బంగారు, 182 గ్రాముల వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం గత నెల 8వ తేదీన లాలాపేట పోలీసుస్టేషన్ పరిధిలోని సంపత్ నగర్ మెయిన్ రోడ్డులో నివాసం ఉంటున్న అవ్వారు వెంకటప్పయ్య శాస్త్రి ఇంటికి తాళాలు వేసి తిరుపతి కి వెళ్ళాడు.తిరిగి12వ తేదీన ఇంటికి చేరుకున్నాడు.మెయిన్ రోడ్డు వైపు ఉన్న తాళాలు పగలగొట్టి,తలుపులు తెరిచి ఉండడంతో లోపలికి వెళ్లి చూసాడు.బీరువా తెరవబడి ఉండి అందులో వెండి,బంగారు ఆభరణాలు అపహరణకు గురైనట్లు గమనించాడు.వెంటనే లాలాపేట పోలీసులకు ఫిర్యాదు చేశాడు.కేసు నమోదు చేస్తున్న లాలాపేట పోలీసులు సి.సి.యస్ పోలీసుల సహకారంతో ఎస్పీ ఆదేశాల మేరకు దర్యాప్తు కొనసాగించారు. సి.సి.యస్ డిఎస్పీ మధుసూదన్ ఈస్టు డిఎస్పీ అబ్దుల్ అజీజ్ లాలాపేట సిఐ శివప్రసాద్, సీసీఎస్ ఎస్.ఐ రాములు,పోలీసు సిబ్బంది అతిచకచక్యం తో నిందితులైన గోరంట్ల తూర్పు బజారుకు చెందిన చిల్లర సురేష్,విజయవాడ రామలింగేశ్వర నగర్ కు చెందిన కాజా నాగవీర భాస్కరావు లను అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించగా వారు నేరం అంగీకరించారు. వీరు పాత నేరస్తులు కావడంతో సులువుగా నేరాలు చేయుటలో సిద్ధస్తులు అయ్యారని ఎస్పీ వెల్లడించారు. చిల్లర సురేష్ పై గుంటూరు పట్టణంలోని పట్టాభిపురం, ఆరెండల్ పేట,కొత్తపేట, లాలాపేట, పాతగుంటూరు, నల్లపాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికీ78కి పైగా ఇంటి దొంగతనాల కేసులు ఉన్నట్లు ఎస్పీ తెలిపారు. ఇతను పై సస్పెక్ట్ షీట్ నెంబర్809 గా నమోదైంది. గుంటూరు జిల్లా పోలీసు వారు గురించిన టాప్ టెన్ దొంగల జాబితాలో చిల్లర సురేష్ మొదటి వాడు అని ఎస్పీ పేర్కొన్నారు. రెండో ముద్దాయి నాగవీర భాస్కర్ రావు తెలంగాణ రాష్ట్రం లోని హుజూర్ నగర్ జైలు నుండి గంజాయి కేసులో అరెస్టు అయ్యాడు.జైలులో ఉన్న సమయంలో సురేష్ తో పరిచయం ఏర్పడి ఇరువురు బయటకు వచ్చిన అనంతరం కలిసి విజయనగరం జిల్లాలో ఇంటి దొంగతనాలు చేయగా విజయనగరం పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు పంపారు.బెయిల్ పై వచ్చిన తర్వాత మరల ఇంటి దొంగతనాలు చేస్తూ దొంగిలించిన ఆభరణ సొత్తును పంచుకొంటూ జల్సాలు చేస్తుంటారు. దొంగలు వద్ద నుండి దొంగిలించిన సొత్తును కొనుగోలు చేసిన గుంటూరు శివనాగరాజు కాలనీకి చెందిన లంకా రాజేష్ ని కూడా అరెస్ట్ చేసినట్లు ఎస్పీ తెలియజేశారు.



## 6 నుంచి ఏఎన్‌యు యువజనోత్సవాలు



ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, డిసెంబరు1, ప్రభాతవార్త: ఏఎన్‌యు అంతర కళాశాలల యువజనోత్సవాలు ఈనెల 6,7,8 తేదీలలో జరుగనున్నాయి. ఈ మేరకు 2025-2026 కోఆర్డినేటర్ ఆచార్య ఎస్.మురళీమోహన్ అన్ని కళాశాలల ప్రిన్సిపాల్స్, కల్చరల్ కోఆర్డినేటర్‌లకు యువజనోత్సవాల వివరాలను, నిబంధనలను పంపారు. ఆయా కళాశాలల నుంచి యువజనోత్సవాల్లో పాల్గొనే విద్యార్థి కళాకారులను పంపాలని సూచించారు. ఆర్ట్స్ కళాశాలకు సంబందించి 3,4 తేదీల్లో మ్యూజిక్, ఫైన్ ఆర్ట్స్, థియేటర్, డాన్స్, లిటరరీ ఈవెంట్స్ పోటలు నిర్వహించి జట్టును ఎంపిక చేయనున్నట్లు ప్రిన్సిపాల్ ఆచార్య యం.సురేష్‌కుమార్ తెలిపారు. ఆర్ట్స్ కళాశాలకోఆర్డినేటర్‌గా ఆచార్య మాధవి వ్యవహరిస్తారని పేర్కొన్నారు. పోటీల వివరాలకు డాక్టర్ యం.వసంతరావు (ఎడ్యుకేషన్-9848519890), డాక్టర్ షేక్ రమీ బేగం (హిస్టరీ అండ్ ఆర్కియాలజీ- 9642693929)లను సంప్రదించాలని సూచించారు.

**విభాగాలను తనిఖీ చేసిన ప్రిన్సిపాల్:** ఏఎన్‌యులోని ఆర్ట్స్ కళాశాలలో పలు విభాగాలను సోమవారం కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య యం.సురేష్‌కుమార్ ఆకస్మిక తనిఖీలు చేశారు. తరగతుల నిర్వహణ, టైం టేబుల్ అమలు అధ్యాపకుల హాజరు వంటి విషయాలను పరిశీలించారు.

## పెన్షన్ లబ్దిదారులకు రూ.25.50లక్షల నగదు పంపిణీ

ఎ కొండూరు, డిసెంబర్ 1, ప్రభాతవార్త :ఎపి స్టేట్ సిఎం నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలం రామచంద్రాపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ లీడర్ మండల టిడిపి అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో గ్రామ సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ కృష్ణారావు ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్‌ల పంపిణీ కార్యక్రమాన్ని ఒక సామాజిక బాధ్యతగా సోమవారం తెల్లవారుజామునే లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్ నగదును అందచేశారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం విడుదల చేసిన రామచంద్రాపురం సచివాలయం పరిధిలోని రామచంద్రాపురం లక్ష్మీపురం కోమిటికుంట గ్రామాల్లోని 485మంది వివిధ రకాల పెన్షన్ లబ్దిదారులకు రూ.25,55,500/-లను పంపిణీ చేసినట్లు కృష్ణారెడ్డి తెలిపారు. కొత్తగా ఒక పింఛన్ మంజూరైనట్లు కృష్ణారెడ్డి తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో హైస్కూలు విద్యా కమిటీ ఛైర్మన్ పందిళ్ల నాగరాజు, తెదేపా నేత శ్యామల శివారెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలు సచివాలయ సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారు.



## సిఎం చంద్రబాబు సూపర్-6 పథకాలు సూపర్‌హిట్

ఎ కొండూరు, డిసెంబర్ 1, ప్రభాతవార్త : సిఎం చంద్రబాబు ఆదేశాల మేరకు ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి తిరువూరు పార్టీ పట్టణ పరిశీలకుడు ఎస్ఎం ఫైజాన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉద్యోగ సిబ్బంది పాల్గొని సోమవారం ఉదయాన్నే అందచేశారు. ఈ సందర్భంగా ఫైజాన్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధినేత సిఎం చంద్రబాబు సార్వత్రిక ఎన్నికల ముందే సూపర్ 6 పథకాల్లో భాగంగా పేదల పింఛన్ నగదును రూ.4వేల నుండి రూ.15వేల వరకు రాష్ట్రం ఆర్థికంగా వెనుకబడి ఉన్న వివిధ రకాల పెన్షన్‌ల నగదును పెంచి ప్రతినెలా 1వ తారీఖున లబ్దిదారుల ఇళ్లకు వెళ్ళి పంపిణీ చేయించడం సిఎం చంద్రబాబుకు పేదల పట్ల ఉన్న దయ అబిమానం ప్రేమకు నిదర్శనమని ఈ సిఎం చంద్రబాబు నిర్ణయం సాహసోపేతమని సూపర్-6 సూపర్‌హిట్ అని పలువురు పింఛన్ల లబ్దిదారులు సిఎం చంద్రబాబు పరిపాలన అనుభవానికి పేద లబ్దిదారుల్లో ఆనందం కళ్లల్లో ఆనందభాష్పాలు జాలువారుతున్నాయని ఎస్ఎం ఫైజాన్ పేర్కొన్నారు. ఫైజాన్ వెంట వార్డు సచివాలయ సిబ్బంది, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## టిడిపి అధ్యక్షుడు కొండెపాటి ఆధ్వర్యంలో పెన్షన్ల పంపిణీ

ఎ కొండూరు, డిసెంబర్ 1, ప్రభాతవార్త : ఎ కొండూరు మండలం చీమలపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొండెపాటి వెంకట సుబ్బారావు ఆధ్వర్యంలో గ్రామ సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ కె.కుసుమ వివిధ రకాల ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ లబ్దిదారులకు సోమవారం తెల్లవారు జామునే లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి నగదు పంపిణీ చేశారు. తెల్లవారుజామునే ఇళ్లకు వచ్చి ప్రతినెలా 1వ తారీఖున ఈ నగదు చేతికి అందుతుండడంతో షుగర్ బిపి వివిధ రోగులకు ఈ డబ్బు అందుతుండడంతో వివిద మందుల షాపుల్లో ప్రయివేటు డాక్టర్ల వద్ద వైద్యం చేయించుకుంటున్న అప్పులు ఖర్చులకు చెల్లిస్తున్నామని పలువురు రోగులు తమ ఉపశమనాన్ని తెలిపారు.



## రామచంద్రాపురంలో మౌలిక వసతుల పరిష్కారంలో అధికారుల విఫలం..

ఎ కొండూరు, డిసెంబర్ 1, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం రామచంద్రాపురం గ్రామంలో గత 4 నెలల నుండి ప్రజలకు మౌలిక సదుపాయాలు సరిగా లేక వారి పరిష్కారంలో గ్రామ పంచాయతీ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని వెంటనే గ్రామంలో విద్యుత్ తాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజల సమస్యలు వెంటనే పరిష్కరించి ఆదుకోవాలని మహిళా సంఘం వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సోమవారం గ్రామ సచివాలయం ముందు ధర్నా చేసి ముట్టడించారు. ఈ సందర్భంగా వ్య.కా.సం మండల కార్యదర్శి పి.ఆనందరావు మాట్లాడుతూ ప్రజలు తీవ్రమైన మంచినీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నారని అలాగే వీధి దీపాలు వెలుగక రాత్రిపూట ప్రజలు అవస్థలు పడుతున్నారని అంతర్గత రహదారులు సరిగా లేక చినుకు పడితే మోకాలి లోతు బురదలో నడుస్తున్నారని అలాగే డ్రైనేజి వ్యవస్థ లేక మురుగునీరు రోడ్లపై నుండి గృహాల్లోకి చేరుతుండడంతో జ్రలు అనారోగ్యం పాలయ్యే పరిస్థితులు భయానకంగా ఉన్నాయని గ్రామ సచివాలయ ఉద్యోగులకు సైతం సచివాలయం వద్ద నీటి సౌకర్యం లేక అవస్థలు పడుతున్నారని ఇకనైనా గ్రామంలో నెలకొని ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించి ప్రజల కష్టాలను తొలగించి ప్రజారోగ్యాన్ని కాపాడి ఆదుకోవాలని ఆనందరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## కంభంపాడులో పింఛన్ల పంపిణీ

ఎ కొండూరు, డిసెంబర్ 1, ప్రభాతవార్త :ఎ కొండూరు మంలం కంభంపాడు గ్రామంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ రాచమళ్ల వెంకటేశ్వరరావు తెదేపా గ్రామ అధ్యక్షుడు కొప్పుల శౌరి శ్రేణుల, నాయకుల ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్‌లు పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం తెల్లవారు జాము నుంచే లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శౌరి మాట్లాడుతూ సిఎం చంద్రబాబు పరిపాలన అనుభవం ద్వారా రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ప్రతి నెలా 1వ తారీకున పెన్షన్‌లు అందించడం సాహసోపేత నిర్ణయమని తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో దారా నాగేశ్వరరావు (బుజ్జి) తదితరులు పాల్గొన్నారు.



## పంబా భరత్‌కు ఘన నివాళులు

ఎ కొండూరు, డిసెంబర్ 1, ప్రభాతవార్త : ఎ కొండూరు మండలం చీమలపాడు గ్రామానికి చెందిన పాస్టర్ పంబా వెంకటరత్నం ఏకైక కుమార్డు తెలుగుదేశం పార్టీకి తన చివరి శ్వాస వరకు సేవలందించి తన ఓటు హక్కును వినియోగించిన పంబా భరత్ (28) కామెర్ల వ్యాధితో అకాల మృతి చెందడం పట్ల టిడిపి మండల మాజీ అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి భరత్ పార్థివ దేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించి సంతాపం తెలిపారు. భరత్ తెలంగాణ రాష్ట్రంలో (టి.ఎస్)లో ప్రయివేటు జాబ్ చేస్తూనే స్వగ్రామం వచ్చి ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి వోటు వేసి పార్టీపట్ల తనకున్న ప్రేమాభిమానాలు చాటుకుంటూ తన చివరి శ్వాస వరకు పార్టీకి కట్టుబడి పనిచేసిన యువకుడు వీరాభిమాని భరత్ మృతి పార్టీకి తీరని లోటని పార్టీ భరత్ కుటుంబానికి అన్ని విధాల ఆదుకుంటుందని కృష్ణారెడ్డి భరోసా కల్పించారు. ఇంకా ఈ కార్యక్రమంలో టిడిపి ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మేకల రామారావు (జాన్) గ్రామ పార్టీ సెక్రటరీ జంగా స్టాలిన్, టిడిపి సీనియర్ లీడర్ న్యాయంపల్లి రామకృష్ణ, జె కిషోర్, టిడిపి గ్రామ పార్టీ ఉపాధ్యక్షుడు పంబా గిరిబాబు, కొంజేటి ఇస్మాయిల్ టిడిపి శ్రేణులు, నాయకులు కార్యకర్తలు నివాళులర్పించారు. క్రైస్తవ మత పాస్టర్లు సంఘ సభ్యులు భరత్ అంతిమ యాత్రలో చివరిసారిగా వీడ్కోలు తెలిపారు.



## పోలీసు జాగిలం రెమో మృతి

**గుంటూరు క్రైమ్, డిసెంబర్ 1, ప్రభాతవార్త:** వయోభారంతో పోలీసు జాగిలం రెమో మృతి చెందడంతో గుంటూరు జిల్లా పోలీసులు పోలీసు గౌరవ లంచాలతో అంతిమ నివాళులు అర్పించారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు జిల్లా ఆదనపు ఆర్మ్డ్ రిజర్వ్ ఏ.ఎస్.పి హనుమంతరావు ఆధ్వర్యంలో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ లు, ఆర్.ఎస్.ఐ లు ఇతర పోలీసు పాల్గొన్నారు.

## 4న ఆర్టీసీ లాజిస్టిక్స్ అన్‌క్లైమ్డ్, అన్‌ఐడెంటిఫైడ్ పార్శిల్స్ బహిరంగ వేలం

విజయవాడ, డిసెంబర్ 1, ప్రభాతవార్త: ఎపిఎస్ ఆర్టీసీ విజయవాడ పిఎన్‌బిఎస్ లాజిస్టిక్స్ అన్‌క్లయిమ్డ్, అన్‌ఐడెంటిఫైడ్ పార్శిల్స్‌ను ఈనెల 4వ తేదీన గురువారం బహిరంగ వేలం జరుగుతుందని ఎన్టీఆర్, కృష్ణాజిల్లా అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ (కమర్షియల్) ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి విజయవాడ పిఎన్‌బిఎస్ ఎటిఎం(సి) కార్యాలయం ఎదురుగా ఏర్పాటు చేసిన బహిరంగ వేలం పాటలో ఔత్సాహికులైన వేలంపాటదారులు పాల్గొనాలని కోరారు.

## కంటి చూపు లేకుంటే అన్నీ సమస్యలే : ప్రత్తిపాటి

చిలకలూరిపేట, డిసెంబర్ 1, ప్రభాతవార్త: వృద్ధుల్ని తమ బిడ్డలు, కుటుంబసభ్యులు ప్రేమ, గౌరవంతో చూస్తారనే ప్రభుత్వం వారికి ఠంఛన్ గా ఒకటో తేదీన పింఛన్లు అందిస్తోందని, వయసు పైబడినవారు అనారోగ్య సమస్యలతో బాధపడుతూ, దూరం వెళ్లి వైద్యసేవలు పొందలేరనే ప్రత్తిపాటి ఫౌండేషన్ పలు రకాల వైద్య శిబిరాలు ఉచితంగా నిర్వహిస్తోందని మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. పట్టణంలోని 28వ వార్డులో ప్రత్తిపాటి ఫౌండేషన్, శంకర కంటి ఆసుపత్రి సంయుక్త సహకారంతో జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రత్తిపాటి సోమవారం ప్రారంభించి మాట్లాడారు . వినికిడి సంబంధిత సమస్యలున్నవారికి 7న ఉచిత వైద్య శిబిరం కంటి చూపు సరిగా లేకుంటే ఎన్నో అవస్థలు పడాలని, ఒకరిపై ఆధారపడే వయసులో ఉన్న వృద్ధులు మరిన్ని సమస్యలు ఎదుర్కొంటారని ప్రత్తిపాటి చెప్పారు. పేదలకు ఉచిత వైద్యసేవలు అందించే సంస్థలకు ప్రభుత్వ సహాయ సహకారాలు ఉంటాయన్న ప్రత్తిపాటి.. శంకర కంటి ఆసుపత్రి వారు పేదలకు అందించే వైద్యసేవల్లో కూటమిప్రభుత్వ సహకారం కూడా ఉందన్నారు. ప్రత్తిపాటి






ఫౌండేషన్ ఏర్పాటు చేసిన 38వ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని కంటిసంబంధిత సమస్యలతో బాధపడేవారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నియోజకవర్గ ప్రజల ఆరోగ్య రక్షణకు ప్రత్తిపాటి ఫౌండేషన్ ఎల్లప్పుడూ ముందుంటుం దన్నారు. ప్రత్తిపాటి ఫౌండేషన్ సేవా కార్యక్రమాలపై టీడీపీ శ్రేణులు ప్రజలక విస్తృత అవగాహన కల్పించా లని, వార్డు, బూత్, క్లస్టర్, యూనిట్ ఇన్ ఛార్జ్ లు ప్రజల అనారోగ్య సమస్యల్ని గుర్తించి, ఫౌండేషన్ వైద్య శిబిరాలకు వారిని చేర్చాలన్నారు. 7వ తేదీన వినికిడి (చెవిటి, మూగ) సంబంధిత సమస్యలున్న వారికి ప్రత్తిపాటి గార్డెన్స్ లో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు ప్రత్తిపాటి చెప్పారు. వైద్య పరీక్షలు చేసిన తర్వాత సమస్య ఉన్నవారికి ఉచితంగా వినికిడి మిషన్లు కూడా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, టీడీపీ నాయకులు మద్దిబోయిన శివ, షేక్ మస్తాన్ వలి, శంకర్ కంటి ఆసుపత్రి డాక్టర్ శ్రీనివాసరావు, ఫౌండేషన్ నిర్వాహకులు కంచర్ల శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ల రూపంలో రూ.55వేల కోట్లు అందించి చంద్రబాబు చరిత్ర సృష్టించారు : ప్రత్తిపాటి

చిలకలూరిపేట, డిసెంబర్ 1, ప్రభాతవార్త: సామాజిక పింఛన్ల పంపిణీలో భాగంగా రూ.55 వేలకోట్ల సాయం పేదలకు అందించడం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు రికార్డు సృష్టించాడని, పేదల పక్షపాత ప్రభుత్వం పనితీరు ఎలా ఉంటుందో దేశానికి చూపించాడని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. పేదల సేవలో భాగంగా సోమవారం ఆయన ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ చేశారు. పట్టణంలోని 30, 31 వార్డులతో పాటు చిలకలూరిపేట



మండలం రాజాపేట, నాదెండ్ల మండలం మల్లయ్యపాలెం, యడ్లపాడు మండలం కారుచోల గ్రామాల్లో పర్యటించిన ప్రత్తిపాటి.. తొలుత అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. రాజాపేట గ్రామంలో రూ.9.80 లక్షలతో నిర్మించనున్న ప్రాథమిక పాఠశాల ప్రహరీ నిర్మాణపనులకు, కారుచోల గ్రామంలో రూ.6 లక్షలతో చేపట్టిన ప్రాథమిక పాఠశాల భవనం మరమ్మతుల పనులకు శంకుస్థాపన చేశారు. తరువాత పేదల ఇళ్లకు వెళ్లిన ప్రత్తిపాటి.. లబ్ధిదారులకు పింఛన్లు అందించి ప్రభుత్వ పథకాలపై వారికి అవగాహన కల్పించారు. అనంతరం పలుచోట్ల ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. తొలుత పింఛన్ల అందించిన అనంతరం పట్టణంలో మీడియాతో మాట్లాడారు.మేనిఫెస్టో అమల్లో చంద్రబాబు కూటమిప్రభుత్వాన్ని దేశానికే ఆదర్శంగా నిలిపారు పేదల సంక్షేమం, రాష్ట్రాభివృద్ధికోసం ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ లు పట్టువదలని విక్రమార్కుల్లా పనిచేస్తున్నారని, విశాఖ సీఐఐ సమ్మిట్ ద్వారా ఆకర్షించిన రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులతో కలిగే ప్రయోజనాల్ని ప్రజలకు అందించేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నారని ప్రత్తిపాటి చెప్పారు. ప్రతి ఇంటికి పెద్దకొడుకుగా అండగా ఉంటానన్న హామీని చంద్రబాబు నిలబెట్టుకున్నారని, మేనిఫెస్టో హామీల అమల్లో కూటమిప్రభుత్వాన్ని దేశానికే ఆదర్శంగా నిలిపారని ఈ సందర్భంగా ప్రత్తిపాటి తెలిపారు.. రాష్ట్రంలో 1.40 కోట్ల కుటుంబాలుంటే 67 లక్షల కుటుంబాలకు చంద్రబాబు పింఛన్లు అందిస్తున్నారన్నారు. సోమవారం ఒక్కరోజే నియోజకవర్గ వ్యాప్తంగా రూ.15.82,27,000 (రూ.16కోట్లు) పింఛన్ల రూపంలో పేదలకు అందచేశామన్నారు. జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, టీడీపీ జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, టీడీపీ నాయకులు కందిమల్ల రఘురామారావు , మద్దినేని సుబ్బారావు, మద్దిబోయిన శివ, షేక్ మస్తాన్ వలి, ముల్లా కరీముల్లా, గంజి శ్రీనివాసరావు, పోపూరి వెంకయ్య, మద్దూరి శ్రీనివాస రెడ్డి, వార్డు, గ్రామ నాయకులు, కూటమి నాయకులు, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబు, ఎంపీడీవోలు, ఎమ్మార్వో లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## చెల్లి ప్రకాశం మృతికి నివాళి

నాదెండ్ల, డిసెంబర్ 1, ప్రభాతవార్త: చిలకలూరిపేట నియోజకవర్గం, నాదెండ్ల మండలం, మల్లాయపాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు చెల్లి ప్రకాశం ఇటీవల మరణించడం జరిగింది. సోమవారం ఆయన ఇంటికి వెళ్లి పూలమాలలు వేసి, నివాళులర్పించి, వారి కుటుంబసభ్యులను పరామర్శించిన నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తదితరులు

## ఎంజి స్కూల్ విద్యార్థులచే ఎయిడ్స్ అవగాహన ర్యాలీ




చిలకలూరిపేట, డిసెంబర్ 1, ప్రభాతవార్త: డిసెంబర్ 1 వ తేదీ,వరల్డ్ ఎయిడ్స్ డే సందర్భంగా ఎ.యం. జి.విద్యార్థిని, విద్యార్థులు చిలకలూరిపేట పట్టణములో ర్యాలీ చేసారు.ఎయిడ్స్ పై అవగాహన కల్పించడం కొరకు విద్యార్థులు ప్లకార్డ్స్ ప్రదర్శిస్తూ, ఎయిడ్స్ గురించిన స్లోగన్స్ పలుకుతూ పట్టణ ప్రజలకు ఎయిడ్స్ ను గురించి అవగాహన కల్పించారు. ఇందులో తిలీబి స్కూల్ టీచర్స్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## 3న 'చలో విజయవాడ' .. అగ్రిగోల్డ్ బాధితుల ఆవేదన యాత్రను జయప్రదం చేయాలి

చిలకలూరిపేట, డిసెంబర్ 1, ప్రభాతవార్త: చిలకలూరిపేట: డిసెంబర్ 3 న చలో విజయవాడ అగ్రిగోల్డ్ బాధితుల ఆవేదన యాత్ర జయప్రదం చేయాలని సీపీఐ ఏరియా కార్యదర్శి తాళ్లూరి బాబురావు, అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కె మంత్రు నాయక్ కోరారు. సోమవారం సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ పదేళ్లుగా వేలాది డిపాజిటర్లు ఆర్థిక, మానసిక, ఆరోగ్యపరమైన కష్టాల్లో




అల్లాడుతుండగా, ఎన్నికల ముందు బాధితులకు న్యాయం చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీలు నేడు అమలు కాకపోవడం బాధాకరమన్నారు. అగ్రిగోల్డ్ బాధితులపై ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్య వైఖరిని నాయకులు తీవ్రంగా ఖండించారు.కంపెనీకి స్పష్టమైన ఆస్తులు ఉన్నప్పటికీ డిపాజిటర్లకు చెల్లింపులు జరగకపోవడం వ్యవస్థ వైఫల్యాన్ని సూచిస్తోందన్నారు. డిసెంబర్ 3న విజయవాడలో జరిగే ఆవేదనా యాత్ర బాధితుల న్యాయ పోరాటానికి చారిత్రాత్మక మలుపవుతుందని పేర్కొన్నారు.

## ఘనంగా గురజాడ అప్పారావు వర్ధంతి

చిలకలూరిపేట, డిసెంబర్ 1, ప్రభాతవార్త: చిలకలూరిపేట పట్టణంలోని వెనకబడిన తరగతుల




బాలుర హాస్టల్ లో ఆదివారం జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ (గార్డ్స్) ఆధ్వర్యంలో మహాకవి గురజాడ అప్పారావు 110వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ప్రముఖ సాహితీ విమర్శకులు డా.పీవీ సుబ్బారావు పాల్గొని గురజాడ జీవిత చరిత్రను విద్యార్థులకు వివరించారు. కొన్ని గురజాడ గేయాలు పాడి వినిపించారు. అనంతరం విద్యార్థులకు కథల పుస్తకాలు ఉచితంగా అందజేసి, వారిచే చదివించి పఠనాసక్తి కలిగించారు. తొలుత గురజాడ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రచురణల విభాగం కన్వీనర్ డా. దార్ల బుజ్జిబాబు, హాస్టల్ వార్డన్ కృపవతి, రవికిరణ్ తదితరులున్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## అరాచక శక్తులపై ఉక్కు పాదం: ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు

నరసరావుపేట, డిసెంబరు1 ప్రభాతవార్త : కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత రాష్ట్రంలో అన్యాయాలు, అక్రమాలకు విముక్తి లభించిందని, కిరాయి గుండాలను, రౌడీలను ఉక్కుపాదం మోపి అణచివేశామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. స్థానిక 15,17 వార్డులలో సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ చేశారు. ఇంటింటికీ తిరిగి పెన్షన్లను అందజేసిన అనంతరం



ఆయన విలేకరులతో మాట్లాడారు. గత వైసీపీ ప్రభుత్వంలో నరసరావుపేట పట్టణంలోని వరవకట్ట ప్రాంతం అసాంఘిక శక్తులకు నిలయంగా ఉండేదని చెప్పారు. మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి హత్యా రాజకీయాలను ప్రోత్సహించడంతో, రౌడీలు, గుండాలు ఈ ప్రాంతాన్ని ఆక్రమించి ఎన్నో దుర్మార్గాలు చేశారని ఆరోపించారు. రౌడీలను పక్కన పెట్టుకుని హత్యలు చేయించి ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారు. ప్రధానంగా వరవకట్ట ప్రాంతంలో కిరాయి గుండాల రాజ్యం ఏలారన్నారు. గత సార్వత్రిక ఎన్నికల సమయంలో వైసీపీ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరిన చిన్నపరెడ్డిపై మాజీ ఎమ్మెల్యే గుండాలు దాడి చేసి ఒక చేతిని విరగగొట్టారని తెలిపారు. అలాగే, బీజేపీ నాయకుడు రామకృష్ణపై అక్రమ కేసులు పెట్టి వేధించారని, ముస్లిం నాయకుడు ఇబ్రహీంను, మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి తన గుండాల చేత హత్య చేయించారని ఆరోపించారు. ప్రస్తుతం వరవకట్ట ప్రాంతం ప్రశాంతంగా ఉందన్నారు. మహిళలు, చిన్నారులు స్వేచ్ఛగా తిరిగే వాతావరణాన్ని కల్పించామని ఎమ్మెల్యే తెలిపారు. ఇలాంటి మంచి పాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాచర్లలో 'పిన్నెల్లి' చేసిన అభివృద్ధిని 'కాసు' చూపించాలి
## మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డిపై మాచర్ల ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి విమర్శ


నరసరావుపేట, డిసెంబర్ 1 ప్రభాతవార్త :గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి .... మీ తాత కాసు అయితే .... మీ నాన్న అరకాసు, నువ్వు పావు కాసు అని కాసు కుటుంబాన్ని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. సోమవారం పల్నాడు జిల్లా టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబుతో కలిసి జూలకంటి బ్రహ్మారెడ్డి కాసు కుటుంబంపై తీవ్రస్థాయిలో దుమ్మెత్తి పోశారు. మాచర్ల గురించి కాసు మహేష్ కి ఏం తెలిసని మాట్లాడుతున్నారని అన్నారు. ఓ విగ్రహాల దొంగ అని, ఒక దోపిడీ దారుడని, పెద్ద అవినీతిపరుడు మీ పార్టీ జిల్లా అధ్యక్షుడని అన్నారు. అది ఒక దౌర్భాగ్యమన్నారు. విగ్రహాల దొంగ అని మీ పిన్నెల్లి ని ఎన్నిసార్లు విమర్శించినా, ఒక్కసారి అయినా ఖండించాడా అని ప్రశ్నించారు. తమ సొంత నియోజకవర్గాన్ని వదిలి పారిపోయింది తాను కాదని, పారిపోయింది కాసు కృష్ణారెడ్డి, మహేష్ రెడ్డిలే నని చెప్పారు. 1972లో అప్పటి ప్రభుత్వం పేద, బడుగు బలహీన వర్గాల ప్రజల చదువు కోసం నరసరావుపేటలో శ్రీ కాసు రాఘవమ్మ బ్రహ్మానందరెడ్డి కళాశాల కట్టించేందుకు అతి తక్కువ ధరకు భూమిని కేటాయించారన్నారు. కానీ మహేష్ రెడ్డి నువ్వు ఏం చేసావ్, కాసు రాఘవమ్మ పేరును తొలగిస్తూ జీఓ తీసుకువచ్చావన్నారు. మా తాత నేతులు



తాగారని గొప్పలు పోతావేగాని, మీ తాత విగ్రహాన్ని తీసుకువచ్చి నడిరోడ్డుపై పడేశావని విమర్శించారు. అసలు ఏ కళాశాలలోనైనా సినిమా హాళ్లు, కళ్యాణ మండపాలు కడతారా అని ప్రశ్నించారు. క్రికెట్ స్టేడియం అని చెప్పి దానిపై, డబ్బులు గుంచుకుంటున్నామన్నారు. నీ తాతలు సంపాదించి కట్టిన కోటలు ఏమీ లేవనీ, నాకు తెలిసి మీ నాన్న కాసు కృష్ణారెడ్డి కూడా అవినీతిపరుడు కాదని, ఐతే కాసు సెంట్రల్ షాపింగ్ మాన్ కట్టడానికి నీకు కాసులు ఎలా వచ్చాయి కాసు అని ప్రశ్నించారు. గత ఐదేళ్లలో గురజాలలో మహేష్ రెడ్డి దోపిడీ చేసిన డబ్బుతోనే ఈ షాపింగ్ మాల్ కట్టాడని ఆరోపించారు. ఈ విషయం పల్నాటి ప్రజలకు తెలుసన్నారు. 23 ఎకరాల భూమిని, ప్రభుత్వాన్ని అడ్డుపెట్టుకుని కబ్జా చేసిన కబ్జాదారుడన్నారు. మహేష్ కి నిజంగా దమ్ము ధైర్యం ఉంటే అతని ప్రాపర్టీస్ మీద సిబిఐ దర్యాప్తు చేయాలా, లేక ఈడి దర్యాప్తు కావాలా చెప్పమన్నారు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డిపై చిన్నతనంలోనే డబుల్ మర్డర్ కేసులో ముద్దాయన్నారు. మాచర్లలో పిన్నెల్లి ఎంతో అభివృద్ధి చేశాడని కాసు చెబుతున్నాడని, దమ్ముంటే మాచర్లకు వచ్చి పిన్నెల్లి చేసిన అభివృద్ధిని చూపించాలన్నారు. పల్లెటూర్లలోని సాధారణ రోడ్లు కూడా వేయించలేని పిన్నెల్లి, నేషనల్ హైవే తీసుకువచ్చాడని పచ్చి అబద్ధాలు చెబుతున్నాడని విమర్శించారు. దొంగలకు దొంగ సపోర్టు అన్నట్టు, కాసు మహేష్ వ్యవహరిస్తున్నాడన్నారు. మాచర్లలో పిన్నెల్లి చేసిన దుర్మార్గాలు దోపిడీలు, అవినీతిని నేను చూపిస్తా రా అని మహేష్ కు సవాల్ విసిరారు. ఒక సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చి, మీ తాతను ఎదిరించి గెలిచిన మొనగాడు మా నాన్న జూలకంటి నాగిరెడ్డి అని తెలిపారు. మీ నాన్న గురజాలకు వస్తే ఓడించింది మా నాన్నే అన్నారు. 62 ఏళ్ళు నిజాయితీగా జూలకంటి కుటుంబమన్నారు. మా కుటుంబపు నిబద్ధత, నిజాయితీ, చరిత్ర, తాము ఎన్ని ఆస్తులను పోగొట్టుకున్నామో పల్నాటి ప్రజలకు తెలుసన్నారు. పల్నాడులో అభివృద్ధి అని చెబుతూ 50 సంవత్సరాలు ప్రజలను మోసం చేసింది కాసు కుటుంబమే అన్నారు. అవమానాలు, బాధలు, ఆర్థిక దోపిడీలకు గురి అయి, పల్నాడును ప్రశాంతంగా ఉంచితే, డబుల్ మర్డర్ చేయిస్తారా, అలాంటి వాడికి నువ్వు సపోర్ట్ చేస్తావా అని తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. మాచర్లకు నువ్వొస్తావో, పిన్నెల్లి వస్తాడో, వాడి బాబు వస్తాడో రండి .... 20 ఏళ్లలో చేసిన అభివృద్ధి చూపించండని సవాల్ విసిరారు. ఎన్నికల్లో పిన్నెల్లి ఓడిపోతే రాజకీయం సన్యాసం చేస్తానని అన్నది నిజమా కాదా అన్నారు. పల్నాడు రక్తసిక్తం వైసీపీ నాయకులేనని స్పష్టం చేశారు. పిన్నెల్లి కాళ్ళమీద పడితే నీకు నరసరావుపేట ఎమ్మెల్యే సీటు కేసు రాదన్ని, మీ అధినేత జగన్ కాళ్లు పట్టుకుంటే నీకు నరసరావుపేట సీటు వస్తుందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు.

## ఫిర్యాదులు స్వీకరించిన పల్నాడు జిల్లా ఎస్పీ కృష్ణారావు

నరసరావుపేట క్రైమ్, డిసెంబర్ 1 ప్రభాతవార్త :: జిల్లా ఎస్పీ బీ కృష్ణారావు సోమవారం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి వినతి పత్రాలు స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి కుటుంబ, ఆర్థిక,ఆస్తి తగాదాలు,మోసం మొదలగు ఆయా సమస్యలకు సంబంధించి 94 ఫిర్యాదులు అందాయి.ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం



ద్వారా వచ్చిన ఫిర్యాదులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించడానికి కృషి చేయాలని ఎస్పీ ఆదేశాలు ఇచ్చారు. గురజాల కు చెందిన యువతికి ఉద్యోగ ప్రయత్నం చేయుచుండగా ఎల్ఐసి ఏజెంట్ గా పని చేస్తున్న ఒక వ్యక్తి గ్రహించి నీ కుమార్తె కు టీచర్ పోస్టు ఇప్పించగలను అని నమ్మించి ఫిర్యాది దగ్గర నుండి సుమారు ఐదు లక్షల రూపాయలు తీసుకున్నట్లు,డబ్బులు ఇచ్చే సమయంలో గురజాల మండలం పులిపాడు గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు మధ్యవర్తులు గా ఉన్నట్లు తెలిపారు. డబ్బుల గురించి అడిగితే ఫిర్యాది పై దౌర్జన్యం చేశారన్నారు.రొంపిచర్ల మండలం గోగులపాడు గ్రామానికి చెందినటువంటి ఫిర్యాది పిల్లలకు ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి నాదెండ్ల మండలం తూబాడు గ్రామానికి చెందినటువంటి భార్యాభర్తలు కలసి ఫిర్యాదు వద్ద నుండి దఫాల వారీగా 50 లక్షల రూపాయల తీసుకున్నట్లు, అదే విధంగా మరో ఒక వ్యక్తి కూడా ఉద్యోగం ఇప్పిస్తానని నాలుగు లక్షల రూపాయల నగదు తీసుకున్నట్లు వీరిద్దరిని ఉద్యోగం గురించి అడిగితే కాలయాపన చేస్తూ నమ్మించి మోసం చేస్తున్నట్లు తెలిపారు.నరసరావుపేట లోని రామిరెడ్డి పేటకు చెందిన మహిళను 2014వ సంవత్సరంలో ప్రకాశం జిల్లా దర్శి మండలం శివరాజ నగర్ కు చెందిన వ్యక్తికి వివాహం చేసినట్లు,ఆ తరువాత ఫిర్యాది కి ఒక ఆడ, ఒక మగ సంతానం కలిగినట్లు, ఫిర్యాది భర్త మిలిటరీ లో పనిచేస్తూ 2023వ సంవత్సరంలో అనారోగ్యంతో చనిపోయినట్లు, ఫిర్యాది భర్త చనిపోయినప్పటి నుండి ఫిర్యాది అత్తమామలు ఫిర్యాది ని ఇంటికి రానివ్వకుండా తిడుతూ కొడుతూ ఇబ్బందులకు గురి చేయగా అప్పటి నుండి ఫిర్యాది నరసరావుపేట కు వచ్చి పిల్లలను చదివించుకున్నట్లు తెలిపారు. ఫిర్యాది భర్త చనిపోయిన తరువాత మిలిటరీ నుండి రావలసిన బెనిఫిట్స్ పూర్తిగా తనకు రాకుండా అడ్డుపడుతున్నట్లు పేర్కొన్నారు.మాచర్ల పట్టణమునకు చెందిన ఒక మహిళ ఒక వ్యక్తిని ప్రేమిస్తున్నట్లు, ఆ వ్యక్తి ఫిర్యాదిని పెళ్లి చేసుకుంటాను అని 3 నెలల క్రితం హైదరాబాదుకు తీసుకుని వెళ్లినట్లు పెళ్లి చేసుకుంటానని తెలిసిన వారి ఇంట్లో ఉంచి ఫిర్యాదుని శారీరకంగా వాడుకుని ఇప్పుడు పెళ్లి చేసుకోను అని బెదిరిస్తున్నట్లు తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు వారి ఫిర్యాదులను రాసి పెట్టడంలో పోలీస్ సిబ్బంది సహాయ సహాయ సహకారాలు అందించారు.

## అర్హులైన ప్రతిఒక్కరికీ పెన్షన్లు: ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

సత్తెనపల్లి, డిసెంబర్ 1, ప్రభాతవార్త: ఇంటి ఇంటికి వెళ్లి వృద్ధులకు దివ్యాంగులకు అర్హులైన లబ్ధిదారులకు సత్తెనపల్లి శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ సోమవారం పంపిణీ చేశారు.సత్తెనపల్లి నియోజకవర్గం లో ఉదయాన్నే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ జరిగింది.అర్హులైన ప్రతి ఒక్కరికి



పెన్షన్ లు అందిస్తున్నామని, పెద్దఎత్తున ప్రజలకు సంక్షేమం అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్అని ఎమ్మెల్యే కన్నా తెలిపారు. ప్రజలకు అభివృద్ధి తో కూడిన సూపరి పాలన అందిస్తున్నామని,పేదల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ద్వారా లక్షలాది మంది నిరుపేదలకు ఆర్థిక భరోసా లభిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా10వ సచివాలయం నందు 487 మంది లబ్ధిదారులకు 21,02,000రూపాయలు పెన్షన్లు అందిస్తున్నామన్నారు.రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు ఈ రోజు సత్తెనపల్లి పట్టణం 22వ వార్డులో కూడా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఇంటి ఇంటికి వెళ్లి కన్నా పంపిణీ చేశారు. వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ, వార్డు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఆటోనగర్ సమస్యల పరిష్కారానికి సిఎం హామీ: ఎమ్మెల్యే 'కన్నా'

సత్తెనపల్లి, డిసెంబర్ 1, ప్రభాతవార్త: సత్తెనపల్లి పట్టణం ఆటోనగర్‌లో మిత్ర ఆటోనగర్ వర్కర్స్ యూనియన్ రెండవ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక ఎమ్మెల్యే





కన్నాలక్ష్మీనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆటోనగర్ సమస్యలను యూనియన్ సభ్యులు కన్నాకు వివరించారు. సత్తెనపల్లి పట్టణంలో ఆటోనగర్ ఏర్పాటుకు అవసరమైన అనుమతులు ఇవ్వాలని గతంలోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలసి కోరామని కన్నా వెల్లడించారు. అన్నింటిని పరిశీలించి సమస్య లకు పరిష్కారం చూపిస్తానని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారన్నారు.ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ వార్డు నాయకులు యూనియన్ సభ్యులు పాల్గొన్నారు .

## నియోజకవర్గంలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే డా.గోపిరెడ్డి

రొంపిచర్ల, డిసెంబర్ 1 ప్రభాతవార్త :: నియోజకవర్గంలో వైయస్సార్సీపి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సోమవారం పర్యటించారు. ఇటీవల కనుమూసిన పార్టీ కార్యకర్తల కుటుంబాలను కలిసి మాట్లాడారు. నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తొలుత రొంపిచర్ల మండలం వడ్లమూడి వారి పాలెం గ్రామంలో పర్యటించారు. గ్రామంలో అన్నెం శివనారాయణ భార్య అన్నెం అనురాధ పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొన్నా రు. వారి చిత్రపటానికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వారి వెంట వైయస్సార్సీపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అదేవిధంగా నరసరావుపేట పట్నంలోని



వార్డుల్లో వారు పర్యటించారు. పట్టణంలోని 23వ వార్డు కార్యకర్త బాదుగున్నల శ్రీనివాసరావు పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొన్నారు.వారి చిత్రపటానికి నివాళులు అర్పించా రు. పార్టీకి వారు అందించిన సేవల ను గుర్తు చేశారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. పార్టీ వారికి అండగా ఉంటుందని పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి భరోసా ఇచ్చారు. పట్టణంలోని వైయస్సార్సీపి నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## పట్టణంలో వరల్డ్ ఎయిడ్స్ డే ర్యాలీ

నరసరావుపేట, డిసెంబర్ 1 ప్రభాతవార్త : వరల్డ్ ఎయిడ్స్ డే సందర్భంగా సోమవారం స్థానిక పిఎస్సీ కె ఆర్ కళాశాలలో వరల్డ్ ఎయిడ్స్ డే 2025 ను కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా హెచ్ఐవి /ఎయిడ్స్ పట్ల కళాశాల విద్యార్థులకు అవగాహన కోసం స్టాల్ ను ఏర్పాటు మరియు కలజాతర ప్రదర్శన కూడ ప్రదర్శించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చందలవాడ అరవింద్ బాబు పాల్గొని జెండా ఊపి ఎయిడ్స్ డే ర్యాలీ ను ప్రారంభించారు. కళాశాల నుంచి ప్రారంభమైన ర్యాలీ



పల్నాడు బస్టాండ్ వరకు, సాగింది. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ, డిఎంహెచ్ఓ డాక్టర్ బి రవి మాట్లాడుతూ ప్రజలందరూ వ్యక్తిగతంగా హెచ్ఐవి /ఎయిడ్స్ వచ్చే మార్గాలు గురించి ప్రజలు తెలుసుకోవాలన్నారు. జిల్లా లోని ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా హెచ్ఐవి పరీక్ష చేస్తారని ఎవరికైనా హెచ్ఐవి పట్ల సందేహాలు ఉంటే సమీప ప్రభుత్వ ఆసుపత్రిలోని ఐ సి టి సి కేంద్రాన్ని సందర్శించాలని సూచించారు. గత ఏడాది ఉత్తమ పనితీరు కనబరచిన వారికి మరియు వరల్డ్ ఎయిడ్స్ డే కి సహకరించిన వివిధ కళాశాల ప్రిన్సిపల్స్ కి సర్టిఫికెట్స్ మరియు మెమెంట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా లెప్రసి, ఎయిడ్స్ మరియు టిబి అధికారి డాక్టర్ మాధవిలత, ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సురేష్, స్థానిక రెడ్ క్రాస్ యాజమాన్యం, వివిధ కళాశాల విద్యార్థులు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, జిల్లా దిశ సిబ్బంది, జిల్లా ఎన్ ఏ సి పి సిబ్బంది, జిల్లా లోని టి ఐ ఎన్ జి వో ఓస్ సిబ్బంది,షేర్ ఇండియా, లింక్ వర్కర్ సిబ్బంది పాల్గొన్నారు.

## కేరిడ్జ్ విద్యార్థుల ప్రతిభ

నరసరావుపేట, డిసెంబర్ 1 ప్రభాతవార్త :స్థానిక కే-రిడ్జ్ స్కూల్ విద్యార్థులు పల్నాడు బాలోత్సవ్ పోటీల్లో తమ అద్భుత ప్రతిభను ప్రదర్శించి మొత్తం 20 బహుమతులు సాధించారు. సోమవారం విద్యార్థుల అభినందన కార్యక్రమంలో చైర్మన్ నాతాని వెంకటేశ్వర్లు వివరాలు తెలిపారు. ప్రిన్సిపాల్ జి. బర్నబాస్ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. చైర్మన్ మాట్లాడుతూ జూనియర్ మరియు సీనియర్ విభాగాల్లో వివిధ కార్యక్రమాల్లో విద్యార్థులు ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయిలో కేరిడ్జ్ స్కూల్కు ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చారని అన్నారు. జూనియర్ విభాగంలో



క్లాసికల్ డాన్స్, హ్యాండ్రైటింగ్, స్పెల్ బీ, స్టోరీ టెల్లింగ్ లలో 1వ స్థానం, క్విజ్, గ్రూప్ సింగింగ్ 2వ, సైన్స్ ఎక్స్పెరిమెంట్స్, స్పెల్ బీ లో 4వ స్థానం, మోనో యాక్షన్ – కన్సొలేషన్, సీనియర్ విభాగంలో క్లాసికల్ డాన్స్, 3వ, ఫోక్ 1వ, స్పెల్ బీ 2వ, ఎలోక్యూషన్ 3వ, బెస్ట్ ఫ్రమ్ వేస్ట్ – 2వ, రంగోలి 2వ, పోస్టర్ ప్రెజెంటేషన్ 5వ, స్టోరీ అనాలిసిస్ – 2వ స్థానాలలో నిలిచారన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ నాతాని వెంకటేశ్వర్లు విద్యార్థులు సాధించిన ఈ అద్భుత విజయం పాఠశాల ప్రగతిని ప్రతిబింబిస్తోందన్నారు. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ కోమటనేని నాసరయ్య, అకాడెమిక్ హెడ్ టీ. విజయరాజు, క్యాంపస్ ఇన్చార్జ్ కోట బాపూజి, ఎన్. హేమలత, ఉపాధ్యాయులు చురుకుగా పాల్గొని విజేతలను అభినందించారు.

## ఎపి మోడల్ స్కూల్ విద్యార్థికి పురస్కారం

రొంపిచర్ల, డిసెంబరు 1 ప్రభాతవార్త :మండలంలో వి.రెడ్డిపాలెం ఎపి మోడల్ స్కూల్ విద్యార్థిని రాష్ట్ర స్థాయి తెలుగు ప్రతిభా పురస్కారం 2025అవార్డుకు ఎంపికైనారు.ఈ సందర్భంగా పాఠశాలలో సోమవారం అభినందన సభ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రవినాయక్ మాట్లాడుతూ తమ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న పొలిమేర హారిక మన సంస్కృతి సంస్థ ఆధ్వర్యంలో గత నెలలో జరిగిన "రాష్ట్ర స్థాయి తెలుగు ప్రతిభా పురస్కారం 2025" అవార్డు పరీక్షలో పాల్గొని రాష్ట్ర స్థాయిలో రెండవ స్థానంలో నిలిచారని అన్నారు.ఈ పరీక్షలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి సుమారు 2500 మంది విద్యార్థులు పాల్గొని వ్రాయటం జరిగిందని అన్నారు.ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో రెండవ స్థానంలో నిలవడం పాఠశాలకు ఎంతో గర్వ కారణమని అన్నారు.ఉపాధ్యాయులు ఇచ్చిన శిక్షణ వలన విద్యార్థి ఈ స్థాయికి వచ్చారని అన్నారు.అనంతరం విద్యార్థి ని ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, పేరెంట్స్ కమిటీ సభ్యులు అభినందించారు.

## పేరయ్యకు 'ప్రత్తిపాటి' పరామర్శ



నాదెండ్ల, డిసెంబర్ 1, ప్రభాతవార్త: చిలకలూరిపేట నియోజకవర్గం, నాదెండ్ల మండలం, మల్లాయపాలెం గ్రామానికి చెందిన చింతకుంట పేరయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న కారణంగా, సోమవారం ఆయన ఇంటికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితుల గురించి తెలుసుకొని, వారిని పరామర్శించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు తదితరులు.

## పెంచలయ్య హత్యకు సిపిఎం నిరసన



రేపల్లె, డిసెంబరు 1, ప్రభాతవార్త:నెల్లూరు గంజాయి మాఫియా చేతిలో చనిపోయిన సిపిఎం నేత పెంచలయ్య హత్యను ఖండిస్తున్నట్లు సిపిఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్.మణిలాల్ చెప్పారు. సోమవారం రేపల్లె ఆర్టీసీ బస్టాండ్ సెంటర్‌లో సిపిఎం నేతలు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మణిలాల్ మాట్లాడుతూ గంజాయి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేస్తూ యువతను చైతన్యపరుస్తున్న పెంచలయ్యను హత్య చేయటం అమానుషమన్నారు.ఈ సంఘటనను ప్రజాస్వామ్యవాదులంతా ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు.హత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని మణిలాల్ డిమాండ్ చేశారు.రాష్ట్రంలో గంజాయిని రూపుమాపాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నేతలు వై.కిషోర్,కె.ఆశీర్వాదం,కె.గోపి,జె.ధర్మరాజు,సిహెచ్.ప్రకాష్,రత్నబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ అవగాహన సదస్సు

రేపల్లె, డిసెంబరు 1, ప్రభాతవార్త:ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా సోమవారం అనగాని భగవంతరావు డి గ్రీ కళాశాలలో రెడ్ రిబ్బన్ క్లబ్,ఇండియన్ రెడ్‌క్రాస్,ఎన్‌సిసి,ఎన్ఎస్ఎస్‌లు సంయుక్తంగా నిర్వహించాయి.విద్యార్థులలో అవగాహన పెంచేందుకు క్విజ్,డిబేట్,వ్యాసరచన పోటీలను నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన అవగాహన సదస్సులో డాక్టర్ ఎం.దాసు మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి లక్షణాలు,నివారణా చర్యలు,సమాజంలో అవగాహన అవసరాన్ని తెలియజేశారు.కళాశాల విద్యార్థులు, క్యాడెట్లు,వాలంటీర్లు మానవహారంలో



భాగంగా రెడ్ రిబ్బన్ ఆకారంలో నిలబడి ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవానికి ప్రత్యేకత చేకూర్చారు.ఈ కార్యక్రమంలో రెడ్ రిబ్బన్ క్లబ్ కో ఆర్డినేటర్ డాక్టర్ ఎం.బుజ్జిబాబు,ఎన్‌సిసి ఆఫీసర్ కె.బాలగురవయ్య,అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఎయిడ్స్‌పై అవగాహన కలిగి ఉండాలి

నగరం, డిసెంబరు 1, ప్రభాతవార్త:సమాజంలో ప్రతి ఒక్కరూ ఎయిడ్స్‌పై అవగాహన కలిగి ఉండాలని ప్రిన్సిపాల్ డాక్టర్ అనగాని హరికృష్ణ అన్నారు.సోమవారం నగరంలోని శ్రీ వెలగపూడి రామకృష్ణ




స్మారక కళాశాలలో ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ హరికృష్ణ మాట్లాడుతూ హెచ్ఐవి సంక్రమణ ద్వారా ఎయిడ్స్ వ్యాప్తి చెందటం గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.హెచ్ఐవి,ఎయిడ్స్ బాధితుల పట్ల ఉన్న వివక్షత తగ్గించటమే ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ నివారణ ఉద్దేశ్యమన్నారు.ఈ కార్యక్రమంలో ఐక్యూఏసి కో ఆర్డినేటర్ ఆర్.ప్రసన్న,ఎన్ఎస్ఎస్ ప్రో గ్రామ్ ఆఫీసర్ ఎం.వి.శివయ్య,రెడ్ క్రాస్,రెడ్ రిబ్బన్ కో ఆర్డినేటర్ గోపికృష్ణ,ఎన్‌సిసి ఆఫీసర్ వి.సాంబమూర్తి,కళాశాల అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## వితంతువులకు అండగా ప్రభుత్వం

నగరం, డిసెంబరు 1, ప్రభాతవార్త:వితంతువులకు అండగా కూటమి ప్రభుత్వం ఆర్థిక ప్రయోజనాన్ని అందజేస్తున్నదని అద్దంకివారిపాలెం సర్పంచ్ విచారపు పావని చెప్పారు.సోమవారం నగరం మండల పరిధిలోని నూతన వితంతు పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.పావని మాట్లాడుతూ కుటుంబంలో ఇంటి పెద్ద మరణిస్తే ఆ కుటుంబానికి కూటమి ప్రభుత్వం తోడుగా నిలుస్తున్నదన్నారు.నిరుపేదల సంక్షేమాన్ని కోరే కూటమి ప్రభుత్వం పేదవాడి సొంతింటి కల



నెరవేర్చాలనే ఉద్దేశ్యంతో ప్రతి పేదవాడికి ఇంటిని నిర్మించే దిశగా చర్యలు తీసుకోవడం అభినందనీయమని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో ధూళిపూడి నీటి సంఘం అధ్యక్షుడు ఉయ్యూరు భీమేష్,కుమార్,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీని బలోపేతం చేయాలి



నగరం, డిసెంబరు 1, ప్రభాతవార్త:భారతీయ జనతా పార్టీని బలోపేతం చేయాలని జిల్లా అధ్యక్షుడు కొండముది బంగారు బాబు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్‌లు పిలుపునిచ్చారు.సోమవారం జరిగిన సమావేశంలో భారతీయ జనతాపార్టీ బాపట్ల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడిగా యార్లగడ్డ చింతయ్యను నియమించారు.జిల్లాలోని రైతుల సమస్యలను తెలుసుకుని పరిష్కార దిశగా సాగాలని వారు సూచించారు.యార్లగడ్డ చింతయ్య నియామకం పట్ల బిజెపి నగరం మండల అధ్యక్షుడు సురేష్,మండల ప్రధాన కార్యదర్శి యల్లాప్రగడ సీతాపతి హర్షం వ్యక్తం చేశారు.నగరం మండలంలోనే కాకుండా బాపట్ల జిల్లాలోని ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు చింతయ్య తన శైలిలో పనిచేయాలని బిజెపి నాయకులు,కార్యకర్తలు కోరారు.

## గీతా కర్పూర యజ్ఞం

రేపల్లె, డిసెంబరు 1, ప్రభాతవార్త: భట్టి ప్రోలు సాధన మండలి బ్రహ్మ విద్యాశ్రమంలో ఆ శ్రమ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం 5163వ గీతా జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ



సందర్భంగా ఆశ్రమ అధ్యక్షురాలు అరుణకుమారి మాట్లాడుతూ మార్గశిర మాసం శుక్లపక్ష ఏకాదశి సందర్భంగా గీతా జయంతి జరుపుకోవటం విశేషమన్నారు.గీతా జయంతిని భగవద్గీత పుట్టిన రోజుగా జరుపుకుంటున్నామని తెలిపారు.మహా విష్ణువుకు అత్యంత ప్రీతికరమైన రోజుగా పేర్కొన్నారు.శ్రీ మహావిష్ణువుని అర్చించిన పారాయణం చేసిన కృష్ణ భగవానుని ఆశీస్సులు అని పాపాల నుంచి,జనన మరణ చక్రము నుండి విముక్తి కలిగించి మోక్షాన్నిస్తుందని ఆమె వివరించారు.గీతా కర్పూర యజ్ఞం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోట యశోద దేవి,దేవసేన ఆండాళ్,జ్యోతి, రాజరాజేశ్వరి,సునీత,భార్గవి,హేమలత,మందారం బాబు, జవ్వాజి హేమ శంకరరావు,శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ ఎంపిడీఓగా దానయ్య



కొల్లిపర,డిసెంబరు 1 ప్రభాతవార్త: మండల కేంద్రం కొల్లిపర మండల పరిషత్ కార్యాలయంలో డిప్యూటీ ఎంపీడీఓగా దానయ్య సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టారు.ఈయన తెనాలి మండలం పెదరావూరులో పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తూ ప్రమోషన్ పై కొల్లిపర వచ్చారు.పదవీ బాధ్యతలు చేపట్టిన దానయ్యను ఎంపీపీ భీమవరపు పద్మావతి,ఇన్‌చార్జ్ ఎంపీడీఓ భార్గవ్,పరిపాలనాధికారి శరణుకిషోర్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసమూర్తి మరియు సిబ్బంది అభినందించారు.

## చిన్న వయస్సులో వివాహం చేయటం చట్టరీత్యా నేరం..

కొల్లిపర,డిసెంబరు 1 ప్రభాతవార్త: ఆడపిల్లలకు చిన్న వయస్సులో వివాహం చేయటం చట్టరీత్యా నేరమని డీఆర్‌డీఏ ఏపిఎం రమాదేవి అన్నారు.సోమవారం మండల కేంద్రం కొల్లిపరలో ద్వాక్రా మహిళలు లింగ సమానత్వంపై ర్యాలీ నిర్వహించి డీఆర్‌డీఏ అధికారులు




అవగాహన కలిగించారు.ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ ఆడపిల్లలను చదివించటం వలన ఆ కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందన్నారు.18 సంవత్సరాలు నిండ కుండా వివాహం చేయటం వలన ఎన్నో సమస్యలను ఎదుర్కొనవలసి వస్తుందన్నారు.కార్యక్రమంలో సీసీలు టి.మధు, వి.విజయకుమార్, ఎన్.ప్రమీలాదేవి,బుజ్జిబాబు,ఎమ్ఎస్ఏ సీతామహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమం ఆలోచించిన ఏకైక సిఎం చంద్రబాబు

### -దుగ్గిరాల మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ వంగా సాంబిరెడ్డి

కొల్లిపర,డిసెంబరు 1 ప్రభాతవార్త: పేదవారి సంక్షేమం గురించి ఆలోచించిన ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని దుగ్గిరాల మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ వంగా సాంబిరెడ్డి పేర్కొన్నారు.సోమవారం మండల పరిధిలోని వల్లభాపురంలో టీడీపీ నాయకులతో కలసి ఆయన



ఇంటింటికీ తిరిగి పెన్షన్‌లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సాంబిరెడ్డి మాట్లాడుతూ నాడు ఎన్నికలలో సూపర్ సిక్స్‌లో ఇచ్చిన హామీలను అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు.సమావేశంలో ఇన్‌చార్జ్ ఎంపీడీఓ భార్గవ్,నీటి సంఘం అధ్యక్షుడు బొట్ల శ్రీరామమూర్తిరెడ్డి,పంచాయతీ కార్యదర్శి పద్మావతి,నాయకులు ఆరిగ పూర్ణచంద్రారెడ్డి,కొమ్మారెడ్డి గోపిరెడ్డి,కొండా కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



## ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

బాపట్ల,డిసెంబర్ 1,ప్రభాతవార్త: ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా సోమవారం నిజాంపట్నంలోని మేకల శోభారాణి ఇంటికి జిల్లా కలెక్టర్ వెళ్లి పింఛన్ నగదు అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల కొరకు ప్రభుత్వం వివిధ



సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. లబ్ధిదారురాలైన శోభారాణితో కలెక్టర్ మాట్లాడారు. తాగునీటి కొరకు ఇబ్బందులు పడుతున్నామని ఆమె కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఆర్డబ్ల్యూఎస్ ద్వారా సురక్షిత తాగునీరు అందిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. అరటి బోదెలతో గృహ ఉపకరణాలు తయారు చేస్తున్న మహిళలతో మాట్లాడారు. తుపాను షెల్టర్లులో అరటి బోదెలతో గృహ ఉపకరణాల తయారీపై శిక్షణ పొందుతున్న మహిళలతో మాట్లాడారు. ఒక స్వచ్ఛంద సంస్థ సహకారంతో అనంతపురం నుంచి అరటి బోదెలు తెప్పించుకుని వివిధ రకాల వస్తువులను తయారుచేయడాన్ని ఆయన పరిశీలించారు. సుగంధ పరిమళాలు వెదజల్లే కొవ్వొత్తులను తయారు చేయడంలో వారి ఆసక్తిని చూసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ స్వయంగా రూ.500లకు కొనుగోలు చేసి వారిని ప్రోత్సహించారు. గ్రామంలో ఎదుర్కొంటున్న సమస్యలపై ఆయన ఆరా తీశారు.వరి పంట సాగు చేసిన రైతులు ఆందోళన చెందకుండా వ్యవసాయశాఖ సిబ్బంది అవగాహన కల్పించాలన్నారు.నిజాంపట్నంలోని రైతు సేవ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. రైతులకు గోనె సంచులు, టార్పాలిన్ పట్టలను ఉచితంగా పంపిణీ చేశారు. వర్షానికి పడవకుండా ధాన్యాన్ని భద్రపరుచుకోవాలని రైతులకు సూచించారు. భారీ వర్షాల హెచ్చరికలతో అత్యవసరంగా గోదాములను గుర్తించామన్నారు. అన్ని ప్రాంతాలలో గోదాములు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దన్నారు. నిజాంపట్నంలో 30 ట్రాక్టర్లను రైస్ మిల్లులకు అనుసంధానించామని, ధాన్యం కొనుగోలు కేంద్రాలకు అవసరమైన వాహనాలను రైతులు తెచ్చుకోవచ్చున్నారు. వాటికి జిపిఎస్ అమర్చాలన్నారు. రైతులు వరి పంట కోసిన తర్వాత వర్షానికి తడవకుండా భద్రంగా ఉంచుకోవాలన్నారు. తేమ 17 శాతానికి రాగానే రైతు సేవా కేంద్రాలలో అమ్ముకోవచ్చున్నారు. ప్రభుత్వం కల్పించే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆయన వెంట రేపల్లె ఆర్డిఓ రామలక్ష్మి, తహసిల్దార్ శ్రీనివాసులు, తదితరులు ఉన్నారు.

## దిత్వా తుపాను ప్రభావంతో భారీ వర్షాలకు సాగు భూములు నీట మునగకుండా చర్యలు తీసుకోవాలి

బాపట్ల,డిసెంబర్ 1,ప్రభాతవార్త: దిత్వా తుపాను ప్రభావంతో భారీ వర్షాలకు నిజాంపట్నంలోని సాగు భూములు నీట మునగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. దిత్వా తుపాను హెచ్చరికల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ రేపల్లె నియోజకవర్గం నిజాంపట్నం మండలంలో సోమవారం విస్తృతంగా పర్యటించారు. తుపాను షెల్టర్, అందులో వసతి సౌకర్యాలను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పునరావాస కేంద్రానికి ఉపయోగపడేలా లేవని, ప్రభుత్వ పాఠశాలను



ఎంపిక చేసుకోవాలన్నారు. అక్కడే ఉన్న గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేశారు. భారీ వర్షాలకు తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్త చర్యలపై సచివాలయం సిబ్బందికి ఆయన పలు సూచనలు చేశారు. భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలనే ఉద్దేశంతో జాగ్రత్తలపై విస్తృత ప్రచారం చేయాలన్నారు. మురికి కాల్వలు, పంట కాల్వలలో గుర్రపు డెక్క, చిల్లచెట్లను తొలగించాలని, వర్షం నీరు దిగువకు వెళ్లేలా శుభ్రం చేయాలన్నారు. సిద్ధంగా ఉంచిన జెసిబి యంత్రాలను ఆయన పరిశీలించారు. సముద్రంలోకి వేటకు వెళ్లిన మత్స్యకారులను కాపాడేందుకు గజ ఈతగాళ్లకు పంపిణీ చేసిన సంరక్షణ పరికరాలు, లైఫ్ జాకెట్లు, టార్చిలైట్స్, రోప్, ఎయిర్ బెలూన్స్, తదితరమైన వాటిని పరిశీలించారు. సహాయక చర్యలకు అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. రేపల్లె ప్రధాన కాల్వ వద్ద చెడిపోయిన లాక్ లను పరిశీలించారు.తుపాను సమయంలో సముద్ర జలాలు కాల్వలోకి రాకుండా గేట్లు ఎంతో ఉపకరిస్తాయని అధికారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. రేపల్లె తదితరమైన ఎగువ ప్రాంతాల నుంచి కాల్వలోకి వరద నీరు సజావుగా వెళ్లడానికి మార్గం సుగుమం చేయాలన్నారు. లాక్ లు పనిచేయకపోవడంతో గత తుపాను సమయంలో ఎగువ భాగంలోని వందలాది ఎకరాలు నీట మునిగాయని చెప్పారు. జెసిబి యంత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.భారతీయ తీర రక్షణ దళం కార్యాలయాన్ని , తీర ప్రాంత సంరక్షణపై కమాండెంట్ రాజేంద్ర స్వరూప్ తో అర్ధ గంటకు పైగా చర్చించారు. భారతీయ తీర రక్షణ దళం పనితీరు, అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానం యంత్రాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. నూతనంగా లైట్ హౌస్ నిర్మాణానికి 1.5 ఎకరాల స్థలాన్ని కేటాయించామన్నారు. మెకనైజ్డ్ బోట్లు పర్యవేక్షణ తీరును పరిశీలించారు.ఆయన వెంట రేపల్లె ఆర్డీవో రామలక్ష్మి, తహసిల్దార్ శ్రీనివాసులు, తదితరులు, పాల్గొన్నారు.

## 'స్వామివారికి సేవ చేయడం ఎంతో అదృష్టం'

బాపట్ల,డిసెంబర్ 1,ప్రభాతవార్త: అయ్యప్ప స్వామి వారికి సేవ చేసుకునే భాగ్యం కలగడం తనకు ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు మాజీ ఉమ్మడి గుంటూరు జిల్లా ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ అన్నారు. శ్రీ సోమేశ్వర స్వామి దేవస్థానం లో గత 41 రోజులుగా మాలదారులకు నిర్వహిస్తున్న చద్ది కార్యక్రమం ముగింపు సందర్భంగా శివాలయంలో సోమవారం ప్రత్యేక హోమాన్ని ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వామికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో మాలదారులతో పూజలు చేశారు. చివరి రోజు చదివి ముగింపు సందర్భంగా స్వాములకు చద్ది వడ్డించారు. ఈ సందర్భంగా అన్నం సతీష్



ప్రభాకర్ మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా సోమేశ్వర స్వామి దేవస్థానంలో మాలదారులకు చద్ది కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా గత 21 సంవత్సరాలుగా తన వ్యక్తిగత నిధులతో ప్రతి సంవత్సరం మాలదారులకు అయ్యప్ప స్వామి ఆశీస్సులతో చద్ది కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాని ఆయన తెలిపారు. వేలమంది స్వాములు స్వామివారి ప్రసాదాన్ని స్వీకరిస్తున్నారని, రానున్న రోజులలో స్వామివారి కృపతో మరెన్నో మంచి కార్యక్రమాలు చేయడానికి ముందుకు వెళ్తామన్నారు. చద్ది కార్యక్రమాన్ని తాను నిర్వహిస్తున్నప్పటికీ శివాలయంలో దగ్గర ఉండి అన్ని కార్యక్రమాలు విజయవంతం అవ్వడానికి కృషి చేస్తున్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ పూజలలో దేవస్థానం చైర్మన్ బుర్ల రామసుబ్బారావు, గురుస్వామి కొటికం సుబ్బారావు, దేవస్థానం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో హెచ్ఐవి పీడితులకు అవగాహన కార్యక్రమం

తెనాలి టౌన్, డిసెంబర్1, ప్రభాతవార్త: ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా,సోమవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో,పట్టణంలోని జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో హెచ్ఐవి



వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషియన్ ఫుడ్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా ప్రభుత్వ వైద్యశాల సూపరిండెంట్ డాక్టర్ సౌభాగ్యవాణి మాట్లాడుతూ, ఎయిడ్స్ పేషెంట్లు క్రమం తప్పకుండా మందులు వాడితే వారి జీవితకాలం పెరుగుతుందని గతంలో కన్నా ఇప్పుడు ఎయిడ్స్ పేషెంట్లు పెరుగుతున్నారు కాబట్టి తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రజల్లో హెచ్ఐవి వ్యాధి పట్ల అవగాహన కల్పించేందుకు అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తెనాలి శాఖ అధ్యక్షురాలు శ్రీమతి ముమ్మనేని భానుమతి, కోశాధికారి నాళం శ్రీమన్నారాయణ మూర్తి, యూత్ రెడ్ క్రాస్ సభ్యులు, డాక్టర్ రమ్యకృష్ణ,డాక్టర్ స్నేహ, హాస్పిటల్ నర్సింగ్ స్టాఫ్,ఇతర వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ గ్రీవెన్స్ లో అర్జీలు స్వీకరించిన కమీషనర్

తెనాలి మునిసిపాలిటీ, డిసెంబర్1, ప్రభాతవార్త: ప్రభుత్వ ఆదేశానుసారం ప్రతి సోమవారం నిర్వహించే,ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజీఆర్ఎస్) కార్యక్రమంలో, మున్సిపల్ కమిషనర్



రామ అప్పలనాయుడు పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.స్వీకరించిన అర్జీలను సంబంధిత విభాగాధిపతులకు తగిన చర్యలు తీసుకోవలసిందిగా ఆదేశాలిస్తామ్మన్నారు.ముఖ్యంగా,టౌన్ ప్లానింగ్ విభాగము నుండి,భూముల వివరాలు తెలపాలని,ఇంజనీరింగ్ విభాగము నుండి, 9వ వార్డు నాజరుపేట లో డ్రైయిన్ నీరు పోవుటకు కాలువ ఏర్పాటు చేయవలసినదిగా,అలాగే ఇందిరాయానాది కాలనీ చెంచుపేట 40 అడుగుల రోడ్డు నిర్మాణము చేయుట కొరకు, అర్జీలు వచ్చినట్లు కమీషనర్ రామఅప్పలనాయుడు తెలిపారు.

## ఏపి ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో బొల్లిముంత శివరామకృష్ణ జయంతి

తెనాలి టౌన్, డిసెంబర్1, ప్రభాతవార్త: దివంగత బొల్లిముంత శివరామకృష్ణ రచయితే కాక కళాకారుడిగా,అభ్యుదయ సాహిత్యంతో "అరసం"తో ప్రజా సాంస్కృతిక కార్యక్రమాలతో,కమ్యూనిస్టు కార్యాచరణతో పెనవేసుకున్న జీవితం శివరామకృష్ణదని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి సభ్యులు పేర్కొన్నారు. సోమవారం అభ్యుదయ సినీ రచయిత,




ప్రజానాట్యమండలి సభ్యులు, దివంగత బొల్లిమంత శివరామకృష్ణ జయంతి సందర్భంగా,మండల గ్రామం కటివరం లో నిర్వహించిన బొల్లిమంత శివరామకృష్ణ జయంతోత్సవ సభకు తెనాలి నియోజకవర్గ ప్రజానాట్యమండలి అధ్యక్షులు,ముక్కామల మాణిక్యాలరావు అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా అభ్యుదయ రచయితల సంఘం(అరసం)జిల్లా ఉపాధ్యక్షులు కనపర్తి బెన్హర్ మాట్లాడుతూ,వాడవాడలా ప్రజానాట్యమండలి నిర్వహణలో యువతి యువకులను చేరదీసి వారితో నాటక,నాటిక,కోలాటం, జానపద కళారూపాలను ప్రదర్శింపజేశారన్నారు.అంతే కాకుండా స్వయంగా ఆయన రచనలు చేసి తెలుగునాట కమ్యూనిజం ఉద్యమ స్ఫూర్తిని వెదజల్లారన్నారు. ఆయన రాసిన కథలు చందమామ లోని జానపద కథలా సాగి అందరిని ఆకట్టుకుంటుందన్నారు. ఆనాడు ప్రజానాట్యమండలిని బలోపేతానికి కృషి చేస్తూ, తెనాలి ప్రాంత కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శిగా,ప్రజా చైతన్యం కోసం కృషిచేసిన నాయకుడు శివరామకృష్ణ అన్నారు.ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షవర్గం అరసం అధ్యక్షుడు,కార్యదర్శిగా, సాహితీ సాంస్కృతిక కృషి చేశారన్నారు.ఈ సభకు అధ్యక్షత వహించిన మాణిక్యాలరావు మాట్లాడుతూ, ప్రగతి అభ్యుదయం పేరిట జీవితాంతం ప్రజావిముక్తి కోసం కృషి చేశారన్నారు. జిల్లా ప్రజానాట్యమండలి కార్యవర్గ సభ్యులు దేవరపల్లి నీలాంబరం,బొల్లిముంత శివరామకృష్ణ జీవిత విశేషాలను వివరించారు.ఈ కార్యక్రమంలో పలువురు కళాకారులు,సాహితీపరులు పాల్గొని శివరామకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బొల్లిముంత శివరామకృష్ణ కు నివాళి అర్పిస్తూ పలువురు గాయకులు విప్లవ గీతాలు ఆలపించారు.ఈ కార్యక్రమంలో బొల్లిముంత కృష్ణ,డానియల్,అశోక్ కుమార్,విజయకుమారి, ప్రమీలారాణి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్సీ ఆలపాటి

తెనాలి మునిసిపాలిటీ, డిసెంబర్1, ప్రభాతవార్త:పేద మధ్యతరగతి వర్గాలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ, కూటమి ప్రభుత్వం నాలుగు వేలరూపాయలు పెన్షన్ ఇస్తుందని,శాసనమండలి సభ్యులు,తెనాలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం,ఎన్టీఆర్



భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని, పట్టణంలోని సుల్తానాబాద్, సుందరయ్య నగర్, చెంచుపేట ప్రాంతాల్లో, వృద్ధులు, వితంతువులు, మహిళలకు, మరియు దివ్యాంగులకు ఎమ్మెల్సీ ఆలపాటి చేతుల మీదుగా పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఆలపాటి మాట్లాడుతూ, గతంలో చంద్రబాబు హయాంలో 200 రూపాయలు ఉండే పెన్షన్ ని రెండు వేల రూపాయలు చేసింది,చంద్రబాబు అని మళ్లీ అదే పెన్షన్ నేడు నాలుగువేల రూపాయలకు తీసుకువచ్చింది కూడా చంద్రబాబు ప్రభుత్వమేనని,గత ప్రభుత్వం లాగా మోసపూరిత మాటలతో, ప్రజలను మభ్యపెట్టకుండా ఇచ్చిన మాట మీద నిలబడి,అర్హులైన పేద మధ్యతరగతి వర్గాల వారికి ఆర్థికభరోసా కల్పిస్తున్నది కూటమి ప్రభుత్వమేనని ఆయన పేర్కొన్నారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడా లేని విధంగా మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదలపై ఆయనకున్న ప్రత్యేక శ్రద్ధతో ఈ మహత్తర కార్యక్రమానికి పూనుకున్నారని,వృద్ధులు వితంతువులకు 4వేల రూపాయలు,దివ్యాంగులకు 6వేలరూపాయలు, అనారోగ్యంతో మంచానికి పరిమితమైన దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు నెలకు15 వేల రూపాయలు, అందిస్తున్న కూటమి ప్రభుత్వం, ప్రజారంగ పరిపాలన సాగిస్తుందని ప్రజలు తెలియజేస్తున్నారని, నేడు ఈ పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న, తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల నాయకులు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో,తెదేపా సీనియర్ నాయకులు రావి చిన్ని,అక్కిశెట్టి వెంకటేశ్వరరావు,తెనాలి నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు కోగంటి రోహిత్,28వ వార్డు టిడిపి అధ్యక్షుడు షేక్ రహంతుల్లా, ఇతర కూటమి నాయకులు, పెద్దఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాహితీ సాంస్కృతిక మహోత్సవాల కరపత్రం ఆవిష్కరణ


తెనాలి మునిసిపాలిటీ, డిసెంబర్1, ప్రభాతవార్త: బొల్లిముంత శివరామకృష్ణ ఫౌండేషన్,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత మరియు సంస్కృతి సమితి సౌజన్యంతో,పట్టణంలోని రామకృష్ణ కవి కళాక్షేత్రంలో డిసెంబర్ 6,7 తేదీల్లో తెలుగు సాహితీ సాంస్కృతిక మహోత్సవం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు చందు సుబ్బారావు తెలిపారు. సోమవారం పట్టణంలోని ఎన్జీవో ఫంక్షన్ హాల్లో నిర్వహించిన సమావేశంలో, సాహితీ సాంస్కృతిక మహోత్సవాల ఆహ్వాన పత్రికలను విడుదల చేశారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడు తూ,సాంస్కృతిక మహోత్సవాల్లో తొలిరోజు, శనివారం ఉదయం తెలుగు భాషాసాహిత్యం,వ్యక్తిత్వ వికాసం అనే అంశంపై కార్యక్రమాన్ని కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత పాపినేని శివశంకర్ మరియు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం



ప్రొఫెసర్ నారిసెట్టి వెంకట కృష్ణారావు మరియు అంతరిక్ష శాస్త్రవేత్త చందు సాంబశివరావు ప్రసంగిస్తారని,అనంతరం ఉభయ తెలుగు రాష్ట్రాల కవులతో కవి సమ్మేళనాన్ని నిర్వహణ,తదుపరి నంది పురస్కార గ్రహీత ఎం. సైదారావు బృందంచే జుగల్ బందీ సంగీత కార్యక్రమం, విజయవాడ పాలపర్తి శ్యామలానంద ప్రసాద్ బృందం చే భవన విజయం సాహితీరూపకం వంటి కార్యక్రమాలతోపాటు,అదే రోజు సాయంత్రం అంతర్జాతీయ రంగస్థలం గుమ్మడి గోపాలకృష్ణ కి విశిష్ట రంగస్థలం కళాపురస్కారం ప్రధానం మరియు బొల్లి ముంత శివరామకృష్ణ విశిష్ట సాహితీ పురస్కారాన్ని, ప్రజాసాహితీ పత్రిక సంపాదకులు కొత్తపల్లి రవిబాబు కి అందజేయనున్నట్లు తెలిపారు. అలాగే రెండోరోజు ఆదివారం ఉదయం నుండి సాయంత్రం వరకు పట్టణానికి చెందిన కూచిపూడి కళాకారులచే మహానాట్య సమ్మేళనం, అనంతరం విభిన్న రంగాల్లో పనిచేస్తున్న చేతివృత్తులలో కొనసాగుతున్న,శ్రామిక యోధులకు కళారంగ ప్రముఖులకు,సత్కారం నిర్వహిస్తారని,సాయంత్రం ప్రముఖ సినిహాస్యనటులు కే. బ్రహ్మానందం కి బొల్లిముంత శివరామకృష్ణ జాతీయస్థాయి జీవన సాఫల్య పురస్కారాన్ని అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు బొల్లిముంత కృష్ణ,శ్రీ వైష్ణవి కాలేజ్ కరస్పాండెంట్ పాటిబండ్ల శ్రీనివాసరావు,చక్రాయపాలెం మాజీ సర్పంచ్ చందు నాగేశ్వరరావు,ఈవో హరిబాబు,ప్రజానాట్యమండలి అధ్యక్షులు రాందేవ్,బెన్హర్ పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## రోడ్డుపై ఆక్రమణలను తొలగించిన త్రీటౌన్ సిఐ సాంబశివరావు

తెనాలి మునిసిపాలిటీ, డిసెంబర్1, ప్రభాతవార్త: రోడ్డుకి ఇరువైపులా అక్రమణాలతో వ్యాపారాలు నిర్వహిస్తున్న దుకాణదారుల వల్ల ట్రాఫిక్కు అంతరాయం ఏర్పడుతుందని,తెలియజేస్తూ అందుకు బాధ్యులైన దుకాణదారుల ఆక్రమణలను తొలగింపు ప్రారంభించిన పట్టణ త్రీటౌన్ సిఐ ఎస్.



సాంబశివరావు.సోమవారం ఉదయాన్నే సిబ్బందితో సహా చేరుకొని, సీఐ సాంబశివరావు ఆక్రమణ తొలగింపు చేపట్టారు.ఈ సందర్భంగా కాలువలు దాటి రోడ్డు మీదకు వచ్చిన భారీ హోర్డింగ్ లు,కొన్ని షాపులను తొలగించి ఆటోలలో తరలించారు.గత 15 రోజులు ముందుగానే దుకాణదారులకి చెప్పిన ప్పటికీ వినిపించు కోక,పెడచెవిన పెట్టడంతో, విధిలేక ఈ నిర్ణయం తీసుకో వాల్సి వచ్చిందని సీఐ తెలిపారు. పట్టణంలో రోజురోజుకీ పెరిగిపోతున్న ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా,ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని,నిత్యం ఏదో ఒక చోట ప్రజలు ప్రమాదాల బారిన పడుతున్నారని,వాటి నియంత్రణలో భాగమే ఈ అనధికార రోడ్డు ఆక్రమణల తొలగింపు అని త్రీ టౌన్ సిఐ ఎస్.సాంబశివరావు తెలిపారు.

2-12P8exHMNWJQE- ff-2 8 VJA_2-12P8exHMNWJQE- ff-2.qxd 01/Dec/25 11:49 PM Page 1



# తక్కువ వడ్డీతో రుణాలు మంజూరు చేయండి



## హడ్కో ఛైర్మన్‌తో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి..

### ప్రతిష్టాత్మక ప్రాజెక్టులపై చర్చ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 1:** తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి ప్రాజెక్టులకు తక్కువ వడ్డీ రేటుతో రుణాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి హడ్కో ఛైర్మన్,మేజింగ్ డైరెక్టర్ సంజయ్ కులశ్రేష్ఠను కోరారు. సోమవారం ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డితో జూబ్లీహిల్స్ నివాసంలో సంజయ్ కులశ్రేష్ఠ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు.. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భారత్ ఫ్యూచర్ సిటీ, హైదరాబాద్ మెట్రో విస్తరణ, ఆర్ఆర్ఆర్, రేడియల్ రోడ్ల నిర్మాణాలకు తక్కువ వడ్డీ రేటుతో రుణాలు ఇవ్వాలని సీఎం హడ్కో ఛైర్మన్‌కు విజ్ఞప్తి చేశారు. భారత్ ఫ్యూచర్ సిటీ నుంచి బెంగళూర్, అమరావతి మీదుగా చెన్నై వరకు గ్రీన్ ఫీల్డ్ రహదారులు, బందరు పోర్ట్ వరకు నిర్మించనున్న గ్రీన్‌ఫీల్డ్ రహదారి, బుల్లెట్ ట్రైన్ నిర్మాణాలపై ముఖ్యమంత్రి... హడ్కో ఛైర్మన్‌ల మధ్య చర్చ సాగింది. గతంలో అత్యధిక వడ్డీ రేటుతో ఇచ్చిన రుణాలకు సంబంధించి రుణ పునర్వ్యవస్థీకరణ (లోన్ రీకన్‌స్ట్రక్షన్) అంశాన్ని సీఎం హడ్కో ఛైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ అంశంపై హడ్కో ఛైర్మన్ సానుకూలంగా స్పందించారు. సానుకూల వృద్ధి రేటుతో ఉన్న తెలంగాణలో ప్రాజెక్టులకు తక్కువ వడ్డీరేటుతో దీర్ఘ కాల రుణాలు ఇవ్వాలని సీఎం కోరారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ఇప్పటికే రుణాలు మంజూరు చేశామని హడ్కో ఛైర్మన్ సీఎం రేవంత్ రెడ్డికి తెలియజేశారు. మరో 10 లక్షల ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి రుణాలు వేగంగా మంజూరు చేయాలని సీఎం కోరగా ఛైర్మన్ కులశ్రేష్ఠ సానుకూలంగా స్పందించారు. ఈ నెల 8, 9వ తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు హాజరుకావాలని హడ్కో ఛైర్మన్‌ను సీఎం ఆహ్వానించారు. సమావేశంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, సీఎం ముఖ్య కార్యదర్శి కే.ఎస్.శ్రీనివాసరాజు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, గృహ నిర్మాణ శాఖ ఎండీ గౌతమ్, హడ్కో రీజినల్ చీఫ్ పి.సుభాష్ రెడ్డి, హడ్కో జాయింట్ జనరల్ మేనేజర్లు ఆశీష్ గుండాల, సయ్యద్ రహీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు

## ఖాళీగా ఉన్న 384 ప్రభుత్వ గ్రేడ్2 హాస్టల్ అధికారుల పోస్టులను భర్తీ చేయాలి

**విజయవాడ, డిసెంబర్ 1, ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ బీసీ హాస్టళ్ళలో ఖాళీగా ఉన్న 384 గ్రేడ్ 2 హాస్టల్ అధికారుల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు కోరారు. సోమవారం అమరావతి వెలగపూడి సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఆ మేరకు విజ్ఞాపన పత్రం సమర్పించారు. రాష్ట్రంలో మొత్తం 1,110 ప్రభుత్వ బీసీ హాస్టళ్ళలో బాలురకు 743 బాలికలకు 367 హాస్టళ్లు అర కొర వసతులతో వున్నాయని, ప్రభుత్వ భవనాలలో నిర్వహిస్తున్న 660 వసతి గృహాలతో పాటు, అద్దె భవనాల్లో ఉన్న 450 బీసీ హాస్టళ్ల ను కూడా అన్ని మౌలిక వసతులతో శాశ్వత ప్రభుత్వ భవనాల్ని నిర్మించాలన్నారు. ఖాళీగా వున్న బీసీ సంక్షేమ వసతి గృహాల్లో 384 వసతి గృహ సంక్షేమ అధికారి(గ్రేడ్ 2) పోస్టులు ఖాళీగా ఉండడంతో, సర్వీసులో ఉన్న సంక్షేమాధికారులకే ఈ 384 హాస్టళ్ళ అదనపు బాధ్యతలు అప్పగించారని, ఒకే వ్యక్తి రెండు హాస్టళ్ళ బాధ్యతలు నిర్వహించిన చోట్లనే, ఇటీవల పలు అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకున్నాయని, వెంటనే 384 వసతి గృహాల్లో గత ప్రభుత్వం వసతి గృహాలకు అధికారులను నియమించాలన్నారు.

గత ప్రభుత్వం నూతన మెనూ ప్రకటించిందే గానీ అందుకు అవసరమైన సరకులను ఏ రేటుకు కొనుగోలు చేయాలో స్పష్టతనీయ లేదన్నారు. ప్రస్తుత పెరిగిను మార్కెట్ రేట్లకు అనుగుణంగా డైట్ కాస్మోటిక్ చార్జీలను సవరించి ప్రభుత్వమే నిత్యావసరసరకులను సరఫరా చేయాలన్నారు. అప్పుడే పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు సరైన పౌష్టికాహారం అంది, విద్యార్జనలో ప్రతిభ చూపగలిగి, సమాజాభివృద్ధికి దోహదపడగలరని శంకరరావు విజ్ఞప్తి చేశారు.

## గ్లోబల్ సమ్మిట్‌లో వివిధ సంస్థలచే ఎంఒయులు

### సదస్సుపై ప్రజాభవన్‌లో వార్‌రూమ్ ఏర్పాటు

### నిర్వహణ ఏర్పాట్లపై సిఎస్ విడియో కాన్ఫరెన్స్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 1:** ఈనెల 8, 9 తేదీల్లో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్లోబల్ సమ్మిట్ నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షి ంచారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు జయేష్ రంజన్, సబ్యసాచి ఘోష్, సంజయ్ కుమార్, సి.ఎం. ఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి తదితర ఉన్నతాధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.ఎస్ రామకృష్ణా రావు మాట్లాడుతూ, ఈ సమ్మిట్ లో పాల్గొనే ప్రముఖులకు, దేశ, విదేశీ అతిథులకు ఆహ్వానాలు పంపించడం జరుగుతోందని, ఈ సమ్మిట్‌కు హాజరయ్యే వారికి పూర్తి స్థాయిలో ఏర్పాట్లను చేయాలని అన్నారు. ఈ సమ్మిట్ ఏర్పాట్లపై ప్రత్యేకంగా ప్రజాభవన్ లో వార్ రూమ్ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు సమీక్షి స్తున్నామని వివరించారు. రాష్ట్రంలో నిర్వహిచే అతిపెద్ద సమ్మిట్ లో రాష్ట్రానికి చెందిన అన్నిశాఖలు తమ పురోగతిని షో కేస్ చేయాలన్నారు. ప్రధానంగా ప్లీనరీ, ముఖ్యమంత్రి చే వన్ టు వన్ సమావేశాలు, వివిధ సంస్థలచే ఎం.ఓ.యూ. లనే ప్రధాన అంశాలుంటాయని తెలిపారు. ఈ తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో పెద్ద ఎత్తున ఒప్పందాలు కుదుర్చుకునే అవకాశం ఉన్నాయని పేర్కొన్నారు. డిసెంబర్ 13 తేదీ వరకు ఈ సమ్మిట్ కొనసాగుతుందని, 13 న ఉప్పల్ స్టేడియంలో ఫుట్‌బాల్ మ్యాచ్‌తో ముగుస్తుందని వెల్లడించారు.

## తక్కువ రేట్లకే భూములు ధారాదత్తం, 7న నిరసన దీక్ష

### హిల్ట్ పాలసీపై గవర్నర్‌కు బిజెపి నేతల ఫిర్యాదు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 1:** రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన హిల్ట్ పాలసీని వ్యతిరేకిస్తూ సోమవారం రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను బీజేపీ నేతలు కలిశారు. సర్కార్ తీసుకొచ్చిన హిల్ట్ పాలసీపై గవర్నర్‌కు ఫిర్యాదు చేశారు. అనంతరం బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు మీడియాతో మాట్లాడుతూ.. హిల్ట్ పాలసీని వ్యతిరేకిస్తూ గవర్నర్‌ను కలిసి ఫిర్యాదు చేశామని తెలిపారు. ఇండస్ట్రియల్‌కు కేటాయించిన భూములను హిల్ట్ పేరుతో రియల్ ఎస్టేట్‌గా మారుస్తూ కోట్ల రూపాయలు అవకతవకలకు తెర లేపుతున్నారని ఆరోపించారు. మార్కెట్ వాల్యూ కన్నా తక్కువ రేట్లకు ధారాదత్తం చేస్తున్నారని విమర్శించారు. 6 లక్షల 30 వేల కోట్ల విలువైన 9,292 వేల ఎకరాల భూములను కేవలం 5 వేల కోట్లకు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కట్టబెడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుందా..? పరిపాలన చేస్తుందా.. అని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలు అమలు పరచడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందింది

కాబట్టే ఇండస్ట్రియల్ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కట్టబెట్టి లబ్ధి పొందుతున్నారని వ్యాఖ్యలు చేశారు. హిల్ట్‌కు వ్యతిరేకంగా ఈనెల 7న ఇందిరా పార్క్ వద్ద మహాధర్నా చేపట్టబోతున్నామని ప్రకటించారు. హిల్ట్ పాలసీపై ప్రభుత్వంతో చర్చిస్తానని గవర్నర్ హామీ ఇచ్చారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్‌రావు వెల్లడించారు.

హిల్ట్‌పై గవర్నర్‌కు ఫిర్యాదు చేశామని.. ప్రభుత్వ వైఫల్యాను వ్యతిరేకంగా 7న నిరసన దీక్ష చేపట్టబోతున్నామని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రకటించారు.

కాగా.. రామచందర్ రావుతో పాటు బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ అంజి రెడ్డి, ప్రధాన కార్యదర్శి వీరేందర్ గౌడ్, జీహెచ్ ఎంసీ ఫ్లోర్ లీడర్ ఇతర నేతలు గవర్నర్‌ను కలిసిన వారిలో ఉన్నారు.

## యాసంగికి అనువుగా వేరుశనగ

### రైతులకు వ్యవసాయ శాస్త్రవేత్తల సూచన

**హైదరాబాద్, డిసెంబరు 1, ప్రభాతవార్త :** యాసంగికి వేరుశనగ సాగు అనువుగా ఉంటుందని వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. అంతేకాకుండా వేరుశనగ సాగు చేస్తే మంచి లాభాలు ఉంటాయని అన్నారు. మంచి రకాలను ఎంపిక చేసుకోవడం ద్వారా దిగుబడులు పెరుగుతాయ న్నారు. కృషి విజ్ఞాన కేంద్రంలో వేరుశనగ సాగుకు అవసరమైన విత్తనాలు తయారుచేశారు. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల బృందం వివిధ ప్రాంతాల్లో పర్యటించి ఈ వంగడాలపై రైతులకు అవగాహన కల్పించారు. వరికి ప్రత్నామ్నాయ పంటగా రబీలో వేరుశనగ పంటను రైతులకు సిఫారసు చేశారు. కేవీకే రూపొందించిన వేరు శనగ విత్తనాల రకాలపై శాస్త్రవేత్తలు పలు సూచనలు చేశారు. తెలంగాణ లో వేరుశనగను సుమారు 1.3 లక్షల హెక్టార్లలో రైతులు సాగు చేస్తున్నారు. ఇందులో దాదాపు 70శాతం వరకు మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, గద్వాల్, వనపర్తి, నారాయణపేట, వికారాబాద్ జిల్లాల్లోనే సాగు చేస్తున్నారు. యాసంగిలో వేరుశనగ పంటను ఉత్తర తెలంగాణలో అక్టోబర్ రెండో పక్షంలోపు, దక్షిణ తెలంగాణలో నవంబర్ రెండో పక్షం వరకు విత్తుకోవచ్చని శాస్త్రవేత్తలు వివరించారు. అధిక దిగుబడి సాధించాలంటే అనువైన రకాల ఎంపిక చేయాలి. రకాలను ఎంపిక చేసుకునేటప్పుడు రైతులు తమ ప్రాంతానికి అనువైన చీడ పీడలను తట్టుకునే రకాలను ఎంపిక చేసుకోవాలి. తద్వారా పంట దిగుబడి అధికంగా వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. కాగా కృషి విజ్ఞాన కేంద్రంలో తొలిసారిగా రెండేళ్ల కిందట నూనె గింజలు సామూహిక ప్రథమ శ్రేణి ప్రదర్శన క్షేత్రం ఏర్పాటు చేశారు. రెండేళ్లుగా అందులో తయారు చేసిన కదిరి లేపాక్షి (కే 1812) వెరైటీ వంగడాలను పరిచయం చేశారు. తొలి దశలో పది హెక్టార్ల విస్తీర్ణంలో ఈ వంగడాలను విత్తి రైతులకు పరిచయం చేశారు.

## రిజర్వేషన్‌ల సాధనకు ఢిల్లీలో ఎఐసిసి కార్యాలయం ఎదుట ధర్నా



బిసిల ఆత్మగౌరవ పోరాట ప్రదర్శనలో ప్రసంగిస్తున్న ఆర్.కృష్ణయ్య. చిత్రంలో మధుసూదనాచారి, రిషి అరుణ్‌కుమార్, కృష్ణమోహనరావు తదితరులు

### 'బిసిల ఆత్మగౌరవ పోరాట ప్రదర్శన'లో ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్ (సైఫాబాద్), డిసెంబరు 1, ప్రభాతవార్త:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆనేక మంది బిసిలు సోమవారం నగరంలో పెద్ద ఎత్తున 'బిసిల ఆత్మగౌరవ పోరాట ప్రదర్శన' నిర్వహించారు. ఈ ప్రదర్శన ఇందిరాపార్కు నుంచి ప్రారంభమై ట్యాంక్ బండ్ వద్దగల డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగింది. ప్రదర్శనలో పాల్గొన్న బిసిలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ రిజర్వేషన్‌ల సాధన కోసం ఎఐసిసి కార్యాలయం ఎదుట ధర్నా చేపడతా మని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం బిసిలకు అన్యాయం చేస్తూనే తామే రోల్ మోడల్ అని చెప్పుకోవడం సిగ్గు చేటని విమ ర్శించారు. ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే అఖిల పక్ష ప్రతినిధి బృందాన్ని ఢిల్లీకి తీసుకువెళ్ళి ప్రధాని నరేంద్రమోడీతో చర్చిం చాలని, తప్పులు ప్రభుత్వం వద్ద పెట్టుకుని కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించడం బట్టను కాల్చిమీదా వేయడం కాదా? అని ఆయన ప్రశ్నించారు. తక్షణమే ఎన్నికలను వాయిదా వేసి, జివొ నెంబరు 46ను రద్దు చేసి జివొ నెంబరు 9 ప్రకారం 42 శాతం రిజర్వేషన్‌ల ప్రకారం ఎన్నికలను నిర్వహించాలని, 42 శాతం రిజర్వేషన్‌లు అమలు చేసే బాధ్యత పార్లమెంట్‌లో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీదేనని ఆయన చెప్పారు. రాష్ట్ర శాసన మండలిలో బిఆర్ఎస్ ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్, బిసి సంక్షేమ సంఘం జాతీయ కో-ఆర్డినేటర్ డాక్టర్ ర్యాగ రిషి అరుణ్‌కుమార్ బిసి కమిషన్ మాజీ ఛైర మ్‌న్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, బిసి కుల విద్యార్థి, యువజన, మహిళా, సంఘాల నాయ కులు, మేధావులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఈ బిసిల ఆత్మగౌరవ పోరాట ప్రదర్శనలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ ప్రదర్శనకు బిసి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జిల్లపల్లి అంజీ, విద్యార్థి నాయకుడు మోడీ రాందేవ్ నాయకత్వం వహించారు.

## రాష్ట్రాన్ని 2030 నాటికి ఎయిడ్స్ రహిత లక్ష్యంగా తీర్చిదిద్దేందుకు కృషి

### - 42 వేల మంది హెచ్ఐవీ బాధితులకు పెన్షన్లు

**విజయవాడ,డిసెంబరు1, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రాన్ని 2030 నాటికి ఎయిడ్స్ రహిత లక్ష ్యంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నామని వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. వరల్డ్ ఎయిడ్స్ నియంత్రణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తుమ్మలపల్లి కళా క్షేత్రం లో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ హాజరై మాట్లాడుతూ.. ఎయిడ్స్ వ్యాధి నియంత్రణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న కార్యక్రమాల వల్ల గతంలో ఉన్న 2.34 శాతం పాజిటివిటీ రేటు పది సంవత్సరాలు అయ్యేటప్పటికి 0.58 శాతానికి తగ్గిందన్నారు. పది సంవత్సరాల క్రితం 25 వేల కొత్త కేసులు నమోదు అయితే పది సంవత్సరాల్లో 13,000 కేసులకు తగ్గిపోయాయన్నారు. ముఖ్యంగా యువత అప్రమత్తంగా ఉంటూ అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల్లో అవగాహన కలిగించడం కారణంగా హెచ్ఐవి పాజిటివిటీ రేటు 0.10 శాతం నుండి 0.04 శాతం కు తగ్గిందన్నారు.ప్రభుత్వాలు చేపట్టిన అవగాహన కార్యక్రమాలు కారణంగా పాజిటివిటీ రేటు తగ్గించగలిగామన్నారు. రూ. 35 వేల నుంచి రూ. 40 వేల ఖరీదు చేసే యాంటీ రెట్రో వైరల్ థెరపీ మందుల్ని ఉచితంగా 59 ఏఆర్టీ సెంటర్ల ద్వారా అందించడం జరగుతుందన్నారు. పాజిటివిటీ నిర్ధారణకు కన్ఫర్మేటరీ సెంటర్లకు వెళ్ళడానికి ప్రజలకు సోషల్ స్టిగ్మా వల్ల ముందుకు రాని కారణంగా వారి ఇళ్ళ దగ్గరికే వెళ్ళడానికి లేదా సుదూర ప్రాంతాల్లో చేరడానికి వీలులేని అవకాశం ఉన్న ప్రాంతాల్లో ప్రజల్లో అవగాహన కల్పించి అక్కడ పరీక్షలు చేయడం కోసం 15 మొబైల్ ఐసిటిసిలను కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో తీసుకురాగలిగామన్నారు. అయినా దేశంలో రాష్ట్రం రెండో స్థానంలో ఉండటం దురదృష్టకరమన్నారు. గతంతో పోలిస్తే నేడు ఎయిడ్స్ తో మరణిస్తున్న వారి సంఖ్య కూడా ఘణనీయంగా తగ్గిందన్నారు. పాజిటివిటీ రేటు 2.34 శాతం నుండి 0.58 శాతానికి తగ్గేలా కృషి చేసిన వైద్య ఆరోగ్య, ఏపీ సాక్స్ సిబ్బంది అందరికీ అభినందనలు తెలియజేస్తున్నారు. ప్రభుత్వంతోపాటు స్వచ్ఛంధ సంస్థల సహకారంతో 2030 నాటికి ఎయిడ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ భారత్ నిర్మాణం చేయాలనేది ఒక లక్ష ్యంగా పెట్టుకున్నామన్నారు. 25 సంవత్సరాల క్రితం ఆనాడు హెచ్ఐవి సోకిందంటే ఒక డిప్రెషన్ కు లోనై జీవితం ఇక అయిపోయందనే భావంతో ఉండేవారన్నారు. నేడు ధైర్యంగా నిలబడి ఆరోగ్యవంతంగా ఉండడమే కాకుండా ప్రజల్లో విశ్వాసం నింపి హెచ్ఐవి సోకిన వారిలో ఆత్మస్థైర్యం నింపేవిధంగా అనేక మంది పని చేస్తున్నారు.. అలాంటి వారిలో నెట్ వర్క్ కమ్యునిటీ రాష్ట్ర అధ్యక్షులు రామ్మోహన్ లాంటివారిని ఉదాహరించవచ్చన్నారు. హెచ్ఐవి అంటే ప్రాణాలు పోతాయి అనే భావన ఇవాళ లేదని, ఎందుకంటే తాను గుంటూరులో మొదటిసారి ఏఆర్టీ సెంటర్ 2004 సంవత్సరంలో ఏర్పాటు చేసినప్పుడు మొట్టమొదటగా ఎవరైతే రిజిస్టర్ చేసుకున్నారో వారు ఇంకా జీవించి ఉన్నారన్నారు. ఎయిడ్స్ సోకడం వల్ల ప్రాణాలు పోవట్లేదు కదా అనే నిరక్ష ్యం పనికిరాదని ఆ నిరక్ష ్యం ఖరీదు ప్రాణం కాకూడదనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుపెట్టుకోవాలని ముఖ్యంగా యువత గుర్తించుకోవాలన్నారు. కొంతమంది ఏ తప్పిదం లేకపోయినా రమణ లాంటి చిన్నారుల పరిస్థితి వర్ణనాతీతం అన్నారు. గత ఏడాది కొత్తగా నమోదైన ఎయిడ్స్ కేసుల్లో విచిత్రంగా ఐటీ ఉద్యోగస్థులు ఉండటం ఆందోళకర విషయమని అన్నారు. నేడు ఐటీ ఉద్యోగస్థులలో కూడా కేసులు పెరుగుతున్నాయంటే రెండో వైపు దీని తీవ్రతను కూడా గుర్తించాల్సి ఉందన్నారు. అయినప్పటికీ ఆందోళన చెందాల్సిన, ప్రాణం పోతుందని భయపడాల్సిన అవసరం నేడు లేదన్నారు. సేఫ్ సెక్స్ మీద ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, కళాశాలల్లో అవగాహన కలిగించేలా కార్యక్రమాలు నిర్వహించాలని, తల్లితండ్రులు ఇళ్ళల్లో తమ పిల్లలకి సేఫ్ సెక్స్ గురించి ఎయిడ్స్ వ్యాప్తి పై ఖచ్చితంగా అవగాహన ఏర్పరచాలన్నారు. పాఠశాలల్లో ఎయిడ్స్ సోకిన విద్యార్థులు ఎవరన్నా ఉంటే వారి పట్ల వివక్ష చూపరాదని అది కూడా అన్ని రోగాల లాగా డయాబెటిస్, హైపర్టెన్షన్ లాంటి ఒక రోగంలా ఉంటుందన్నారు. మారుమూల ప్రాంతాలలో కూడా హెచ్ఐవీ పరీక్షలు నిర్వహించే ప్రయత్నం చేస్తున్నామని, అవి పూర్తి ఉచితమన్నారు.దాదాపు 42 వేల మంది హెచ్ఐవీ వ్యాదిగ్రస్తులకి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఇవాళ పెన్షన్లు అందిస్తుందని, త్వరలో మిగిలిన అర్హులైన వారికి కూడా పెన్షన్లు మంజూరుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ హెచ్ఐవీ వ్యాధిపట్ల అవగాహన కల్పించే ప్రయత్నం చేయాలని, యువతలో కూడా వీటి పట్ల అవగాహన కల్పించాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలియజేశారు. శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ రావు మాట్లాడుతూ ఎయిడ్స్ అంటే ఒకప్పుడు భయానక పరిస్థితి ఉండేదని నేడు ఆ పరిస్థితులు మారుతూ వచ్చాయన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా హెచ్ఐవి నివారణ, బాధితుల సంక్షేమానికి ప్రభుత్వాలు, సంస్థలు, ప్రజలు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.


## వ్యవసాయ ఆవిష్కరణలు, మహిళా సాధికారతపై దృష్టి

### వ్యవసాయ ఆర్థిక పరిశోధన సంఘం 33వ వార్షిక సమావేశం

### పాల్గొన్న నీతిఆయోగ్ సభ్యుడు రమేష్‌చంద్, ఇక్రిశాట్ డైరెక్టర్ జనరల్ హిమాన్షు పాఠక్

**హైదరాబాద్ (అత్తాపూర్) డిసెంబరు 1, ప్రభాతవార్త :** వ్యవసాయ వ్యాపారంలో ఆవిష్కరణలు మార్పుకు దారితీస్తాయని మరి అభివృద్ధిని సాధిస్తుందని అందుకే ఒకదానికి ఒకటి బలోపేతం చేసుకోవడం ముఖ్యమని పలువురు అతిథులు పేర్కొన్నారు. సోమవారం రాజేంద్రనగర్ నార్మ్‌లో దేశంలోని వ్యవసాయ ఆర్థిక పరిశోధన సంఘం (ఎరా) 33వ వార్షిక సమావేశం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి అతిథులుగా నీతి ఆయోగ్ సభ్యుడు రమేష్ చంద్, ఇక్రిశాట్ డైరెక్టర్ జనరల్ హిమాన్షు పాఠక్ హాజరయ్యారు. ముందుగా నార్మ్ యాక్టింగ్ డైరెక్టర్ డాక్టర్ గోపాల్‌లాల్ సభను స్వాగతిం చారు. స్వర్ణోత్సవ వేడుకల సందర్భం లో నార్మ్‌లో పురోగతిని వివరించారు. ఈ సంవత్సరం సదస్సు థీమ్ 'వ్యవసాయ వ్యాపారంలో ఆవిష్క రణలు, మహిళలను సాధికారపరచడం, వాతావర ణాన్ని తట్టుకునే వ్యవసాయం చేయడంపై దృష్టిపెట్టినట్లు పేర్కొన్నారు.

అనంతరం నీతి ఆయోగ్ రమేష్ చంద్ మాట్లాడుతూ.. గ్రామీణ మహిళలు తమ వ్యవసాయ ఉత్పత్తులను విక్రయించడానికి మార్కెట్‌ను పొందాలని ఇది వారి ఆర్థిక సాధికారతకు దారితీస్తుందని మొత్తం శ్రామిక శక్తిలో మహిళలు 34 శాతం వాటాను కలిగి ఉన్నారని వ్యవసాయ సంబంధిత కార్యకలా పాలలో మహిళల భాగస్వామ్య 12 శాతానికి పెరిగిందని దేశంలో మగవారితో పోలీస్తే మహిళల సహకారం,



సమావేశంలో బుక్‌ను ఆవిష్కరిస్తున్న నీతి ఆయోగ్ రమేష్ చంద్, ఇక్రిశాట్ డైరెక్టర్ జనరల్ హిమాన్షు పాఠక్

ఉత్పాదకత ఎక్కువగా ఉందని అన్నారు. ఇక్రిశాట్ డైరెక్టర్ జనరల్ హిమాన్షు పాఠక్ మాట్లాడుతూ... వ్యవసాయఆహార వ్యవస్థల మొత్తం పరిధిలో ఆవిష్కరణలకు ఉన్న అపారమైన పరిధిని ఆయన వివరించారు.

వ్యవసాయంలో మహిళల పాత్రను మెరుగు పరచడంలో సవాళ్లు అలాగే వాతావరణ మార్పులను ఎదుర్కోవడం వంటివి పర్యావరణం, సహకారాలు భాగస్వామ్యాలను, పెట్టుబడులను పెంచడం ద్వారా వ్యవసాయంలో ఆవిష్కరణలను ప్రోత్సహిం చవచ్చని ఆయన నొక్కి చెప్పారు. ఎరా కార్యదర్శి డాక్టర్ అంజని కుమార్, ఎరా అధ్యక్షుడు డాక్టర్ జోషిలు మాట్లాడుతూ... వ్యవసాయ వ్యాపారం అటువంటి మార్పుకు సాధనం.

లోటు, దిగుమతి ఆధారపడటం నుండి స్వయం సమృద్ధి, ఎగుమతి ఆధారిత వ్యవ సాయంగా భారతీయ వ్యవసాయం విజయ వంతంగా మారడాన్ని ఆయన ప్రశంసిం చారు. పిజెటిఎయు సెంటర్ ఫర్ సస్టైన బుల్ అగ్రి-సిస్టమ్స్ వ్యవస్థాపక డైరెక్టర్ డా.మొహంతి, ప్రపంచ మార్పు లకు అనుగుణంగా మారుతున్న భారతీయ వ్యవ సాయ పరిస్థితిలో ముం దంజలో ఉండ టానికి తమను తాము తిరిగి ఆవిష్క రించుకో వాలని కోరారు.

నాబార్డ్ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ డా.సూద్ మాట్లాడుతూ... మహిళా సాధికారత కోసం ఎస్‌హెచ్‌జి ద్వారా మైక్రో ఫైనాన్స్, వ్యవసాయం, గ్రామీణ, వ్యవ సాయ స్టార్టప్‌లలో సాంకేతిక స్వీకరణ కోసం ఆవిష్కరణలను ప్రోత్సహించడం వంటి నాబార్డ్ ద్వారా నిధులు సమకూర్చబడిన కార్యక్రమాల గురించి వివరించారు.



## పోలింగ్ బూత్ నుంచి సంస్థాగత నిర్మాణం బలోపేతం కావాలి

### పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, డిసెంబరు 1, ప్రభాతవార్త:** పోలింగ్ బూత్ నుంచి మొదలు కొని గ్రామం, మండలం, అసెంబ్లీ నియోజకవర్గం వరకు అన్ని స్థాయిలలో సంస్థాగతంగా పార్టీ నిర్మాణం బలోపేతం చేయాలని దీని కోసం డిసిసి అధ్యక్షులు నిత్యం కార్యకర్తలలో ఉండాలని టిపిసిసి అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. సోమవారం నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకొని రావడానికి తెలంగాణ శ్రేణులు కష్టపడి ప్రజల్లో పనిచేయాలని కోరారు.పార్టీ బలోపేతం కోసం గ్రామస్థాయి వరకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజల సమస్యలు తీర్చడంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు. ప్రజావసరాలను గుర్తించి వాటి వారి అందుబాటులోకి తీసుకొని రావడానికి ప్రతి ఒక్కరు దృష్టిసారించాలని అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్ విధానం అని ఆయన వివరించారు. నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన కాటేపల్లి నగేష్ రెడ్డి ముఖ్య అతిథితుల ఆశిస్సులు స్వీకరించారు. నగర కాంగ్రెస్ అధ్యక్షుడిగా బొబ్బిలి రామకృష్ణ అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసి అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అధ్యక్షులకు పిసిసి చీఫ్ అభినందనలు తెలిపారు.

## జ్యుయెలరీ షాపులో చోరీ కేసు ఛేదించిన పోలీసులు

### 15 కేజీల వెండి ఆభరణాలు స్వాధీనం

### ముగ్గురు నిందితుల అరెస్ట్, పరారీలో మరో ముగ్గురు




వివరాలు వెల్లడిస్తున్న అడిషనల్ డిసిపి పురుషోత్తం

**హైదరాబాద్ (దుండిగల్), డిసెంబరు 1, ప్రభాతవార్త:** జ్యుయెలరీ షాపులో చొరబడి వెండి ఆభరణాలు అపహరించిన కేసును పోలీసులు ఛేధించారు. ఈ కేసులో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద దొంగలించబడిన వెండి ఆభర ణాలు, చోరికి ఉపయోగించిన వాహనం, గుణపం స్వాధీనం చేసుకొని రిమాండ్ తరలించగా ప్రధాన సూత్రదారితో పాటు మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను సోమవారం దుండిగల్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మేడ్చల్ అడిషినల్ డిసిపి పురుషోత్తం వెల్లడించారు. దుండిగల్ మున్సిపాలిటీ, భౌరంపేట పరిధిలోని సోమేశ్వర జ్యూయలరీ షాపులో గతనెల 7న గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి 15కేజీల వెండి ఆభరణాలు అపహరించారు. దుకాణం యజమాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఏసిపి శంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలుగా ఏర్పడి దర్యాప్తును వేగవంతం చేశారు. వారికి లభించిన ఆధారాలతో చర్లపల్లిలో నివాసం ఉంటున్న కాలురామ్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకోని విచారించారు. రాజస్థాన్‌లోని అజ్మీర్ ప్రాంతానికి చెందిన పాత నేరస్థుడు నాథురామ్ అదే ప్రాంతానికి చెందిన చేతన్ ప్రకాశ్, సిరాజుద్దీన్, మహేందర్, జైతరన్‌గోవిండ్‌లతో కలిసి దొంగతనాలకు పాల్పడుతున్నట్లు తెలిసింది. కాలురామ్ వద్ద 3.5కేజీల వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించారు. మిగిలిన నిందితులను పోలీసులు రాజస్థాన్‌కు వెళ్ళి మూడు రోజులు పాటు శ్రమించి మరో ఇద్దరు నిందితులు చేతన్‌ప్రకాశ్, సిరాజుద్దీన్ అదుపులోకి తీసుకోగా నాథురామ్, మహేందర్, జైతరన్‌గోవిండ్‌లు పరారైయ్యారు. అదుపులోకి తీసుకున్న నిందితులను విచారించగా ఆభరణాలు బెంగుళూర్ లోని జ్యూయలరీ షాపులో విక్రయించి నట్లు తెలిపారు. దీంతో సదరు ప్రాంతానికి వెళ్లి విక్రయిం చిన 11.5కేజీల ఆభరణాలు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దీంతో చోరికి గురైన మొత్తం 15కేజీల వెండి ఆభరణాలు వెనక్కి తీసుకురావడంలో పోలీసులు తీవ్రంగా శ్రమించారు. ఈకేసును త్వరితంగా చేధించడంలో కీలకంగా పనిచేసిన ఏసిపి శంకర్‌రెడ్డి, సిసిఎస్ ఏసిపి నాగేశ్వరరావు, దుండిగల్ సిఐ సతీష్, డిఐ బాల్‌రెడ్డి, సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ దాలినాయుడు, క్రైమ్ టీమ్ ఎస్సై ఈశ్వర్, శంకర్, హెడ్ కానిస్టెబుల్ రజనికాంత్, కాని స్టేబుల్స్ బాల్‌రెడ్డి, హరిష్, లచ్చయ్యలను ప్రత్యేకంగా అభినందించడంతో పాటు రివార్డు కోసం ఉన్నతాధికారులను పంపనున్నట్లు తెలిపారు. అదే విధంగా కొత్తగా వచ్చిన వ్యక్తులకు గదులు, కమర్షియల్ షెటర్స్ అద్దెకు ఇచ్చేందు ముందు అన్ని వివరాలను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని సూచించారు.

# శ్రీలంకను కుదిపేసిన 'దిత్వా'

## 334కు పెరిగిన మృతులు, 370 మంది గల్లంతు



**కొలంబో, డిసెంబరు 1:** దిత్వా తుఫాన్ శ్రీలంకను కుదిపేస్తున్నది. ఇళ్లు కూలిపోవడం, పట్టణాలు జలమయమవడం, కొండచరియలు విరిగిపడటంతో వేలాది మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల రోడ్డు కొట్టుకుపోవడంతో జనజీవనం స్తంభించింది. శ్రీలంక విపత్తు నిర్వహణ కేంద్రం ఆదివారం సాయంత్రం 6 గంటలకు విడుదల చేసిన ప్రకటనలో తెలిపిన వివరాల ప్రకారం.. 334 మంది మరణించగా, 370 మంది ఆచూకీ గల్లంతయింది.
ఈ సంక్షోభ సమయంలో భారతదేశం 'ఆపరేషన్ సాగర్ బంధు' పేరుతో సహాయప డుతున్నది. జాతీయ విపత్తు స్పందన దళం (ఎన్‌డిఆర్‌ఎఫ్), భారత వాయుసేన ప్రజల ప్రాణాలను కాపాడుతున్నాయి. భారత ప్రభుత్వం శ్రీలంకకు 21 టన్నుల మానవతా సాయాన్ని అంద జేసింది. విశాఖపట్నం నుంచి బయల్దేరిన ఐఎన్ఎస్ సుకన్య త్వరలోనే మరింత మానవతా సాయాన్ని అందించబోతున్నది. కాగా, దిత్వా తుఫాన్ తీవ్ర వాయుగుండంగా బలహీనపడిందని భారత వాతావరణ విభాగం తెలిపింది. తుఫాన్ కారణంగా తమిళనాడులో ముగ్గురు మృతి చెందారు.

**ఇండొనేసియాలో 442కు చేరిన మృతుల సంఖ్య**

**సుమత్ర:** సెనార్ తుఫాన్‌తో ఇండోనేసియా అతలాకులమైంది. ఆ తుఫాన్ వల్ల సుమారు 442 మంది మరణించారు. భారీ వరదలు పెను నష్టాన్ని కలిగించాయి. కొండచరియలు విరిగిపడ్డాయి. థాయ్‌లాండ్, మలేసియాలో కూడా విధ్వంసం జరిగింది. థాయ్‌లో సుమారు 170 మంది మరణించారు. సెనార్ తుఫాన్‌తో దెబ్బతిన్న ఇండోనేసియాలో రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతున్నది. సుమత్ర దీవుల్లో నష్టం భారీగా ఉన్నది. వేలాది మందికి ఆహారం అందడం లేదు. కొన్ని చోట్ల వరదల వల్ల బిడ్డింగ్, ఇళ్లు కొట్టుకుపోయాయి. ఫిలిప్పీన్స్, శ్రీలంకతో పాటు దక్షిణాసియా దేశాల్లో వచ్చిన తుఫాన్ల వల్ల ఈ నెలలోనే 900 మంది మృతి చెందినట్లు తెలుస్తోంది.
కేవలం నార్త్ సుమత్ర దీవుల్లో వరదల వల్ల సుమారు 200 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 200 మంది గల్లంతయ్యారు. డ్యామేజ్ చాలా తీవ్రంగా ఉన్నట్లు శాటిలైట్ చిత్రాల ద్వారా తెలుస్తోంది. కొన్ని ప్రాంతాల్లో మొబైల్ సిగ్నల్ కూడా అందడం లేదు. దీంతో ఆ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆహారం కోసం అలమటిస్తున్నారు. సైనార్ తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవ్ సుబియాంటో పర్యటిస్తున్నారు.



# బంగ్లా రైఫిల్స్ తిరుగుబాటు వెనుక మాజీ ప్రధాని హసీనా!

**ఢాకా, డిసెంబరు 1:** బంగ్లాదేశ్ అల్లర్ల కేసులో ఢాకాలోని ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్ ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనాకు మరణశిక్ష వేసిన విషయం తెలిసిందే. కాగా 16 యేళ్ల క్రితం బంగ్లాదేశ్‌లో జరిగిన రైఫిల్స్ తిరుగుబాటు వెనుక హసీనా ఉన్నట్లు ఆ ఘటనపై దర్యాప్తు చేస్తున్న కమిషన్ తాజాగా ఆరోపించింది. నాడు హసీనానే స్వయంగా తిరుగుబాటుకు ఆదేశించారని విచారణ తేలినట్లు పేర్కొంది. 2009లో జరిగిన ఈ తిరుగుబాటు సమయంలో బంగ్లా ఆర్మీని బలహీనపర్చేందుకు భారత్ యత్నించిందని కమిషన్ ఆరోపించింది. దీనిపై ఆంగ్లపత్రిక ఎఎఫ్‌పి వెలువరించిన కథనాన్ని కమిషన్ ప్రస్తావించింది. హసీనా రెండోసారి అధికారం చేపట్టిన తర్వాత.. 2009లో బంగ్లాలో జరిగిన రెండు రోజుల తిరుగుబాటులో అగ్రసైనిక అధికారులతో సహా 74 మంది మరణించారు. గతేడాది హసీనా స్వదేశాన్ని వీడిన తర్వాత అనంతరం ఏర్పాటైన యూనస్ ప్రభుత్వం బంగ్లాదేశ్ రైఫిల్స్ తిరుగుబాటుపై దర్యాప్తునకు ఓ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఆ తిరుగుబాటుపై విచారణ చేసిన కమిషన్ తాజాగా తన నివేదికను విడుదల చేసింది. అందులో హసీనాపై ఆరోపణలు చేసింది. అప్పటి అవామీ లీగ్ ప్రభుత్వ నేతలు కూడా తిరుగుబాటులో ప్రత్యక్షంగా పాల్గొన్నట్లు పేర్కొంది. హసీనా ఆదేశాలతో మాజీ ఎంపి ఫజ్లే నూర్ తపోష్ దీనిని ముందుండి నడిపించినట్లు వెల్లడించింది. ఆ సమయంలో జరిగిన హత్యలకు హసీనానే కారణమని ఆరోపించింది.

**భారత్‌పై ఆరోపణలు:** రైఫిల్స్ తిరుగుబాటు సమయంలో హసీనాకు మద్దతుగా నిలిచిన భారత్.. బంగ్లాలో అస్థిరతను సృష్టించేందుకు ప్రయత్నించినట్లు కమిషన్ తీవ్ర ఆరోపణలు చేసింది. ఆ సమయంలో 921మంది భారతీయులు ఢాకాకు వచ్చారని వారిలో 67మంది ఎక్కడ ఉన్నారో ఇప్పటికీ తెలియరాలేదని పేర్కొంది. వీటిపై భారత్ ఇంకా స్పందించలేదు. విద్యార్థుల ఆందోళనలతో అనూహ్యరీతిన ప్రధాని పీఠంనుంచి దిగిపోయిన షేక్‌హసీనా గతేడాది ఆగస్టు 5న బంగ్లాదేశ్‌ను వీడి భారత్‌కు వచ్చారు. నాటినుంచి ఆమె ఢిల్లీలోని ఓ రహస్య ప్రదేశంలో నివసిస్తున్నారు. ఆమె పలు కేసుల్లో దోషిగా ఉన్నందున తిరిగి బంగ్లాకు అప్పగించాలని ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వం పలుమార్లు భారత్‌ను కోరింది.



# కేరళ సిఎంకు ఇడి షాక్

## 'ఫెమా' ఉల్లంఘన కేసు

**తిరువనంతపురం, డిసెంబరు 1:** కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ కు ఎన్ ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ గట్టి షాకిచ్చింది. విజయన్‌తో పాటు ఆయన వ్యక్తిగత కార్యదర్శి అబ్రహం, ఆర్థిక శాఖ మాజీ మంత్రి థామస్ ఐజాక్ కు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. విదేశీ మారకపు నిర్వహణ చట్టం (ఫెమా) నిబంధనల ఉల్లంఘనకు సంబంధించి ఈ నోటీసులు జారీ చేసినట్లు సమాచారం. రాష్ట్రంలో మౌలిక వసతుల అభివృద్ధి కోసం నిధులు సమీకరించే ప్రభుత్వ సంస్థ కేరళ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ బోర్డ్ (కేఐఐఎఫ్‌బీ) 2019లో జారీ చేసిన మసాలా బాండ్‌ల వ్యవహారంలో ఈ నోటీసులు జారీ చేసింది. నిధుల సేకరణలో ఫెమా మార్గదర్శకాలను పాటించలేదన్న ఈడీ ఆరోపణల నేపథ్యంలో ఈ వ్యవహారంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కేరళలోని మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు నిధులు సమకూర్చడానికి కేఐఐఎఫ్ బీ 2019 లో లండన్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో సుమారు రూ.2,150 కోట్ల విలువైన మసాలా బాండ్ లను జారీ చేసింది. ఈ నిధుల సమీకరణ మరియు వాటి వినియోగంలో ఫెమా నిబంధనలను పాటించలేదని, ఆర్బీఐ మార్గదర్శకాలకు విరుద్ధంగా ప్రభుత్వం వ్యవహరించిందనేది ప్రధాన ఆరోపణ. రాష్ట్ర ప్రభుత్వ సంస్థ అయిన కేఐఐఎఫ్‌బీ కేంద్ర ప్రభుత్వ అనుమతి లేకుండా విదేశీ మార్కెట్ల నుండి నేరుగా రుణాలు తీసుకోవడం రాజ్యాంగంలోని ఆర్టికల్ 293(1)కి విరుద్ధమని కాగ్ తన నివేదికలో పేర్కొంది. అయితే, కేఐఐఎఫ్‌బీ తన కార్యకలాపాలు చట్టబద్ధంగా, ఆర్బీఐ మార్గదర్శకాలకు లోబడి ఉన్నాయని, ఈ అప్పులు రాష్ట్ర బడ్జెట్ పరిధిలోకి రావని వాదించింది.

# ప్రజాగళం వినిపించడం డ్రామానా?

## ప్రధాని మోడీ వ్యాఖ్యలపై ప్రియాంక గాంధీ ఆగ్రహం

### చర్చలకు అనుమతించకపోవడమే డ్రామా అని కౌంటర్

### ప్రధాని విమర్శలపై వ్యాఖ్యానించడానికి రాహుల్ నిరాకరణ



**న్యూఢిల్లీ, డిసెంబరు 1:** పార్లమెంట్ వెలుపల ప్రతిపక్షాలను ఉద్దేశించి ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ ఆగ్రహం వ్యక్తం చేసింది. డ్రామాలు వద్దు అంటూ ప్రధాని చేసిన కామెంట్స్‌ను కాంగ్రెస్ ఎంపి ప్రియాంకా గాంధీ తప్పుబట్టారు. ప్రజల సమస్యలను పార్లమెంటులో లేవనెత్తడం డ్రామా ఎలా అవుతుందంటూ ప్రశ్నించారు. ప్రజల సమస్యలపై చర్చ లేకపోతే పార్లమెంట్ ఎందుకని నిలదీశారు. ప్రజల సమస్యలపై చర్చలకు అనుమతించకపోవడమే డ్రామా అంటే అని కౌంటర్ ఇచ్చారు. పార్లమెంట్ వద్ద ప్రియాంక గాంధీ మాట్లాడుతూ, ప్రధాని మోడీ వ్యాఖ్యలను తప్పుపడుతూ, ప్రజలకు సంబంధించిన ముఖ్యమైన అంశాలపై చర్చించడమే పార్లమెంట్ పని అని దాన్ని నాటకం అనడం సరికాదని విమర్శించారు.
దేశంలోని వివిధ రాష్ట్రాల్లో జరుగుతున్న ఓటర్ల జాబితాల ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్), వాయు కాలుష్యం దేశవ్యాప్తంగా ఉన్న చాలా పెద్ద సమస్యలు ఉన్నాయని ప్రియాంకా గాంధీ వివరించారు. ఈ సమావేశాల్లో ఈ సమస్యల గురించి చర్చిద్దామని పేర్కొన్నారు. ఇది డ్రామా కాదని ముఖ్యమైన అంశాలను లేవనెత్తి మాట్లాడటం నాటకం కాదని తేల్చి చెప్పారు. ప్రజలకు సంబంధించిన అంశాలపై పార్లమెంటులో ప్రజాస్వామ్య బద్ధంగా చర్చించేందుకు అనుమతి ఇవ్వకపోవడమే నాటకమని ప్రియాంకా గాంధీ మండిపడ్డారు. ఇక ప్రధాని మోడీ విమర్శలపై వ్యాఖ్యానించడానికి లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ నిరాకరించారు.

# అవినీతి కేసుల్లో క్షమాభిక్ష ప్రసాదించండి

## వారానికి మూడుసార్లు కోర్టుకు వెళ్లాల్సివస్తోంది

### ఇజ్రాయెల్ అధ్యక్షుడు హెర్జోగ్‌కు ప్రధాని నెతన్యాహు లేఖ



**టెల్అవీవ్, డిసెంబరు 1:** పలు అవినీతి కేసుల్లో ఐదేళ్లుగా అభియోగాలను, కోర్టు విచారణను ఎదుర్కొం టున్న ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తనకు క్షమాభిక్ష ప్రసాదించాలని దేశాధ్యక్షుడు ఐజాక్ హెర్జోగ్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు అధికారికంగా లేఖ రాశారు. ప్రధాని కార్యాలయం ఈ విషయాన్ని వెల్లడించింది. మరోవైపు అధ్యక్ష కార్యాలయం దీనిని అసాధారణ అభ్యర్థనగా పేర్కొంది. ఇది అనేక చిక్కులతో ముడిపడి ఉందని తెలిపింది. తనపై సుదీర్ఘంగా సాగుతున్న విచారణను ముగించాలని అందులో నెతన్యాహు కోరారు. తనపై విచారణ దేశాన్ని విభజిస్తోందని ఓ వీడియో సందేశంలో ఆయన పేర్కొన్నారు. వారానికి మూడుసార్లు తాను న్యాయస్థానానికి హాజరుకావాల్సి వస్తోందని, దీని వల్ల దేశానికి నాయకత్వం వహించడం కష్టమవుతోందని తెలిపారు. 'నాపై విచారణ విషయంలో దేశం ముక్కలుగా విడిపోయింది. క్షమాభిక్ష ప్రసాదిస్తే దేశ ఐక్యత పునరుద్ధరణకు తోడ్పడుతాను. ఇజ్రాయెల్ చరిత్రలో హాజరైన ఏకైక ప్రధానమంత్రిగా నిలిచారు. సంపన్న రాజకీయ మద్దతుదారులకు ఆయన అనుకూలంగా వ్యవహరించారనే ఆరోపణలు ఉన్నాయి. ఇటీవల ఇజ్రాయెల్ పర్యటనకు వచ్చిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ నెతన్యాహుకు క్షమాబిక్ష ప్రసాదించాలని హెర్జోగ్‌ను కోరారు. క్షమాబిక్ష కావాలనుకునేవారు తనకు అధికారికంగా లేఖ పంపాల్సి ఉంటుందని ఆ సమయంలో హెర్జోగ్ స్పష్టం చేశారు. మోసం, నమ్మకద్రోహం, అవినీతి తదితర అభియోగాలతో మూడు కేసుల్లో నెతన్యాహు విచారణ ఎదుర్కొంటున్నారు. ఇజ్రాయెల్-పాలస్తీనా ఘర్షణకు ద్విదేశ పరిష్కారమే మార్గమని పోప్ లియో-14 తెలిపారు. రెండుపక్షాలకు ఈ పరిష్కారమే న్యాయం చేస్తుందని అభిప్రాయపడ్డారు.

# పోటాపోటీ ఉచితాలు ఆర్థికవ్యవస్థకు ప్రమాదం

## ఆర్బీఐ మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు



**న్యూఢిల్లీ, డిసెంబరు 1:** రాజకీయ పార్టీలు పోటాపోటీగా ప్రకటిస్తున్న ఉచిత పథకాల సంస్కృతిపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఉచిత హామీలు ఎన్నికల్లో గెలిపించవచ్చేమో గానీ, దేశాన్ని మాత్రం నిర్మించలేవని ఆయన స్పష్టం చేశారు. ఒక ఆంగ్లపత్రికలో రాసిన వ్యాసంలో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. ఒకప్పుడు 'రేవ్‌డీ కల్చర్' (ఉచితాల సంస్కృతి)ని తీవ్రంగా విమర్శించిన ప్రధాని నరేంద్ర మోడీ సైతం ఇప్పుడు ఎన్నికల లాభాల కోసం అవే హామీలు ఇస్తున్నారని సుబ్బారావు ఎద్దేవా చేశారు. ఇది ఏదో ఒక పార్టీ వైఫల్యం కాదని, మొత్తం రాజకీయ వ్యవస్థలోనే పాతుకుపోయిన సమస్య అని ఆయన అభిప్రాయపడ్డారు. హామీలు నమ్మశక్యంగా లేనప్పుడు ప్రజలు వాటిని విశ్వసించడం మానేస్తారని పేర్కొన్నారు. ప్రతి ఉచిత పథకం ఒక రాజకీయ వైఫల్యానికి అంగీకారమేనని ఆయన వ్యాఖ్యానించారు. ప్రజలకు గౌరవప్రదమైన ఉపాధి కల్పించలేకపోతున్నాం, అందుకే ఈ తాయిలాలతో సర్దుకుపోవాలని నేతలు చెప్పడమే దీని అర్థమని వివరించారు. దేశంలో ఉద్యోగాల కల్పన, ఉత్పాదకత పెంపు వంటి కీలక అంశాలపై చర్చ జరగడం లేదని, వాటి స్థానంలో నగదు బదిలీ హామీలపై చర్చ జరుగుతోందని విశ్లేషించారు. ఈ ఉచితాల కోసం ప్రభుత్వాలు అప్పులు తీసుకురావడం మరింత ఆందోళన కలిగించే విషయమని, ఇది భవిష్యత్ తరాల పన్ను చెల్లింపుదారులపై భారం మోపడమేనని సుబ్బారావు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాల ఆర్థిక దుస్సాహసాలను అడ్డుకోవాల్సిన ప్రజాస్వామ్య వ్యవస్థలు బలహీనపడుతు న్నాయని అన్నారు. పేదలకు వ్యతిరేకులుగా ముద్ర పడుతుందన్న భయంతో ఏ రాజకీయ పార్టీ కూడా ఉచితాలను విమర్శించే సాహసం చేయలేకపోతోందని పేర్కొన్నారు.

# సంక్షిప్తంగా..


## బెంగళూరు ట్రాఫిక్‌పై సమాజ్‌వాది ఎంపి సీరియస్



**బెంగళూరు, డిసెంబరు 1:** కర్ణాటక రాజధాని బెంగళూరు నగర రహదారులు, ట్రాఫిక్ జామ్‌లపై సమాజ్‌వాది పార్టీ ఎంపీ రాజీవ్ రాయ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. నగర పోలీసులను యూజ్ లెస్ అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. నగర ట్రాఫిక్ సమస్యపై సామాజిక మాధ్యమ వేదికగా కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య దృష్టికి తీసుకువెళ్లారు. బెంగళూరు నగర ట్రాఫిక్ అత్యంత దారుణంగా ఉందని, ఇక్కడి పోలీసులు నిష్ప్రయోజకులని ఆయన వ్యాఖ్యానించారు. పార్లమెంటు సమావేశాల్లో పాల్గొనడానికి ఆది వారం తాను ఢిల్లీ బయలుదేరగా, గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకుపోయినట్లు తెలిపారు. వాహనాల రద్దీని క్లియర్ చేయడానికి రహదారిపై ఒక్క పోలీసు కూడా కనిపించలేదని విమర్శించారు. విమా నాశ్రయానికి సమయానికి చేరుకోవాలనే ఉద్దేశంతో బెంగళూరు పోలీసులను తాను సంప్రదించానని, కానీ వారు స్పందించలేదని ఆరోపించారు.

## భూకేటాయింపుల కేసుల్లో బంగ్లా మాజీ ప్రధానికి ఐదేళ్లు జైలు

**ఢాకా, డిసెంబరు 1:** బంగ్లాదేశ్ మాజీ ప్రధానమంత్రి షేక్ హసీనాకు మరో అవినీతి కేసులో ఎదురుదెబ్బ తగిలింది. పూర్బాచల్ న్యూ టౌన్ ప్రాజెక్టులో భూముల కేటాయింపులో అక్రమాలకు పాల్పడ్డారన్న ఆరోపణలపై ఢాకాలోని ప్రత్యేక కోర్టు ఆమెకు ఐదేళ్ల జైలు శిక్ష విధించింది. సోమవారం ఈ సంచలన తీర్పును వెలువ రించింది. ఇదే కేసులో హసీనా సోదరి షేక్ రెహానాకు ఏడేళ్లు, ఆమె మేనకోడలు, బ్రిటిష్ ఎంపీ తులిప్ సిద్ధిఖీకి రెండేళ్ల జైలు శిక్షను కోర్టు ఖరారు చేసింది. ఢాకా స్పెషల్ జడ్జి కోర్టు4 న్యాయమూర్తి ఎండీ రబియుల్ ఆలం ఈ తీర్పును ప్రకటించారు. నిందితులు ముగ్గురూ కోర్టుకు హాజరు కాలేదు. కేసులో మరో 14మంది నిందితులకు కూడా తలా ఐదేళ్ల జైలు శిక్ష పడింది. దోషులైన 17 మందికి లక్ష బంగ్లాదేశ్ టాకాల చొప్పున జరిమానా విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా మరో ఆరు నెలలు జైలు శిక్ష అనుభవించాలని ఆదేశించారు.



# కరవడానికి మనుషులు పార్లమెంట్‌లోనే ఉన్నారు..

## కుక్కపిల్లతో వచ్చిన రేణుక కామెంట్స్ వైరల్

**న్యూఢిల్లీ, డిసెంబరు 1:** కాంగ్రెస్ సీనియర్ నేత, రాజ్యసభ ఎంపీ రేణుకా చౌదరి పార్లమెంట్ సమావేశాలకు ఒక కుక్కపిల్లతో రావడం తీవ్ర చర్చనీయాంశం అయింది. కరవడానికి మనుషులు పార్లమెంట్ లోపలే ఉన్నారు అంటూ ఆమె చేసిన వ్యాఖ్యలపై బీజేపీ తీవ్రస్థాయిలో మండిపడింది. శీతాకాల సమావేశాల్లో పాల్గొనేందుకు రేణుకా చౌదరి ఈ ఉదయం పార్లమెంట్‌కు వచ్చారు. ఆమె వెంట కారులో ఒక కుక్క పిల్ల ఉండటంతో అందరూ ఆశ్చర్యపోయారు. అయితే, దానిని వెంటనే తన కారులోనే ఇంటికి పంపించేశారు. ఈ విషయంపై మీడియా ప్రశ్నించగా, తాను పార్లమెంట్ కు వస్తుండగా దారిలో ప్రమాదానికి గురయ్యేలా ఉన్న ఆ కుక్కపిల్లను చూసి కాపాడానని తెలిపారు. ఒక జీవి ప్రాణాన్ని కాపాడితే తప్పేంటని, పార్లమెంట్‌కు కుక్కపిల్లను తీసుకురావొద్దని ఏదైనా చట్టం ఉందా అని ఆమె ప్రశ్నించారు. ఈ క్రమంలోనే ఆమె ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ, కరవడానికి మనుషులు పార్లమెంట్ లోపలే ఉన్నారు, ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారు. దానితో ఎలాంటి సమస్య లేదా నేను ఒక జంతువును కాపాడితే అది పెద్ద చర్చ అవుతుందా అని వ్యాఖ్యానించారు. రేణుకా చౌదరి వ్యాఖ్యలను బీజేపీ తీవ్రంగా ఖండించింది. ఇది పార్లమెంట్‌ను, ఎంపీలను అవమానించడమేనని బీజేపీ అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాలా ఆరోపించారు. రేణుక తన సహచర ఎంపీలందరినీ కుక్కలతో పోల్చారని, కాంగ్రెస్ పార్టీ చర్చలు కాకుండా డ్రామాలు కోరుకుంటోందని చెప్పడానికి ఇదే నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి రాజ్యాంగ సంస్థలపై గౌరవం లేదని, రేణుకా చౌదరి దేశానికి క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఉజ్జయిని సామూహిక వివాహాల్లో పెళ్లిచేసుకున్న సిఎం కుమారుడు



**ఉజ్జయిని, డిసెంబరు 1:** మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ తన కుమారుడి వివాహాన్ని అత్యంత నిరాడంబరంగా, సామాజిక బాధ్యతతో జరిపించి అందరికీ ఆదర్శంగా నిలిచారు. ఉజ్జయినిలో జరిగిన ఒక సామూహిక వివాహ వేడుకలో మరో 21 జంటలతో పాటు తన చిన్న కుమారుడు అభిమన్యు యాదవ్ వివాహాన్ని ఆయన ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో అభిమన్యు డాక్టర్ ఇషిత మెడలో మూడు ముళ్లు వేశారు. సుమారు 25,000 మంది అతిథులు హాజరైన ఈ వేడుకను భారీ ఎత్తున ఏర్పాటు చేసినా, ఆడంబర ప్రదర్శనకు బదులుగా సామాజిక సమానత్వానికి పెద్దపీట వేశారు. వేర్వేరు సామాజిక, ఆర్థిక నేపథ్యాలకు చెందిన 22 జంటలు ఒకే వేదికపై ఒక్కటయ్యాయి. ఈ సందర్భంగా సీఎం మోహన్ యాదవ్ మాట్లాడుతూ "మా కుమారుడు అభిమన్యు, కోడలు ఇషితతో పాటు మరో 21 జంటలు ఈ పవిత్ర వేడుకలో ఒక్కటయ్యాయి. సనాతన సంస్కృతి, సామాజిక సామరస్యానికి ప్రతీకగా నిలిచిన ఈ కార్యక్రమంలో నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలని తెలిపారు. యోగా గురు రాందేవ్ బాబా ఈ జంటలన్నింటికీ వేదమంత్రాల సాక్షిగా వివాహ క్రతువును జరిపించారు. ఇలాంటి గొప్ప ఆదర్శాన్ని ప్రదర్శించిన తొలి ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ అని ఆయన ప్రశంసించారు. ఈ చర్య దేశంలోని సంపన్న కుటుంబాలకు స్ఫూర్తినిస్తుందని, పెళ్లిళ్ల పేరిట జరిగే అనవసరపు ఖర్చులకు అడ్డుకట్ట వేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ వేడుకకు కర్ణాటక గవర్నర్ థావర్‌చంద్ గెహ్లోట్, కేంద్ర మంత్రులు జ్యోతిరాదిత్య సింధియా, దుర్గాదాస్ ఉయికే, అసెంబ్లీ స్పీకర్ నరేంద్ర సింగ్ తోమర్, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.

# అతిపెద్ద నాటకాల రాయుడు మోడీయే: ఖర్గే, జైరామ్ ధ్వజం



**న్యూఢిల్లీ, డిసెంబరు 1:** పార్లమెంట్ శీతాకాల సమావేశాలు సోమవారం వాడి వేడిగా ప్రారంభమయ్యాయి. తొలిరోజే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీరుపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర స్థాయిలో విరుచు కుపడ్డారు. దేశం ఎదుర్కొంటున్న కీలక సమస్యలపై చర్చ జరపకుండా, ప్రధాని మరోసారి నాటకానికి తెరలేపారని ఆయన ఘాటుగా విమర్శించారు. పార్లమెంట్ సమావేశాల ప్రారంభానికి ముందు ప్రధాని చేసిన ప్రసంగాన్ని ఉద్దేశించి ఖర్గే ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ లో ఒక సుదీర్ఘ పోస్ట్ పెట్టారు. గడచిన 11 ఏళ్లుగా కేంద్రప్రభుత్వం పార్లమెంటరీ గౌరవాన్ని, ప్రజాస్వామ్య వ్యవస్థను నిరంతరం కాలరాస్తోంది. ఇందుకు సంబంధించిన ఘటనల జాబితా చాలాపెద్దదని ఖర్గే ఆరోపించారు. గత వర్షాకాల సమావే శాల్లోనే దాదాపు 12బిల్లులను హడావుడిగా ఆమోదించారని ఆయన గుర్తు చేశారు. కొన్ని బిల్లులను 15 నిమిషాలకన్నా తక్కువసమయంలో, మరికొన్నింటిని అసలు చర్చలేకుండానే పాస్ చేశారని విమర్శించారు.

# గగనతలంలోనే లక్ష్యాన్ని ఛేదించిన 'కిజెలెల్మా'

## తుర్కియే అమ్ములపొదిలో అధునాతన అస్త్రం



**అంకారా, డిసెంబరు 1:** ప్రపంచ వైమానిక రంగంలో తుర్కియే సరికొత్త చరిత్ర సృష్టించింది. ఆ దేశానికి చెందిన మానవరహిత యుద్ధ విమానం 'కిజెలెల్మా' తొలిసారిగా గగనతలంలోని ఒక జెట్ టార్గెట్‌ను గాలి నుంచి గాలిలోకి ప్రయోగించే క్షిపణితో అత్యంత కచ్చితంగా ఛేదించింది. ఈ అరుదైన ఘనత సాధించిన ప్రపంచంలోనే మొట్టమొదటి మానవరహిత యుద్ధ విమానంగా కిజెలెల్మా రికార్డులకెక్కింది. నవంబర్ 30న సినోప్ ఫైరింగ్ ఏరియాలో ఈ కీలక పరీక్షను నిర్వహించారు. ఈ ప్రయోగంలో భాగంగా, కిజెలెల్మా యుద్ధ విమానం ఐదు ఎఫ్ 15 ఫైటర్ జెట్‌లతో కలిసి ప్రయాణించింది. రాడార్ నుంచి అందిన సమాచారంతో, తన రెక్క కింద అమర్చిన గోక్‌డోగన్ క్షిపణిని ప్రయోగించి, టార్గెట్ డ్రోన్‌ను విజయవంతంగా నాశనం చేసింది. ఈ ఆపరేషన్‌లో అసెల్సాన్ సంస్థకు చెందిన మురాద్ ఏసా రాడార్ కీలక పాత్ర పోషించింది. ఈ చారిత్రక విజయంపై టర్కీకి చెందిన ప్రముఖ ప్రైవేట్ రక్షణ రంగ సంస్థ, కిజెలెల్మా తయారీదారు అయిన బేకర్ హర్షం వ్యక్తం చేసింది. సంస్థ చైర్మన్, చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ అయిన సెల్యుక్ బేరక్తార్ మాట్లాడుతూ వైమానిక చరిత్రలో మేం ఒక కొత్త శకానికి నాంది పలికాం. ప్రపంచంలో తొలిసారిగా ఒక మానవరహిత యుద్ధవిమానం రాడార్ గైడెన్స్‌తో క్షిపణిని ప్రయోగించి, గగనతల లక్ష్యాన్ని కచ్చితత్వంతో ఛేదించిందని తెలిపారు. బేకర్ సంస్థ తన ప్రతిష్ఠాత్మక మియస్ ప్రాజెక్టులో భాగంగా కిజెలెల్మాను అభివృద్ధి చేసింది. బేరక్తార్ టీబీ2 డ్రోన్లతో ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన ఈ సంస్థ, ఇప్పుడు కిజెలెల్మాతో మరో ముందడుగు వేసింది. శత్రు రాడార్లకు సులభంగా చిక్కని స్టెల్త్ టెక్నాలజీ, అత్యాధునిక సెన్సార్లు, విమాన వాహక నౌకల నుంచి టేకాఫ్ అయ్యేసామర్థ్యం దీని ప్రత్యేక తలు. భవిష్యత్తులో సూపర్‌సోనిక్ వేగంతో ప్రయాణించే కిజెలెల్మాబి, కిజెలెల్మాసి వేరియంట్లను కూడా తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నారు.

# హైకమాండ్‌తో శశిథరూర్‌కు పెరిగిన అంతరం..



**న్యూఢిల్లీ, డిసెంబరు 1:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, తిరువనంతపురం ఎంపీ శశి థరూర్‌కు, పార్టీ హైకమాండ్ మధ్య విభేదాలు తారస్థాయికి చేరాయి. పార్టీ నిర్వహించిన రెండు కీలక సమావేశాలకు ఆయన వరుసగా గైర్హాజరు కావడంతో, ఆయన కాంగ్రెస్‌ను వీడతారనే ఊహాగానాలు తీవ్రమయ్యాయి. వచ్చే ఏడాది కేరళలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ పరిణామాలు రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకున్నాయి. పార్లమెంట్ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించేందుకు సోనియా గాంధీ నివాసంలో నిన్న సాయంత్రం జరిగిన ఉన్నతస్థాయి సమావేశానికి థరూర్ హాజరుకాలేదు. పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ సహా ముఖ్య నేతలందరూ ఈ భేటీలో పాల్గొన్నారు. తాను కేరళలో వృద్ధాప్యంలో ఉన్న తల్లితో ఉన్నందున సమావేశానికి రాలేకపోయానని థరూర్ మీడియాకు తెలిపారు. అయితే, నవంబర్ 18న జరిగిన మరో కీలక సమావేశానికి కూడా ఆయన అనారోగ్యం కారణంగా హాజరుకాలేదు.

# పార్లమెంటు సమావేశాలు కుదించడంపై విపక్షాలు సీరియస్

**న్యూఢిల్లీ, డిసెంబరు 1:** పార్లమెంట్ శీతాకాల సమావేశాలను కుదించడంపై ప్రతిపక్షాలు విమర్శలు గుప్పించాయి. సాధారణంగా ఈ సమావేశాలు 20రోజులు జరుగుతాయి. అయితే, ఈసారి 15 రోజుల పాటు మాత్రమే జరగనున్నాయి. నేటి నుంచి ఈ నెల 19 వరకు సమావేశాలు జరగనుండగా, ఇందులో నాలుగు రోజులు సెలవులు ఉన్నాయి. శీతాకాల సమావేశాలను కుదించడంపై శివసేన (ఉద్ధవ్ ఠాక్రే) ఎంపీ ప్రియాంక చతుర్వేది విమర్శలు చేశారు. పార్లమెంట్ సమావేశాలను సజావుగా జరిపే ఉద్దేశం అధికార పక్షానికి ఉన్నట్లు కనిపించడం లేదని ప్రియాంక చతుర్వేది అన్నారు. అహంకారంతో ప్రతిచోట అధికారం నిలుపుకుంటామనే భావన వారిలో కనిపిస్తోందని వ్యాఖ్యానించారు. పార్లమెంటరీ విధానాలను అనుసరించాల్సిన అవసరం లేదని వారి అభిప్రాయంగా కనిపిస్తోందన్నారు. కేవలం 15రోజులలో 13 బిల్లులు తీసుకురావాలని చూస్తున్నారని, అంటే వీటిపై సరైన చర్చ జరగాలని వారు కోరుకోవడం లేదని అన్నారు. నిరసనల మధ్య ఈ బిల్లులను ఆమోదించాలని చూస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ జాతీయ అధికార ప్రతినిధి సురేంద్ర రాజ్‌పుత్ కూడా శీతాకాల సమావేశాలను కుదించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార పక్షం పార్లమెం టులో చర్చను అణచివేయాలని చూస్తోందని విమర్శించారు.




## ప్రభుత్వ విద్య, పరిశ్రమల భాగస్వామ్యం

# బలోపేతమే ఐఐటి లక్ష్యం

### రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ

శ్రీకాళహస్తి, డిసెంబరు 1 ప్రభాతవార్త: ప్రభుత్వ విద్య, పరిశ్రమల భాగస్వామ్యా లను బలోపేతం చేయటానికి తిరుపతి ఐఐటి కృషి చేస్తుందని డైరెక్టర్ ప్రొఫెసర్ సత్యనారాయణ వివరించారు. తిరుపతి ఐఐటిలో సోమవారం ప్రత్యేక ఇండియన్ లీన్ కన్స్ట్రక్షన్ సమావేశాలను ఏర్పాటు చేసారు. సోమవారం ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిధిగా రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నేడు రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామిక, నిర్మాణ రంగంలో శరవేగంగా సాగుతుందన్నారు. నిర్మాణ రంగంలో ఆర్థిక భారాన్ని తగ్గించుకొనుటకు, నిర్మాణ రంగంలో సామర్థ్యాలను పెంచుకుంటూ వృధాలను తగ్గించుకొనుటకు మున్సిపల్ రంగంలో ప్రాజెక్టులను వేగవంతం చేయటానికి లీన్ పద్ధతులను అమలు చేయటానికి ప్రభుత్వం నిబద్ధతతో ఉందన్నారు. ఈ సమావేశంలో డైరెక్టర్ ప్రొఫెసర్ కె.ఎన్ సత్యనారాయణ మాట్లాడుతూ మూడు రోజుల కార్యక్రమాల గురించి వివరిస్తూ విద్యా పరిశోధనలను పరిశ్రమ అవసరాలతో అనుసంధానించటం అనే లక్ష్యంతో తిరుపతి ఐఐటి ముందుకు వెళుతుందని వివరించారు. ఈ పరిశ్రమ దినోత్సవం అత్యాధునిక విద్యాధృడత్వాన్ని పరిశ్రమ ఉత్తమ పద్ధతులలోకి అనువందించటానికి భారత జాతీ నిర్మాణ ప్రాజెక్టులకు బలమైన, స్థిరమైన భవిష్యత్తును నిర్ధారించటానికి నిబద్ధతతో పని చేస్తుందని వివరించారు. ఈ కార్యక్రమాల్లో బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్, చైర్మన్ మరియు గోద్రెజ్ కన్స్ట్రక్షన్స్ సీనియర్ వైస్ చైర్మన్ బిజెనెస్ హెడ్ అనుప్ మాథ్యూ, ఐఎల్సిఇ కార్యదర్శి, జనరల్ కైజాద్రంజావాలతో సమీక్షలు జరిగాయి. పలువురు వక్తలు మాట్లాడుతూ భారత దేశ మౌలిక సదుపాయాలను మార్చటంలో సామర్థ్యం, స్థిరత్వం, సాంకేతిక పురోగతిని ప్రోత్సహించటంలో 'లీన్ కన్స్ట్రక్షన్' పద్ధతులు కీలకంగా ఉంటాయన్నారు. ఈ విధానం విదేశాల నుంచి భారత దేశానికి 2008లో వచ్చిందని వివరించారు.

# సొంత ఖర్చులతోనే లోకేష్ పర్యటన

### ప్రభుత్వ విప్, గంగాధర్ నెల్లూరు శాసనసభ్యులు థామస్



చిత్తూరు, డిసెంబర్ 1 ప్రభాతవార్త ప్రతినిధి: మంత్రి లోకేష్ తన పర్యటనలకు సంబంధిం చిన విమాన ప్రయాణ ఖర్చులను తన సొంత నిధుల నుండి చెల్లిస్తున్నారని ప్రభుత్వ విప్, చిత్తూరు జిల్లా గంగాధర్ నెల్లూరు శాసన సభ్యులు థామస్ తెలిపారు. కొంతమంది సమాచార హక్కు కార్యకర్తలు ఈ విషయాన్ని వెలుగులోకి తీసుకొచ్చారని థామస్ పేర్కొ న్నారు. కానీ అబద్ధాల పునాదులపై ఏర్పడ్డ పత్రికలో లోకేష్ పర్యటనలపై అసత్య కథ నాలు ప్రసారం చేస్తున్నారని తామస్ మండిపడ్డారు ఎప్పటికీ లోకేష్ పర్యటనలను వైసీపీ నేతలు వైసిపి మీడియా తప్పుడు ప్రచారం చేస్తున్నారని, తామస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. లోకేష్ 77 సార్లు హైదరాబాద్కు విమానంలో వెళ్లారని ప్రభుత్వ సొమ్మును విమాన చార్జీలకు దుర్వినియోగం చేస్తున్నారని జగన్ పత్రికలో పేర్కొన్నారని, కానీ ప్రతి పర్యటనకు లోకేష్ తన సొంత సొమ్ము చెల్లిస్తున్నారని ఈ సందర్భంగా థామస్ గుర్తు చేశారు. చివరికి ప్రభుత్వ అధికారిక పర్యటనలకు తన సొంత సొమ్ము చెల్లిస్తున్నారని గంగాధర నెల్లూరు శాసనసభ్యులు తామస్ తెలిపారు. చివరికి ప్రభుత్వ అధికారిక పర్యటనలు పెట్టుబడుల సాధనకు వెళ్లిన పర్యటన లకు సైతం సొంత సొమ్మునే వెచ్చిస్తున్నారని చిన్నబాబు చిరుతిండి అని గతంలోనూ జగన్ పత్రిక తప్పుడు కథనాలు ప్రచారం చేస్తే విద్యాశాఖ మంత్రి లోకేష్ పరువు నష్టం కేసు వేశారని, అయినా వారి వక్రబుద్ధి మారలేదని థామస్ విమర్శించారు.




నూతన పూజామండపం పరిశీలిస్తున్న ఇఒ

### దుర్గమ్మ ఆలయం కనకదుర్గానగర్ టోల్ కాంట్రాక్టర్‌కు

# రూ.50వేల జరిమానా

ఇంద్రకీలాద్రి, డిసెంబరు 1 ప్రభాతవార్త: శ్రీ దుర్గామల్లేశ్వరస్వామివార్ల దేవస్థానంకు వచ్చే దారి కనకదుర్గానగర్‌లో వున్న టోల్ వసూలు కాంట్రాక్టర్‌పై ఇఒ వికె శీనా నాయక్ కొరడా ఝుళిపించారు. ఇటీవల టోల్ వసూల్ కాంట్రాక్టర్‌పై వచ్చిన పలు ఆరోపణల మేరకు ఇఒ కూలంకుశంగా పరిశీలన చేసి ఈ చర్యలు తీసుకున్నారు. టోల్ కాంట్రాక్టు పొందిన పివిఎల్ దేవి కి చెందిన విఎల్‌డీ ఏజెన్సీ వారు టెండర్ పాడుకున్న స్థలం కంటే ఎక్కువ స్థలాన్ని ఆక్రమించి టోల్ వసూలు చేస్తున్నట్లు పలు కథనాలపై ఇఒ చర్యలు చేపట్టారు. గతంలో వారు దేవస్థానానికి బకాయి పడ్డ రు.1,11,98,199 లు చెల్లించాలని పలుమార్లు ఆదేశాలిచ్చినప్పటికి చెల్లించలేదని, ప్రస్తుతం విధించిన రు.50వేలు, దేవస్థానానికి బకాయి పడ్డ రు.1,11,98,199 లు నోటీసు అందిన మూడు రోజుల్లో చెల్లించని పక్షంలో నిబంధనల మేరకు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

#### నూతన పూజామండపంలో ఎసిల తరలింపు

ఇటీవల ప్రారంభించిన నూతన పూజా మండపంలోకి ఎసిలను సోమవారం మార్పు చేశారు. ఇకపై లక్ష కుంకుమార్చన, శ్రీచక్రార్చన, అన్నప్రాసన వంటి సేవలు నూతన పూజా మందిరంలో అందుబాటులో వుంటాయని ఇఒ వికె శీనా నాయక్ తెలిపారు. వేదాశీర్వచన కార్యక్రమాన్ని నిష్క్రమణ మార్గం వద్ద ఇఒ నేతృత్వంలో సోమవారం ఏర్పాటు చేశారు. వారం రోజులు ప్రయోగాత్మ కంగా కొనసాగించి అనంతరం దీనిపై తుదినిర్ణయం తీసుకుంటామని ఇఒ తెలిపారు. దుర్గమ్మవారిని సినీ నటుడు నరేష్ దర్శించుకున్నారు.

# సొంతిల్లు, ఇంటి స్థలం కోసం దరఖాస్తులు

విజయవాడ, డిసెంబరు 1 ప్రభాతవార్త ప్రతినిధి: ఏపీలో పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పీఎం ఆవాస్ యోజన (గ్రామీణ్) ఎన్టీఆర్ పథకాన్ని అమలు చేస్తున్నాయి. సొంత స్థలం ఉన్న వారికి ఆర్థికసాయం, లేని వారికి 3 సెంట్ల స్థలంతో పాటు ఆర్థికసాయం అందిస్తున్నాయి. ఇందుకు సంబంధించి దరఖాస్తు గడువు డిసెంబర్ 2025తో ముగియనుంది. అర్హులైన వారు గ్రామ/మున్సిపల్ వార్డు సచివాలయాల్లో వివరాలు నమోదు చేసుకోవాలని అధికారులు సూచించారు.

# ఆరోగ్యకర సమాజంతోనే వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర సాధ్యం

- రాష్ట్రాన్ని 2030 నాటికి ఎయిడ్స్ రహిత లక్ష్యంగా తీర్చిదిద్దేందుకు కృషి
- వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

విజయవాడ, డిసెంబరు 1 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రాన్ని 2030 నాటికి ఎయిడ్స్ రహిత లక్ష్యంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నామని వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. వరల్డ్ ఎయిడ్స్ నియంత్రణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తుమ్మలపల్లి కళా క్షేత్రంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ హాజరై మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి నియంత్రణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న కార్యక్రమాల వల్ల గతంలో ఉన్న 2.34 శాతం పాజిటివిటీ రేటు పది సంవత్సరాలు అయ్యేటప్పటికి 0.58 శాతానికి తగ్గింద న్నారు. పది సంవత్సరాల క్రితం 25 వేల కొత్త కేసు లు నమోదు అయితే పది సంవత్సరాల్లో 13,000 కేసులకు తగ్గిపోయాయన్నారు. ముఖ్యంగా యువత అప్రమత్తంగా ఉంటూ అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గతంతో పోలిస్తే నేడు ఎయిడ్స్ తో మరణిస్తున్న వారి సంఖ్య కూడా గణనీయంగా తగ్గిందన్నారు. పాజిటివిటీ రేటు 2.34 శాతం నుండి 0.58 శాతానికి తగ్గేలా కృషి చేసిన వైద్య ఆరోగ్య, ఏపీ సాక్స్ సిబ్బంది అందరికీ అభినందనలు తెలియ జేస్తున్నారు. ప్రభుత్వంతోపాటు స్వచ్ఛంద సంస్థల సహకారంతో 2030నాటికి ఎయిడ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ భారత్ నిర్మాణం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. మారుమూల ప్రాంతాలలో హెచ్ఐవీ పరీక్షలు నిర్వహించే ప్రయత్నం చేస్తు న్నామని, అవి పూర్తి ఉచితమన్నారు. ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ హెచ్ఐవీ వ్యాధిపట్ల అవగాహన కల్పించే ప్రయత్నం చేయాలని, యువతలో కూడా వీటి పట్ల అవగాహన కల్పించాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలియ జేశారు. శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ రావు మాట్లా డుతూ ఎయిడ్స్ అంటే ఒకప్పుడు భయానక పరిస్థితి ఉండేదని నేడు ఆ పరిస్థితులు మారుతూ వచ్చాయ న్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా హెచ్ఐవి నివారణ, బాధితుల సంక్షేమానికి ప్రభుత్వాలు, సంస్థలు, ప్రజలు కలిసి పనిచేయాలని




పిలుపునిచ్చారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ నీలకంఠా రెడ్డి, తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సెకండరీ హెల్త్ డైరెక్టర్ కేబీఎన్ చక్రధర్ బాబు, పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ డా. పద్మావతి, ప్రముఖ వైద్యులు డాక్టర్ సమరం గోపరాజు, నెట్‌వర్క్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు రామ్మోహన్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు విద్యార్థులు పాల్గొన్నారు.



# పేదల అభ్యున్నతే లక్ష్యం

### మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

సంగం (నెల్లూరు), డిసెంబరు 1 ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వం పేద వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పెద్ద ఎత్తున పెన్షన్ల పంపిణి చేస్తుందని దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పష్టం చేశారు. సంగం మండలం గాంధీజనసంఘంలో ఎన్టిఆర్ భరోసా పెన్షన్ల పంపిణి కార్యక్రమంలో ఆయన మాటా ్లడుతు ప్రళయం వచ్చినా సరే 1వ తేది పించన్లు అందించాలనేది ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పం అని అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా పించన్లు పంపిణికి వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని ఆయన తెలిపారు. సంగం మండలంలోని గాంధీ జనసంఘం గ్రామంలో రాష్ట్రీయ గ్రామస్వరాజ్ పథకం ద్వారా పంచాయితీ భవన నిర్మాణాలకు పంచాయితీ భవన నిర్మాణాలకు 32 లక్షలు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని, ఈ నిర్మాణాలను స్థలాన్ని పరిశీలించినట్లు తెలిపారు. వీటిని త్వరలోనే ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామన్నారు. తమ ప్రభుత్వ హయాంలో గ్రామీణ ప్రాంత రహదారుల రూపురేఖలు పూర్తిగా మారుతున్నట్లు మంత్రి చెప్పారు. ఆత్మకూరు నియోజక వర్గంలో 15 కోట్లతో ప్రతి గ్రామంలో సిమెంట్ రోడ్లు నిర్మించేలా నిధులు మంజూరు చేశామన్నారు. కొన్ని పూర్తి అయ్యాయయని మరికొన్ని మొదలు కానున్నట్లు చెప్పారు. గాంధీజనసంఘంలో 15 లక్షలు రోడ్డు నిర్మాణాలకు మంజూరు చేసినట్లు చెప్పారు. అలాగే మరో 7 గ్రామాలో రాకపోకలకు ఇబ్బంది రాకుండా 27 కోట్లతో రహదారి నిర్మాణాలు పనులను డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్ మంజూరు చేశారని చెప్పారు. సంగం మండలం వీర్లగుడిపాడు గ్రామానికి రాకపోకలు కల్పించేందుకు బీరాపేరు వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి 25 కోట్లు మంజూరు అయ్యాయన్నారు. రెండు సబ్‌స్టేషన్లు కూడా నూతనంగా మంజూరు అయినట్లు చెప్పారు. నియోజకర్గంలో 77 చిన్న ఆలయాలకు 5 లక్షలు చొప్పున మరమ్మత్తులకు నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో డిఆర్‌డిఎ ప్రాజక్టు డైరెక్టర్ నాగరాజకుమారి, ఆర్‌డిఒ పావని, తహసిల్దారు సోమ్లానాయక్, ఎంపిడిఒ షాలెట్, మండల పార్టీ అధ్యక్షులు బాణా శ్రీనివాసులురెడ్డి, వెంగారెడ్డిపాళెం సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి, గాంధీ జనసంఘం నాయకులు మానికల కృష్ణమూర్తి, సంగం సొసైటీ చైర్మన్ గుండ్లపల్లి శ్రీనివాస్‌యాదవ్, సీనియర్ నాయకులు కర్నాటి రవీంద్రరెడ్డి, నీటి సంఘం అధ్యక్షులు సూరా శ్రీనివాసులురెడ్డి, మెట్టు విజయ కృష్ణారెడ్డి, కాకు మధుసూదన్ యాదవ్, గునుపూటి గిరిబాబు, నీటి సంఘం అధ్యక్షులు బాబు, సంగం సొసైటీ డైరక్టర్ జనార్ధన్‌రెడ్డి, సూరాయపాళెం పవన్, ఇరిగేషన్ ఏఇ వినయ్, తదితరులు పాల్గొన్నారు.



# హామీలన్నీ అమలు

### మంత్రి పొంగూరు నారాయణ

నెల్లూరు, డిసెంబరు 1 ప్రభాతవార్త-వైద్యం: రాష్ట్రంలో ఒకే రోజులో 90 శాతం పెన్షన్లు పంపిణీ చేస్తున్న ఘనత ఒక్క కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. నెల్లూరు నగరంలోని 11డివిజన్లో తుఫాన్ సైతం లెక్కచేయకుండా ఉదయాన్నే పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి నారాయణ చేపట్టారు. జోరు వానలో సైతం కూడా ఇంటింటికి వెళ్లి పెన్షన్ అందజేస్తున్న నారాయణను లబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పెన్షన్ దారుల బాగోగులను మంత్రి నారాయణ అడిగి తెలుసుకున్నా. అనంతరం మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. 68 లక్షల మందికి పెన్షన్లు అందజేస్తున్నట్లు, కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారమే పెన్షన్ దారులకు పెన్షన్ పెంచడం జరిగిందని మరోసారి గుర్తు చేశారు. దాదాపు 34 వేల కోట్ల రూపాయలు పెన్షనును అందజేస్తున్నామని, ఇవ్వన్ని హామీలను కూడా ప్రభుత్వం నెరవేరుస్తుం దన్నారు. భారతదేశంలో కూడా ఎక్కడ ఇంత మొత్తంలో పెన్షన్ ఇవ్వడం లేదన్నారు. ఆర్థిక పరిస్థితి భాగా లేకున్నా సీఎంకు ఉన్నటువంటి అపారమైన అనుభవంతో హామీలు అమలు చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 90శాతం పూర్తయ్యాయని మంత్రి తెలిపారు. మహిళలకు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామని, 67 లక్షల మందికి తల్లికి వందనం అమలు చేస్తున్నా మన్నారు. రైతులకు 20,000 అందించామని, మహిలలకు కూడా ఉచిత బస్సు అమలు చేశామని గుర్తు చేశారు. మేనిఫెస్టోలో చెప్పినవన్నీ వందకు వంద శాతం అమలు చేస్తామని కంఠాపదంగా చెప్పారు. అనంతరం నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మీడియాతో మాట్లాడారు. మంత్రి నారాయణ క్రమశిక్షణకు మారుపేరని జోరు వానలో సైతం లెక్కచేయకుండా సమయానికి వచ్చి పెన్షన్ పంపిణీ చేయడం అందులో మంత్రిగా నెల్లూరు నగర ఎమ్మెల్యే కావడం నియోజకవర్గ వాసుల అదృష్టమని పేర్కొన్నారు. స్కూల్స్ పార్కుల అభివృద్ధి కాలువల పూడికతీత పనులకు మంత్రి పెద్దపీట వేశారన్నారు. కార్యకర్తల సంక్షేమమే పరమావధిగా ముందుకు సాగుతున్న గొప్ప వ్యక్తి మంత్రి నారాయణ అని.. ఒక విజన్‌తో ప్రణాళిక బద్ధంగా నగరాభివృద్ధికి కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ నందన్, డివిజన్ అధ్యక్షుడు గొడ్డేటి నాగేంద్ర, కోక్లస్టర్ ఆవుల శ్రీనివాసులు, 227 బూత్ ఇన్‌ఛార్జి ఏకుల నాగార్జున, గోతం బాలకృష్ణ, టీడీపీ ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక ఇబ్బందులున్నా సమపాళ్లలో సంక్షేమం, అభివృద్ధి!

- రాయలసీమ ప్రాజెక్టులు, ఉత్తరాంధ్ర అభివృద్ధిపై సిఎం ప్రత్యేక దృష్టి
- ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్
- ఉరవకొండ మండలం బూదగవిలో పింఛన్లు పంపిణీ

ఉరవకొండ, డిసెంబరు 1 ప్రభాతవార్త: రాష్ట్రం ఎన్నో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా ప్రతిరోజూ దినదిన గండంగా సాగు తున్న పరిస్థితుల్లోనూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి, సంక్షేమాలను సమతూకాల్లో ముందుకు తీసుకెళుతున్నారని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. సోమవారం ఆయన ఉరవకొండ మండల పరిధిలోని బూదగవి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్లను ఇంటింటికీ వెళ్లి లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్దిదారులతో ముచ్చటించిన మంత్రి గ్రామంలో విస్తృతంగా పర్యటించి సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వ ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో రాష్ట్రంలో అనేక ప్రాజెక్టులను మంజూరు చేసుకొని వాటిని పూర్తి చేసు కోవడంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టి పెట్టారన్నారు. ఇప్పటికే ఒకవైపు అమరావతి, పోలవరం తోపాటు అనేక అభివృద్ధి పనులు చేపట్టడం జరుగు తోందని, రాయలసీమ ప్రాజెక్టులు, ఇక్కడ వెనుకబడిన ప్రాంతాలు, ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని అభివృద్ధి చేయడంపై దృష్టి కేంద్రీకరి స్తున్నారన్నారు. సాధ్యమైనంత నిధులను సమీకరించుకొని అవసరమైన మేరకు కేంద్ర సాయాన్ని తీసుకొని ఎంతో కాలంగా ఎదురుచూపులకే మిలిగి పోయిన ప్రాజెక్టులను పూర్తి చేయడానికి ప్రణాళికను రూపొందించుకోవడం జరుగుతోందన్నారు.



బూదగవిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు లబ్దిదారుకు పంపిణీ చేస్తున్న ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

#### జెడ్పీహెచ్ఎస్ నూతన భవనాలు ప్రారంభించిన మంత్రి

గ్రామ పర్యటన సందర్భంగా రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఆర్ఎంఎస్ఏ నిధులు 43.75 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన జెడ్పీ ఉన్నత పాఠశాల భవనాలను రిబ్బన్ కత్తిరించి ప్రారంభించిన శిలాఫలాన్ని ఆవిష్కరించారు. పాఠశాలలో కలియతిరిగి సౌకర్యాలపై ఆరా తీశారు. అనంతరం పక్కనేగల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసిన మంత్రి విద్యార్థులతో కాసేపు ముచ్చటించి విద్యాభ్యాసం, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ గత ఐదేళ్ల పాఠశాలలు నిర్లక్ష్యానికి గురయ్యాయని ఇప్పుడు తమ ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యత నిస్తోందన్నారు. ఒక్కో విద్యార్థికి ఏడాదికి 90వేలు ఖర్చు చేస్తున్నామన్నారు. కమ్యూనికేషన్స్ స్కిల్స్ పెంపొందించుకుంటే విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించవచ్చని, ప్రణాళిక బద్ధంగా చదివి విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. పాఠశాలల్లో మరుగుదొడ్ల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామన్నారు. అనంతరం ప్రసిద్ధ చెందిన సూర్యనారాయణస్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు జరిపించారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి బి.విజయ్‌కుమార్, ఆలయ కమిటీ చైర్మెన్ ఛత్రగుడి చిరంజీవి, సభ్యులు మహేంద్రగౌడ్ తదితరులు మంత్రి పయ్యావుల కేశవ్‌ను సన్మానించి అర్చకులతో తీర్థప్రసాదాలు అందించారు.

#### గత ప్రభుత్వంలో ప్రాజెక్టులు నిర్లక్ష్యానికి గురయ్యాయి

గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో రాయలసీమలోని ప్రాజెక్టులు నిర్లక్ష్యానికి గురయ్యాయని మంత్రి పయ్యావుల కేశవ్ విమర్శించారు. ప్రాజెక్టులలో ఒక గంప మన్ను తవ్వలేదని, ఒక మీటరు కాలువ తీయలేదన్నారు. హంద్రీనీవా గాలేరు-నగరి, కొట్టుకుపోయిన ప్రాజెక్టులు, దెబ్బతిన్న శ్రీశైలం ప్రాజెక్టు రిపేర్లు సైతం చేయలేదన్నారు. గత ప్రభుత్వానికి భిన్నంగా రాయలసీమలో ప్రాజెక్టులను మళ్లీ పరుగులు పెట్టించే దిశగా ముందుకుపోవడం జరుగుతోందన్నారు. ఇప్పటికే హంద్రీనీవా వెడల్పును ఒక దశ పూర్తీ చేసామని, ఇందులో రెండవ దశలో లైనింగ్ అంతా పూర్తి చేయడం జరిగిందన్నారు. రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాజెక్టులు, కోస్తాంధ్రలో ఉన్న డ్రైనేజీలపై ప్రభుత్వం దృష్టి పెట్టబో తోందన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఏపీసీ శైలజ, తహశీల్దార్ మహబూబ్ బాషా, ఎంపీడీవో రవిప్రసాద్, డీఈఈ రమణారెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో సతీష్‌కుమార్, ఎంఈవో ఈశ్వరప్ప, టీడీపీ నాయకులు ఎన్.విజయ భాస్కర్, మోపిడి గోవిందు, దేవినేని పురుషోత్తం, రేగటి నాగరాజు, కె.జె.కుళ్లాయప్ప, యర్రగుంట్ల వెంకటేష్, బోదపాటి గోవిందప్ప, ప్యారం కేశవానంద, గ్రామ మాజీ సర్పంచ్ సి.చిరంజీవి, జనసేన నాయకుడు గౌతమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భవితకు బంగారు బాటవేస్తాం



### మనోధైర్యంతో ఉండండి: జిల్లా కలెక్టర్

విజయవాడ, డిసెంబరు 1 ప్రభాతవార్త ప్రతినిధి: తల్లిదండ్రులను కోల్పోయినంత మాత్రన మీరు అనాధులు కారని మేమందరం మీకు అండగా ఉండి భవిష్యత్‌కు బంగారు బాటలు వేస్తామని మనోధైర్యంతో ఉన్నత విద్యాను అభ్యసించి సమాజంలో ఉత్తమ పౌరులుగా జీవించేందుకు అడుగులు వేయాలని జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ అనాథ చిన్నారులకు భరోసా ఇచ్చారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక బెంజ్ సర్కిల్ సమీపంలోని వాసవ్య మహిళా మండలి నందు సోమవారం అనాథ బాలలతో ఏర్పాటు చేసిన అల్పాహారం విందులో జిల్లా కల్కటర్ డా. జి.లక్ష్మీశ పాల్గొన్ని చిన్నారులతో మమేకమై అల్పాహారం స్వీకరించారు. చిన్నారులు తమ కుటుంబం గురించి చెప్పిన కొన్ని మాటలకు కలెక్టర్ చలించి పోయారు. బాలలతో ముచ్చటిస్తూ మీరు ఆనాధులు కారని మేమందరం మీకు తల్లిదండ్రులమని మీ అలానే పాలన చూడవలసిన భాధ్యత మాపై ఉందన్నారు. మనోధైర్యంతో ముందడుగు వేసి మంచి విద్యాబుద్ధులు నేర్చుకుని అన్నత చదువులు చదివితే ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని ఎవరిపై ఆధారపడవలసిన అవసరం లేదని సమాజంలో అందరితో సమానంగా జీవించవచ్చునని చెబుతూ పిల్లలకు జీవితంపై భరోసా కల్పిస్తు మనోధైర్యాన్ని నింపారు. వాసవ్య మహిళ మండలి కార్యదర్శి డా. జి రష్మి మాట్లాడుతూ ఇప్పటి వరకు దాదాపు 3 వేలకు పైగా ఆనాథ పిల్లలను చేరదీసి వసతి, భోజన సౌకర్యం కల్పిస్తున్నామని వివరించారు. హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి బారిన పడిన వారికి ఉచిత మందులను పౌష్టికాహారాన్ని అందజేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డా. జి.సమరం, వాసవ్య మహిళా మండలి అధ్యక్షురాలు డా. కీర్తి, మెడికల్ డైరెక్టర్ డా.పి.దీక్ష, గోర సైన్స్ సెంటర్ డైరెక్టర్ జి.నియంత, ఎమిక్యూర్ ఫార్మా లిమిటెడ్ ప్రతినిధి మల్లికార్జునరావు, వాసవ్య మహిళా మండలి ప్రతినిధులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# చెరువు నుండి వెలుపలికి వచ్చిన ఏనుగు



### వైద్య పరీక్షల నిమిత్తం తిరుపతి జూకు తరలింపు

చిత్తూరు, డిసెంబర్ 1 ప్రభాతవార్త: యాదమరి మండలం తెల్లరాళ్ళ పల్లి పంచాయతీ గుడ్డివాని చెరువు బురద కుంటలో కూరుకు పోయిన ఏనుగును ఎట్టకేలకు సోమవారం అటవీశాఖ, పోలీసు అధికారులు వెలుపలికి తీసుకువచ్చారు. ఏనుగు కాళ్ళకు తీవ్రంగా గాయాలు వుండటంతో ఏనుగుకు ప్రథమ చికిత్స చేసిన అనంతరం దానిని మెరుగైన చికిత్స కోసం తిరుపతి జువాలజికల్ పార్క్‌కు తరలించారు. యాదమరి మండలం తెల్లరాళ్ళపల్లి పంచాయతీ గుడ్డివాని చెరువు పరిసర ప్రాంతాల్లో గత వారం రోజులుగా ఒక ఒంటరి ఏనుగు తిరుగుతుండేది. తమిళనాడు నుండి ఇక్కడికి వచ్చిన ఏనుగు కాళ్ళకు తీవ్రంగా గాయాలయ్యాయి. ఈ క్రమంలో శనివారం అర్ధరాత్రి ఆ ఒంటరి ఏనుగు తెల్లరాళ్ళపల్లి పంచాయతీ పరిధిలో అటవీ ప్రాంతంలో వున్న గుడ్డివానిచెరువులోకి వెళ్ళి బురదలో చిక్కుకొంది. ఈ విషయంను ఆదివారం తెల్లవారుజాము గుర్తించిన స్థానికులు అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. ఈ మేరకు అటు తమిళనాడు రాష్ట్ర అటవీశాఖ అధికారులతో పాటు సిఎఫ్ఓ యశోద ఆధ్వర్యంలో జిల్లా అటవీశాఖ అధికారి శ్రీనివాసులు, ఎఫ్ఆర్ఓలు థామస్, పట్టాబిలు, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ హరి, యాదమరి ఎస్ఐ ఈశ్వర్‌యాదవ్, ఇతర అధికారులు ఆధ్వర్యంలో చెరువు బురద కుంటలో చిక్కుకున్న ఏనుగును ఒడ్డుకు చేర్చడానికి ప్రయత్నాలు చేశారు. ఈ క్రమంలో సోమవారం తెల్లవారుజాము నుండి అటవీ, పోలీసు శాఖలు చేసిన ప్రయత్నాలు ఫలితాలు ఇచ్చాయి. చెరువు ఊబిలో చిక్కిన ఏనుగును సురక్షితంగా సోమవారం బయటకు వచ్చింది. ఏనుగు బలంగా గాయపడి వుండటంతో ఏనుగు కాళ్ళకు ప్రథమచికిత్స దానిని తిరుపతి జువాలజిక్ పార్క్‌కు తరలించి అక్కడ చికిత్స చేయించాలని అటవీశాఖ అధికారులు నిర్ణయించారు. ఏనుగు సురక్షితంగా చెరువు నుండి బయటపడటంతో పలమనేరు నుండి వచ్చిన రెండు కుంకీ ఏనుగులు వెనుతిరిగి వెళ్ళాయి. చెరువు నుండి బయటపడ్డ ఏనుగును వాహనంతో తీసుకుని తిరుపతికి అటవీశాఖ అధికారులు తరలించారు.

2-12P g7exHMNWJQE 11_2-12P g7exHMNWJQE.qxd 01/Dec/25 11:45 PM Page 1






## వారిలోనే హెచ్‌ఐవి కేసులు

### నాకో తాజా అధ్యయనంలో వెల్లడి

విజయవాడ, డిసెంబరు 1 ప్రభాతవార్త ప్రతినిధి: దేశంలో ఐటీ రంగానికి చెందిన వారిలో హెచ్‌ఐవీ కేసులు పెరిగిపోతున్నాయని జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ (నాకో) హెచ్చరించింది. అన్ని రాష్ట్రాల్లో ఐటీ రంగానికి చెందినవారిలో హెచ్‌ఐవీ సంక్రమణ శాతం పెరుగుతోందని న్యాకో తాజాగా హెచ్చరించింది. అన్ని రాష్ట్రాల ఎయిడ్స్ నియంత్రణ సొసైటీలు అప్రమత్తంగా ఉండాలని.. ఈ రంగానికి సంబంధించిన హెచ్‌ఐవీ పరీక్షల సంఖ్యను పెంచాలని సూచించింది. మత్తు ఇంజెక్షన్లు, రక్షణ లేని శృంగారం వల్ల వైరస్ వ్యాప్తి పెరుగుతోందని న్యాకో వర్గాలు చెప్పాయి. ఐటీ రంగంతోపాటు వ్యవసాయ కూలీల్లో మాత్రం స్వల్పంగా పెరుగుతోందని న్యాకో వెల్లడించింది. ఇక తెలంగాణలో గత ఏడాదితో పోల్చితే ఈసారి హెచ్‌ఐవీ సంక్రమణ రేటు 0.44 నుంచి 0.41కు తగ్గిందని తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ (టీశాక్) వెల్లడించింది. 2030 నాటికి ఎయిడ్స్ ను ప్రజారోగ్య ముప్పు జాబితా నుంచి తొలగించే దిశగా చర్యలు చేపట్టినట్లు తెలిపింది. అన్ని రాష్ట్రాల ఎయిడ్స్ నియంత్రణ సొసైటీలు టెస్టులు పెంచాలని న్యాకో సూచించింది. అయితే, ఎయిడ్స్ కేసుల్లో మహారాష్ట్ర (3,62,392), ఏపీ (2,75,528) టాప్‌లో ఉన్నాయి. హెచ్‌ఐవి ఒక వైరస్. ఇది శరీరం రోగనిరోధక వ్యవస్థను బలహీనపరుస్తుంది. చికిత్స చేయకుండా వదిలేస్తే ఇది ఎయిడ్స్ (అక్వైర్డ్ ఇమ్యూనో డెఫిషియెన్సీ సిండ్రోమ్) గా మారుతుంది. బీజు, ఎయిడ్స్‌కు తేడాలు ఉన్నాయి. హెచ్‌ఐవి శరీరంలోని తెల్ల రక్త కణాలను (సీడీ 4 కణాలు) దాడిచేసే వైరస్. దీని వలన శరీరం వ్యాధులతో పోరాడే శక్తిని కోల్పోతుంది. ఎయిడ్స్ అనేది హెచ్‌ఐవి సంక్రమణ యొక్క చివరి దశ. రోగనిరోధక శక్తి తీవ్రంగా తగ్గిపోయి కొన్ని రకాల అంటువ్యాధులు లేదా క్యాన్సర్‌లు వచ్చినప్పుడు ఎయిడ్స్‌గా పరిగణించబడుతుంది. హెచ్‌ఐవీ ఉన్నంత మాత్రాన ఎయిడ్స్ ఉన్నట్లు కాదు. ఈ విషయాన్ని గమనించి తగిన మందులు వస్తే హెచ్‌ఐవి ఉన్న వ్యక్తులు దీర్ఘకాలం జీవించవచ్చు. హెచ్‌ఐవి ఉన్న తల్లిదండ్రుల నుంచి ముఖ్యంగా తల్లి పాలు తీసుకునే బిడ్డలకు ఈ వైరస్ రాకుండా జాగ్రత్త పడవచ్చు, సోమవారం రాష్ట్రమంతటా ఎయిడ్స్ నియంత్రణ దినోత్సవాలు జరిగాయి.

# అమరావతిలో శ్మశానవాటికలకేదీ స్థలం?

### • గ్రామాల వారీగా ఏర్పాటు చేయాలి • రాజధానికి భూములిచ్చిన రైతుల డిమాండ్



విజయవాడ, డిసెంబరు 1 ప్రభాతవార్త ప్రతినిధి: రాజధాని అమరావతి నిర్మాణ పనులు వేగవంతం అవుతున్న సమయంలో సెంటిమెంట్ అంశం ముందుకొచ్చింది. ఇప్పుడున్న గ్రామాల్లో అంతిమ సంస్కారాలకు అవసరమైన శ్మశానవాటికలపై కొద్దికాలంగా చర్చ జరుగుతోంది. ఇటీవల ముఖ్యమంత్రితో జరిగిన సమావేశంలో ఈ అంశాన్ని రైతులు ముందుకు తీసుకొచ్చారు. రాజధాని ఒకే నగరంగా మారుతున్న నేపథ్యంలో ఒకటి లేదా రెండుచోట్ల శ్మశానవాటికలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దీనికోసం ఇప్పటికే. శాఖమూరు పరిధిలో అధునాతన పద్ధతుల్లో శ్మశానవాటిక నిర్మించారు. అయితే రెండు రోజుల క్రితం సిఎం వద్ద జరిగిన సమావేశంలో రైతులు గ్రామాల వారీ శ్మశానవాటికలు కావాలని తెలిపారు. కొన్ని గ్రామాల్లో రహదారుల పనుల పేరుతో వాటికి వెళ్లే రహదారులు తవ్వేశారని, దీనివల్ల ఇబ్బంది అవుతోందని పేర్కొన్నారు. ఎంతటివారైనా చివరకు తన స్వగ్రామంలోనే అంతిమ సంస్కారాలు నిర్వహించాలని కోరుకుంటారని, కనుక ఆ విషయాన్ని పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై సీఎం స్పందించారు. వెంటనే గ్రామాల వారి ఎక్కడెక్కడ శ్మశానాలు ఏర్పాటు చేయాలి, అన్ని మతాలకూ ఒకేచోట పెట్టాలా లేక వేర్వేరుగా ఏర్పాటు చేయాలా అనే అంశాన్ని పరిశీలించాలని అధికారులకు సూచించారు. అలాగే గ్రామాల వారి ప్రజల అభిప్రాయం తీసుకుని నివేదిక తయారు చేయాలని, దీని ఆధారంగా నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. త్రిమెన్ కమిటీలోనూ ఈ విషయం ప్రస్తావనకు వచ్చింది. ప్రస్తుతం గ్రామాల వారీ ఉన్నాయని, తరువాత లేఅవుట్లు అభివృద్ధి చేస్తామని, వాటిల్లో వేర్వేరు గ్రామాల ప్రజలు ఉంటారని, అందువల్ల రాజధానిని యూనిట్గా తీసుకుని ఒకటి లేదా రెండుచోట్ల ఏర్పాటు చేస్తే అవసరమైతే మరొకటి పెట్టొచ్చని, గ్రామాల వారీ శ్మశానాలు అంటే సమస్య వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. అయినా రైతుల అభిప్రాయాలు తీసుకోవాలని సిఎం సూచించిన నేపథ్యంలో ఎమ్మెల్యే ఇచ్చే నివేదిక ఆధారంగా ఏం చేయాలనే అంశం పరిశీలిస్తామని చెబుతున్నారు.

**మూడు, నాలుగు గ్రామాలకు ఒకచోట ఏర్పాటు**

రైతులు మాత్రం నాలుగు గ్రామాలకు కలిపి హిందువులకు ఒకచోట ఏర్పాటు చేయాలని సూచించినట్లు తెలిసింది. కృష్ణానది ఒడ్డున గ్రామాలకు రెండుచోట్ల ఏర్పాటు చేయాలని సూచించాలని నిర్ణయించారు. అలాగే తుళ్లూరులో ఇప్పటికే హిందూ శ్మశానవాటిక ఉంది. అక్కడే మరో మూడు గ్రామాలకూ కలిపి ఏర్పాటు చేయాలని సూచించినట్లు సమాచారం. శాఖమూరు పరిధిలో మోడల్ శ్మశానవాటిక కట్టిన నేపథ్యంలో మిగిలిన వాటిని కూడా అదే పద్ధతిలో నిర్మించాలని నిర్ణయించారు. పెనుమాక, ఎర్రబాలెం, ఉండవల్లి, నవులూరు గ్రామాలకు ఒకచోట, నిడమర్రు, నీరుకొండ, కురగల్లు, ఐనవోలుకు మరోచోట హిందూ శ్మశానవాటికలు ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు వచ్చినట్లు సమాచారం. అలాగే దళితులకు ఏ గ్రామానికి ఆ గ్రామం ఇవ్వాలని సూచించారు. వారి సంప్రదాయం ప్రకారం భూమి అవసరం ఎక్కువగా ఉంటుందని, అందువల్లే ప్రత్యేకంగా ఇవ్వాలని సీఎంకు చెప్పినట్లు తెలిసింది.

# టిడిపి సిద్ధాంతాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### పార్టీ శ్రేణులకు మంత్రి నిమ్మల రామానాయుడు పిలుపు



విజయవాడ, డిసెంబరు 1 ప్రభాతవార్తప్రతినిధి: ప్రజలతో మమేకంపై ప్రతి టీడీపీ కార్యకర్తకు అవగాహన కల్పిస్తామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. టీడీపీ పార్టీ ఆవిర్భవించి 40 సంవత్సరాలు పూర్తి అయ్యాయి. టీడీపీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు, కార్యదర్శుల శిక్షణా తరగతుల కార్యక్రమం చేపట్టామన్నారు. నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవడం, పార్టీ చరిత్ర ప్రతి ఒక్క కార్యకర్త, నాయకుడికి తెలియాలి. పార్టీ క్లిష్ట పరిస్థితులు ఎలా ఎదుర్కొందో అవగాహన కల్పించాం. పార్టీ సిద్ధాంతాలు ప్రజల్లోకి తీసుకెళ్లడంపై సూచనలు ఇచ్చాం. ప్రజా సమస్యలు గుర్తించి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటాం. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో నేటి నుంచి నాయకులకు శిక్షణ తరగతులు మొదలయ్యాయి. రెండు రోజుల పాటు 100 మంది పార్టీ మండలాధ్యక్షులకు శిక్షణ ఇస్తారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వీటిని లాంఛనంగా ప్రారంభించారు. మంత్రులు, సీనియర్ నాయకులు శిక్షణ తరగతులకు హాజరై నేతలతో మాట్లాడారు. ఈ శిక్షణ తరగతులు ద్వారా కొత్త తరం పార్టీ నాయకుల్ని తయారు చేయాలని పార్టీ లక్ష్యంగా పెట్టుకుంది. శిక్షణ తీసుకున్న వారిలో 10 శాతం మందైనా స్వశక్తితో ఎదిగేలా ఉండేలా కార్యచర్యణ రూపొందించారు. సమస్య వచ్చినప్పుడు చర్చించటం కాకుండా సమస్య తలెత్తకుండా వ్యూహరచన ఎలా చేయాలో వీరికి దిశానిర్దేశం చేస్తారు. ప్రత్యర్థుల ఎత్తుగడల్ని ముందే పసిగట్టే విధంగా యంత్రాంగాన్ని తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. తెలుగుదేశం జాతీయ పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ భవన్‌లో మండల పార్టీ అధ్యక్షులు, కార్యదర్శుల శిక్షణా తరగతుల కార్యక్రమంలో మంత్రి నిమ్మల పాల్గొన్నారు. నాయకత్వ లక్షణాలు ఎలా పెంపొందించుకోవాలి, ప్రజలతో ఎలా మమేకం కావాలో శిక్షణా తరగతుల్లో అవగాహన కల్పించారు. టీడీపీ ఆవిర్భవించి 40 ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా పార్టీ చరిత్ర ప్రతి ఒక్క కార్యకర్త, నాయకుడికి తెలియాలని సూచించారు. పార్టీ క్లిష్ట పరిస్థితులు ఎలా ఎదుర్కొందో అవగాహన కల్పించారు. భవిష్యతులో పార్టీ సిద్ధాంతాలు ప్రజల్లోకి ఎలా తీసుకెళ్లాలో నాయకులకు దిశానిర్దేశం చేసారు. అధికారం అనేది పదవుల కోసం కాదు, అధికారం ఉన్నా లేకున్నా ప్రజలకు పని చేయాలని చంద్రబాబు ఎప్పుడూ చెప్తూ ఉంటారని గుర్తు చేశారు. ప్రజా సమస్యలను గుర్తించి, వాటిని పరిష్కరించి ప్రజల మన్ననలను ఏ విధంగా పొందాలో శిక్షణా తరగతుల్లో చెప్తున్నామని తెలిపారు.

## సీనియర్ ఐపీఎస్ పివి సునీల్ కుమార్‌పై డిఓపిటికి రఘురామ లేఖ

విజయవాడ, డిసెంబరు 1 ప్రభాతవార్త ప్రతినిధి: సస్పెన్షన్‌లో ఉన్న సీనియర్ ఐపీఎస్ అధికారి పీవీ సునీల్ కుమార్‌పై డీవోపీటీ కార్యదర్శికి ఏపీ శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణమరాజు సోమవారం లేఖ రాశారు. ఈ లేఖలో కీలక అంశాలను ప్రస్తావించారు. ఇటీవల సునీల్ కుమార్ చేసిన వ్యాఖ్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి రఘురామ తీసుకెళ్లారు. కాపులు, దళితులు కలిస్తే రాజ్యాధికారం మనదేనని పీవీ సునీల్ కుమార్ చేసిన వ్యాఖ్యలను డీవోపీటీ దృష్టికి తీసుకువచ్చారు. కాపులు సీఎంగా, దళితులు డిప్యూటీ సీఎంగా ఉండవచ్చని సునీల్ కుమార్ వ్యాఖ్యలు చేశారని గుర్తు చేశారు. ఈ వ్యాఖ్యలు అఖిల భారత సర్వీసు రూల్స్‌కు విరుద్ధమని పేర్కొన్నారు. సునీల్ కుమార్ సస్పెన్షన్‌లో ఉన్నప్పటికీ ఆయనకు ఆల్ ఇండియా సర్వీస్ రూల్స్ ఎలా వర్తిస్తాయని ప్రశ్నించారు. రాజకీయంగా కులాలను రెచ్చగొట్టే విధంగా సునీల్ కుమార్ వ్యాఖ్యలు ఉన్నాయని ఫైర్ అయ్యారు. రాజ్యాంగ నిబంధనలకు, ఆల్ ఇండియా సర్వీస్ రూల్స్‌కు విరుద్ధంగా పీవీ సునీల్ కుమార్ వ్యాఖ్యలు ఉన్నాయని.. వీటిని వెంటనే డీవోపీటీ పరిశీలించాలని కోరారు. ఈ వ్యాఖ్యల విషయంలో సునీల్ కుమార్‌ను వెంటనే సర్వీస్ నుంచి తొలగించాలని రఘురామ కృష్ణమరాజు డిమాండ్ చేశారు.

## జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లో ఆర్టీసీ ఉద్యోగ సంఘాలకు అవకాశం

విజయవాడ, డిసెంబరు 1 ప్రభాత వార్త ప్రతినిధి: ఏపీలో కూటమి ప్రభుత్వం ఆర్టీసీ ఉద్యోగుల కోసం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఉద్యోగులు తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి చర్చించేందుకు వీలుగా ఏర్పాటు చేసే జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ భేటీలకు ఇప్పటి వరకూ గుర్తింపు ఉన్న ఉద్యోగ సంఘాల్ని మాత్రమే ఆహ్వానించేవారు. దీంతో ఆర్టీసీలో గుర్తింపు కలిగిన సంఘంగా ఉన్నప్పటికీ ఎంప్లాయిస్ యూనియన్‌కు కానీ, మరో సంఘం ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్‌ను కానీ ఇందులో చోటు ఉండేది కాదు. ప్రజా రవాణాశాఖలో భాగంగా ఉన్న ఉద్యోగులతో కూడిన ఈ రెండు సంఘాలూ తమను జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లో చేర్చాలని ప్రభుత్వాన్ని ఎప్పటి నుంచో కోరుతున్నాయి. తద్వారా రాష్ట్ర స్థాయిలో ఇతర ఉద్యోగ సంఘాలతో పాటు తమ వాణిని కూడా వినిపించేందుకు అవకాశం లభిస్తుందని చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఇవాళ ఈ రెండు సంఘాలను కూడా జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లో చేరుస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీ ప్రజా రవాణాశాఖ ఉద్యోగులతో కూడిన ఎంప్లాయిస్ యూనియన్, నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ రెండింటినీ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లో చేరుస్తూ సాధారణ పరిపాలనాశాఖ ఇవాళ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఈ రెండు సంఘాలు ఇకపై జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశాలకు తమ ప్రతినిధుల్ని పంపేందుకు వీలు కలిగింది. దీంతో పాటు వారి సమస్యల్ని రాష్ట్రస్థాయిలో ఉన్నతాధికారుల దృష్టికి నేరుగా తీసుకెళ్లేందుకు అవకాశం కలగబోతోంది. ఏపీపీటీడీ ఎంప్లాయిస్ యూనియన్, నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్‌లకు జాయింట్ స్టాఫ్ కౌన్సిల్లో సభ్యత్వం కల్పించడం పట్ల నేతలు సంతోషం వ్యక్తం చేశారు. 2020లో ఆర్టీసీ విలీనంతో జాయింట్ స్టాఫ్ కౌన్సిల్లో ఈయూ గుర్తింపు రద్దు కాగా.. కొత్తగా ఈ రెండు సంఘాలకు ప్రభుత్వం గుర్తింపు ఇచ్చింది. దీంతో జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సభ్యత్వం కోసం ఈయూ చేసిన విజ్ఞప్తికి ప్రభుత్వం స్పందించినట్లు నేతలు తెలిపారు. ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# వడ్డీకాసులవాని హుండీ ఆదాయం రూ.112.44 కోట్లు



తిరుమల, డిసెంబరు 1 ప్రభాతవార్త ప్రతినిధి: వడ్డీకాసుల వేంకటేశ్వరస్వామిని నవంబర్ నెలలో 20.45 లక్షల మందికి పైగా భక్తులు దర్శనం చేసుకున్నారు. భక్తుల సంఖ్యకు తగ్గట్లు తమ మొక్కుబడుల్లో భాగంగా కానుకల రూపంలో హుండీకి 112.44కోట్లు రూపాయలు ఆదాయం లభించింది. ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనాలకు దేశవిదేశాల నుండి తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య నెలనెలా రెట్టింపవుతోంది. నవంబర్ నెలకు సంబంధించి 30రోజుల హుండీ ఆదాయం కూడా వంద కోట్లు దాటడం విశేషం. రోజుకు లక్షమంది వరకు భక్తులు కొండకు చేరుకుంటుండగా 70వేల మంది వరకు దర్శనం చేసుకోగలుగుతున్నారు. హిందూ భక్తులు తమ కష్టాల్లో, ఆపదల్లో ముడుపుగా కట్టిన మొక్కులు చెల్లించుకునేందుకు కానుకల రూపంలో హుండీలో నగదు, నగలు సమర్పిస్తున్నారు. నవంబర్ నెలకు సంబంధించి హుండీ ఆదాయం గమనిస్తే నవంబర్ 19వ తేదీ హుండీ ద్వారా రూ.4.75 కోట్లు, నవంబర్ 20వ తేదీ రూ.4.61 కోట్లు, 27న రూ.4.54 కోట్లు, 12వ తేదీ రూ.4.54 కోట్లు, 30న రూ.4.47 కోట్లు, 11న రూ.4.30 కోట్లు, 4న రూ.4.42 కోట్లు ఇలా వరుసగా 3.50 కోట్ల రూపాయలు దాటిన రోజులే ఎక్కువ. 30రోజులకు సంబంధించి 112.44 కోట్ల రూపాయలు మార్కును అధిగమించింది. పలు రకాలుగా తిరుమలకు చేరుకుని తమ ఇష్టదైవాన్ని దర్శించుకున్న భక్తుల సంఖ్య 20,45,567 లక్షల మంది వరకు చేరింది. ఆలయం వెలుపల క్యూలైన్లు చేరినా టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ పర్యవేక్షించి సకల సౌకర్యాలు కల్పించారు.

# పరకామణి కేసులో సూత్ర(పాత్ర)ధారి భూమనే

### • రేణిగుంట సబ్‌రిజిస్ట్రార్ వ్యవహారంలో స్థానిక డిఐజిపై చర్యలు • రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్ సంచలన వ్యాఖ్యలు



తిరుపతి, డిసెంబరు 1 ప్రభాతవార్త ప్రతినిధి: ఏడుకొండల వేంకటేశ్వర స్వామికి భక్తులు సమర్పించుకునే కానుకల లెక్కింపుపరకామణిలో చోరీకి సంబంధించి విచారణ జరుగుతున్న కేసులో సూత్రధారి, పాత్రదారి వైసిపి నేత భూమన కరుణాకర్‌రెడ్డియేనని తిరుపతి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్‌ల శాఖమంత్రి అనగాని సత్యప్రసాద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పరకామణి కేసులో అతి త్వరలో విచారణ నివేదిక ఇస్తారని, నిందితులెవరో తెలిసిపోతుందని ఆయన ఘాటైన వ్యాఖ్యలు చేశారు. దేవుని సొమ్మును దొంగతనం చేసిన వ్యక్తిని కాపాడేందుకు రాజీచేయడం చరిత్రలో వినలేని చూడలేని విషయమన్నారు. ఆ కేసులో భూమన కరుణాకర్‌రెడ్డి ఉండటంతోనే కేసు విచారణపై వ్యంగ్యంగా మాట్లాడుతున్నాడని విమర్శించారు. దేవుడిపై నమ్మకంలేని ఆయనకు పింక్ డైమండ్, గోశాలతోపాటు ఇతర అంశాలపై అబద్ధాలు ప్రచారం చేస్తూ భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని ఘాటుగా స్పందించారు. పరకామణిలో చోరీచేసిన నిందితుడు నుండి ఆస్తుల బదలాయింపు కరుణాకర్‌రెడ్డికే జరిగిందని ఆరోపించారు. కల్తీ నెయ్యి కేసులోనూ తప్పు జరిగినట్లు విచారణలో అందరూ అంగీకరించారని, కానీ తప్పు మాత్రం ఒకరిపై ఒకరు నెట్టుకోవడం చూస్తే తప్పు చేసిన వారికి శిక్షతప్పదని అన్నారు. తిరుపతి జిల్లా రేణిగుంట సబ్‌రిజిస్ట్రార్ వ్యవహారంలో స్థానిక డిఐజి ఏమైనా తప్పుంటే చర్యలు తీసుకుంటామని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.

## ఇక ఆ కులం పేరు దొర వంస

విజయవాడ, డిసెంబరు 1 ప్రభాతవార్త ప్రతినిధి: కొన్ని సామాజిక వర్గాలకు ఉన్న కులం పేర్లు వారి భావోద్వేగాలను భంగపరిచేవిగా ఉంటున్నాయి. దొమ్మర విద్యచేసే వారిని ఆ వృత్తినే కులానికి చేర్చి ఆ పేరుతో పిలిచే వారు. దొర వంసగా మార్చుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన వర్గాల జాబితాలో ఉన్న దొమ్మర కులపేరును దొర వంసగా మార్చడానికి సంబంధించిన ఉత్తర్వులు జారీ అయ్యాయి. 1970లో జారీ చేసిన అప్పటి జీవో ప్రకారం దొమ్మర అనే వర్గం బీసీ- ఏ గ్రూప్‌లో ఉంది. కొంతమంది ప్రజలు దొమ్మర వర్గానికి చెందిన వారిని అవమానించేలా దూషణ పదాలు ఉపయోగిస్తూ, వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నారు. అందువల్ల ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించడానికి ఆ పేరును మార్చింది. కొత్తగా చేసిన సవరణ బీసీ ఏ జాబితాలో ఎస్‌ఐ నెంబర్.7 వద్ద ఇప్పుడు దొర వంసగా ఉంటుంది. కుల ధ్రువపత్రాలలో దొర వంస అని మాత్రమే రాయాలి.

## బిడ్డతో కలిసి దంపతుల ఆత్మహత్య

తిరుచానూరు, డిసెంబరు 1 ప్రభాతవార్త: దామినేడు ఇందిరమ్మ కాలనీలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఆత్మహత్య చేసుకున్నారు. భార్యాభర్తల మధ్య తరచూ జరుగుతున్న ఘర్షణల కారణంగా వారు ఇరువురితోపాటు రెండున్నర సంవత్సరం బాలుడుతో కలిసి ఆత్మహత్య చేసుకున్న ఘటన తిరుచానూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని దామినేడు ఇందిరమ్మ కాలనీలో చోటుచేసుకుంది. తిరుచానూరు సిఐ సునీల్ కుమార్ సమాచారం మేరకు తమిళనాడులోని వేలూరు జిల్లా గుడియాతంకు చెందిన సత్య(35), అతని భార్య పుంగడి, కుమారుడు మనీ దామినేడు ఇందిరమ్మ ఇండ్లలోని 46వ బ్లాకు ఎస్2 నందు నివసిస్తున్నారు. గత ఐదునెలలుగా కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వీరి ఇంటి ఎదురుగా మృతుడి అత్త లక్ష్మి కూడా నివాసం ఉంటున్నారు. వారు గత వారం క్రితం తిరుపతిలోని తన బంధువులు ఇంటికి వెళ్లి తన నివాసానికి తిరిగి వచ్చారు. అనంతరం ఎదురుగా ఉన్న తమ బంధువుల ఇంటిలో దుర్వాసన రావడంతో పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతి చెందిన వారిని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఈ సందర్భంగా పాత్రికేయుల సమావేశంలో సిఐ మాట్లాడుతూ భార్యాభర్తలు ఇరువురు తన కుమారుడితో కలిసి ఆత్మహత్య చేసుకుని ఉంటారని తెలిపారు. తరచూ భార్యాభర్తలు ఘర్షణలకు పాల్పడుతుంటారని ప్రాథమిక దర్యాప్తులో స్థానికుల ద్వారా తెలుసుకున్నాము అని అన్నారు. ఆత్మహత్యకు కుటుంబ కలహాలే కారణంగా తెలుస్తుందని తెలిపారు. మృతులను పోస్టుమార్టంకు తరలించి పూర్తి దర్యాప్తు చేపడతామని అన్నారు.

## ఉమ్మీద్ పోర్టల్లో నమోదుకు డిసెంబర్ 5 గడువు

### వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్

సచివాలయం, డిసెంబరు 1 ప్రభాత వార్త: ఉమ్మీద్ పోర్టల్ గడువు ఈనెల 5వ తేదీతో ముగియనుండడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మసీదులు, దర్గాలు, అషూర్‌ఖానాలు, ఖబర్‌స్థాన్‌లు సహా అన్ని వక్ఫ సంస్థల నిరా ్వహకులు అత్య వసర చర్యలు చేపట్టాలని ఏపి వక్ఫబోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ విజ్ఞప్తి చేశారు. ఉమ్మీద్ పోర్టల్లో వక్ఫ్ సంస్థలన్నీ వివరాలు తప్పనిసరిగా డిసెంబర్ 5లోపు అప్‌లోడ్ చేయాలన్నారు. గడువు ముగిసిన తర్వాత అప్‌లోడ్ చేసేందుకు లీగల్, అడ్మినిస్ట్రేటివ్ సమస్యలు ఎదురవుతాయని తెలిపారు. ఏ సంస్థ కూడా ఆలస్యం చేయకుండా వెంటనే అవసరమైన పత్రాలు సిద్ధం చేసి అప్‌లోడ్ చేయాలని సూచించారు. వక్ఫ ఆస్తుల భద్రత, పారదర్శకత కోసం ప్రతి సంస్థ బాధ్యతని నెరవేర్చాలని అన్నారు. రాష్ట్ర వక్ఫ్‌బోర్డు కార్యాలయం, జిల్లా ఇన్స్పెక్టర్ ఆడిటర్ ఆఫ్ వక్ఫ్‌లు ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తున్నారని, గడువు ముగుసు _న్నందునయుద్ధ ప్రాతిపదికన అందరికీ అందుబాటులో ఉంటారని, రాష్ట్ర వ్యాప్తంగా నమోదు ప్రక్రియలో అందరికీ పూర్తి సహాయం అందిస్తారని అబ్దుల్ అజీజ్ తెలిపారు.

# ఎపి సినిమాటోగ్రఫీలో నూతన శకం

### • గ్లోబల్ బ్రాండ్‌గా నిలుస్తోన్న తెలుగు సినిమాలు • రాష్ట్ర సినిమాటోగ్రఫి మంత్రి కందుల దుర్గేష్



విజయవాడ, డిసెంబరు 1 ప్రభాతవార్త ప్రతినిధి: చలన చిత్రాల చిత్రీకరణకు అనువుగా, పర్యాటకానికి ప్రధాన కేంద్రంగా ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు సినిమా పారిశ్రామిక రంగంలో ఒక కొత్త అధ్యాయాన్ని రచిస్తున్నామని మంత్రి కందుల దుర్గేష్ ప్రకటించారు. ముంబయి జుహూలోని జేడబ్ల్యూ మారియట్ హోటల్‌లో జరుగుతున్న ప్రతిష్టాత్మక సీఐఐ బిగ్ పిక్చర్ సమ్మిట్ 2025లో రాష్ట్ర పర్యాటక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ కీలక ప్రసంగం చేశారు. ఏపీలో సమగ్రమైన కొత్త ఫిల్మ్ టూరిజం పాలసీని ఆవిష్కరించడానికి వేగంగా పని చేస్తున్నామని తెలిపారు. ఇది ప్రొడక్షన్ నుండి ఎగ్జిబిషన్ వరకు తెలుగు సినిమా పరిశ్రమను బలోపేతం చేయడానికి ఉద్దేశించిన ఒక విజనరీ డాక్యుమెంట్ అని అభివర్ణించారు. భారతదేశ మీడియా, ఎంటర్ టైన్‌మెంట్ రంగంలో పెట్టుబడులు పెడితే అవసరమైన ప్రోత్సాహం, భరోసా కల్పిస్తామని, కలిసి పనిచేద్దామని ఇన్వెస్టర్లకు మంత్రి కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు. మంత్రి కందుల దుర్గేష్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ భారతదేశంలో తెలుగు సినీ పరిశ్రమ రెండవ అతిపెద్దదిగా నిలిచిందన్నారు. ఇది జాతీయ చలనచిత్ర పరిశ్రమకు దాదాపు 20శాతం వాటాను అందిస్తోందని స్పష్టం చేశారు. బాహుబలి, ఆర్ఆర్ఆర్, కల్కి 2898 ఏడీ, పుష్ప సిరీస్‌లు, సలార్, ఓజీ వంటి ప్రపంచ స్థాయి సినిమాలు కథా కథనం, విజువల్ ఎఫెక్ట్స్, నిర్మాణ నాణ్యతలో అద్భుతంగా ఉండి బాక్సాఫీస్ కలెక్షన్లలో కొత్త బెంచ్‌మార్క్‌లను సెట్ చేసి తెలుగు సృజనాత్మకతకు నిదర్శనంగా నిలిచాయని, తెలుగు సినిమాను గ్లోబల్ బ్రాండ్‌గా మార్చాయని తెలిపారు. తమిళనాడు తర్వాత అత్యధికంగా ఏపీలో 1,103 స్క్రీన్లు ఉన్నాయని, ఈ రంగానికి తమ ప్రభుత్వం సంపూర్ణ మద్దతు ఇస్తుందని మంత్రి దుర్గేష్ హామీ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్‌ను 2047 నాటికి 2.4 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా మార్చే స్వర్ణాంధ్ర విజన్ తమ లక్ష్యమని మంత్రి దుర్గేష్ తెలిపారు. గేమింగ్ వంటి రంగాలకు ఏపీని గ్లోబల్ హబ్‌గా (ఆంధ్రా వ్యా) మార్చేందుకు భారీగా పెట్టుబడి పెడుతున్నామని వెల్లడించారు. సుందరమైన లొకేషన్లు, పరిశ్రమ ప్రతిభ, గ్లోబల్ హిట్స్ తమ వద్ద ఉన్నాయని, ఫిల్మ్ టూరిజంలో విస్తృతమైన అవకాశాలున్నట్లు తెలుపుతూ సినిమా రంగంలో ప్రపంచ స్థాయి స్టూడియోలు, డబ్బింగ్ మరియు పోస్ట్‌ప్రొడక్షన్ సౌకర్యాలు తదితర మౌలిక వసతులు కల్పించేందుకు పెట్టుబడులు పెట్టాలని ఇన్వెస్టర్లను కోరారు. కొత్త ఫిల్మ్ పాలసీ ఈ క్లిష్టమైన మౌలిక సదుపాయాల కల్పనకు రివార్డ్ ఇచ్చేలా ప్రత్యేకంగా రూపొందించబడిందని, స్టూడియోలు, సపోర్ట్ సర్వీసులలో పెట్టే పెట్టుబడులకు పోటీతత్వ ప్రోత్సాహకాలు అందిస్తామని తెలిపారు.

**త్వరలోనే నంది అవార్డులు, నంది నాటకోత్సవాల పునరుద్ధరణ**

భారతదేశ మీడియా, ఎంటర్ టైన్ మెంట్ రంగ భవిష్యత్తు శక్తివంతంగా ఉందని, డిజిటల్‌గా, ప్రపంచవ్యాప్తంగా తమ రంగం విస్తరించి ఉందని ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ఈ పరివర్తనలో ముందంజలో ఉండటానికి కృతనిశ్చయంతో ఉందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఈ నేపథ్యంలో ఏపీని దేశంలోనే సినిమా షూటింగ్‌లకు అత్యంత అనుకూలమైన రాష్ట్రంగా మారుస్తామని స్పష్టం చేశారు. ప్రొడక్షన్ నుండి ఎగ్జిబిషన్ వరకు పరిశ్రమను బలోపేతం చేసేందుకు సమగ్రమైన కొత్త ఫిల్మ్ టూరిజం పాలసీ త్వరలో ఆవిష్కరిస్తామని తెలిపారు. రాష్ట్ర కళాకారులు, సాంకేతిక నిపుణులను గౌరవించేందుకు ప్రతిష్టాత్మక నంది అవార్డులు, నంది నాటకోత్సవాలను త్వరలో పునరుద్ధరిస్తామని ప్రకటించారు.

## అమరావతి అసైన్డ్ భూముల కేసు హైకోర్టులో చంద్రబాబు క్వాష్ పిటిషన్

విజయవాడ, డిసెంబరు 1 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి అసైన్డ్ భూముల వ్యవహారంలో తమపై నమోదైన కేసును కొట్టివేయాలని సీఎం చంద్రబాబు, మంత్రి నారాయణ క్వాష్ పిటిషన్లను ఏపీ హైకోర్టులో వేశారు. ఈ పిటిషన్లపై ఇవాళ(సోమవారం) న్యాయస్థానంలో విచారణ జరిగింది. ఈ కేసులో ఫిర్యాదు చేసిన మాజీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి తరపున పొన్నవోలు సుధాకర్ రెడ్డి హాజరు కావడంపై సీనియర్ కౌన్సిల్ సిద్ధార్థ్ లూథ్రా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. గతంలో పొన్నవోలు సుధాకర్‌రెడ్డి, సిఐడి తరపున అడషనల్ అడ్వకేట్ జనరల్‌గా హాజరైన విషయాన్ని గుర్తు చేశారు లూథ్రా. ఇప్పుడు ఫిర్యాదుదారుడు తరపున హాజరుకావడం బార్ కౌన్సిల్ నిబంధనలకు విరుద్ధమని వాదించారు లూథ్రా. అయితే, ఆళ్ల రామకృష్ణారెడ్డి తరపున తాను హాజరుకావడాన్ని సమర్థించుకున్నారు పొన్నవోలు సుధాకర్ రెడ్డి. ఫిర్యాదు దారుడు తరపున పొన్నవోలు హాజరు కావచ్చా..? లేదా అనే విషయం వచ్చే విచారణలో తెలుస్తామని స్పష్టం చేసింది హైకోర్టు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆళ్ల రామకృష్ణా రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పట్లో చంద్రబాబు, నారాయణలపై కేసు నమోదు చేశారు సీఐడీ అధికారులు. సీఐడీ నమోదు చేసిన కేసుపై గతంలో హైకోర్టు స్టే విధించింది.

## అమరావతి కరకట్టపై కొత్త బ్రిడ్జి

### రెండు లైన్లుగా ఏర్పాటుకు నిర్ణయం

విజయవాడ, డిసెంబరు 1 ప్రభాతవార్త ప్రతినిధి: రాజధాని నగరంలో ఉండవల్లి పరిధిలోని కొండవీటివాగు స్లూయిస్ వద్ద రెండు లైన్లతో వంతెన నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనికోసం రూ.55.58 కోట్లను కేటాయించింది. ఈ మేరకు అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్ టెండర్లను ఆహ్వానించింది. 12 నెలల కాలపరిమితితో దీన్ని పూర్తి చేయాలని, మరో 12 నెలలు నిర్మాణ సంస్థ నిర్వహించాలని అందులో పేర్కొంది. ప్రస్తుతం కొండవీటివాగు వద్ద కరకట్టకు ఉన్న స్లూయిస్ వద్ద సింగిల్ లైను మాత్రమే ఉంది. ముఖ్యమంత్రి, మంత్రులు, ఇతర ఉన్నతాధికారులందరూ నిత్యం ఈ వంతెన మీద నుంచే ప్రయాణించాల్సి వస్తోంది. సాయంత్రం సమయాల్లో ట్రాఫిక్‌ను మళ్లిస్తున్నారు. దీంతో స్లూయిస్ వద్ద రెండు లైన్ల బ్రిడ్జి ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. 201819లోనే ఇక్కడ వంతెన నిర్మించాలని నిర్ణయించినా అప్పట్లో ప్రభుత్వాలు మారడంతో ప్రాజెక్టు ముందుకు సాగలేదు. ఇప్పుడు కొత్తగా రెండు లైన్ల వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించారు. ప్యాకేజీ నెంబరు 53లో భాగంగా రెగ్యులేటర్ వద్ద కొత్తగా కొండవీటివాగు, గుంటూరు ఛానెల్‌కు షిప్ లాక్, రెగ్యులేటర్ నిర్మించనున్నారు. కృష్ణా పశ్చిమ కెనాలు ఉన్నట్లు ఆధునిక రహదారి ఏర్పాటు చేయనున్నారు.

02-12pg10 12 VJA_02-12pg10.qxd 01/Dec/25 10:25 PM Page 1



# వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ బౌలింగ్ కింగ్స్

## అత్యధిక వికెట్లు తీసిన టాప్ 5 బౌలర్లు

**న్యూఢిల్లీ:** ఐసీసీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ మొదలైనప్పటి నుంచి టెస్ట్ క్రికెట్‌లో బౌలర్ల పాత్ర మరింత ముఖ్యమైంది. సుదీర్ఘ స్పెల్‌లు, మ్యాచ్ గమనాన్ని మార్చే బంతులు, కష్టమైన పరిస్థితుల్లో వికెట్లు తీయగల సామర్థ్యం, వీటితో కొందరు బౌలర్లు డబ్ల్యూటీసీ చరిత్రలోనే తమదైన ముద్ర వేశారు. ప్రస్తుతం డబ్ల్యూటీసీలో అత్యధిక వికెట్లు తీసిన టాప్5 జాబితాలో ముగ్గురు ఆస్ట్రేలియా, ఇద్దరు భారతీయ బౌలర్లు ఉన్నారు. డబ్ల్యూటీసీ చరిత్రలో అత్యధిక వికెట్లు (219) తీసిన బౌలర్‌గా ఆస్ట్రేలియా ఆఫ్‌స్పిన్నర్ నాథన్ లయన్ అగ్రస్థానంలో ఉన్నాడు. 2019 నుంచి అతను ఈ ఫీట్‌ను సాధించాడు. లయన్ బౌలింగ్‌లో ముఖ్యంగా చెప్పుకోవాల్సింది అతని లైన్ లెంగ్త్, బ్యాట్స్‌మెన్‌లను తప్పు చేయడానికి ఉసిగొల్పే సామర్థ్యం. అతని బెస్ట్ స్పెల్ 8/64. అతను 13 సార్లు నాలుగు వికెట్లు, 10 సార్లు ఐదు వికెట్లు తీశాడు. అలాగే ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమిన్స్ 215 వికెట్లతో లయన్‌కు చాలా దగ్గరగా ఉన్నాడు. అతని పేస్, స్వింగ్, బౌన్స్ ద్వారా కమిన్స్ డబ్ల్యూటిసిలో అనేక మ్యాచ్‌లు గెలిపించాడు. అతని అద్భుతమైన సగటు 22.13, బెస్ట్ స్పెల్ 6/28తో అతను ప్రపంచంలోని అత్యంత ప్రమాదకరమైన బౌలర్‌లలో ఒకడిగా నిలిచాడు. లెఫ్ట్ హ్యాండ్ పేసర్ మిచెల్ స్టార్క్ తన ఇన్‌స్వింగ్ యార్కర్లతో, యాంగిల్‌తో బ్యాట్స్‌మెన్‌లను ఇబ్బంది పెడతాడు. స్టార్క్ ఇప్పటివరకు 201 వికెట్లు తీశాడు. అతని స్ట్రైక్ రేట్ (43.33) చూస్తే, అతను పాత బంతితో, కొత్త బంతితో కూడా క్రమం తప్పకుండా వికెట్లు తీయగల ప్రమాదకరమైన బౌలర్ అని అర్థమవుతుంది. ఇక టీమిండియా గ్రేట్ స్పిన్నర్ ఆర్. అశ్విన్ డబ్ల్యూటీసీలో 195 వికెట్లు తీశాడు. అతని బెస్ట్ బౌలింగ్ ఫిగర్ 7/71. అత్యంత తక్కువ బౌలింగ్ సగటు 21.49 కలిగి ఉన్న బౌలర్‌లలో అతను ఒకడు. స్పిన్, ఫ్లైట్, వేగంలో మార్పుల ద్వారా అశ్విన్ ఎల్లప్పుడూ బ్యాట్స్‌మెన్‌లకు పెద్ద సవాలు విసురుతాడు. మరో భారత్ ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా ఇప్పటివరకు 184 వికెట్లు తీసి టాప్5లో నిలిచాడు. అతని సగటు 18.90, స్ట్రైక్ రేట్ 40.53తో అతను ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన ఫాస్ట్ బౌలర్లలో ఒకడు అని నిరూపించాడు. బుమ్రా ప్రత్యేకమైన బౌలింగ్ యాక్షన్, రివర్స్ స్వింగ్‌తో ప్రపంచంలోని ప్రతి బ్యాట్స్‌మెన్ ఇబ్బంది పడతాడు.



### సుల్తాన్ అజ్లాన్ షా కప్..

## భారత్ ఓటమి

### 0-1 తేడాతో బెల్జియం గెలుపు

**న్యూఢిల్లీ:** సుల్తాన్ అజ్లాన్ షా కప్-2025, బెల్జియం చేతిలో 0-1 తేడాతో భారత్ ఓడిపోయింది. దీంతో భారత్ జట్టు రజత పతకంతో సరిపెట్టుకుంది. మలేషియాలోని ఇపోలో జరిగిన ఉత్కంఠభరితమైన ఫైనల్లో భారత్‌ను చిత్తు చేసిన బెల్జియం సుల్తాన్ అజ్లాన్ షా కప్‌ను గెలుచుకుంది. 34వ నిమిషంలో థిబ్యూ స్టాక్‌బ్రోక్స్ చేసిన ఏకైక గోల్ కారణంగా భారత్ రజత పతకంతో సరిపెట్టుకోవలసి వచ్చింది. అంతకు ముందు కెనడాపై 14-3 తేడాతో భారీ విజయం సాధించిన తర్వాత ఈ మ్యాచ్‌లోకి అడుగుపెట్టిన భారత్, తమకు లభించిన మూడు పెనాల్టీ కార్నర్‌లను గోల్స్‌గా మార్చలేకపోయింది. ఈ టోర్నమెంట్‌లో జుగ్‌రాజ్ సింగ్, అమిత్ రోహిదాస్, సంజయ్ విజయం సాధించినప్పటికీ, వారు బెల్జియన్ రక్షణను ఓడించలేకపోయారు. ఈ టోర్నమెంట్‌లో భారత్ ఎదుర్కొన్న ఏకైక ఓటమి లీగ్ దశలో బెల్జియం చేతిలోనే జరిగింది. ప్రాథమిక దశలో బెల్జియం భారత్‌పై 3-2 తేడాతో విజయం సాధించింది. రెండు జట్ల మధ్య తీవ్రమైన మిడ్‌ఫీల్డ్ పోరాటాలు జరిగాయి. మొదటి అర్ధభాగం గోల్ లేకుండా ముగిసింది, కానీ రెండు జట్లు వ్యూహాత్మక ఆటను ప్రదర్శించాయి. బెల్జియం ప్రారంభంలో రెండు పిసిలు సంపాదించినప్పటికీ, భారతదేశం వారిని దూరంగా ఉంచడంలో బాగానే చేసింది. మ్యాచ్‌లో స్థిరపడటానికి భారతదేశం కొంత సమయం పట్టింది, ఆట అర్ధభాగంలో 0-0తో సమంగా ఉండటంతో, బెల్జియం తన జోరును మార్చుకుని భారత్‌పై ఒత్తిడి పెంచింది. భారత జట్టు మూడవ క్వార్టర్‌లో కూడా బెల్జియన్ డిఫెన్స్‌ను అధిగమించలేకపోయింది. 34వ నిమిషంలో స్టాక్‌బ్రోక్స్ గోల్ చేయడంతో భారతదేశం స్కోరును సమం చేయడానికి తీవ్రంగా ప్రయత్నించింది. కానీ బెల్జియం విజయాన్ని ముగించడంలో విజయవంతమైంది.

## ట్రయాంగిల్ సిరీస్‌లో.. సంయుక్త విజేతగా భారత్, అఫ్ఘానిస్థాన్

**న్యూఢిల్లీ:** అండర్ 19 ట్రైయాంగిల్ వన్డే టోర్నమెంట్‌లో భారత్, అఫ్గనిస్తాన్ జట్టు సంయుక్తంగా విజేతలుగా నిలిచాయి. ఈ రెండు జట్ల మధ్య జరగాల్సిన ఫైనల్ మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. దిత్వా తుపాను ప్రభావంతో బెంగుళూరులో భారీ వర్షం కురియడంతో మ్యాచ్‌ను 31 ఓవర్లకు కుదించారు. తొలుత బ్యాటింగ్‌కు దిగిన భారత్ 19 ఓవర్లలో 5 వికెట్లు నష్టానికి 79 పరుగులు చేసిన దశలో వెలుతురు లేమి, వర్షం కారణంగా మ్యాచ్‌ను నిలిపివేశారు. ఆ తర్వాత ఎంత సేపు ఎదురు చూసినా వర్షం తగ్గుముఖం పట్టకపోవడం, ఆట తిరిగి ప్రారంభించే పరిస్థితులు లేకపోవడంతో మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్లు అంపైర్లు ప్రకటించారు. తదుపరి రెండు జట్లు సంయుక్త ఛాంపియన్లుగా ప్రకటించారు. ఇక భారత్ బ్యాటర్లలో కనిష్క్ చౌహాన్ (28 నాటౌట్), అభిజ్ఞ కుందు (27) ఫర్వాలేదనిపించగా, కెప్టెన్ విహాన్ మల్హోత్రా (10), వన్ష్ అచార్య (2), వఫి (2), వినీత్ (0) విఫమయ్యారు. అఫ్గాన్ బౌలర్లలో అబ్దుల్ అజీజ్ 2 వికెట్లు పడగొట్టాడు.



### ఆసియా కప్ క్వాలిఫయర్స్..

## భారత్‌కు ఫైనల్ బెర్త్ కన్ఫమ్

### ఇరాన్‌పై గెలుపు

**న్యూఢిల్లీ:** ఎఎఫ్‌సి పురుషుల అండర్ 17 ఆసియా కప్ క్వాలిఫయర్స్‌లో ఇరాన్‌పై విజయంతో భారత్ ఆసియా కప్ ఫైనల్స్‌కు చేరుకుంది. అహ్మదాబాద్‌లో జరిగిన క్వాలిఫయర్స్‌లో ఇరాన్‌పై 2-1 తేడాతో విజయం సాధించి భారత పురుషుల ఫుట్‌బాల్ జట్టు తమ స్థానాన్ని బుక్ చేసుకుంది. ఏడు పాయింట్లతో ఇరాన్ ఈ మ్యాచ్‌లో ఫేవరెట్‌గా అడుగుపెట్టి అజేయంగా నిలిచింది. అయితే జట్టు ముందుకు సాగడానికి ఒక డ్రా మాత్రమే అవసరం ఉంది. నాలుగు పాయింట్లతో ఉన్న భారత్‌కు విజయం తప్ప మరో అవకాశం లేదు. మొదట 45+1 నిమిషంలో ఫార్వర్డ్ ఆటగాడు డల్లాల్మున్ గాంగ్టే పెనాల్టీని గోల్‌గా మార్చడంతో స్కోరు సమమైంది. ఆ తర్వాత 52వ నిమిషంలో గున్లీబా వాంగ్ఖైరక్పామ్ విజేతను గోల్‌గా మార్చింది. మొదట 10వ నిమిషంలో కెప్టెన్ మహాన్ బెహెష్టి చేసిన లాంగ్ రేంజ్ ప్రయత్నాన్ని తప్పించారు. ఆట ముగిసే సమయానికి, ఎడమ వైపు నుండి వచ్చిన ఒక కార్నర్ ఇరానియన్ బాక్స్ లోపల గందరగోళానికి దారితీసింది. డిఫెండర్ అమీర్మహాన్ ఆఫ్రోజియాని లూపింగ్ బంతిని క్లియర్ చేయడంలో విఫలమయ్యాడు. భారత్ 2-1 ఆధిక్యంలో ఉంది. దీంతో ఇరాన్ ముందుకు దూసుకెళ్లి 64వ నిమిషంలో బెహెష్టి చేసిన ప్రమాదకరమైన ఫ్రీకిక్ సర్కార్ నుండి మరో విన్యాసపూరిత సేవ్ చేయడంతో భారత్ గెలుపు అనివార్యమైంది.



### ప్రపంచ కప్‌లో..

## జపాన్ గెలుపు

### 4-8 తేడాతో భారత్ చిత్తు

**న్యూఢిల్లీ:** ఐటీటీఎఫ్ మిక్స్‌డ్ టీమ్ ప్రపంచ కప్‌లో జపాన్ చేతిలో భారత్ ఓడిపోయింది. ఐటీటీఎఫ్ మిక్స్‌డ్ టీమ్ వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో భారతదేశం ఉత్సాహభరితమైన ప్రదర్శనను అందించింది కానీ ఆదివారం జరిగిన రెండవ పూల్‌స్టేజ్ మ్యాచ్‌లో జపాన్ చేతిలో 4-8 తేడాతో చిత్తుగా పరాజయం చెందింది. మానికా బాత్రా-మానవ్ ఠక్కర్ టాప్ 10 ప్రపంచ ప్రత్యర్థులపై విజయాలు నమోదు చేశారు. మివా హరిమోటో-షున్సుకే టోగామి చేతిలో మిక్స్‌డ్ డబుల్స్ ఓపెనర్ యశస్విని ఘోర్పడే-ఆకాష్ పాల్ 0-3 తేడాతో ఓడిపోవడంతో జపాన్ ఆరంభంలో ఆధిక్యంలోకి వెళ్లింది. ఈ వరుస గేమ్‌ల ఓటమితో భారత్ తీవ్ర ఒత్తిడిలోకి ఎదుర్కొంది. ఆ తర్వాత మానికా బాత్రా తన కెరీర్‌లో అత్యుత్తమ ఫలితాల్లో ఒకటిగా నిలిచింది. ప్రపంచ 8వ ర్యాంక్‌లో ఉన్న మిమా ఇటోను 2-1 (9-11, 11-8, 11-8)తో ఓడించింది. ఈ విజయం జపాన్ స్టార్‌పై ఆమె తొలి విజయాన్ని నమోదు చేసి మొత్తం టైను 1-1తో సమం చేసింది. ప్రపంచ 8వ ర్యాంకర్ సోరా మత్సుషిమాపై జరిగిన పురుషుల సింగిల్స్ రబ్బర్‌లో మానవ్ ఠక్కర్ అద్భుతమైన ప్రదర్శనతో భారత్‌కు రెండో విజయాన్ని అందించాడు. ఠక్కర్ 2-1 (11-9, 11-4, 6-11)తో విజయం సాధించి, టైలో భారత్‌ను తొలిసారిగా ఆధిక్యంలో నిలిపాడు. అయితే, మహిళల డబుల్స్ ద్వారా జపాన్ తిరిగి నియంత్రణ సాధించింది. హినా హయాటా మరియు మిమా ఇటోల జోడీ 3-0తో దియా చిటాలే మరియు యశస్విని ఘోర్పడేలను ఓడించి జపాన్ ఆధిక్యాన్ని పునరుద్ధరించింది. జపాన్ మిగిలిన రబ్బర్లను సమర్థవంతంగా ఓడించి 8-4 ఫలితాన్ని సాధించింది.

## రూ.10 తగ్గిన వాణిజ్య సిలిండర్‌ధర!

**న్యూఢిల్లీ,డిసెంబరు 1:** వినియోగదారులకు ప్రభుత్వ చమురు మార్కెటింగ్ సంస్థలు గుడ్ న్యూస్ చెప్పాయి. దేశ వ్యాప్తంగా మెట్రో నగరాల్లో ఎల్పీజీ వాణిజ్య సిలిండర్ ధరను తగ్గించాయి. 19 కిలోల వంట గ్యాస్ సిలిండర్ ధర రూ .10 తగ్గిస్తున్నట్లు సోమవారం ప్రకటించాయి. తగ్గిన ధరలు ముంబై, కోల్‌కతా, హైదరాబాద్, చెన్నై సహా దేశవ్యాప్తంగా నేటి నుంచి అమల్లోకి వస్తా యి.ప్రతి నెల 1వ తేదీన ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ధరలను సవరిస్తుంటాయి. అందులో భాగంగా గానే తాజాగా సవరించిన ధరలు వెల్లడించాయితాజా తగ్గింపుతో దేశ రాజధాని ఢిల్లీలో 19 కిలోల



కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర రూ.1,580గా ఉంది. గతంలో ఇది రూ.1,590గా ఉండేది. కోల్‌కతాలో రూ.1,694 నుంచి రూ.1,684కు తగ్గింది.ఇక ముంబైలో రూ.1,542గా ఉన్న ధర రూ.1,531.50కి దిగొచ్చింది. హైదరాబాద్‌లో కమర్షియల్ ఎల్‌పీజీ ధర రూ.1,746 నుంచి రూ. 1,736కు తగ్గింది. మరోవైపు, గృహ వినియోగం కోసం ఉపయోగించే 14. 2 కిలోల సిలిండర్ ధరల్లో ఎలాంటి మార్పులేదు. దేశవ్యాప్తంగా ప్రధాన నగరాల్లో వంట గ్యాస్ ధర రూ.850 నుంచి రూ.960 మధ్య ఉంది.

## మందగించిన పారిశ్రామిక ఉత్పత్తిసూచీ వృద్ధి

**న్యూఢిల్లీ, డిసెంబరు1:** భారత పారిశ్రామిక ఉత్పత్తిసూచీ అక్టోబరులో మందగించింది. 0.4శాతంమాత్రమే పెరిగింది. కేంద్ర అర్థగణాంకశాఖ విడుదలచేసిన వివరాలనుపరిశీలిస్తే పండుగ దినాలు, దసరా, దీపావళి, ఛాత్ పండుగల కారణంగా ఉత్పత్తి మందగించినట్లు తేలింది. సెప్టెంబరులో ఉన్న 4శాతం వృద్ధినుంచి వెనుకబడింది. 2024 అక్టోబరులో అయితే 3.5శాతం వృద్ధినమోదుచేస్తే ఆస్థాయికి కూడా గత అక్టోబరు నమోదుకాలేదు. మౌలిక వనరులు, నిర్మాణరంగ ఉత్పత్తులు 7.1శాతంగా పెరిగాయి. క్యాపిటల్ గూడ్స్ అంటే భారీ యంత్రసామగ్రి విభాగం



2.4శాతం, అంతర్ వస్తూత్పత్తి తయారీ రంగం 0.9శాతం పెరిగింది. ప్రాథమిక ఉత్పత్తులు 0.6శాతం తగ్గాయి. వినియోగరంగ ఉత్పత్తులు 0 .5శాతం, ఇతర నాన్ డ్యూరబుల్ ఉత్పత్తులు 4.4శాతం క్షీణించాయి. ఉత్పత్తిరంగంలో మెటల్స్, ఆటోమొబైల్స్ కొంత మద్దతిచ్చాయి. ఉత్పత్తిరంగం పరంగా మొత్తం 1.8శాం వృద్ధిని నమోదుచేసింది. ప్రాథమిక మెటల్స్ 6.6శాతం, కోక్, రిఫైండ్ పెట్రోలియం ఉత్పత్తులు 6.2శాతం, మోటారు వాహణాలు,ట్రైలర్లు, సెమీ ట్రైలర్లు 5.8శాతం ఉత్పత్తి నమోదుచేసింది. ఆటోమొబైల్‌పరంగా ఆటో విడిభాగాలు, ప్యాసింజర్‌కార్లు వాణిజ్యవాహనాల్లో వృద్ధినమోదయింది.

### వాణిజ్యం




## జిఎస్టీ వసూళ్లు స్వల్పవృద్ధి మాత్రమే!

**న్యూఢిల్లీ, డిసెంబరు 1:** జిఎస్టీ వసూళ్లు నవంబరులోస్వల్పంగా0.7శాతంమాత్రమే పెరిగాయి. రూ.1,70, 276 కోట్లు వసూలయ్యాయి. గతనెలలో 1.52 లక్షలకోట్లు వసూళ్లు జరిగినట్లు కేంద్రం డేటా విడుదలచేసింది.అదే గత ఏడాది నవంబరులో 1,69,016కోట్లు వసూళ్లు జరిగాయి. ఇక నికరంగా చూస్తే జిఎస్టీ వసూళ్లు నవంబరులో ఈ ఏడాది 1,52,079 కోట్లు రాబట్టినట్లు కేంద్రం వెల్లడించింది. గతఏడాది ఇదేనెలలో రాబట్టిన నికరవసూళ్లతోపోలిస్తే 1.3శాతం పెరిగాయి. స్థూల దేశీయ రాబడులు రూ.1,24,300 కోట్లుగా ఉన్నాయి. దేశీ రాబడుల్లో 2.3శాతంగా క్షీణించింది. 2024 నవంబరులో రూ.1,27,281 కోట్లు వసూళ్లు జరిగాయి. దేశీయరాబడులు రూ.34, 843 కోట్లుసిజిఎస్‌టి, రూ.42,522 కోట్లు ఎస్జీఎస్టీ, రూ.46,934 కోట్లు ఐజిఎస్‌టి రాబడులున్నాయి. వీటికిభిన్నంగా దిగుమతులనుంచి వచ్చిన వసూళ్లు భారీ వృద్ధిని నమోదుచేసింది. స్థూల దిగుమతుల రాబడులు ఐజిఎస్టీ రూ.45,976 కోట్లుగా ఉనానయి. 10.2శాతం వృద్ధినమోదయింది. గత ఏడాది నవంబరులో 41,736 కోట్లు మాత్రమే వసూలయ్యాయి. ఇక రీఫండ్స్ కూడా గతనెలలో 4.0శాతం తగ్గాయి. రూ.18,196 కోట్లుగా ఉన్నాయి. గత ఏడాది ఇదేనెలలో 18,954 కోట్లుగా ఉన్న మొత్తం ఈసారి కట్టడి అయింది. నికర రాబడుల సంఖ్యాపరంగా దేశీయ రాబడి రూ.1,15,558 కోట్లుగా ఉన్నాయి. నికర ఎగుమతులు, దిగుమతుల రాబడులు రూ.36,521కోట్లుగా ఉన్నట్లు కేంద్రం ప్రకటించింది. రాష్ట్రాల వారీగాచూస్తే ఎస్జీఎస్టీ ముందస్తు సెటిల్మెంట్లు ఒకటిశాతం తగ్గాయి. అనేక రాష్ట్రాలు ప్రతికూల వృద్ధిని నమోదుచేయడంతో క్షీణించినట్లు తేలింది. మిజోరమ్ అతితక్కువగా మైనస్ 41% ఆ తర్వాతసిక్కిమ్ మైనస్ 35శాతం, జమ్ముకాశ్మీర్; ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో మైనస్ 15% చొప్పున ప్రతికూల వృద్ధిననమోదుచేసాయి. ఇక ఈశాన్యంలోని అరుణాచల్‌ప్రదేశ్‌లో 33శాతం, నాగాలాండ్‌లో 24శాతం, ఇతర ప్రాదేశిక ప్రాంతాల్లో 20శాతం చొప్పున వృద్ధిని నమోదుచేసినట్లు కేంద్రం వివరించింది.

### భారతీయుల వల్ల అమెరికాకు

## ఎంతో మేలు: ఎలాన్ మస్క్

**వాషింగ్టన్, డిసెంబరు 1:** ప్రతిభావంతులైన భారతీయుల వల్ల అమెరికాకు ఎంతో మేలు జరిగిందని టెస్లా, స్పేస్‌ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ ప్రశంసించారు. జెరోధా సహ వ్యవస్థాపకుడు నిఖిల్ కామత్ నిర్వహించిన 'పీపుల్ బై డబ్ల్యూటీఎఫ్' పాడ్‌కాస్ట్‌లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అదే సమయంలో, కొన్ని కంపెనీలు హెచ్1బీ వీసా విధానాన్ని దుర్వినియోగం చేశాయని, అందుకే అమెరికాలో కొన్ని వలస వ్యతిరేక విధానాలు వచ్చాయని అభిప్రాయపడ్డారు. హెచ్1బీ వీసా ప్రోగ్రామ్‌పై మస్క్ తన అభిప్రాయాన్ని స్పష్టంగా చెప్పారు. కొన్ని ఔట్‌సోర్సింగ్ కంపెనీలు హెచ్ 1బీ వీసా వ్యవస్థను తమకు అనుకూలంగా



మార్చుకున్నాయి (గేమ్డ్ ది సిస్టమ్). ఈ దుర్వినియోగాన్ని అరికట్టాలి. కానీ, అంతమాత్రాన హెచ్1బీ ప్రోగ్రామ్‌ను పూర్తిగా మూసివేయాలనే వాదన సరైంది కాదు. అలా చేస్తే దేశానికి తీవ్ర నష్టం జరుగుతుందని ఆయన వివరించారు. ప్రతిభావంతుల కొరత ఎప్పుడూ ఉంటుందని మస్క్ అన్నారు. కొందరు అనుకున్నట్లు వలసదారుల వల్ల స్థానికులు ఉద్యోగాలు కోల్పోతున్నారనేది ఎంతవరకు నిజమో నాకు తెలియదు. మా కంపెనీలలో క్లిష్టమైన పనులను పూర్తి చేయడానికి తగినంత మంది ప్రతిభావంతులు దొరకడమే కష్టంగా ఉంది. అందుకే, మరింత మంది ప్రతిభావంతులు వస్తే మంచిదేనని తెలిపారు. తమ కంపెనీలలో ప్రపంచంలోని అత్యుత్తమ టాలెంట్ ఉన్నవారికే ప్రాధాన్యం ఇస్తామని ఆయన స్పష్టం చేశారు. ఇదే సమయంలో, బైడెన్ ప్రభుత్వ వలస విధానాలను మస్క్ తప్పుబట్టారు. బైడెన్ హయాంలో సరిహద్దు నియంత్రణలు లేకపోవడంతో అక్రమ వలసలు భారీగా పెరిగాయి. సరిహద్దులు లేకపోతే అదొక దేశమే కాదని ఆయన విమర్శించారు. గతేడాది అమెరికా జారీ చేసిన హెచ్1బీ వీసాలలో 71 శాతం భారతీయులే పొందడం గమనార్హం.



## మార్కెట్లకు ఆర్‌బిఐ ఎంపిసి భయాలు

### రికార్డుస్థాయికి పెరిగి నష్టాల్లో ముగిసిన సూచీలు

**ముంబయి, డిసెంబరు 1:** భారత రిజర్వ్‌బ్యాంకు మానిటరీ పాలసీ కమిటీ (ఎంపీసీ) సమావేశం జరగనున్న నేపథ్యంలో వారం ప్రారంభంలో ఇన్వెస్టర్లు ఆచితూచి వ్యవహరించారు. దీనికి తోడు హెవీవెయిట్ షేర్లలో లాభాల స్వీకరణ జరగడంతో సోమవారం దేశీయ స్టాక్ మార్కెట్లు స్వల్ప నష్టాలతో ముగిశాయి. ఉదయం లాభాలతో ప్రారంభమైనప్పటికీ, ఆ జోరును చివరి వరకు కొనసాగించలేకపోయాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి, సెన్సెక్స్ 64.77 పాయింట్ల నష్టంతో 85,641.90 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 27.20 పాయింట్లు కోల్పోయి 26,175.75 వద్ద ముగిసింది. రెండో త్రైమాసికం జీడీపీ వృద్ధి మెరుగ్గా నమోదు కావడం, రూపాయి విలువ బలహీనపడటంతో డిసెంబర్‌లో ఆర్‌బీఐ వడ్డీ రేట్లను తగ్గిస్తుందన్న అంచనాలు తగ్గాయని విశ్లేషకులు చెబుతున్నారు. దీంతో మార్కెట్లు ఒక రేంజ్‌కే పరిమితమయ్యాయని వారు పేర్కొన్నారు. దీనికి తోడు నవంబర్‌లో జీఎస్‌టీ వసూళ్లు ఆశించిన స్థాయిలో లేకపోవడం కూడా సెంటిమెంట్‌పై ప్రభావం చూపింది. అయితే, ఆటోమొబైల్ రంగం మాత్రం రాణించింది. నవంబర్‌లో బలమైన అమ్మకాలు, పెళ్లిళ్ల సీజన్ డిమాండ్ వంటివి ఈ రంగానికి కలిసొచ్చాయి. నిఫ్టీ ఆటో సూచీ 0.25 శాతం పెరిగింది. మరోవైపు, నిఫ్టీ బ్యాంక్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఎఫ్‌ఎంసీజీ రంగాలు నష్టాల్లో ముగిశాయి. నిఫ్టీ ఐటీ సూచీ 0.39 శాతం లాభపడింది. ప్రధాన షేర్లలో బజాజ్ ఫైనాన్స్, సన్ ఫార్మా, ఎస్‌బీఐ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ నష్టపోయాయి. టాటా మోటార్స్, మారుతీ సుజుకీ, కోటక్ బ్యాంక్, అదానీ పోర్ట్స్ లాభపడ్డాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 ఫ్లాట్‌గా ముగియగా, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 సూచీ 0.25 శాతం లాభంతో సెషన్‌ను ముగించింది.

### ఇకపై అన్ని ఫోన్లలో 'సంచార్‌సాథీ'

## యాప్ తప్పనిసరి

**న్యూఢిల్లీ, డిసెంబరు 1:** దేశంలో పెరుగుతున్న సైబర్ నేరాలు, మొబైల్ ఫోన్ల దొంగతనాలకు అడ్డుకట్ట వేసేందుకు కేంద్ర ప్రభుత్వం ముందడుగు వేసింది. ఇకపై దేశంలో విక్రయించే అన్ని కొత్త స్మార్ట్‌ఫోన్‌లలో సంచార్ సాథీ అనే ప్రభుత్వ సైబర్ సెక్యూరిటీ యాప్‌ను తప్పనిసరిగా ఇన్‌స్టాల్ చేయాలని మొబైల్ తయారీ కంపెనీలను ఆదేశించింది. ముఖ్యంగా, ఈ యాప్‌ను వినియోగదారులు తమ ఫోన్ల నుంచి తొలగించడం (డిలీట్ చేయడం) సాధ్యం కాదు. ఈ మేరకు కేంద్ర టెలికాం మంత్రిత్వ శాఖ ఆదేశాలు జారీ చేసింది. సైబర్ మోసాలు, ఫోన్ చోరీలు, ఐఎంఈఐ నంబర్ల ట్యాంపరింగ్ వంటి సమస్యలను ఎదుర్కోవడానికి కేంద్రం ఈ ఏడాది జనవరిలో సంచార్ సాథీ పోర్టల్‌ను, యాప్‌ను ప్రారంభించింది. దీని ద్వారా పోయిన లేదా దొంగిలించబడిన ఫోన్లను సులభంగా ట్రాక్ చేయవచ్చు. ఇప్పటివరకు ఈ యాప్ సహాయంతో సుమారు 7 లక్షల చోరీ ఫోన్‌లను గుర్తించి బ్లాక్ చేశారు. ఈ యాప్ సైబర్ దాడుల నుంచి వినియోగదారు




లను హెచ్చరించడంతో పాటు, అనధికారిక యాక్సెస్‌ను కూడా నిరోధిస్తుంది. కొత్త ఆదేశాల ప్రకారం, 2025 డిసెంబర్ 1 నుంచి తయారయ్యే అన్ని స్మార్ట్‌ఫోన్‌లలో ఈ యాప్‌ను డిఫాల్ట్‌గా అందించాల్సి ఉంటుంది. ఇప్పటికే మార్కెట్‌లోకి వచ్చిన ఫోన్‌లకు సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ ద్వారా దీన్ని ఇన్‌స్టాల్ చేయాలని సూచించారు. ఈ మార్పులను అమలు చేయడానికి మొబైల్ కంపెనీలకు 90 రోజుల సమయం ఇచ్చారు. ప్రభుత్వ నిర్ణయంపై యాపిల్, శాంసంగ్, గూగుల్ వంటి టెక్ దిగ్గజాలు ఎలా స్పందిస్తాయన్నది ఆసక్తికరంగా మారింది. ముఖ్యంగా యాపిల్ వంటి సంస్థలు తమ ఆపరేటింగ్ సిస్టమ్‌లో థర్డ్‌పార్టీ యాప్‌లను డిఫాల్ట్‌గా చేర్చడానికి ఇష్టపడవు. గతంలో ఇలాంటి ప్రతిపాదనలను వ్యతిరేకించిన దాఖలాలు ఉన్నాయి. ఈ యాప్ ద్వారా సైబర్ నేరాలు 20 నుంచి 30 శాతం వరకు తగ్గే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14